తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ
fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
8-1-2018 సోమవారం సంపుటి :23 సంచిక : 338 పేజీలు :16 వెల : 5.00

తొలిదశలో రెండున్నర కోట్ల ఎకరాలు పైగా

భూ ప్రక్షాళన



- వ్యవసాయ యోగ్యంగా 1,42,12,826 ఎకరాలు
- వ్యవసాయ యోగ్యంకానివి 11,95,890 ఎకరాలు
- 2 కోట్ల 39లక్షల ఎకరాల భూ రికార్డుల పరిశీలన
- 84లక్షల ఎకరాలు ప్రభుత్వ సంస్థల ఆధీనంలోనే
- 18 లక్షల ఎకరాల భూమి రికార్డుల్లో గందరగోళం
- రాష్ట్రంలో తేలిన 71,75,096 వ్యవసాయ ఖాతాలు
- వ్యవసాయానికి ఏటా రూ.8 వేల చొప్పున పెట్టుబడి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7: తెలంగాణలో భూ రికార్డుల క్రమబద్ధీకరణ,వివాదాల పరిష్కారమే ప్రాధాన అజెండగా కెసిఆర్ సర్కార్ చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమం మొదటి దశ ముగిసింది.మొత్తం 2కోట్ల 55లక్షల 98వేల 91 ఎకరాల 19 గుంటల భూమి రికార్డులను పరిశీలించారు. వాటిలో 2 కోట్ల 38లక్షల 8వేల 650 ఎకరాల నాలుగు గుంటల భూ రికార్డులు క్లియర్‌గా ఉన్నాయి. మొత్తం పరిశీలించిన భూముల్లో 17 లక్షల 89వేల 595 ఎకరాల 18 గుంటలకు సంబంధించిన రికార్డుల్లో గందరగోళం ఉన్నట్లు గుర్తించారు. అంటే 7శాతం భూముల రికార్డులు క్లీయర్‌గా లేవు. మొత్తంగా మొదటి దశ ప్రక్షాళనలో 93శాతం భూముల రికార్డులు స్పష్టంగా ఉన్నాయని తేలింది. రాష్ట్రంలోని 568 మండలాల్లోని 10,830 గ్రామాల్లో భూ రికార్డులను 1,507 బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాయి. 71 లక్షల 75వేల 96 వ్యవసాయ ఖాతాలున్నట్లు తేలింది. వ్యవసాయ యోగ్యమైన భూములు ఒక కోటీ 42 లక్షల 12 వేల 826 ఎకరాల 17 గుంటలు ఉన్నాయని అధికారులు తెలిపారు. రికార్డుల పరిశీలించిన మేరకు మొత్తం భూముల్లో 60శాతం భూములు వ్యవసాయ యోగ్య మైనవి. రైతులకు చెందిన భూముల్లో వ్యవసాయ యోగ్యంలో లేని భూములు 11 లక్షల 95వేల 889 ఎకరాల 10 గుంటలు ఉన్నాయన్నారు. అంటే మొత్తం 5 శాతం భూములు వ్యవసాయ యోగ్యంలో లేవు. ప్రభుత్వ ఆస్తులుగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రోడ్లు వక్ఫ్ భూములు,దేవాదాయ భూములు తదితర ప్రభుత్వ భూములు అన్నీ కలిపి 83లక్షల 99 వేల ఎకరాలు 934 ఎకరాల 78 గుంటలు ఉన్నాయని అధికారులు ధృవీకరించారు. అంటే ప్రభుత్వం చేతిలో ఉన్న భూములు 35 శాతం ఉన్నాయని తేలింది. మొత్తంగా 1,42,12,826 ఎకరాల 17 గుంటలు వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నట్లు మొదటి దశ భూరికార్డుల ప్రక్షాళనలో స్పష్టమైంది. హైదరాబాద్ జిల్లా మినహా 30 జిల్లాల్లోని 568 మండలాల్లో 60శాతం వ్యవసాయ భూమి ఉన్నట్లు గుర్తించారు. ఇక వ్యవసాయేతరభూమి 5 శాతం ఉంది. ప్రభుత్వ భూ ములు 35% ఉన్నట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. రాష్ట్రంలో 71,75,096 వ్యవసాయ ఖాతాలున్నట్లు తేలిందని, ఈ లెక్కల ప్రకారం ప్రభుత్వం ఎకరాకు ఎనిమిదివేల చొప్పున పెట్టుబడి అందించనుంది.రాష్ట్రంలో భూరికార్డులప్రక్షాళన కార్యక్రమాన్ని విజయవంతంగా ≫2



ఎలక్టొరల్ బాండ్లు సబబే

నగదు విరాళాలతో అంతా గోల్‌మాల్

కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

న్యూఢిల్లీ, జనవరి7, ప్రభాతవార్త: రాజకీయ పార్టీలు విరాళాలను సేకరించటంలో ఎలక్ట్రోరల్ బాండ్ల విధానాన్ని ప్రవేశపెట్టటం వల్ల మరింత రాజకీయ వ్యవస్థలో మరింత పారదర్శకత పెరుగుతుందని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఆదివారం వ్యాఖ్యానిం చారు. ఈ విధానాన్ని మరింతి పటిష్టం చేసేందుకు ప్రజలనుండి రాజకీయ పార్టీలనుండి సూచలను సలహాలను స్వీకరిస్తున్నామని ఫేస్‌బుక్‌లో పెట్టిన పోస్టింగ్‌లో ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అతి పెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు అయిన స్టేట్‌బ్యాంకు ద్వారా ఈ బాండ్లను కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఇప్పుడు అమలులో ఉన్న విధానం వల్ల రాజకీయ పార్టీలకు నగదు రూపంలో కూడా విరాళాలు ఇవ్వవచ్చని.. దీని వల్ల ఇచ్చేవారు తీసుకొనే వారు స్పష్టమైన వివరాలు అందిచటంలేదని అన్నారు. ఎక్కవ శాతం ≫2



సర్పంచ్‌లకు చెక్ పవర్ ఉంటుందా? లేదా?

నూతన పంచాయతీరాజ్ చట్టం కోసం కసరత్తు

బిల్లు రూపకల్పన కోసం మంత్రివర్గ ఉపసంఘం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి7: పంచాయతీరాజ్ బిల్లు రూపకల్పన కోసం టిఆర్ఎస్ అధినత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏడుగురితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఆదివారంనాడు ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి చైర్మన్‌గా పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవహరించనున్నారు. కమిటీలో సభ్యులుగా వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పరిశ్రమలు, ఐటీ, మున్సిపల్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, నీటిపారుదల, మార్కెటింగ్ శాఖల మంత్రి హరీష్‌రావు,ఆర్థిక శాఖ మంత్రి ఈటెల రాజేందర్, న్యాయ,దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రక రణ్‌రెడ్డి, రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ఈ కమిటీ పంచాయితీరాజ్ బిల్లుతో పాటు సహకార సంఘాలపై అధ్యయనం చేయనుంది. దేశానికే ఆదర్శంగా తెలంగాణ పంచాయితీరాజ్ చట్టంఉంటుందని,ఆ దిశగా పకడ్బందీగా చట్టానికి రూపకల్పన జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.కాగా, గతకొద్ది రోజులుగా కొత్త పంచాయితీరాజ్ చట్ట రూపకల్పనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ కసరత్తు చేస్తోంది.కాగా, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణాలో స్థానిక సంస్థలను బలో పేతం చేసేలా చట్టం ఉండాలని ప్రభుత్వ కమిటీ భావిస్తోంది.ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్న పంచాయితీ రాజ్ చట్టాలను అధ్యయనం చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తెలంగాణాలో ప్రభుత్వం రూపొందించబోయే చట్టం స్థానికపాలనలో ఒకమైలురాయిగా నిలువాలని, దీని ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందాలని మంత్రి పేర్కొన్నారు. పంచాయితీరాజ్ చట్టంలో కీలక మార్పులు చేస్తూ ప్రభుత్వం నిబంధనలను తయారు చేస్తుంది. ప్రతి అంశంలో స్థానికంగా ఉండే సర్పంచ్‌లను బాధ్యులుగా ≫2

పంచాయతీరాజ్ చట్టంలో కీలక మార్పులు చేస్తూ ప్రభుత్వం నిబంధనలను తయారు చేస్తోంది. ప్రతి అంశంలో స్థానికంగా ఉండే సర్పంచ్‌లను బాధ్యులుగా చేస్తూ నియమ, నిబంధనలను తయారు చేస్తోంది.

జూబ్లీహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

తప్పతాగి కారుతో స్కూటీని ఢీకొట్టిన యువకుడు

మహిళ మృతి, మరో ఇద్దరికి గాయాలు 6లో



బాధ్యతలు స్వీకరిస్తున్న కమిషనర్ అనురాధ

బెజవాడ దుర్గమ్మ ఆలయ కొత్త ఇఒగా అనురాధ

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 7, ప్రభాతవార్త: విజయవాడ దుర్గమ్మ ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలను దేవాదాయ శాఖ కమీషనర్ వైవి అనురాధ ఆదివారం చేపట్టారు. ముందుగా ఆవిడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఆమెకు వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. అనంతరం కమీషనర్ ఇఒ కార్యాలయానికి చేరుకుని అక్కడ ఆలయబాధ్యతలను స్వీకరించారు. ఆలయ బాధ్యతలను కమీషనర్‌కు అప్పగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు ఆదివారం అందాయి. ఈ మేరకు అనురాధ నూతన ఇఒగా బాధ్యతల స్వీకరించడం జరిగింది. ఆలయంలో తాంత్రిక పూజలు చేసినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి గత ఇఒ సూర్యకుమారిని బదిలీ చేసి, సాధారణ పరిపాలన శాఖకు సరెండర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మార్చిలోగా కొత్త గోదాములు

- పంటల దిగుబడి, మద్దతు ధరలపై అధ్యయనం
- వివిధ రాష్ట్రాల్లో పర్యటించి పరిస్థితులపై అంచనా
- మార్కెటింగ్ ఉన్నతాధికారులకు ఆదేశాలు
- కొత్త లైసెన్స్‌ల జారీకి చర్యలు చేపట్టాలి
- మార్కెటింగ్‌శాఖ సమీక్షలో మంత్రి హరీష్



ఆదివారం హైదరాబాద్‌లో మార్కెటింగ్ శాఖపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలో పంటల దిగుబడి, మద్దతు ధర, మార్కెటింగ్ విధానాలపై అధ్యయనం చేయాలని మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులను ఆ శాఖ మంత్రి టి.హరీష్‌రావు ఆదేశించారు. ఇ ందుకోసం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, గు జరాత్, హర్యానా తదితర రాష్ట్రాల్లో ఉన్నతాధికారుల బృందం పర్యటించాలని సూచించారు. బీఆర్‌కే భవన్‌లోని మార్కెటింగ్ డైరెక్టర్ కార్యాలయంలో ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మా ట్లాడుతూ ఆయా రాష్ట్రాల్లో వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయాలు పండించే రైతులకు ప్రభుత్వాల నుంచి లభిస్తున్న కనీస మద్దతు ధరలపై అధ్యయనం చేయాలని సూచించారు. పంగల దిగుబడి, వాటి కొనుగోలు విధి విధానాలు, మంచి పద్దతులను కూడా పరిశీలించాలన్నారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త విధానాలను ప్రవేశ పెట్టడానికి వీలుగా ఈ నెల 13వ తేదీలోగా అధికారుల బృందం నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రైస్, జిన్నింగ్, పప్పు, అయిల్ మిల్లుల వివరాలు వాటి మిల్లింగ్ సామర్థ్యం ఆయా ప్రదేశాలలో అంచనా వేసిన వివిధ పంటల ఉత్పత్తులు తదితర వివరాలను ఈ నెల 13వ తేదీలోగా సంబం ధించి జిల్లా మార్కెటింగ్ అధికారులు ప్రధాన కార్యాలయానికి సమర్పించాలన్నారు. మన కూరగాయాల విక్రయ కేంద్రాలను జీహెచ్ఎంసీ సమీకృత మార్కెట్‌లలో అనువైన మెట్రో రైల్వేస్టేషన్లలలో త్వరగా ప్రారంభించాలని ఆదే శించారు. మన కూరగాయాల విక్రయ కేంద్రాలలో ఆర్గానిక్ కూరగాయాలను సేంద్రియ బియ్యం అమ్మడానికి సంబంధిత రైతులను ప్రోత్సాహించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 330 నాబార్డు గోదాములలో 18 గోదాముల నిర్మాణం మార్చిలోగా ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ఆదేశించారు. మూడవ దశలో నిర్మిస్తున్న 34 గోదాముల నిర్మాణం త్వరగా పూర్తియ్యేలా చూడాలన్నారు. స్థల వివాదం ఉన్న దోదాములకు సంబంధించి సంబంధిత జిల్లా కలెక్టర్లతో మాట్లాడి స్థలం వెంటనే కేటాయించేటట్లు చూసి నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సూర్యాపేట, చివ్వెంల తదితర ప్రదేశాలలో గోదాముల నిర్మాణానికి స్థల విషయంలో ఉన్న సమస్యలపై మంత్రి జగదీశ్వర్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సమస్యను తొందరగా పరిష్కరించి స్థలం కేటాయించేలా చూడాలని కోరారు. నిర్మాణాలు పూర్తయిన గోదాములను సంబంధిత మార్కెట్ కమిటీలకు వెంటనే అప్పగించాలన్నారు. కొత్తగా నిర్మించిన నాబార్డు గోదాములను సంబంధిత జిల్లా జాయింట్ కలెక్టర్లతో మాట్లాడి పౌర సరఫరాలశాఖ భారత కాటన్ కార్పొరేషన్, భారత ఆహార సంస్థ తదితర ≫2

కాంగ్రెస్‌లో చేరే పెద్దలెవరు?

పార్టీలో వలసలకు సన్నాహాలు

సంక్రాంతి తరువాత పెద్ద ఎత్తున చేరికలు

అధికారమే లక్ష్యంగా వ్యూహాత్మక అడుగులు

నేరుగా రంగంలోకి పార్టీ అధిష్టానం

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొనబోతోందన్న సర్వేల సమాచారం మేరకు పార్టీ అధిష్టానం నేరుగా రంగంలోకి దిగి పార్టీ పరిస్థితులను అంచనా వేస్తోంది. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా అన్ని హంగులు సమకూర్చుకోవడానికి సన్నాహాలు చేస్తోంది. అన్ని పార్టీల నుంచి బలమైన నేతలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడానికి అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ≫2



ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్న డిప్యూటీ సిఎం కడియం

రాష్ట్రంలో విద్యకు పెద్దపీట

- దేశంలో ఎక్కడా లేని విద్యాభివృద్ధికి కృషి
- నాగర్ కర్నూల్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో విద్యాశాఖ మంత్రి కడియం

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి తెలిపారు. విద్య కోసం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అధిక నిధులను ఖర్చు చేస్తున్నట్లు చె ప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఆదివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో విద్యాశాఖ మంత్రి కడియం పాల్గొన్నారు. ప్రధానంగా పదర మండలం రాయలగండి గ్రామంలో 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటిహాల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు హెల్త్‌కిట్లను పంపిణీ చేశారు. అమ్రాబాద్ జడ్పీ ≫2

కాంగ్రెస్‌లో చేరే పెద్దలెవరు?

ఇచ్చింది. ఫలితంగానే కాంగ్రెస్ పార్టీలోకి వలసలను ప్రోత్సహిస్తోంది. దీని కోసం రాష్ట్ర పార్టీ నేతలు నియోజకవర్గాలు, జిల్లా నేతలను, సీనియర్ నేతలను పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, బలమైన నేతలను పార్టీలో చేర్చుకునేందుకు పార్టీ అధిష్టానమే నేరుగా రంగంలోకి దిగుతోందనే తెలుస్తోంది.సంక్రాంతి తరువాత పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి వలసలు వస్తున్నట్లు టిపిసిసి ముందస్తు సంకేతాలు ఇస్తోంది. అధికారమే లక్ష్యంగా పెద్ద నేతలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా అధికార టిఆర్ఎస్ పార్టీ గట్టిషాక్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. టిఆర్ఎస్ పార్టీలో ఉంటే భవిష్యత్తులో తమకు టికెట్ కూడా వచ్చేలా లేదనే భావిస్తున్న నేతలు కాంగ్రెస్ పార్టీకి టచ్‌లో ఉంటూ పార్టీ మారడానికి సిద్ధపడుతున్నారని సమాచారం. ఇటు టిపిసిసితో, అటు పార్టీ అధిష్టానంతో ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సంక్రాంతి తరువాత కాంగ్రెస్‌లో చేరేదెవరని సర్వాత్రా చర్చ జరుగుతోంది.

మరోవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలోపేతం కోసం కాంగ్రెస్ పార్టీ మూడంచెల వ్యూహాన్ని అనుసరించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిలో భాగంగా బలమైన సామాజిక వర్గాలను, వాటిని ప్రభావితం చేసే నేతలను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. తెలంగాణ ఏర్పడ్డక అధికార పక్షంను వ్యతిరేకించే వర్గాలను సంఘటితం చేసేందుకు ఇప్పటికే కార్యచరణ సిద్ధం చేసింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలను తమవైపుకు తిప్పుకునేందుకు పావులు కదుపుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ఎస్సీలకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కలిసిన సందర్భంలోనూ నేరెళ్లలో దళితులపై సంఘటనను పదే పదే ప్రస్తావించినట్లు సమాచారం. అంతే కాకుండా మందకృష్ణను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ విడుదల చేయాలని గవర్నర్‌ను కోరడం వెనుక కూడా దళిత వర్గాలకు తమ మద్దతు ఉంటుందనే సంకేతాన్ని ఇచ్చారు. గతకొంతకాలంగా మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం 12శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని ప్రకటించి ఇప్పటి వరకు అమలు చేయలేదని విమర్శలు చేస్తూ వస్తోంది. ఆ వర్గాలు కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమకు భద్రత లేకుండా పోతోందనే అసహనంతో ఉన్నారనే వాదన ఉంది. ఇటీవల మహారాష్ట్రలోని పూణేలో జరిగిన ఎన్నికల్లో ప్రధానంగా ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికాయి. జాతీయ స్థాయిలో బిజెపిని ఎదుర్కోవడానికి ఎంఐఎంకు మద్దతు ఇవ్వడం కంటే ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడమే మంచిదనే భావన ఆయా వర్గాల్లో వ్యక్తమవుతున్న తెలుస్తోంది. టిఆర్ఎస్ సర్కార్ మైనార్టీల కోసం పథకాలు తీసుకువస్తున్నప్పటికీ, ఆ వర్గాల అంతిమ లక్ష్యం బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనే ఆలోచనతో ఉన్నాయని సమాచారం. దశాబ్ధాల తరబడి బిసి ఉద్యమాన్ని నడిపిన ఆర్. కృష్ణయ్యను పార్టీలోకి చేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కృష్ణయ్యను పార్టీలో చేర్చుకోవడం ద్వారా బిసివాదాన్ని బలపరుస్తున్నామనే సంకేతాన్ని ఇవ్వనుంది. సంక్రాంతి తరువాత ఆయన్ను పార్టీలో చేర్చుకోవడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

తెలంగాణ రాష్ట్రం వచ్చా క రెడ్డి సామాజిక వర్గానికి అధికారం దక్కలేదని ఆయా వర్గాల్లో అసహనం వ్యక్తమవుతోంది. ఉత్తర తెలంగాణలోని వరంగల్, నల్గొండ, రంగారెడ్డి, నిజామాబాద్‌లతో పాటు దక్షిణ తెలంగాణలోని మహబూబ్‌నగర్ తదితర పాత జిల్లాలోని గ్రామాల్లో పెత్తనం అంతా రెడ్డి సామాజిక వర్గానికే పరిమితమై ఉంది. గ్రామాల్లో బిసి, ఎస్సీ,ఎస్టీ వర్గా లు జానాభా ప్రకారం అధికంగా ఉన్నా రెడ్డి సామా జిక వర్గం ప్రభావం ఎక్కువగా ఉంటోంది. అయితే కాంగ్రెస్‌లో రెడ్డి సామాజిక వర్గానికి ఇప్పటికే పెద్ద వేసింది. పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్, సిఎల్పీనేత జానారెడి, ఉపనేతలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, అలాగే మండలి ఉపనేతగా పొంగులేటి సుధాకర్‌రెడ్డి అంతే కాకుండా డిసిసి అధ్యక్షుల్లోనూ రెడ్డి సమాజిక వర్గానికే అధిక ప్రాధాన్యత దక్కింది. రెడ్డి సామాజిక వర్గాలనేతలను పార్టీలోకి ఆహ్వానిస్తోంది. దీనిలో భాగంగా చేర్యాల మాజీ ఎమ్మెల్యే కొమ్మురి ప్రతాప్‌రెడ్డిని సైతం పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

బాండ్లు సబబే

లెక్కలలో లేని నగదు, నల్లధనం విరాళాల రూపంలో చేతులు మారుతోందని, సరైన లెక్కలు చూపకపోవటం వల్ల దేశం ఎంతో నష్టపోతోందని అన్నారు. చెక్కులు, అకౌంటు బదిలీలు, ఎలక్ట్రోరల్ బాండ్లు కొనుగోలు ద్వారా వారాళాలు ఇవ్వటం స్వీకరించటం రెండువైపులనుండి పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల విధానం వల్ల మొత్తం రాజకీయపార్టీలకు విరాళాలు ఇవ్వటం అనే ప్రక్రియలో విప్లవాత్మక మార్పులతోబాటు పూర్తిస్థాయి పారదర్శకత ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ఈ విధానాన్ని మరింత పటిష్టపరచేందుకు ప్రజలనుండి సలహాలను స్వీకరించటానికి సిద్ధంగా ఉందన్నారు. రాజకీయ పార్టీలకు నగదు రూపంలో విరాళాలు ఇవ్వటంవల్ల అక్రమాలకు ఆస్కారం ఉందే తప్ప అభివృద్ధికి ఆస్కారం లేదన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో అన్నింటిలో ప్రజాస్వామ్యం స్ఫుటంగా కనిపించాలని..ఎలక్ట్రోరల్ బాండ్ల వల్ల అటువంటి పారదర్శకతకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతీ ఎన్నికలలో రాజకీయపార్టీలు కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నాయని.. ఆఖర్చులకు తగ్గ ఆదాయాం ఎక్కడినుంచి వచ్చిందో తెలుసుకొనే హక్కు పౌరుడుకు ఉందన్నారు. ఇప్పటి వరకు కార్పొరేటు సంస్థలతో సహా దేశంలోని ఎవరినుండైనా రజకీయ పార్టీలు విరాళాలను స్వీకరించవచ్చు.

ఆధునీకరించిన తిరుపతి 'వార్త' కార్యాలయం ఆరంభం



ఆధునీకరించిన తిరుపతి 'వార్త' కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్న శ్రీమతి అల్కా సంఘీ, వార్త సిఎండి గిరీష్ సంఘీ చిత్రంలో ఉన్నారు.

తిరుపతి జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి: వార్త జాతీయ తెలుగు దినపత్రిక తిరుపతి కార్యాలయంలో ఆదివారం ఆధునిక వసతులతో కూడుకున్న ఎడిటోరియల్ - టెక్నికల్ డెస్క్‌ను వార్త సిఎండి గిరీష్ సంఘీ ప్రారంభించారు. ఎడిటోరియల్ డెస్క్‌ను నూతన హంగులతో ప్రత్యేకంగా రూపొందించారు. దీనిని ఆదివారం వార్త సిఎండి గిరీష్ సంఘీతో పాటు, ఆయన సతీమణి అల్కా సంఘీలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ వార్త ఉద్యోగుల పనితీరును ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత చురుకుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్త బ్రాంచి మేనేజర్ కే.శ్రీనివాసరాజు, బ్యూరో ఇన్‌చార్జి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

వార్తాఫలం

మేషం: వృత్తివ్యాపారంలో సామాన్యధనలాభాలను పొందుతారు. పుణ్యకార్య విలాసములు. నీచులతో, దుర్మార్గులతో కలహానికి అవకాశం మాత్రమే కాదు, కొన్ని నష్టాలకు కూడా అవకాశం.

వృషభం: వస్తువస్త్ర భూషణములు, వృత్తియందు ధనలాభాలు పొందుతారు. కుటుంబ సమస్యలు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.

మిథునం: ఉన్నతపదవులు అనుభవిస్తారు. అధికార సంభ్రమం చేస్తారు. వ్యాపారం తగ్గుట. రుణాలు తీర్చడానికి కొన్ని ఇబ్బందులు అవకాశం.

కర్కాటకం: ఆనందంతోపాటు ఆరోగ్యం గడుపుతారు. యత్నకార్యసిద్ధి, ప్రమోషన్స్ పొందుతారు. అధికార కోపాలకు అవకాశం. ధనలాభాలు పొందుతారు.

సింహం: ప్రమోషన్స్ పొందే అవకాశం. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. ప్రమాదాలకు అవకాశం. కార్యసిద్ధి యోగ్యతలు, ప్రత్యేకతలకు అవకాశం. విశేషగౌరవం.

కన్య: ప్రమోషన్స్ పొందే అవకాశం. కొన్నిచోట్ల ధనహానికి అవకాశం. భోజనసౌఖ్యంతో ఆనందంగా గడుపుతారు. ప్రమోషన్స్, కొన్ని ఆరోగ్య సమస్యలకు అవకాశం.

తుల: సౌఖ్యములు, వ్యాపారంలో ధనలాభాలు పొందుతారు. సామాన్య ధనలాభాలు పొందుతారు. వీలైన జీవిత విశేషాలు దారిద్ర్య సమస్యలకు అవకాశం.

వృశ్చికం: అధికార ఒత్తిడిలకు గురయ్యే అవకాశం. దుష్టుల దూరంగా ఉండడం మంచిది. ఎదురయ్యే వారివల్ల మీకు కొన్ని ఇబ్బందులు అవకాశం.

ధనుస్సు: సమస్యలకు పరిష్కారం లభిస్తాయి. స్నేహితులను కలిసి, ఆనందంగా ఉంటారు. సంతాన విషయ వర్గాలకు అవకాశం. రుణాలు చేస్తారు.

మకరం: కుటుంబ కలహాలకు అవకాశం. హానికర దారులకు అవకాశం. వస్తువస్త్రములు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం.

కుంభం: సమస్యలకు పరిష్కారం లభిస్తాయి. వ్యాపారంలో ధనలాభాలు పొందుతారు. దారిద్రసమస్యలకు అవకాశం. శత్రువులపై విజయాన్ని పొందుతారు.

మీనం: అధిక శ్రమకు అవకాశం. రుణాలు తీరుస్తారు. స్నేహితులను కలుస్తారు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఉంటుందా? లేదా?

చేస్తూ నియమ, నిబంధనలను తయారుచేస్తుంది. కొత్త నిబంధనల ప్రకారం అభివృద్ధితో పాటు తప్పు జరిగితే కూడా వారే బాధ్యులు కానున్నారు. 275 సెక్షన్‌లతో కొత్త పంచాయితీరాజ్ ముసాయిదా బిల్లును సిద్ధం చేస్తున్నారు. పంచాయితీలకు ప్రత్యేక నిధులు, అధికారాలు కల్పించనున్నారు. సర్పంచ్‌లకు అధికారాలతో పాటు బాధ్య తలను అప్పగించనున్నారు.సర్పంచ్‌లపై ఎగ్జిక్యూటీవ్ కమిటీని ప్రభుత్వం నియమించనుంది.కాగా వార్డు మెంబర్‌గా ఒకచోట నుంచి పోటీ చేయాల్సి ఉంటుంది. ఎప్పుడైనా, ఎవరైనా అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంటుంది. పచ్చదనం పరిశుభ్రత విషయంలో సర్పంచ్‌లకే బాధ్యతను అప్పగించనున్నారు. స్థానికంగా పనుల్లో ఎలాంటి లోపం జరిగినా, అక్రమ నిర్మాణాలు చేపట్టిన సర్పంచ్‌లదే బాధ్యత, వారిపైనేచర్యలు తీసుకోనున్నారు.ఒకవేళ సర్పంచ్‌లు సస్పెండ్ అయితే మండల పరిషత్‌కు గ్రామ బాధ్యతలు అప్పగించేలా చట్టాన్ని రూపొందిస్తు న్నారు. అంతేకాకుండా ఎంపిపి, జడ్పీచైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎంపిలకు, ఎమ్మె ల్యేలకు ఓటు హక్కును కల్పించనున్నారు. అదేవిధంగా కోఆప్షన్ ఎన్నిక నిబంధనలుమార్పులు చేస్తున్నారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లకు చెక్‌పవర్‌ను రద్దుచేసే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.వచ్చే యేడాది జనవరి నుంచి చెక్‌పవర్‌ను రద్దు చేసేదిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమా చారం. 2013 జూలై నెలాఖరులో పంచా యితీలకు ఎన్నికలు నిర్వహించారు. 2013 ఆగస్టు 2న పంచాయితీ సర్పంచ్‌లు బాధ్యతలు స్వీకరించారు. అయితే, ఎన్నికల నిబంధనల ప్రకారం ఆరు నెలల ముందే పంచాయితీ సర్పంచ్‌లకు చెక్ పవర్‌ను రద్దుచేసి ప్రత్యేక అధికారులకు, కార్యద ర్శులకు జాయింట్ చెక పవర్ ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలన్నింటికి ఒకేసారి ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని భావిస్తుంది. ఈ కార్యక్రమాలన్ని సక్రమంగా సాగితే 2018 ఏప్రిల్ నెలలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషనర్ రంగం సిద్ధం చేస్తుంది. అందులో భాగంగానే సర్పంచ్‌లకు 2018 జనవరి వరకు మాత్రమే చెక్ పవర్‌ను ఇవ్వనున్న ట్లు సమాచారం. ఇప్పటికే పలు పంచాయితీలలో సర్పంచ్‌లు జనరల్ ఫండ్‌ను జిరో చేశారు. ఎన్ఆర్ఈజిఎస్, పంచాయితీ నిధులతో కలిసి గ్రామాల్లో నిర్మించేసిమెంట్ రహదారుల కోసం ప్రతిపాదనలను ఇంజనీరింగ్అధికారులు వేగవంతం చేశారు.

బిగ్‌బ్యాంగ్ కాదు... బిగ్ బబుల్!

వోల్ఫ్‌రేయట్ స్టార్ అగ్ని బుడగల నుండే సౌరవ్యవస్థ

సూర్యడికన్నా 50 రెట్లు పెద్దది

ధూళి, వాయ వలయాల నుండి అన్నీ మళ్లీ పుట్టాయి

వార్త, సైన్స్‌డెస్క్: ఈ అనంత విశ్వంలో నక్షత్రాలు, గ్రహాల ఎలా ఏర్పడినాయని ప్రశ్నిస్తే స్కూల్ విద్యార్థికూడా ఠక్కున చెప్పేస్తాడు బిగ్‌బ్యాంగ్ వల్ల అని. కానీ ఇప్పుడు శాస్త్రవేత్తలు మాత్రం కానే కాదు బిగ్ బబుల్ వల్ల అని చెబుతున్నారు అమెరికా భౌతిక శాస్త్రవేత్తలు. కొత్తగా పుట్టుకు వచ్చిన ఈ బిగ్ బబుల్ (పెద్ద బుడగ) థియరీ ఏంటంటే...ఒక నక్షత్రం నశించే చివరి దశలో పేలిపోయి వ్యాకోచించి తన చుట్టూ ఉన్న మండే నక్ష త్రాలను తనలో కలుపుకుని మండి నశించే వాటిని వోల్ఫ్-రేయట్ నక్షత్రాలని అంటారు. అలాంటి నక్షత్రం ఒకటి పూర్వం పేలి పెద్ద పెద్ద అగ్ని బుడగల సృష్టిస్తూ మన స్యూడికన్నా 50రెట్ల సైజులో పెద్దదై అన్నింటినీ మింగేసిందట. అప్పుడు దాని చుట్టూ ఏర్పడ్డ ధూళి, వాయువులతో కూడిన వలయాలు కూడా పెద్ద బుడగలగా ఏర్పడినాయి. ఆ వలయాలనుండి కొత్త సౌర వ్యవస్థ ఏర్పడిందని చిగాగో విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు కనుక్కున్నారు. దాదాపుగా సౌరవ్యవస్థలోని 16శాతం మండే నక్షత్రాలన్ని ఆ వలయాలనుండే ఏర్పడినాయని ప్రతిపాదిస్తున్నారు. బిగ్‌బ్యాంగ్ థియరీకి కొద్దిగా భిన్నంగా ఉన్న ఈ కొత్త బబుల్ సిద్ధాంతంపై ప్రపంచవ్యాప్తంగా భౌతిక శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు.

మార్చిలోగా కొత్త గోదాములు

ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించేందుకు చర్యలు తీసుకో వాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలు మార్కెటింగ్ శాఖ గోదాములను అద్దెకు తీసుకోవాలని గోదాములను పూర్తిగా వినియోగంలోకి తీవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మోడల్ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ మా ర్కెటింగ్ శాఖ ద్వారా వ్యాపారస్తులను కమిషన్ ఎంజట్లకు కొత్తగా జారీచేసి లైసెన్స్‌లకు సంబంధిత వర్తకులు కమిషన్ ఏంజట్లు ఇవ్వవలసిన బ్లాంక్ పూచికత్తు విషయంలో అవగాహన కల్పించి నూతన లైసెన్స్‌లు జారీ చేయాల ని సూచించారు. వ్యాపారంలో పోటి పెంచి పంటకు ఎక్కువ ధర వచ్చేట ట్లు చూడాలని కోరారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడా వ్యాపార లైసెన్స్‌లు జారీ చేయాలన్నారు. తెలంగాణలోని వివిధ వ్యవసాయ మా ర్కెట్‌ల నియంత్రణలో నడుస్తున్న పశువుల మార్కెట్ల ద్వారా మార్కెట్ ఫీజు వసూలు సక్రమంగా లేవన్నారు. గ్రామ పంచాయతీలలో నిర్వహించే పశువులు మార్కెట్లలో సంవత్సరానికి కోట్ల రూపాయలలో ఆదాయాలు వస్తుంటే మార్కెట్ కమిటీల పశువుల మార్కెట్ల ద్వారా లక్షలలో ఆదాయం వస్తుందాని అసంతృప్తిని వ్యక్తం చేశారు. మార్చిలోగా అన్ని పశువులు మారె ్కట్లను ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీ చేయాలన్నారు. మార్కెట్ ఫీజు వసూలు పెరి గే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్‌శాఖలో చాలా కాలంగా వివిధ హోదాలలో ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న పనిభారం అలాగే రాబోయే రోజుల్లో కోటి ఎకరాల సాగు ఫలితంగా వచ్చే ఉత్పత్తి ఆదారంగా పనిభారం అంచనా వేయాలన్నారు. సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, సంయుక్త సంచాలకులు లక్ష్మణుడు, రవికుమార్, మార్కెట్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రెండున్నర కోట్ల ఎకరాలుపైగా భూ ప్రక్షాళన

పూర్తి చేసినందుకు రెవెన్యూ అధికా రులను సిఎం అభినందించారు కూడా.జనవరి 26న లేదా వీలైనంత తొందరలో రైతులకు కొత్తపాస్ పుస్తకాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటి నుంచి భూముల క్రయ,విక్రయాలు జరిగిన వెంటనే ఆ వివరాలు రాష్ట్ర అధికారుల వద్ద కూడా నమో దు కావాలని కెసిఆర్ చెప్పారు. భూముల మ్యుటేషన్ అధికారం కూడా ఎమ్మార్వోలకే అప్పగిస్తున్నా మని, ఇక ఆర్డీవోల దగ్గరికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఎంతో కాలంగా గందరగోళంగా ఉన్నా భూరికార్డుల వివరాలు భూ ప్రక్షాళనతో పరిష్కారం చూపడమే కాకుండా భూముల వివరాలు పక్కగా తేలడంతో ప్రభుత్వ పంపిణీ చేయనున్న పెట్టుబడికి దారులు సుగమయ్యాయి.

భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా జిల్లాల వారీగా చూస్తే పరిశీలించిన భూములు, క్లీయర్ అయిన భూములు, అందులో వ్యవసాయయోగ్యమైన భూముల వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లాల పేర్లు	వెరిఫైడ్ భూ.	క్లీయర్ భూ.	వ్యవసాయ భూ.
ఆదిలాబాద్	9,01,079.33	8,62,537.17	3,56,633.09
భద్రాద్రి కొత్తగూడెం	17,03,181.06	14,70,566.38	2,19,694.18
జగిత్యాల	6,88,816.37	6,86,228.67	4,19,689.36
జనగాం	5,66,304.38	5,12,352.39	4,38,034.17
జయశంకర్ భూపాలపల్లి	13,19,738.00	12,03,705.00	5,17,238.00
జోగులాంబ గద్వాల	5,93,431.19	5,63,438.20	4,23,705.08
కామారెడ్డి	8,72,297.07	8,36,556.71	4,48,019.34
కరీంనగర్	5,10,460.29	4,71,191.33	3,56,456.15
ఖమ్మం	10,71,108.14	9,57,050.72	6,15,066.06
కొమురంభీమ్ అసిఫాబాద్	8,44,210.98	6,48,269.47	2,84,298.45
మహబూబాబాద్	6,66,216.24	5,81,659.50	3,74,519.19
మహబూబ్‌నగర్	12,72,836.15	12,30,447.38	9,55,762.02
మంచిర్యాల	9,92,353.29	9,26,021.20	3,36,053.33
మెదక్	6,85,289.23	6,38,034.33	2,80,605.32
మేడ్చల్ మల్కాజగిరి	2,64,848.28	2,52,719.38	78,627.27
నాగర్‌కర్నూల్	11,38,059.13	10,87,883.94	7,21,146.32
నల్లగొండ	16,56,538.20	15,60,503.01	11,11,821.02
నిర్మల్	8,65,625.14	8,43,008.38	4,57,243.36
నిజామాబాద్	9,42,290.04	8,76,153.63	6,02,706.02
పెద్దపల్లి	4,36,676.23	4,11,026.64	2,37,963.24
రాజన్న సిరిసిల్ల	4,54,895.32	4,41,758.83	2,42,776.26
రంగారెడ్డి	12,78,913.10	12,09,962.39	7,78,212.16
సంగారెడ్డి	10,90,812.34	10,57,989.34	7,37,292.26
సిద్దిపేట	8,83,264.21	8,23,178.96	5,60,453.26
సూర్యపేట	8,86,080.08	8,41,863.34	6,25,790.16
వికారాబాద్	8,72,076.37	8,12,344.40	5,82,677.20
వనపర్తి	5,34,725.19	4,94,890.46	3,40,947.13
వరంగల్ అర్బన్	3,13,092.34	3,01,414.04	2,19,413.05
వరంగల్ రూరల్	5,08,304.24	4,64,053.87	3,31,874.21
యాదాద్రి భువనగిరి	7,84,524.06	7,41,838.38	5,58,209.31
మొత్తం	**2,55,98,091.19**	**2,38,08,650.04**	**1,42,12,826.17**

సంగారెడ్డి జిల్లాలో ట్రైనీ కలెక్టర్ల పర్యటన: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే రికార్డులు ప్రక్షాళనను 2017 బ్యాచ్‌కుచెందిన ట్రైనీకలెక్టర్లు పరిశీలించారు. సంగారెడ్డిజిల్లా కంది మండలంలో మామిడిపల్లిలో 20మంది ట్రైనీ కలెక్టర్లు పర్యటించారు.
సమగ్రభూసర్వే గురించి గ్రామస్తులతో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా రేషన్ షాపుల్లో అవలంభిస్తున్న బయోమెట్రిక్ విధానంపై ట్రైనీ కలెక్టర్లు మెచ్చుకున్నారు.

వారం - వర్జ్యం

8-1-2018 సోమవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, పుష్యమాసం కృష్ణపక్షం
సప్తమి మ. 3.46
హస్త రా. 1.46
రా. ఉ. 7.30-9.00
యమ. ఉ. 10.30-12.00
వ. ఉ. 9.47-11.25

రాష్ట్రంలో విద్యకు పెద్దపీట

పాఠశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళన ంలో కడియం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తర్వాల అచ్చంపేట నగర పంచాయతీ పరిధిలోని మిషన్ భగీరథ కార్యక్రమానికి కూడా ఈ సందర్భంగా శంకుస్థాపన చేశారు. ఆయా సందర్భాల్లో కడియం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడడానికి పూర్వం 316 గురుకులాలుంటే రాష్ట్రం ఏర్పాటు తర్వాత మూడేళ్లల్లో 544 గురుకులాలను ఏర్పాటు చేశామన్నారు. తెలంతగాణ అదేవిధంగా పరిపాలన సౌలభ్యం కోసం కొత్త మండలాలు, జిల్లాలు ఏర్పాటు చేసుకున్నందున కొత్త మండలాలకు 84 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను కొత్త గా తెచ్చుకున్నామని చెప్పారు. ప్రస్తుతం దేశంలో ఎక్కువగా ఈ విద్యాలయాలు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. అంతేకాకుండా కేజీబీవీలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం 370 కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు. నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మంచి పోషకాహారాన్ని కూడా ఇస్తున్నామన్నారు. వారానికి రెండుసార్లు మటన్, నాగులుసార్లు చికెన్, ప్రతిరోజు గుడ్డు, నెయ్యినిస్తున్నామని మంత్రి వివరించారు. చలి కాలంలో స్నానాల కోసం హీట్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటు తాగునీటి కోసం ఆర్వోప్లాంట్ సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ మేషిన్లు, కంప్యూటర్లు, ప్రాక్టికల్ ల్యాబ్స్, స్పోర్ట్ మెటీరియల్ అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇంటి దగ్గనే నల్లా ద్వారా మంచినీరు అందించే గొప్ప కార్యక్రమం మిషన్ భగీరథ ఇప్పటికే దేశంలో అందరి ప్రశంసలు పొందిందన్నారు. అచ్చంపేటలో 38.50 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మిషన్ భగీరథ కార్యక్రమానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమన్నారు. దేశంలో అత్యంత ఎక్కువగా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్రం తెలంగాణే ముందుంజలో ఉందన్నారు. కార్యక్రమాల్లో మాజీ మంత్రిరాములు, అచ్చంపేట శాసనసభ్యులు గువ్వల బాలరాజ్ తదితరలు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:134 DrawDate on:07/01/18

SINGAM SERIES
1st Prize Rs.50000/- 294643
2nd Prize Rs.7000/- 64661
3rd Prize Rs.3500/-
04516 05153 20786 22065 24128
42630 54561 68361 93151 96268
4th Prize Rs.200/-
0232 1240 1313 3958 6003 7023 7583
8073 8500 9886
5th Prize Rs.100/-
0059 1580 4247 4470 4591 5219 6794
6978 9460 9781
6th Prize Rs.50/-
0085 1371 2490 4344 5718 7343 8495
0212 1404 2682 4553 5946 7365 8579
0241 1651 2963 4822 6041 7538 8690
0343 1751 3104 4887 6134 7555 8728
0481 1905 3300 5167 6159 7677 8797
0625 1914 3457 5198 6295 7680 9258
0639 1962 3483 5227 6374 7698 9410
0659 2099 3661 5233 6453 7912 9538
0868 2155 3687 5266 6466 7921 9842
0935 2289 3799 5285 6520 8015 9977
0975 2346 3815 5446 6766 8050
1034 2347 3859 5515 6840 8291
1078 2399 4033 5526 7057 8377
1233 2435 4074 5541 7112 8412
1331 2484 4183 5664 7311 8451

KUIL SERIES
1st Prize Rs.50000/- 677876
2nd Prize Rs.7000/- 61664
3rd Prize Rs.3500/-
19397 21890 24079 34038 43292
49200 76781 82733 88134 97596
4th Prize Rs.200/-
2181 2211 2972 3240 3388 6154 6313
7938 9389 9420
5th Prize Rs.100/-
0765 1426 2542 3543 3961 4174 7138
7718 8390 8637
6th Prize Rs.50/-
0088 1532 3235 4528 6748 8049 8844
0167 1592 3304 4804 6769 8094 8902
0171 1606 3360 4841 6835 8096 9165
0333 1768 3516 4913 6923 8122 9360
0352 1961 3523 4915 7148 8169 9490
0405 2021 3736 5125 7192 8253 9497
0444 2038 3790 5287 7228 8317 9573
0528 2058 3846 5462 7394 8362 9594
0585 2200 4053 5731 7396 8370 9668
0752 2201 4107 5808 7502 8469 9696
0836 2272 4192 5884 7619 8476
1003 2479 4229 5945 7627 8494
1324 2596 4440 5956 7716 8587
1445 2669 4456 6039 7866 8732
1459 2968 4477 6694 7914 8841

ROSA DEER SILVER SUNDAY
Draw No:134 DrawDate on:07/01/18

ROSA SERIES
1st Prize Rs.50000/- 896152
2nd Prize Rs.7000/- 34979
3rd Prize Rs.3500/-
00365 09367 25305 57412 59733
60783 69445 70200 82369 96172
4th Prize Rs.200/-
3286 4567 4864 4908 6033 6206 6353
8763 8796 9401
5th Prize Rs.100/-
2768 3263 3346 3500 4464 4536 7298
7529 7975 8556
6th Prize Rs.50/-
0023 1133 3607 4595 5897 7523 8554
0027 1144 3729 4652 5913 7691 8706
0065 1439 3774 4699 6166 7704 9343
0251 1507 3939 4934 6216 7741 9347
0267 1596 3994 4946 6667 7807 9416
0699 2026 4014 5199 6701 7832 9705
0724 2092 4021 5230 6779 7908 9765
0735 2173 4027 5328 7124 7911 9769
0806 2416 4067 5393 7222 8013 9796
0905 2533 4121 5504 7296 8020 9885
0913 2697 4185 5530 7330 8063
0946 2744 4461 5656 7357 8064
1018 2864 4493 5689 7392 8102
1076 3103 4521 5721 7393 8491
1100 3570 4526 5828 7397 8553

DEER SERIES
1st Prize Rs.50000/- 911156
2nd Prize Rs.7000/- 28030
3rd Prize Rs.3500/-
05779 10877 18392 21468 26642
54585 58611 65010 71122 94106
4th Prize Rs.200/-
0002 0119 2865 4548 5671 5762 5964
6306 8155 9095
5th Prize Rs.100/-
0215 2074 4988 5385 6437 6875 7145
7156 7659 8202
6th Prize Rs.50/-
0126 2126 3250 4811 6277 7584 9187
0245 2267 3311 4861 6278 7602 9205
0252 2291 3428 4910 6298 7707 9256
0274 2469 3744 5111 6350 7848 9446
0574 2480 3750 5120 6410 8341 9574
0756 2485 3862 5311 6604 8389 9604
0957 2827 3990 5340 6723 8405 9658
1030 2929 4001 5372 6831 8416 9738
1236 2941 4073 5470 6972 8425 9776
1357 3003 4086 5634 7036 8565 9795
1424 3031 4151 5924 7038 8570
1696 3080 4291 5988 7108 8581
1951 3145 4582 5991 7316 8898
1963 3193 4681 6196 7543 9003
2123 3234 4785 6222 7578 9138

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:134 DrawDate on:07/01/18

THANGAM SERIES
1st Prize Rs.50000/- 598124
2nd Prize Rs.7000/- 23168
3rd Prize Rs.3500/-
04879 09914 12809 35071 36217
59728 69003 72876 95551 98288
4th Prize Rs.200/-
0169 2168 3651 4199 6042 8140 8468
8681 8747 9154
5th Prize Rs.100/-
0855 0954 2591 5438 5538 5602 6057
6348 6846 9049
6th Prize Rs.50/-
0141 1061 2385 4266 5877 7626 8927
0285 1187 2499 4326 6380 7629 8941
0338 1230 2526 4484 6524 7664 9047
0383 1280 2824 4538 6613 7744 9147
0391 1343 2958 4593 6838 7964 9237
0504 1492 3001 4852 6922 8120 9491
0532 1595 3092 5144 6928 8146 9518
0580 1663 3098 5170 7039 8192 9617
0657 1694 3171 5296 7060 8310 9722
0683 1932 3262 5347 7157 8385 9903
0767 1965 3531 5391 7183 8466
0788 2136 3609 5474 7435 8504
0881 2300 4129 5651 7442 8506
0893 2325 4166 5706 7456 8739
1060 2342 4225 5744 7547 8924

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 727119
2nd Prize Rs.7.000/- 32736
3rd Prize Rs.3.500/-
02259 17006 23983 33837 61739
68878 70754 75027 90980 94709
4th Prize Rs.200/-
0665 1172 2228 2771 5118 5270 5707
7360 8515 9418
5th Prize Rs.100/-
1146 2644 3719 4392 4557 4779 5018
6757 8975 9372
6th Prize Rs.50/-
0220 1466 3644 5282 6658 7457 8623
0360 1574 3746 5330 6763 7541 8811
0441 1611 3816 5368 6847 7599 9037
0480 1665 3930 5513 6872 7628 9146
0518 2054 3956 5584 6981 7768 9216
0540 2186 4042 5822 6989 7813 9265
0577 2327 4096 6111 7001 7860 9459
0624 2377 4163 6153 7013 7986 9660
0941 2510 4190 6181 7052 8000 9801
1085 3064 4438 6198 7071 8276 9854
1164 3112 4599 6214 7243 8289
1254 3163 4968 6228 7271 8306
1294 3248 5095 6388 7277 8323
1327 3283 5191 6396 7348 8335
1352 3426 5192 6654 7406 8404

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:134 DrawDate on:07/01/18

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 851164
2nd Prize Rs.7.000/- 69677
3rd Prize Rs.3.500/-
15073 19548 32862 40027 41213
60631 63925 65444 80671 84210
4th Prize Rs.200/-
0070 0533 0958 2640 2714 2868 3867
4303 5668 9845
5th Prize Rs.100/-
1215 1927 2312 2893 3135 5546 5560
6618 6715 7631
6th Prize Rs.50/-
0098 1443 2486 4368 5880 7620 9014
0160 1523 2670 4390 5921 7869 9032
0172 1609 2807 4458 6005 7885 9156
0187 1631 2808 4771 6162 7928 9422
0189 1702 3045 4848 6256 8200 9463
0206 1763 3061 4881 6392 8241 9472
0246 1950 3147 5089 6506 8312 9734
0284 1973 3192 5130 6553 8441 9797
0375 2085 3321 5319 6559 8444 9970
0411 2156 3336 5342 6822 8687 9992
0437 2175 3375 5479 6916 8730
0460 2256 3590 5516 7061 8731
0686 2408 3773 5733 7314 8771
0875 2455 3825 5855 7519 8887
0994 2481 3834 5876 7532 8994

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 177640
2nd Prize Rs.7.000/- 84680
3rd Prize Rs.3.500/-
00797 13718 17329 37590 40101
57236 75498 83798 87414 96905
4th Prize Rs.200/-
0695 0782 2635 3024 3129 3922 5255
7904 9296 9715
5th Prize Rs.100/-
0047 0302 2907 4597 6672 6942 7384
8697 8703 9654
6th Prize Rs.50/-
0038 2142 3270 4663 5986 7614 9456
0159 2162 3330 4823 6043 7617 9565
0201 2174 3435 4836 6247 7646 9608
0205 2304 3445 4965 6289 7764 9618
0253 2310 3747 4984 6538 7786 9678
0353 2339 3858 5294 6586 7934 9726
0729 2400 3946 5345 6760 8143 9855
0882 2448 3988 5375 6815 8174 9880
1411 2503 4088 5496 6897 8184 9906
1489 2517 4186 5532 6931 8231 9918
1798 2774 4252 5643 7074 8508
1873 2947 4402 5734 7085 8743
1902 2999 4550 5741 7102 8872
1997 3026 4600 5940 7122 9268
2098 3085 4620 5985 7465 9436

ఉత్సాహంగా రన్ ఫర్ గర్ల్‌చైల్డ్...

హాజరైన కేంద్రమంత్రి మహేశ్‌శర్మ, రాష్ట్రమంత్రి ఈటల



రన్‌లో ఉత్సాహంగా పాల్గొంటున్న ఔత్సాహికులు

గచ్చిబౌలి, జనవరి 7 ప్రభాతవార్త: గచ్చిబౌలిలోని జీఎంసి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన రన్ ఫర్ గర్ల్ చైల్డ్ ఆదివారం ఉదయం ఉత్సాహంగా సాగింది. కిషోర్ వికాస్ - బాలికా సాధికారతపై అవగాహన కల్పించేందుకు సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌లో దాదాపు 7వేల మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు, చిన్నారులు, విద్యార్థులు భారీ ఎత్తున పాల్గొని రన్ చేశారు. 5కె,10కె,21కె వంటి మూడు విభాగాల్లో ఈ రన్‌ను నిర్వహించారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమైన రన్ హెచ్‌సియు, ఐటి కారిడార్, గౌలిదొడ్డి ప్రాంతాల మీదుగా తిరిగి స్టేడియంకు చేరుకుంది. ఆదివారం ఉదయం ఈ రన్‌ను కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి మహేశ్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల సంరక్షణ, విద్య కోసం సేవా భారతి చేపడుతున్న కార్యక్రమాలను ... ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కిషోర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా లబ్ధిపొందుతున్న దాదాపు 400మంది నగరానికి చెందిన పేద విద్యార్థులు సైతం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, నటుడు విజయ్ దేవరకొండ, జైళ్ల శాఖ డిజి వికె.సింగ్, మహారాష్ట్ర ఐజి లక్ష్మీనారాయణలు హాజరై రన్‌లో పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సేవా భారతి ప్రధాన కార్యదర్శి రఘునాథ్ వీరబెల్లి మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద విద్యార్థులకు కిషోర్ వికాస్ సెంటర్లలో ఉత్తమమైన విద్యను అందించడంతో పాటు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని, దాదాపు 400సెంటర్ల ద్వారా సేవా భారతి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో వివిధ ప్రాంతాల్లో 100 కిషోర్ వికాస్ సెంటర్లు పనిచేస్తున్నాయని, బాలికల విద్య, పేదల బస్తీల్లో చిన్నారులకు ఆరోగ్య సహాయం, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, చిన్నారులు పాల్గొన్నారు.



మంటల్లో దగ్ధమవుతున్న స్కూల్ బస్సులు

మియాపూర్‌లో భారీ అగ్నిప్రమాదం...

మూడు స్కూల్ బస్సులు దగ్ధం

మియాపూర్, జనవరి 7 ప్రభాతవార్త: మియాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు స్కూల్ బస్సులు దగ్ధమయ్యాయి. నిర్మానుష్య ప్రదేశంలో నిలిపి ఉంచిన బస్సులకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని కాలి బూడిదయ్యాయి. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మియాపూర్ జనప్రియనగర్‌లో ఉన్న జనప్రియ ఒలంపియాడ్ స్కూల్‌కు చెందిన ఐదు బస్సులను స్కూల్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పార్కు చేసి ఉంచారు. కాగా ఆదివారం స్కూల్‌కు సెలవు కావడంతో మధ్యాహ్నం బస్సుల వద్ద ఎవరూ లేరు. మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో బస్సులకు ఒక్కసారిగా నిప్పంటుకుంది. ఇందులో మూడు బస్సులు మంటలకు ఆహుతికాగా విషయం గమనించిన స్థానికులు మరో రెండు బస్సులను అక్కడి నుంచి పక్కకు తప్పించారు. వెంటనే మియాపూర్ పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించగా సంఘటనా స్థలికి చేరుకున్న ఫైరింజన్లు మంటలను అదుపులోకి తీసుకువచ్చినా అప్పటికే మూడు బస్సులు అగ్నికి ఆహుతయ్యాయి. మరో రెండు బస్సులు పాక్షికంగా దెబ్బతిన్నాయి. కాగా గతంలో సైతం ఇదే ప్రాంతంలో నిలిపి ఉంచిన ఇదే స్కూల్‌కు చెందిన బస్సులు అగ్ని ప్రమాదంలో కాలి బూడిద కావడం విశేషం. ఈమేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

పవన్ కళ్యాణ్ క్షుద్ర పూజలు చేశారు

కత్తి మహేష్ మరో ఆరోపణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహేష్

పంజాగుట్ట, జనవరి 07 ప్రభాతవార్త: జనసేన అధినేత పవన్‌కళ్యాన్ అభిమానులు సామాజిక మాధ్యమాలలో తనపై చేస్తున్న దాడులు, ఆరోపణలపై పవన్‌కళ్యాన్ స్పందించాలని కత్తి మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పవన్‌కళ్యాణ్ ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో చర్చలకు రావాలని కత్తి మహేష్ సవాల్ చేశారు. ఈ నేపథ్యలో ఆదివారం కత్తి మహేష్ ప్రెస్‌క్లబ్‌లోకు వచ్చారు. విషయం తెలుసుకున్న పవన్ అభిమానులు ప్రెస్‌క్లబ్ వద్ద నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చర్చలకు పవన్‌కళ్యాణ్‌ను పలిచానని ఆయన అభిమానులను కాదన్నారు. పవన్ అభిమానులు తనపై సామాజిక దాడి చేస్తున్నారని, తన కుటుంభసభ్యులపై వెబ్‌సైట్‌లలో తప్పుడు రాతలు రాస్తున్నారని ఆరోపించారు. తన సమస్యకు పవన్‌ను పరిష్కారం వస్తుందనుకున్నానని కానీ పవన్ ఒక్క మాట కూడా మాట్లడటం లేదనారు. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. అభిమానులను నియంత్రించలేని పవన్ రాష్ట్రాన్ని ఏం పాలిస్తాడని విమరిశంచారు. తాను చర్చలకు సిద్ధంగా ఉన్నా పవన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశి ్నంచారు. ఫ్యాన్స్ ఉన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాడని ఆరోపించారు. తాను పవన్‌కు పది ప్రశ్నలు వేశానని ఇప్పటి వరకూ సమాదానం మాత్రం చెప్పలేదన్నారు. తన వెనుక ఏ రాజకీయ పార్టీ లేదని స్పష్టం చేశారు. మీడియా నుంచి డబ్బులు వస్తున్నాయని అంటున్నారని, వారు ఎందుకు ఇస్తారని ప్రశ్నించారు. అసలు పవన్ కళ్యాణ్ రాజకీయ ఆలోచన ఏమిటి, అయన వ్యక్తిత్వం ఏమిటి, నా హక్కులు అధికారం కోసం పోరాడుతున్నానని అన్నారు. సామాను ్యడిగా బతికే హక్కు నాకు లేదా, నా హక్కును కాలరాస్తారా, సామాజిక, మానసిక దాడిని ఆపండి అన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీ ఎజెండా కూడా లేదన్నారు. పూనమ్ కౌర్‌కు అంత కోపం ఎందుకు వస్తుందో తెలియదన్నారు. పూనమ్‌కు ఆరుప్రశ్నలు అడుగుతాను సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. పూనమ్‌కు బ్రాండ్ అంబాసిడర్ ఎవరి ద్వారా వచ్చింది, తిరుమలలో ఒకే గ్రోత ంతో పూజ చేసింది నిజం కాదా, పవన్ మోసం చేశాడని ఆత్మహత్యయత్నం చేసుకుంటే కాపాడింది ఎవరు, ఆసుపత్రి బిల్లు కట్టింది ఎవరు, మీ అమ్మను కలిసి పవన్ ఆమె చెవిలో ఏమని ప్రామిస్ చేశారు, దర్శకుడు త్రివిక్రమ్ అంటే ఎందుకు కోపం, క్షుద్ర మాంత్రికుడు నర్సింగ్‌తో క్షుద్రపూజలు ఏం చేశారు, ఎందుకు చేశారు అని పూనమ్‌కు ప్రశ్నల వర్షం కురిపించారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా పూనమ్‌కౌర్‌తో పాటూ మరో ఆరు మంది అమ్మాయిలకు మరో ప్రశ్న వేశారు. నాపై డిఫార్మేషన్ సూట్ వేసి నేను చేసిన ఆరోపణలను నిరూపించుకునేందుకు సిద్దంగా ఉన్నానన్నారు. నాకు ఫ్యాన్స్ అంటూ ఎవరూ లేరన్నారు. సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను మాట్లాడుతానన్నారు. నేను చేసే ఆరోపణలను సంధర్భం వచ్చినప్పుడు చూపిస్తానన్నారు. కోన వెంకట్ అంటే తనకు చాలా గౌరవం ఉందన్నారు. పవన్ వ్యక్తిగత జీవితాలపై మాట్లాడానని అంటున్నారు, నేను ఎప్పుడూ ఆయన వ్యక్తిగత జీవితంపై మాట్లాడలేదన్నారు. తనతో పాటూ రేణుదేశాయ్‌పై కూడా సామాజిక దాడి జరిగిన విషయం వాస్తవం కాదా అని ప్రశి ్నంచారు. తెలంగాణ ప్రభుత్వంపై తనకు నమ్మకం ఉందని, తన భద్రత ప్రభుత్వం చూసుకుంటుం దన్నారు. ఇది ఇలా ఉంటే మీడియా సమావేశం జరుగుతున్న సమయంలో పవన్ అభిమానులు నినాదాలు చేస్తూ అక్కడి రావడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

కత్తి మహేష్ విమర్శలపై స్పందించవద్దు.

పార్టీ శ్రేణులకు పవన్ సందేశం



హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : సినీ విమర్శకుడు కత్తి మహేశ్ వ్యవహారంపై స్పందించవద్దని జనసేన నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు జనసేన అద్యక్షుడు సినీ నటుడు పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు సందేశం పంపించినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో పవన్‌పై కత్తి మహేశ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తాజాగా హీరోయిన్ పూనమ్ కౌర్‌ను పవన్‌తో జతచేస్తూ కత్తి చేసిన ఆరోపణలు రాష్ట్రంలో సంచలనం రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జనసేన పార్టీకి చెందిన కొంతమంది నేతలు ఆదివారం పవన్ కళ్యాణ్‌ను కలిసి కత్తి మహేశ్ వ్యవహారంపై చర్చించినట్లు తెలిసింది. అన్ని విషయాలు చర్చించిన తర్వాత మహేశ్ ఆరోపణలపై ఓ నిర్ణయానికి వచ్చిన జనసేన నేతలు పవన్ కళ్యాణ్‌పై తీవ్ర ఆరోపణలు చేసున్న కత్తి మహేశ్‌ను పట్టించుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయానికి వచ్చారు. మహేశ్ ఆరోపణలపై ఎవరూ స్పందించవద్దంటూ పార్టీ శ్రేణులకు, అభిమానులకు సందేశం పంపించారు. ఈ వ్యవహారంపై సరైన సమయంలో.. సరైన వేదికపై స్పందిస్తారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

మద్య నిషేధానికి కేంద్రం ఒక విధానాన్ని అమలు చేయాలి

రాష్ట్రపతికి లేఖ రాసిన సురవరం సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: మద్యపాన నిషేధంపై జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం రాష్ట్రప తి రామ్‌నాథ్ కోవింద్‌కు ఒక లేఖ రాశారు. ఆల్కాహాల్ నిషేధం కోసం దేశ అత్యున్నత న్యాయస్థానం లక్ష రూపాయల ఫైన్ విధించినట్లు పత్రికల్లో చూసి తాను ఆశ్యర్యపోయానన్నారు. ఈ నేపథ్యంలో మద్యపాన నిషేధానికి ఒక స్పష్టమైన విధానముండాలన్నారు. ఇప్పటికే దేశంలో గుజరాత్, బీహార్, నాగాలాండ్, వంటి రాష్ట్రాలు నిషేధించగా కేరళ రాష్ట్రం నియంత్రణకు అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగంలోని అంశాలను ఆయన సో దాహరణంగా వివరించారు. రాజ్యాంగంలోని సూత్రాలను అమలు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. దేశ పరిపానలో ఈ సూత్రాలను వర్తింపచేయడం రాష్ట్రాలు బాధ్యతగా పరిగణించాలన్నారు. అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం మద్యం కారణంగా దేశంలో ప్రతి 96 నిమిషాలకు ఒకరు మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలాది మందికి అదనంగా ఆరోగ్య సమస్యలు, కుటుంబ వివాదాలకు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపానం ప్రమాదాలు, నేరాలకు ప్రధాన కారణమన్నారు. సుప్రీంకోర్టు మద్యం అమ్ముతున్నందున తీర్పును జారీ చేసి ప్రభుత్వానికి సందేశాన్ని పంపిందనే అభిప్రాయాన్ని సురవరం వ్యక్తం చేశారు. జాతీయ హై మార్గాలు సరిగా అమలు చేయనప్పటికీ, దేశంలోని అత్యధతిక న్యాయస్థానం ఉందన్నారు. పౌరుల జీవన హక్కును కాపాడడానికి దాని ఆందోళనను చూపించారని తెలి పారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం దర్శకత్వం చేయాలని సురవరం ఈ సందర్భంగా కోరారు.

నత్తనడకన దళితుల భూ పంపిణీ

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : భూమిలేని నిరుపేద దళితులకు మూడు ఎకరాల సాగుభూమి పంపిణీకి సంబంధించిన కార్య క్రమం నత్తనడకన నడుస్తోంది. అధికారుల ఆలసత్వం వల్ల మందగించిన భూ సేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఆశించిన స్థాయిలో ముందుకు పోవడం లేదని దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడం అధికారులకు తలనొప్పిగా మారింది. నిర్ణయించిన లక్ష్యంలో పదో శాతం కూడా పంపిణీ చేసే పరిస్థితులు కనిపించడం లేదు. భూ సేకరణలోనే ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్న విధంగా పాలనా యంత్రాంగం వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. భూమి లేని నిరుపేద దళితులకు మూడెకరాల సాగు భూమిని పంపిణీ చేస్తామని టిఆర్‌ఎస్ తమ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించింది. ఈ హామీతోనే టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది. అయితే ఆ తర్వాత భూ పంపిణీ చేపట్టడంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆసక్తి కనబరుచలేదనే విమర్శలు వస్తున్నాయి. దళితులకు భూ పంపిణీతో పాటు సాగుకు అవసరమయ్యే ఖర్చును కూడా ప్రభుత్వమే భరిస్తుంది. లబ్దిదారులు పంటలు పండించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ పరంగా చేస్తామని పేర్కొన్నారు. లబ్దిదారులు పెద్ద సంఖ్యలో ఉండడం, అందుకు తగ్గ భూములు సేకరించి పంపిణీ చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. భూ పంపిణీకి సంబంధించి అధికార యంత్రాంగం ఆశించిన స్థాయిలో ముందడుగు వేయలేక పోతున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో 10,250 ఎకరాల సాగు భూమిని నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ మేరకు బూ సేకరణకు ఎస్సి కార్పొరేషన్ ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ఆశించిన స్థాయిలో భూములు కొనుగోలు చేయలేక పోయింది. ఇప్పటివరకు 2 వేల పై చిలుకు ఎకరాల భూమి కొనుగోలు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. ఇందుకు గాను దాదాపు వంద కోట్లు ఖర్చు చేశారు. కొనుగోలు చేసిన భూమిని పంపిణీ చేయడానికి అధికారులు చర్యలు ప్రారంభించారు. సాధ్యమైనంత త్వరగా ఈ భూమిని పంపిణీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా మరో 3 వేల ఎకరాల భూములను కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇందుకు సంబంధించి ఎస్సి కార్పొరేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. క్షేత్ర స్థాయిలో అధికారులు భూములను పరిశీలిస్తున్నారు. ఈ ప్ర క్రియ పూర్తి కాగానే కొనుగోలు చేయనున్నారు.

మందగించిన భూ సేకరణ

పలు జిల్లాల్లో అనువైన భూములు లేక పోవడం, అనువైన భూములు ఉన్న చోట ధరలు ఎక్కువగా ఉండడం, తక్కువ ధరలకు కొనుగోలు చేద్దామంటే సారవంతమైన భూములు లభ్యం కాని పరిస్థితి ఉందని అధికారులు అంటున్నారు.

అందుబాటులో ఉన్న భూము లను సాగుకు అనువైనదిగా అభివృద్ధి చేసి పంపిణీ చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నెలాఖరు నాటికి 2 వేల ఎకరాలకు పైగా భూమిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మరో 3 వేల ఎకరాలను పంపిణీ చేసేలా అధికారులు కార్యాచరణను రూపొందించుకున్నారు.

జిల్లాల వారిగా భూ పంపిణీ పథకానికి ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించింది. మేడ్చేల్ జిల్లాల్లో కొనుగోలుకు అనువైన భూములు అందుబాటులో లేవని అధికారులంటున్నారు. జిల్లాలో భూముల ధరలు కోట్లు పలుకుతున్నాయి. దీంతో భూ పంపిణీ పథకం కింద ఈ రెండు జిల్లాల్లో భూముల సేకరణ సాధ్యం కాదని అధికారులు అంచనాకు వచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోనూ ఈ సారి లక్ష్యాన్ని నిర్దేశించలేదని అధికారులు వెల్లడించారు.

కాగా మరో ఏడెనిమిది జిల్లాల్లో భూముల లభ్యత ఆశాజనకంగా లేదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జగిత్యాల, జనగామ, మహబూబ్‌నగర్, పెద్దపల్లి, నిజామాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లాల్లో నిబంధనల ప్రకారం భూ పంపిణీకి సాగు భూము లు లభించడం లేదు. దీని వల్ల అధికారులు భూములు కొనుగోలు చేయక పోవడంతో భూ పంపిణీ ప్రక్రియ ముందుకు సాగడం లేదని అంటున్నారు. ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆరోగ్యం మారథాన్‌తో మహాభాగ్యం

మంత్రి దేవినేని మహేశ్వరరావు



రన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దేవినేని

విజయవాడ సిటి, జనవరి 7, ప్రభాతవార్త రాష్ట్ర ప్రజలకు స్ఫూర్తినిచ్చేలా అమరావతి మారథాన్ రన్ నిర్వహించడం జరిగిందని, దీంతో ఆరోగ్యం బాగుంటుందని రాష్ట్ర మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు అన్నారు. ఆదివారం విజయవాడ ఇంధిరాగాంధీ స్టేడియం వద్ద మారథాన్ రన్‌ను కృష్ణాజిల్లా కలెక్టర్ బి లక్ష్మీకాంతం, విజయవాడ సిపి గౌతం సవాంగ్‌లతో కలిసి ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఇటువంటి రన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో 16కోట్ల మొక్కలను రాష్ట్రంలో నాటామన్నారు. వీటిని 50కోట్ల స్థాయికి పెంచడం వల్ల రాష్ట్రంలో గ్రీన్ కవర్ ఏర్పడుతుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ఈ రన్‌ను నిర్వహిస్తోందన్నారు. అమరావతి రాజధానిని ప్రపంచంలోనే మొదటి స్థాయిలో నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ తమను భాగస్వాములను చేయడం సంతోషంగావుందన్నారు. సిపి గౌతం సవాంగ్ మాట్లాడుతూ ఇటువంటి కార్య క్రమంలో పాల్గొనడం తమ సిబ్బందికి కొంత ఉపశ మనం లభిస్తుందన్నారు. ఈ రన్ ప్రారంభ కార్య క్రమంలో విఎంసి కమీషనర్ జె నివాస్,పాల్గొన్నారు.

సోదరి అంత్యక్రియలకోసం పెరోల్‌కు లాలూ దరఖాస్తు



పాట్నా,జనవరి 7: దాణాకుం భకోణం కేసులో మూడున్నరేళ్ల జైలుశిక్ష పడిన ఆర్‌జెడి అధినేత లల్లూప్రసాద్ యాదవ్ సోదరి పరమపదించడంతో ఆమెఅంత్యక్రియల్లో పాల్గొనేందుకుగానులల్లూజీ పెరోల్‌కు దరఖాస్తుచేయనున్నారు. లల్లూప్రసాద్‌కు 75 ఏళ్ల పెద్దసోదరి గంగోత్రిదేవి ఉన్నారు. ఆదివారం ఆమెమృతిచెందడంతో ఆమె అంత్యక్రియలకుగాను లల్లూజీ హాజరుకావాల్సి ఉందని ఆర్‌జె డి నేత తేజస్వియాదవ్‌వెల్లడించారు. గుండెపోటు రావడంతో 75 ఏళ్ల గంగోత్రిదేవి ఆకస్మికంగా మృదిచెందారు. ఆర్‌జెడి ఛీఫ్‌కూడాసోమవారం అంత్యక్రియాల్లో పాల్గొనేందుకు రావచ్చని అంచనా. అలాగే 13వరోజు కార్యక్రమాలకు సైతం లల్లూజీ హాజరవుతారని నాయకులు భావిస్తున్నారు. సోదరి అంత్యక్రియలకోసం లల్లూజీకి పెరోల్‌కోసం దరఖాస్తుచేస్తున్నట్లు తెలిపారు. జార్ఖండ్‌లోని బిర్సాముండా సెంట్రల్‌జైలులో లల్లూప్రసాద్‌ను ఉంచారు. గంగోత్రిదేవి భర్త స్వస్థలం అయిన గోపాల్‌గంజ్‌జిల్లాలోని చక్రపాన్‌లో అంత్యక్రి యలునిర్వహిస్తారు. పాట్నాలోని దేవి ఇంటికి లల్లూప్రసాద్ భార్య మాజీముఖ్యమంత్రి రబ్రీదేవి, తేజస్వియాదవ్, తేజ్‌ప్రతాప్‌లు ఆదివారమే తరలివెళ్లారు. తమకుటుబానికి ఇదొక తీరనిలోటు అని తేజస్వి పేర్కొన్నారు. గుండెకు సంబంధించిన వివిధ నాళాలు తరచూ స్తంభించడంవల్ల ఊపిరి ఆడకపోవడం వంటివి వస్తు న్నాయి. అయితే ఒక్కసారిగా గుండెపోటురావడంతో వయోభారం అధికంగా ఉన్న గంగోత్రిదేవి తీవ్రఅస్వస్థతకు గురై మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. అంతకుముందే వైద్యులూమెను గుండెలోని కవాటాలు మార్చుకోవాలని సూ చించినా ఆమె వయోభారంతో మిన్నకుండిపోయారని వైద్యులుతెలిపారు.

మాతా శిశు రక్షణకు బృహత్ ప్రణాళిక

పుట్టుకతోనే లోపాలతో జన్మించిన పిల్లలకు రక్షణ

ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు త్వరలోనే కొత్త సాఫ్ట్‌వేర్

హైదరాబాద్, జనవరి 07, ప్రభాతవార్త : పుట్టుకతోనే లోపాలతో జన్మించి నెలలు కూడా నిండకుండానే కన్ను మూస్తున్న చిన్నారుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను రూపొందించింది. పిల్లల ఆరోగ్యం-దేశ సౌభాగ్యం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే)ను దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనుంది. ఎలాంటి లోపంతో జన్మించినప్పటికీ వెంటనే అవసరమైన వైద్య చికిత్సలు అందించేందుకు బృహత్తర ప్రణాళికను రూపొందించింది. ఇందులో భాగంగా ఇకపై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఎక్కడ లోపంతో జన్మించినా ఆ శిశువుల వివరాలను వెంటనే స్థానిక అధికారులకు అందజేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందించారు. ప్రస్తుతం దేశంలో నవజాత శిశువుల మరణాల సంఖ్య 28 శాతం ఉండగా, అది తెలంగాణ రాష్ట్రంలో 25 శాతంగా నమోదైంది. దీనిని వచ్చే 2030 నాటికి సింగిల్ డిజిట్‌గా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. జన్మించిన నాలుగు వారాలలోపే నవజాత శిశువులు మరణిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలనూ చేపట్టాలని నిర్ణయించింది. నవజాత శిశువుల మరణాలను తగ్గించడానికి ముఖ్యంగా తల్లులకు అవగాహన కలిగించే బాధ్యతను ప్రభుత్వంతో పాటు ప్రైవేటు సంస్థలపైనా ఉంచనుంది. ఇందులో భాగంగా శిశువులు జన్మించిన వెంటనే వారికి సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. శిశువు పుట్టిన వెంటనే ఆరోగ్య పరిస్థితి, బరువు, వినికిడి లేదా కంటి లోపం ఏదైనా ఉందా ? అనే వివరాలను వెంటనే స్థానిక ప్రభుత్వ అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. సాధారణంగా ప్రతీ 100 మంది శిశువులలో 6 నుంచి 7 గురికి పుట్టుక లోపం, 10 మందికి ఎదుగుదల లోపాలు ఉంటాయి. 4 నుంచి 70 మంది శిశువులకు పంటి జబ్బులు, చెవికి సంబంధించినవి, గుండె, కిడ్నీ సంబంధిత జబ్బులు ఉంటాయి. ఈ జబ్బులను త్వరితగతిన గుర్తించి సరైన వైద్యచికిత్సలు అందించినట్లయితే, శాశ్వతమైన జబ్బులను తగ్గించే అవకాశం ఉంటుంది. దీనికితోడు పిల్లల ఆరోగా ్యనికి సంబంధించి అన్ని జబ్బులను ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చి వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆర్‌బిఎస్‌కే కార్యక్రమం ద్వారా శిశువులకు వచ్చే జబ్బులను గురించి ప్రజలలో ముఖ్యంగా తల్లులు, స్వచ్ఛంద సంస్థలలో అవగాహన కలిగించనున్నారు.అలాగే, పిల్లలకు పుట్టుకతో వచ్చే వ్యాధులను త్వరితగతిన గుర్తించి సంబంధిత అధికారులకు నివేదించడానికి అన్ని ఆసుపత్రులకు ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందించనుంది. అలాగే, తెలంగాణలో ఏటా జరిగే లక్షల ప్రసవాలను గుర్తించి వెంటనే వారిలో పుట్టిన ఎవరికైనా ఏవైనా లోపాలున్నాయాఅనేవిషయాన్ని గుర్తించనుంది. ఈ చర్యలన్నింటినీ చేపట్టడం ద్వారా మరణాలను అరికట్టవచ్చనీ, దేశంలో శిశుమరణాలను గణనీయంగా తగ్గించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.



సమాజ్‌వాదీని జాతీయ పార్టీగా మారుస్తా

సమాజ్‌వాపార్టీ అధ్యక్షుడు అఖిలేష్

లక్నో,జనవరి 7: సమాజ్‌వాది పార్టీని జాతీయ పార్టీగా మార్చేందుకుగాను తాను తిరిగి గత ఎన్నికల తరహాలోనే క్రాంతియాత్రను దేశవ్యాప్తంగా నిర్వహిస్తానని,తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తానని యుపి మాజీముఖ్యమంత్రి సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లో 2012లో అఖిలేష్ నిర్వహించిన క్రాంతి రథ్‌యాత్ర వల్లనే అధికారంలోనికి రాగలిగానని ఆయన పేర్కొంటూ తన పార్టీని జాతీయపార్టీగా మార్చాలన్న లక్ష్యం తన తక్షణ కర్తవ్యంగాచెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, యుపి ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌లు మళ్లీ తిరిగి అధికారంలోనికి రాలేరని జోస్యం చెప్పారు. నోయిడా వైపు ఢిల్లీమెట్రోను పదేపదే పునఃప్రారంభించడాన్ని ఆయన ఎద్దేవాచేసారు. అంతేకాకుండా నోయిడాకు వెళ్లే యుపి మంత్రులుకానీ, ముఖ్యమంత్రులు కానీ మళ్లీ ఎన్నికల్లో రాలేరన్న సాంప్రదాయంఉందని, ఆదిత్యనాథ్ కూడా అదేవిధానంలో నోయిడాలో ఢిల్లీమెట్రోరైల్‌ను ప్రారంభించేందుకువెళ్లారన్నారు. అంతేకాకుండా యోగి ఆదిత్యనాథ్ కేబినెట్ సమావేశం నిర్వహించి సమాజ్ వాదిపార్టీప్రారంభించిన పింఛన్‌పథకాన్ని పునఃప్రారంభిస్తున్నారని, దీనివల్ల మహిళలు తమ పిల్లలకు స్వెట్టర్లు కొనుగోలుచేసునేందుకు అవకాశం ఉంటుందని, ఈప్రభుత్వం స్కూలు పిల్లలకు యూనిఫారమ్ సెట్లర్లను సైతం అందించలేకోయిందని ఎద్దేవాచేసారు. రంగులు మార్చడం ద్వారా కాకుండా సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా ప్రజల మనస్సుల్లో ఉండాలని అఖిలేష్‌యాదవ్ సూచించారు. తన తండ్రిము లాయంసింగ్‌యాదవ్ లోక్‌సభ ఎన్నికల్లో తన సొంతస్థలం మైయిన్‌పురి నుంచే పోటీచేయా లనుకుంటున్నట్లు ప్రకటించడంపై అఖిలేష్ మాట్లాడుతూ ఆయన ఎక్కడ కోరుకుంటే ఆ స్థానంనుంచి పోటీచేస్తారని, మొత్తంపార్టీ, తాను కూడా ఆయన వెంట విజయంకోసం పనిచేస్తానన్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ములాయం సింగ్‌మైయిన్‌పురి, ఆజాంఘర్ స్థానాలనుంచి పోటీ చేసారు. రెండు స్థానాల్లోను గెలిచారు. మెయిన్‌పురిని ఖాళీచేసి ఆయన మనమడు తేజ్‌ప్రతాప్‌సింగ్ యాదవ్‌కు ఇచ్చారు. ఆయనసైతం పోటీచేసి గెలుపొందారు.

వార్త

విద్య అనేది శాస్త్రాలను వివరించేందుకే పరిమితం కారాదు. ఒక పరిపూర్ణమైన మానవున్ని తీర్చిదిద్దేదే అసలైన విద్య.

-రవీంద్రనాథ్ ఠాగూర్

పేట్రేగిపోతున్న పాక్


వాణిజ్యపరంగా సాంకేతికపరంగా ఎంతో అభివృద్ధిచెందుతున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఏదో ఒక రూపంలో ఇబ్బంది పెట్టాలనో, ఇరుకున పెట్టాలనో పాక్‌ప్రభుత్వం నిరంతరంగా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. కాశ్మీర్ ఎప్పటికీరావణకాష్టంగా రగులుతూనే ఉండాలని పాకిస్థాన్ పన్నాగం. అందులో వ్యూహంలో భాగంగానే కాశ్మీర్ లోయలోకి పెద్దఎత్తున ఉగ్రవాదుల చొరబాటును దశాబ్దాల తరబడి ప్రోత్సహిస్తూనే ఉంది. కాల్పుల ఒప్పందాన్ని తరచుగా కాలరాస్తూ అనేక చోట్ల నిబంధనలను ఉల్లంఘిస్తూ కాల్పులకు పాల్పడుతూనేఉంది.మొన్న బుధవారం రాత్రి ఆర్పీహజారా అనే కానిస్టేబుల్ సాంభా సెక్టార్ సరిహద్దుల్లో గస్తీ నిర్వహిస్తుండగా పాకిస్థాన్ వైపు నుంచి అకస్మికంగా కాల్పులు జరిపారు. భారత్ బలగాలు అప్రమత్తమై ప్రతిస్పందించేలోపలే తమ బుల్లెట్‌తో ఆ కానిస్టేబుల్‌ను బలితీసుకున్నారు. నిన్న శనివారం మళ్లీ సోపార్ పట్టణంలో గస్తీ తిరుగుతున్న పోలీసు బలగాలను లక్ష్యంగా చేసుకొని బాంబుదాడికి తెగబడ్డారు.ఇందులో నలుగురు పోలీసులు మృతి చెందారు.ఇది మొదటిసారి కాదు. చివరిదికూడా కాదు.ఎక్కడ ఏ అవకాశం ఉన్నా పాక్ ఉపయోగించుకుంటూనేఉంది. ముఖ్యంగా చలికాలంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి మంచు అధికంగా ఉంటుంది. ఒకపక్క చలి, మరోకపక్క మంచుతో గస్తీ కాసేందుకుసైనికులకు ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. దీనిని ఉపయోగించుకొని చొరబాటుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. గతంలో ఎంతో మంది ఉగ్రవాదులు ఇలా మనదేశంలోకి ప్రవేశించి బీభత్సం సృష్టించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీటిని నిరోధించేందుకు అంతర్జాతీయ సరిహద్దుల వెంట మన దళాలు ఆపరేషన్ అలర్ట్ అంటూ ప్రత్యేక నిఘా భద్రతను ఏర్పాటు చేశారు. ఎంత భద్రత పెట్టినా మరెంత నిఘా పెంచినా చొరబాట్లు జరుగుతూనే ఉన్నాయి. మొన్న కూడా ముగ్గురు ఉగ్రవాదులు పివోకె సరిహద్దులోని ఆర్‌ఎస్‌పుర సెక్టార్ నుండి మన దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఉగ్రవాదులను మన దళాలు అడ్డుకున్నాయి. ఈ ఘటనలో ఒక ఉగ్రవాది చనిపోగా మరో ఇద్దరు పారిపోయినట్లు భారత సైనిక వర్గాలు చెప్తున్నాయి. ఇక మొన్న కానిస్టేబుల్‌ను చంపిన సంఘటనకు ప్రతీకారంగా భారత్ బలగాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. బుధవారంరాత్రి సాంభాసెక్టార్ సమీపంలోని పాకిస్థాన్‌పై విరుచుకుపడిన భారత్‌బలగాలు మూడు అవుట్‌పోస్టులను ధ్వంసం చేశాయి. ఈ సంఘటనలో దాదాపు పదిమంది పాకిస్థాన్ రేంజర్లు హతమై ఉంటారని సమాచారం. మొత్తం మీద ఈ సంఘటనకు సంబంధించి భారీ ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగిందని బిఎస్‌ఎఫ్‌ఐజి రమ్ అవతార్ వెల్లడించారు.తరచుగా సరిహద్దు వద్ద ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారు. సరిహద్దుల్లోని కాల్పుల విరమణ రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తామని పాక్ నేతలు ఇచ్చిన మాట నేటికీ అమలుకు నోచుకోలేదు. తరచుగా ఇలాంటి సంఘటనలు రెండుదేశాల్లో ఉద్రిక్తతను పెంచుతున్నాయి. ఒక్కొక్కసారి యుద్ధంఅనివార్యమనే పరిస్థితులు నెలకొంటున్నాయి. రెండు దేశాల వద్ద భారీగా అణ్వస్త్రాలు ఉండటంతో యుద్ధం వస్తే అది ఈ రెండు దేశాలకే పరిమితం కాదు. ఉగ్రవాదుల విషయంలో పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిని ఇటీవలనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ బాహాటంగానే ఎండగట్టారు. తమవద్ద కోట్లాది డాలర్ల సహాయం పొందుతూ తమకు కంటికి కునుకు లేకుండా చేస్తూ భారీనష్టానికి ఒడిగడుతున్న ఉగ్రవాదులను పాకిస్థాన్ పెంచి పోషిస్తున్నదని ట్రంప్ విరుచుకుపడ్డారు. అందుకు సమగ్రమైన సమాచారాన్ని సేకరించిన తర్వాతనే ఈప్రకటన చేస్తున్నట్టుచెప్తూ తమనుండి పాకిస్థాన్ పొందుతున్న ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు కూడా ప్రకటించారు.ఇంతకాలం భారత్ ఉగ్రవాదుల విషయంలో పాకిస్థాన్ చర్యలను అటు ఐక్యరాజ్యసమితితో సహా ప్రపంచ దేశాలకు ఎలుగెత్తిచాటుతున్నా అమెరికా అంతగా పట్టించుకోలేదు.ఏదైనాతనదాక వస్తేకానీ తెలియదంటారు. ఇప్పుడు ఉగ్రవాదుల లక్ష్యంలో అమెరికా కూడా చేరడంతో వారు బయటకు రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే ఆత్మరక్షణలోపడిన పాకిస్థాన్ కప్పిపుచ్చుకునే చర్యలకు శ్రీకారం చుడుతున్నది. మరొకపక్క భారత్ విషయంలో మాత్రం ఏ మాత్రం రాజీధోరణి లేనట్లే కన్పిస్తున్నది. కాశ్మీర్‌లో తిరుగుబాటు లేవనెత్తడమే పాకిస్థాన్ విధానంగా కన్పిస్తున్నది. నియంత్రణరేఖను ఏమాత్రం ఉల్లంఘించబోమని ఆ మేరకుదాన్ని పవిత్రమైనదిగా భావిస్తామంటూ 2004లోభారత్‌తో పాకిస్థాన్ అంగీకారం కుదుర్చుకుంది. ఆవిషయాన్ని పూర్తిగా విస్మరిస్తుంది. పాక్ కాల్పుల కారణంగా సరిహద్దుల్లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొంటున్నాయి. కాశ్మీర్ భారత్‌లో విలీనమైనప్పటి నుంచి చోటు చేసు కుంటున్న పరిణామాలు పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తే పాకిస్థాన్ వైఖరి స్పష్టంగా బోధపడుతుంది. మరొకపక్క కాశ్మీర్ ద్వైపాక్షిక సమస్యను ఉభయ దేశాలే దాన్ని పరిష్కరించుకోవాలని ఇంతకాలం చెప్తున్న కొందరుదేశాధినేతల వైఖరిలో ఇటీవలకొంత మార్పుకన్పిస్తుంది. కాశ్మీర్‌సమస్య పరిష్కారంకానిదే భారత్‌తో సయోధ్య సాధ్యంకాదని పాకిస్థాన్ ఏనాటి నుంచో మొండికేస్తున్నమాట తెలియందికాదు.పైకిఆమాటచెప్తూనే సమస్య పరిష్కారానికి అవకాశంలేకుండా తరచూకాల్పులకు పాల్పడడమో, ఉగ్రవాదులను భారత్‌పైకిఉసిగొల్పడమో పాక్ చేస్తూనేఉంది. అందులోభాగంగానే జరిగిందే బాంబు దాడి. ఇలాంటివాటిని ఎదుర్కొనేందుకు కేంద్రం పటిష్టమైన చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

ఆశించిన ఫలితాలు రావాలంటే సంబంధిత అధికారులు సులువైన లక్ష్యాలపైనే ప్రధానంగా దృష్టిపెట్టాలి. ప్రజల్లో ఆశావాహ వాతావరణాన్ని కల్పించాలి.



- నరేంద్రమోడీ
ప్రధాన మంత్రి

మేము సంస్కరణలు చేపట్టి భారత ఆర్థిక చరిత్రలో కొత్త చరిత్రను రాశాం. రాబోయే తరాలు వీటిని గుర్తుంచుకుంటారు.



- అరుణ్ జైట్లీ
కేంద్ర ఆర్థిక మంత్రి

రైల్వేజోన్‌పై రాజకీయ రగడ?



చెన్నుపాటి రామారావు

రైల్వేజోన్ ఆంధ్రుల చిరకాల వాంఛ. ఇక చిరు స్వప్నమేనా? గత మూడున్నర ఏళ్లుగా ఎన్నికల హామీ గానే మిగులుతోంది. ఒట్టి బూటకమని సకల జనులు పెదవి విరిచే దాకా వచ్చింది. మన ప్రాంతం, మన రైలు అంటూ ఆంధ్రులెల్లరూ కలలుకంటూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనానంతరం రైల్వేజోన్ ప్రధాన హామీగా, అపరిష్కృతంగానే మిగిలిపోయింది. ఎప్పుడో గుర్తొచ్చినప్పుడు రాజకీయ నాయకు లు, చోటామోటా నేతలు జెండాలు పట్టి ఆరంభ శూరత్వంలా రైల్వేజోన్, రైల్వేజోన్ ఎక్కడా అంటూ అరచి గీపెట్టడం మినహా ఒరిగిందేమీ లేదు. రైల్వేజోన్ అనేది రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర వాసుల డిమాండ్లతో పైకెగసింది. ఇంతకీ విశాఖ కేంద్రంగా లేదా విజయవాడ స్థానంగా ఈ రైల్వేజోన్ ఏర్పాటవుతుందా?కేంద్రం అసలు ఏర్పాటుకు నడుం కడుతుందా? ఈ రాజ్యాలు అంటే కేంద్రం రాష్ట్రాల మధ్య రాజకీయ ఆటకు ఆలంబనగా ఉంటుందా! అన్నదే నేటి ప్రశ్న.రాష్ట్రానికి సంబంధించి ఢిల్లీ స్థాయిలో ఎప్పుడు సమావేశాలు జరిగినా లేదా కేంద్ర మంత్రులు ఎప్పుడు భేటీ అయినా, రాష్ట్రానికొచ్చినప్పుడల్లా అడపాదడపా చర్చల్లో నిలుస్తుంది. చూస్తాం, చేస్తాం. ఇదీ చర్చల సారాంశం అవుతోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈ మూడున్నర ఏళ్లలో దాన్ని పట్టించుకున్న దాఖలేదీ? ఇక పాలనాధికారం మిగిలింది. దాదాపు ఏడాదిన్నర మాత్రమే. దీన్ని జనమంతా గమనిస్తూనే ఉన్నారు. గుర్తుచేస్తూనే ఉన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో ఈ కోరికను కేంద్రం తీరుస్తుందా! ఎప్పుడు? ఇంకెప్పుడు? పుణ్యకాలం కాస్తా ముంచుకొస్తోంది. రాజకీయ పార్టీలకు తోడు ఉద్యమ సంఘాలు లేదా నేతలు చాలా కాలం నుంచి రైల్వేజోన్ మాటే ఎత్తడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు వీలు చిక్కినప్పుడల్లా ఢిల్లీలో మకాం వేసినప్పుడూ తన పాట పాడుతూనే ఉన్నారు. తొలుత విశాఖలో కావాలని అందరూ కోరారు. ఆ పిమ్మట విజయవాడలో ఉండాలంటూ డిమాండ్లు పుట్టుకొచ్చాయి. పోనీ ఎక్కడో చోట రైల్వేజోన్ అంటూ రావాలని ఆంధ్రులు సర్దుకున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక విజయవాడ రాజధాని కేంద్రమయింది. విశాఖ అందులో అంతర్భాగమైంది. దేశంలోని దక్షిణ, ఈశాన్య ప్రాంతాలను కలుపుతూ ప్రధాన నగరాలైన విశాఖ, విజయవాడలను చుట్టుకుంటూ రైల్వేజోన్ ఉంది. సరకు రవాణాతో పాటు వివిధ నౌకాశ్రయాలు, పొడవైన తీర ప్రాంతం విస్తరించి ఉన్న ఈ ప్రాంతంలో రైల్వేజోన్ ఏర్పాటుకు కేంద్రం ఎందుకో మీనమేషాలు లెక్కపెడుతోంది.ఇక ప్రయాణికుల అవసరాలు తీర్చడంతోపాటు, ఆదాయపరంగాను ప్రస్తుతం ఉన్న వాల్తేరు డివిజన్, సౌత్ ఈస్టన్ రైల్వేజోన్‌లో భాగమై ఉంది. రోజూ వేలాది మంది అటు ఇటూ పయనిస్తుంటారు. జనాభా పెరుగుదలకు తోడు రైలు ప్రయాణ అవసరాలుఎప్పటికప్పుడు మితిమీరుతున్నాయి. అంతెందుకు ఈప్రాంతం గుండా పయనించే రైళ్లు ఎప్పుడూ కిక్కిరిసే ఉంటాయి. మనం లోతుగా పరిశీలిస్తే ఈ మార్గంలో అంటే చెన్నై నుంచి గౌహతి, కోల్‌కతా తదితర చోట్లకు వెళ్లే రైళ్లన్నీ ఎప్పుడూ కిటకిటే. రిజర్వేషన్ ప్రయాణికులతోపాటు సాధారణ ప్రయాణికుల పాట్లు వర్ణనాతీతం. ప్రస్తుతం పండుగల సీజన్లలో ఈ రైల్వే లెక్కలు తీస్తే అబ్బో అనిపించక మానదు. అలాగే ప్రతి సీజన్‌లో పాసింజర్లకు ముందస్తు ప్రయాణ ప్రణాళికలు తప్పనిసరి అవుతున్నాయి. ప్రతి ఏడాది ఒక్క వాల్తేరు డివిజన్ ఆదాయమే దాదాపు ఏడువేల కోట్లుగా ఉంటోంది. ఇక అన్నిటికి ఆయువు పట్టులా మార్గమధ్యంలో ఉన్న విజయవాడ సంగతి సరేసరి. ఆదాయం చూస్తే జాస్తి, రోజువారీ ట్రాఫిక్, వాణిజ్య అవసరాలూ లెక్కలు మిక్కిలిగా ఉన్నాయి. రాజధానిగా విజయవాడ రూపుదిద్దుకున్నాక సహజంగానే ప్రజావసరాలు పెరుగుతాయని చెప్పనక్కర్లేదు. విశాఖ డివిజన్‌ను నిశితంగాపరిశీలిస్తే చాలామటుకు సౌత్ ఈస్టన్ రైల్వేజోన్‌లో ఉంది. రాష్ట్రంలో ఈ ఒక్క ప్రాంతాన్ని మినహాయిస్తే మిగతాదంతా దక్షిణ మధ్యరైల్వే పరిధిలో ఉంది. రాష్ట్రం విడివడినా సింహభాగం ఇంకా సికింద్రాబాద్ కేంద్ర స్థానంగా ఉన్న దక్షిణ మధ్యరైల్వే పరిధిలోనే ఉంది. రాష్ట్రాన్ని విడదీసినప్పుడు విభజన ప్రాంతానికి రైల్వేజోన్ అక్కర్లేదా? సువిశాల భారతంలో దక్షిణ దిక్కున ఉన్న పెద్ద రాష్ట్రమైన ఏపీలో మరి రైల్వేజోన్ ఇవ్వడానికి కేంద్రానికొచ్చిన సమస్య ఏమిటి! అని ఇక్కడి వారు ప్రశ్నించడం సహేతుకంగానే అనిపిస్తుంది. విశాఖ రైల్వేజోన్ అంశంలో స్థానిక బిజెపి ఎంపి ఆయన స్థాయిలో ఆయన వీలు దొరికినప్పుడల్లా సంగతేమైందంటూ అడిగినా అట నుంచి స్పందన లేదు. చివరికి ఆ ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన ఎంపీ పార్లమెంటులో ప్రైవేట్ బిల్లు ప్రవేశపెట్టేందుకు అనుమతి కోరారు. దరిమిలా మళ్లీ ఈ డిమాండు మొగ్గతొడిగింది.

రైల్వేజోన్ ఏర్పాటుపై కేంద్రం ఓ కమిటీని కూడా ఏర్పాటు చేసింది.ఆ కమిటీ వేదిక కేంద్రానికి అందిందన్న సమాచారమయితే ఉంది. అయితే అందులో ఏముందో ఇంకా బయటకు రాలేదు. అసలు అవసరం ఉందా? లేదా? ఎప్పుడు మొదలెట్టాలన్నదైనా చెప్పి ఉండాలికదా? అయితే దీనిపై స్పష్టత మచ్చుకైనా లేదు. ఇంతకాలంగా ఒడిశా ప్రభుత్వం అడ్డు చెప్తోందని విమర్శలు కూడా వచ్చాయి. అయితే ఇది కేవలం సాకు మాత్రమేనని రైల్వే వర్గాలు ఇటీవలే కుండబద్దలు కొట్టాయి. మరెవరు కారకులు? కారణాలేమిటి? అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్న. విశాఖ జోన్ విషయం అటుంచితే ఇటీవలే కాకినాడ- పిఠాపురం రైల్వేలైను అంశం తెరమీదకొచ్చింది. అసలే లేదు అంటుంటే పుండు మీద కారం జల్లిన చందాన ఈ రైలు మార్గం విస్తరణను కూడా రైల్వేశాఖ విరమించుకుంది.కాకినాడ, విశాఖ రేవుల మధ్య జలరవాణా అనుసంధానత పేర్కొనదగినది. ఆ రెండు చోట్ల నుంచి ముడిసరుకు, దేశంలోని వివిధ స్టేషన్లకు,ప్రాంతాలకు చేర్చాలంటే పిఠాపురం లైన్ ద్వారా అనివార్యమవుతుంది. పిఠాపురం దగ్గర్నుంచి ప్రధా న లైనుకు కలపడం వల్ల రవాణా ఖర్చు కలిసొస్తుంది. మరి ఈ కాకినాడ, పిఠాపురం రైలుమార్గం ప్రతిపాదన కార్యరూపానికి నోచుకోకపోతే ఈప్రాంతప్రజల ఆగ్రహం అధికారంలోని కేంద్రానికి, కాస్తో, కూస్తో రాష్ట్రానికి తగలడం ఖాయమన్న వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఈ లైను ఏర్పాటు ఎన్నికల హామీల్లో ఉండటంవల్ల రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా తయారైంది. బంతి కేంద్రం దగ్గర ఉండటంతో చివరి యత్నంగా రాష్ట్రంలేఖ ద్వారా నిరసన తెలిపింది. ఈ మార్గం ఆర్థికంగా లాభదాయకం కాదని కేంద్రమే భావిస్తోందని పత్రికల్లో ఊహాగానాలు విశ్లేషణలు వస్తున్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన రైలు ప్రాజెక్టులను పరిశీలిస్తే వాటికీ అతీగతీ లేదు. అమలులో ఉన్న ప్రాజెక్టులకు సైతం అరకొర కేటాయింపులే. పోనీ ఆ కేటాయింపులైనా పరిపూర్ణంగా జరిగాయా అంటే సాక్ష్యాల్లేవు. కొన్నయి తే అసలు పనులే మొదలెట్టలేదు. 10కిపైగా ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలే పేర్కొనడం ఈ సందర్భంగా గమనార్హం. విజయవాడకు రైల్‌ఫ్రైట్ కారిడార్స్, గుంటూరు, గుంతకల్ లైన్ డబ్లింగ్, నడికూడి -శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైను ఇత్యాది ప్రధానమైనవి. ఈ ప్రాంతరైలు ప్రయాణీకుల వాణిజ్య అవసరాలు తీరుస్తాయని ఈ ప్రాంత ప్రజలు గంపెడాశతో ఉన్నారు. అయితే ఈ ప్రాజెక్టులు మొదలు పెట్టడం నుంచి ఎప్పుడు పూర్తి అవుతున్నాయన్నదే ఇప్పటి సందేహం. పైన పేర్కొన్న వాటితోపాటు చిన్నా చితకా ప్రాజెక్టులు లైను సర్వే పనులూ నత్తనడకనే తలపిస్తున్నాయి.విశాఖరైల్వేజోన్ ఏర్పాటుకు ప్రధానంగా ఒడిశా, ఆపైన కొంత వరకు తెలంగాణ కూడా సుముఖంగా లేవని విమర్శలొస్తున్నాయి. దీనివల్ల సౌత్ ఈస్టన్ రైల్వేకు, దక్షిణ మధ్య రైల్వేకు కొంత నష్టం వాటిల్లుతుందని ఆ కారణంగానే కేంద్రం వెనుకడుగు వేస్తోందని అంటున్నారు. ఏదిఏమైనా రైల్వే జోన్ అంశం కేంద్రం, రాష్ట్రాల నడుమ రాజకీయ జగడానికి దారి తీయొచ్చేమోనని పార్టీల నేతల భయపడుతున్నారు కూడా. ఈ వ్యవహారం బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు, పార్టీలపై ప్రభావం చూపుతుందని రాబోయే సాధారణ ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద చర్చకు దారి తీస్తుందని అన్ని పార్టీల అంతర్గత విశ్లేషణగా ఉంది. రాష్ట్ర విభజన బిల్లులో రైల్వేజోన్ ఏర్పాటు స్పష్టంగా పేర్కొంటూ పార్లమెంటు ఆమోదం పొంది ఉండటం ఈ సందర్భంగా గమనార్హం. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో, చర్చల్లో అయినా జోన్‌పై ఎంతో కొంత పురోగతి అంటే కదలిక వస్తే కొంగొత్త రాష్ట్ర ప్రజానీకం సంతసిస్తుంది. లేకుంటే ఈ సెగ ఎవరికి తగులుతుందో ఎవరు నష్టపోతారోనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.సత్వర పరిష్కారం దిశగా, సకల జనుల అభిమతంగా మేలు జరుగుతుందని అందరం ఆశిద్దాం.

'పోలవరం'పై ఆధిపత్య బాగోతం



జె.ఎస్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల జలసౌభాగ్యానికి జీవనాడిగా ముఖ్యమంత్రులు చంద్రబాబు, చంద్రశేఖరరావు గోదావరి జలాల సద్వినియోగానికి పోలవరం, కాళేశ్వరం భారీ నీటిపారుదల ప్రాజెక్టుల సత్వర సత్ఫలితాలు ఆశిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలుగా ఏర్పడిన తరువాత, ఈ రెండు ప్రాజెక్టుల ప్రస్తావన లేని రోజులేదు. కేంద్ర ప్రభుత్వ అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీతో, ఇద్దరు రాష్ట్రాధినేతలు, ఈ ప్రాజెక్టులు సాధించే సత్కృషిలో భాగంగా ఎంతో సహనం, సంయమనంతో వ్యవహరిస్తున్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా అంతర్ రాష్ట్రాల నది అయిన గోదావరి, ప్రతీఏటా ఆంధ్రప్రదేవ్ నుంచి నీరు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తుండటం వలన పోలవరం ప్రాజెక్టు, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు దశాబ్దాల ముందు నుంచే తీరని కలగా చరిత్ర సృష్టించింది. అవశేష ఆంధ్రావనికి విభజనలో ఒక వరంగా కేంద్రం ప్రసాదించిన పోలవరం శాపగ్రస్తగా నేటికీ కష్టాలను ఎదుర్కొంటోంది. అందులో బహుళార్థ సాధక ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ తీరుతెన్నులు ఒక భాగం కాగా అంతర్ రాష్ట్ర నదిగా దేశంలో నదుల అనుసంధానం సృష్టిస్తున్న పరిణామాలు కూడా చోటు చేసుకొంటున్నాయి. రూ. 16,100 కోట్ల నుంచి క్రమేపీ సుమారు 60వేల కోట్ల అంచనా వ్యయానికి పెరిగిన ఈ ప్రాజెక్టు నిర్మాణం వ్యవహారంపై కేంద్రం ఆచితూచి అడుగులువేస్తోంది. జాతీయహోదాగా చట్టబద్ధత ద్వారా సంక్రమించిన పోలవరం 2018 నాటికి పూర్తి కావలసి వున్నా నత్త నడకన నడుస్తుండటం,ఆ రాష్ట్రప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా అసహనం కలిగించే స్థితిగతులు తల ఎత్తాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠకు సవాలుగా పరిణమించిన ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ వ్యవహారాల జాప్యం,నిధుల మంజూరుఎన్నో అనుమానాలకు కారణమైంది. చివరకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఒక నెల కిందట అసెంబ్లీలో కేంద్రప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో హెచ్చరికగా మాట్లాడవలసి వచ్చింది. ఇటీవల కేంద్ర జలవనరుల శాఖా మంత్రి నితిన్ గడ్కరి, స్వయంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం తీరుతెన్నులపై పర్యవేక్షణ ప్రారంభించారు.

పోలవరం కాంట్రాక్టుపై మంత్రి గడ్కరీ వ్యవహారం

వేలాది కోట్ల భారీ అంచనా వ్యయం వినియోగించవలసిన ప్రాజెక్టు ఏదైనా, నిర్మాణ వ్యవహారానికి కాంట్రాక్టు సంస్థల భాగోతాలను భరించక తప్పదు. టెండర్ల ప్రక్రియ లావాదేవీలు, ప్రభుత్వాధినేతలపై అనుమానాలు కలిగించే విధంగా ప్రతి పక్షపార్టీల ప్రచారానికి ఆస్కారం కలిగిస్తుంటాయి. 2019 నాటికి గ్రావిటీ ద్వారా గోదావరిని ప్రవహింపచేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి, కొత్త సంస్థకు పనులు కొంత అప్పగించాలనే సదుద్దేశంతో టెండర్లు కూడా పిలిచారు. అయితే ఆ ప్రక్రియను నిలిపివేయాలని కేంద్ర జలవనరుల శాఖ ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం నివ్వెరపోయింది. ప్రధాన కాంట్రాక్టు సంస్థ ఆర్థికంగా కొంత చితికిపోయిందని, కాంక్రీటు పనుల్లో కొంత భాగం మరొక కొత్త సంస్థలకు అప్పగించాలని కేంద్ర మంత్రి గడ్కరీకి, ముఖ్యమంత్రి వివరించగా ప్రయోజనం లేకపోయింది. గడ్కరీతో, ముఖ్యమంత్రి స్వయంగా మాట్లాడినా గడ్కరీ వినిపించుకోలేదు. గడువు పెంచి ఆధిక్యత ప్రదర్శించాడు. గోదావరికి వరదల సీజన్ వచ్చేలోపే సి ్పలోవే, స్పిల్ చానల్ పనులు పూర్తి చేయాలని లేకపోతే ఒక నీటి సంవత్సరం కోల్పోతామని చంద్రబాబు ఎంత చెప్పినా ప్రయోజనం లేకపోయింది. పైగా పోలవరం నిర్మాణంపై చంద్రబాబు ప్రభుత్వం అంతగా తమ భుజస్కంధాలపై వేసుకోవడటం కేవలం ప్రచార ఆర్భాటంగా, కేంద్రాన్ని ముందుకు కదలించలేని అసమర్థతగా రాష్ట్ర ప్రభుత్వం నిందకు గురి అయింది. ఇంతలో కొత్త సంవత్సరంలో అడుగు పెట్టేముందు కెనరా బ్యాంక్ అత్యంత సంచలనాత్మకమైన ఒక పిటిషన్‌లో ట్రాన్‌స్ట్రాయ్ ప్రధాన కాంట్రాక్టు సంస్థ ఆర్థిక స్థితిగతులు వెలుగు చూశాయి. కెనరా బ్యాంక్, తమకు ట్రాన్స్‌స్ట్రాయ్‌రూ.725కోట్ల మేరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, డిసెంబరు 23 నాటికి రూ. 489 కోట్లు ఇవ్వాల్సి ఉండగా బ్యాంకు గ్యారంటీ కింద రూ. 379 కోట్లు మాత్రమే ఉంచిందని,నేషనల్ కంపెనీలా ట్రైబ్యునల్‌ను పిటిషన్‌లో బ్యాంక్ ఆశ్రయించింది. ఆ సంస్థ దివాలా తీసినట్టు ప్రకటించాలని, కార్పొరేటు ఇన్‌సాల్వెన్సీ ప్రక్రియ చేపట్టాలని బ్యాంక్ కోరింది.ట్రాన్‌స్ట్రాయ్ జె.ఎస్.సి,యి.సి, యు.ఇ.ఎస్.జె.వి ప్రధాన కాంట్రాక్టు సంస్త, ఆ పిటిషన్‌పై స్పందిస్తూ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన తమ కాంట్రాక్టర్‌షిప్ స్థిరంగా ఉందని సాగుతున్న పనులకు ఎటువంటి ప్రభావం ఆ పిటిషన్ వల్ల ఉండదని కెనరా బ్యాంక్ కేవలం మైనారిటీ షేర్ హోల్డర్ అని పత్రికా ముఖంగా స్పష్టం చేసింది. కద సుఖాంతమైంది.

గోదావరి మిగులు జలాలపై కాకిలెక్కలు

సాగు నీటిప్రాధాన్యత దృష్ట్యా సహజంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్ర పరిధిలో ఉన్న నదీజల సంపదను గ్రావిటీ పంట కాల్వలు, ఇతరత్రా ఎత్తిపోతల పథకాల ద్వారా రాష్ట్రమంతటా పాడిపంటల సిరిగా తరలించాలని, అవసరమయితే రాష్ట్రంలోనే ప్రవహిస్తున్న ఇతర నదులతో అనుసంధానం చేసుకోవాలని పథకాలు రూపొందించుకొంటాయి. తమ రాష్ట్ర సాగునీటి అవసరాల తరువాత, పొరుగు రాష్ట్రాల సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తరలింపు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన ప్రస్తుతనదుల అనుసంధాన ప్రక్రియలో గోదావరి ముఖ్య ఆకర్షణీయం కావడం తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు తలనొప్పిగా పరిణమిస్తోంది.ఒడిశా ప్రభుత్వం తమ రాష్ట్రంలోని మహానదిలో తెలంగాణ ప్రభుత్వం గోదావరిలో లభ్యత జలాలు లేవని చెప్తున్నా కేంద్రం మహానది, గోదావరి, కృష్ణా, కావేరీ అనుసంధాన ప్రక్రియపై పట్టుదలగా వ్యవహరిస్తోంది. దక్షిణాది నదుల కోసం ద్వీపకల్పనదుల అభివృద్ధి పథకాన్ని చేపట్టిన కేంద్రం, అందులో భాగంగా ఒడిశా మహానది నుంచి తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలోని గోదావరి కృష్ణా నదులను కలుపుతూ తమిళనాడు, కర్ణాటకల పరిధిలోని కావేరీ నది వరకు అనుసంధాన ప్రక్రియ ప్రతిపాదిస్తోంది.అయితే కేంద్రంనిర్ణయాన్ని తమిళనాడు మినహా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉత్తరాదిన మానస్- సంకోశ్, తీస్తా,గంగ, దామోదర-సువర్ణరేఖ నదుల అను సంధానంతో మహానదికి మిగులు జలాలు వస్తాయని వాటిని గోదావరిలో కలిపి కృష్ణా, పెన్నా నుంచి కావేరీ తరలించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలవనరుల శాఖామంత్రి నితిన్ గడ్కరీ నేతృత్వంలో ఇటీవల 31వ జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ సర్వసభ్య సమావేశంలో ఏపీ, తెలంగాణ మంత్రులు ఉమామహేశ్వరరావు, హరీష్‌రావు రెండు తెలుగురాష్ట్రప్రభుత్వాలు,పలు రాష్ట్రాల నదిగా గోదావరి అనుసంధానం వల్ల ఎదుర్కొనే సంక్లిష్ట సమస్యలు వివరించారు. ఇంటర్ లింకింగ్‌తోపాటు ఇంట్రాలింకింగ్ గురించి తొలుత కేంద్రం ఆలోచించాలని సూచించారు. కేంద్రం భావిస్తున్న అదనపు జలాల లభ్యత కాకిలెక్కలు, 20ఏళ్ల కిందట 75 శాతం నీటి లభ్యతతో లెకి ్కంచినవని, మిగులు జలాలు లేవని అదికాకపోయినా పోలవరం, కాళేశ్వరం, తుపాకుల గూడెం, దేవాదుల వంటి ప్రాజెక్టులు పూర్తి అయిన తరువాతనే గోదావరి నుంచి కావేరీ నదికి మళ్లింపు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలుగు రాష్ట్రాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

ప్రజావాక్కు



కష్టంగా మారిన దైవదర్శనం

రాష్ట్రంలో తిరుపతి, శ్రీశైలం,భద్రాచలం అన్నవరం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలలో స్వామివార్ల దర్శనం సులభంగా, సంతృప్తికరంగా సాగడంలేదు. ఎంతో ధనవ్యయంతో, వ్యయప్రయాసల కోర్చి ప్రయాణం చేసి దేవాలయాలకు వచ్చి గంటల తరబడి వేచిచూస్తే కొన్ని సెకన్ల పాటు దర్శనం లభించడం దుర్లభమవుతోంది. అదే విఐపిలు,మంత్రులురాజ్యాంగ ఉన్నత పదవులలో ఉన్న వారికైతే ఆలయఅధికారులు, ప్రభుత్వ యంత్రాంగం దగ్గరుండి సేవలు చేస్తున్నారు. భక్తుల సాధక బాధకలు వారికి ఏర్పాట్లు చేయడంలో ఆలయ అధికారులు తీవ్ర అలసత్వం చూపుతున్నారు. ఇక అన్ని రకాల ఆర్జిత సేవలకు రుసుం భారీగా పెంచేసి సామాన్యులకు దైవదర్శనం దూరం చేస్తున్నారు. విఐపిలకు ప్రత్యేక దర్శనం,అర్చక ఏర్పాట్ల వలన సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగించడం సముచితంకాదు.

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

ప్రజలకు రక్షణ కరవైంది

ఇంతకుముందు పనిచేసిన ప్రభుత్వాల హయాంలో కొందరే అభద్రతా భావంతో జీవించే వారు. ఇప్పుడు ప్రతి ఒక్కరు అభద్రతా భావంతోనే మెలగవలసి వస్తోంది. పేదలు, సామాన్యులతోపాటు సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న ప్రముఖులు కూడా రక్షణ లేక అలమటిస్తున్నారు. గాయకులు, రచయితలు హతమైన సంఘటనలు అనేక రాష్ట్రాలలో జరుగుతున్నాయి. సినీ నటులు వేధింపులకు గురువుతున్నారు. ప్రత్యక్షపార్టీలకు చెందిన నాయకుల పరిస్థితి కూడా ఏమీ బావుండటం లేదు. ఇదిలావుంటే బాబాలుగా పిలవబడుతున్న వారు మహిళలు, బాలికలపై అత్యాచారాలు చేస్తున్నారు. హతమారుస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

అవినీతిని అరికట్టాలి

ఇటీవలికాలంలో అవినీతి నిరోధక శాఖ జరిపిన దాడులలో భారీగా అక్రమాస్తులను కూడగట్టిన అనేక మంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పట్టుబడడం చూస్తుంటే దేశంలో అవినీతి ఏ స్థాయిలో వేళ్లూనుకొని ఉందో అర్థమవుతోంది.వ్యవస్థలోని లోపాలనుఅడ్డుపెట్టుకొని ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడినవారిలో కొందరుఎసిబికి చిక్కారు.ఇంకా ఎన్నోభారీ అవినీతి తిమింగలాలు చట్టానికి దొరకకుండా తప్పించుకుంటున్నాయన్నది నిర్వివాదాంశం.

-ఎన్.రామకృష్ణ, హైదరాబాద్

పెరిగిన ధరలతో ఇబ్బందులు

పట్టణంలో కూరగాయల వ్యాపారులు పట్టపగలే ప్రజలకు చుక్క లు చూపిస్తున్నారు. నిబంధనల ప్రకారం ధరల సూచీని ఏర్పాటు చేయకుండా ఇష్టారాజ్యంగా ధరలు పెంచేసి ప్రజలతో ఆడుకుంటున్నారు. డీజిల్ పెరుగుదల, జియస్‌టి, అనావృష్టి పరిస్థితులు ఇత్యాది కారణాలను సాకుగా చూపుతూ గత నెల రోజుల నుండి కూరగాయల ధరలను అమాంతం పెంచేసారు. దళారులందరూ ఒక రింగ్‌గాఏర్పడి ధరలను నిర్ణయిస్తున్నారు. రైతుబజార్లలో ధరలు పెరిగేలా దళారులు ఒత్తిడి చేస్తున్నారు.

-ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

యోగా తప్పనిసరి చేయాలి

మానసిక సమస్యలతో బాధపడే వ్యక్తికి సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఉండదు. యాంత్రిక, ఆధునిక జీవనంలో తీవ్రమైన ఒత్తిడి చిన్న వయస్సు నుండే వెంటాడుతుండడంతో నగరాలలో మానసిక రోగుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడం ఒక నూతన సామాజిక సమస్యకు శ్రీకారం చుట్టింది. మానసిక వ్యాధులతో బాధపడే వారు ప్రతీరోజు యోగ చేయడం వలన కొంత వరకు ఉపశమనం కలుగుతుంది.

-కె.మధవతేజ, హైదరాబాద్

ఫోన్లతో ప్రాణానికి ప్రమాదం

నేటి పిల్లలు, యువత, పెద్దలు మొబైల్ ఫోన్సులలోని ఫీచర్లకు బానిసలు అవుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుం టున్నారు. కారు డ్రైవింగ్ చేస్తున్నా, బైక్ డ్రైవింగ్ చేస్తున్నా, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నా చెవిలో ఇయర్ ఫోన్సు పెట్టు కుని పెద్ద సౌండ్స్‌తో పాటు వింటూ వెళ్తున్నారు.రోడ్లపై నడిచే వారు ఇలా పాటలు వింటూ పరధ్యానంతో రోడ్లపై వచ్చే భారీ వాహనాలను గమనించక, ప్రాణాలను కోల్పోతున్నారు.

-సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

మందుల కంపెనీల బెడద

అసలే రోగాలతో సతమతమయ్యేరోగులు డాక్టర్లవైఖరితో మరింత మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. పేరున్న కొంత మంది వైద్యులు రాసిన మందులు దొరకాలంటే కనీసం అరడజను మెడికల్ దుకాణాల చుట్టూ తిరగాల్సిందే. ఆ మందులు లేకపోతే ఒకటే కాంబినేషన్ అంటూ ఇతర కంపెనీల మందులను అంటగట్టే ప్రయత్నాన్ని మెడికల్ షాపుల వారు చేస్తున్నారు. ప్రజలప్రాణాలతో డాక్టర్లు,మెడికల్‌సిబ్బంది ఆటలాడుతున్నారు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

వార్తల్లోని వ్యక్తి

రజనీ రాజకీయం ఎటు?



డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

'క్షణక్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అన్నది లోకోక్తి కాని, 'క్షణక్షణముల్ రాజకీయుల చిత్తముల్' అని మారిస్తే నేటి రాజకీయ నాయకులకు అక్షరాలా అతికిపోతుంది!

సౌత్‌ఇండియా సూపర్‌స్టార్ రజనీకాంత్‌నే చూడండి. ఆయన జన్మతః మరాఠీ. అంటే మహారాష్ట్రుడు అయితే, రెండు దశాబ్దాల పాటు కర్ణాటకలో బస్సు కండక్టర్‌గా పనిచేశాడు. తనతోటి డ్రయివర్ ప్రోత్సాహంతో సినీరంగంలోకి అడుగుపెట్టాడు. ఆయనలోని 'నాటకీయత'ను గమనించిన ఆ బస్సు డ్రయివర్ మిత్రుడు సినిమాలలో అయితే రాణిస్తావని ప్రోత్సహించివుండకపోతే, రజనీ ఈ పాటికి ఇంకా బస్సు కండక్టర్‌గా తన బస్సు డ్రయివర్‌కు 'రైట్' చెబుతుండేవాడేమో!

కాని, లెజెండరీ తమిళ దర్శకుడు కె. బాలచందర్ రజనీకి, కమల్‌హాసన్‌కు కూడా సినీ 'అరంగేట్రం' చేశాడు. 'అపూర్వరాగంగళ్' రజనీ ప్రథమ చిత్రం, దానితోనే ఆయనకు మంచి పేరు వచ్చింది. అక్కడి నుంచి ఆయన వెనుదిరిగి చూడలేదు! ఆయన నటించిన 'పడయప్ప'చిత్రానికి (తెలుగులో 'నరసింహ') ఎక్కడ లేని పేరు వచ్చింది. భాషకాని భాష జపాన్‌లో సయితం ఆ చిత్రానికి ఎక్కడ లేని మోజు. రాజ్‌కపూర్‌కు రష్యాలో 'ఆవారా' సినిమాకు వచ్చినంత పేరు. చిత్రానికి,చిత్రానికి మధ్యగ్యాప్‌లో రజనీ అమెరికాకు కాని, హిమాలయ పర్వత ప్రాంతానికి కాని 'ఆధ్యాత్మిక యాత్ర' వెడతారు. అందువల్లనే ఆయనకు 'స్పిరిట్యుల్‌హీరో' అని పేరు!

అంత ప్రజాభిమానం వున్న ఆయన చేరిక కోసం ప్రతి రాజకీయ పార్టీ తహతహలాడ్డం సహజం. తమిళనాడి ఆయనకు తెలిసినట్టు చాలా మంది తమిళనాయకులకే తెలియకపోవచ్చు. అందువల్లనే ఒకప్పుడు పి.వి నరసింహారావు ఆయనను కాంగ్రెసు లో చేర్పించడానికి ప్రయత్నిస్తే సాక్షాత్తు వాజ్‌పేయి ఆయనను బిజెపికిలోకి చేర్చుకుందామని యత్నించారు. అయితే, 2004 లోక్‌సభ ఎన్నికలలో ఆయన 'నా ఓటు బి.జె.పికి వేస్తాను. మీ ఓటు మీ యిష్టం' అని అభిమానులకు చెప్పారు కాని ఆయన మాత్రం ఏ పార్టీలోనూ చేరలేదు! కాగా, ఎట్టకేలకు ఆయన తాను రాజకీయ పార్టీని పెట్టబోతున్నట్టు మొన్న ప్రకటించే సరికి ఆయన అభిమాన జనంసదోహానికి ఎనలేని ఆనందోత్సాహాలు! తమిళనాడులోని అన్ని రాజకీయపార్టీల నాయకులు రజనీ కొత్త పార్టీ ప్రతిపాదనను స్వాగతించారు. ఒకే ఒక్క 'వీర తమిళ అహంకార పార్టీ' నాయకుడు తప్ప! ఆ పార్టీకి పేరున్నది కాని 'వూరు' లేదు! రజనీ తమిళుడు కాడని, అందువల్ల తమిళ ప్రజలు ఆయన పార్టీకి ఓటు వేయరని! అదీ ఆనాయకుడి అభ్యంతరం!

వారందరెవరు తమిళులా?

అయితే తమిళనాడును పాలించిన జయలలిత ఎవరు? కన్నడిగ కాదా!ఆమెకు తమిళనాడులో ఎదురున్నదా? అంతవరకు ఎందుకు? తమిళ ప్రజల 'పురచ్చితలైవర్' ఎమ్.జి.రామచంద్రన్ ఎవరు? మళయాళి కాదా? సమష్టి మద్రాసు రాష్ట్రముఖ్యమంత్రు లు పానగల్లురాజా, బొల్లిని మునుస్వామినాయుడు, ఓమండూరంరామస్వామిరెడ్డిమార్, పి.ఎస్.కుమారస్వామిరాజా, బొబ్బిలి రాజారంగారావు-వీరందరు ఎవరు?తెలుగువారు కారా?కరుణానిధికి మాత్రం? ఆయన పూర్వీకులకు తెలుగువాసనలులేవా?అందువల్ల రజనీకాంత్ తమిళుడు కాదన్న వాదన తీసుకు వచ్చిన వారికి డిపాజిట్లుకూడా దక్కవు. మొదటిసారి మాత్రం రజనీకాంత్‌పార్టీకి అఖండ విజయం ఖాయం! కడచిన 50సంవత్సరాలుగా ద్రవిడపార్టీల కుహనా రాజకీయాలలో విసుగె త్తిపోయిన తమిళప్రజానీకం 'మార్పు'ను కోరుకుంటున్నారనడంలో సందేహం లేదు! అదే రజనీ పార్టీకి శ్రీరామరక్ష!

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పర్యాటక రంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు (సూళ్ళూరుపేట) జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలన్న ప్రధాన లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే ఆ చుట్టు పక్క ప్రాంతాలతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ అభివృద్ధి సాధించేందుకు పర్యాటక రంగంలోనే వీలు పడుతుందని ఆయన తెలిపారు. గత యేడాది ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించగా ప్రస్తుతం మూడు కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ముందుగా ఈ నిధులతో 50లక్షలు సాంస్కృతిక కార్యక్రమాలకు కేటాయించి మిగతా నిధులతో పులికాట్ తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సంకల్పించినప్పటికి సాధ్యం కాలేదని ఆయన తెలిపారు. గోదావరి, కృష్ణ పుష్కరాలను నిర్వహించేటప్పుడు చుట్టు పక్క ప్రాంతాల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందన్నారు. అదే తరహాలో ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఉన్నామన్నారు. పులికాట్ ముఖ ద్వారాల పూడిక తీతకు 48కోట్ల రూపాయలను మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగీకరించారన్నారు.



పులికాట్ తీరంలో ఫ్లెమింగో ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రులు

మార్చి 15లోగా పనులు చేయడం సూళ్ళూరుపేట మున్సిపాలిటీలో ఎస్సి, ఎస్టిఐ సబ్‌ప్లాన్ కింద 5కోట 80లక్షల రూపాయలు మంజూరైతే ఇప్పటివరకు కేవలం 33లక్షల రూపాయల పనులు మాత్రమే చేశారన్నారు. మార్చి 15వ తేదిలోగా మిగిలిన పనులు చేయకపోతే ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో తానే పనులు చేయిస్తానని మంత్రి తెలిపారు. సూళ్ళూరుపేట అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నప్పటికి నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. సూళ్ళూరుపేటలో ఎంతమంది ఇళ్ళు నిర్మించుకోవాలన్నా వారందరికి ఇళ్ళు మంజూరు చేస్తామని నారాయణ పేర్కొన్నారు. ఒకరిమీద ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం మాని అభివృద్ధి పనులపై దృష్టి సారించాలనిమంత్రిస్థానికనేతలకుహితవు పలికారు.

కాలంగి గ్రైన్‌ను నిర్మిస్తాం : రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి

సూళ్ళూరుపేట ప్రాంతంలో సమస్యగా ఉన్న కాలంగి గ్రౌన్‌ను షార్ ప్రాజెక్టువారి సహకారంతో నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని దుగరాజపట్నం ఓడరేవును సాధించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి మాట్లాడుతు పులికాట్ సరస్సులో వేటాడి జీవనం సాగించే జాలర్లను ప్రత్యేక దృష్టితో చూడాలన్నారు. తమిళనాడు ప్రాంతంలో లేని అభ్యంతరాలు మన రాష్ట్రంలో వన్యప్రాణి విభాగం వారు పెట్టడం సమంజసంగా లేదన్నారు. సూళ్ళూరుపేట అభివృద్ధి విషయంలో అందరూ కలసికట్టుగా పనిచేయడం లేదని నారాయణరెడ్డి పేర్కొన్నారు. 2015లో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా ముఖ ద్వారాలను పూడిక తీస్తామని ఇందుకు సియం అంగీకరించారంటూ మంత్రి నారాయణ స్వయంగా చెప్పారన్నారు. ప్రభుత్వం ఈ పనులు చేయలేకపోతే పులికాట్ సరస్సును రామ్ సార్‌సైట్‌కు అప్పగించాలని ఆయన సూచించారు. సూళ్ళూరుపేట పట్టణ అభివృద్ధి విషయంలో నేతల మధ్య సమన్వయం లేదని మంత్రి స్వయంగా చెబుతున్నారని ఈ విషయాన్ని ఆలోచించి వీరిని గాడిలో పెట్టేందుకు మంత్రి కృషి చేయాలన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ విషయంలో వాకాటి నారాయణ రెడ్డి గత ప్రభుత్వాలు పని చేయలేదని పేర్కొన్నారని ప్రస్తుత ప్రభుత్వం ఇదే పంథాలో నడుస్తున్నదని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని పరోక్షంగా వైకాపాకు మద్దతు పలకాలని సంజీవయ్య ప్రజలను కోరారు. అంతకుముందు ఫ్లెమింగో ఫెస్టివల్ బెలూన్‌ను ఎగరవేసి పండుగను ప్రారంభించారు. నేలపట్టు, అటకానితిప్ప, బివిపాలెం వెళ్ళే ఉచిత ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఫ్లెమింగో పక్షి నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం, చెంగాళమ్మ ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి, వై.హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఏయసిి చైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ నులేటి విజయలక్ష్మి, ఎంపిపి షేక్ షమీమ్, జడ్పీటిసీలు విజేత, శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

బాయిలర్ పేలిన ఘటనపై సమగ్ర విచారణ

చనిపోయిన కుటుంబాలకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా.. క్షతగాత్రులను పరామర్శించిన సీఎం చంద్రబాబు

విజయవాడ, జనవరి7 ప్రభాతవార్త:గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడలో జరిగిన బాయిలర్ పేలిన ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఆదివారం ఉదయం భవానిపురంలోని ఆంధ్రా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటన జరగడం బాధాకరమన్నారు. చనిపోయిన బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కంపెనీ తరుపున రూ.6లక్షలు, ప్రభుత్వం తరపున 5లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి రూ. 5లక్షలు, గాయాలైన వారికి రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియాను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. సంఘటన జరిగిన వివరాలను ముఖ్యమంత్రి వివరిస్తూ సూరంపల్లి వద్ద బాయిలర్ పేలిన ఘటనలో నలుగురు చనిపోవడం జరిగిందని, ఐదుగురు ఆంధ్రా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారన్నారు. ఘటనలో శివశంకర్‌కుమార్, ముజాహిద్ హమ్మద్, సత్యనారాయణ, అబ్దుల్ ముబారక్ అలీ చనిపోయారని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, సీఆర్‌డిఏ కమిషనర్ చెరుకూరి శ్రీధర్, కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, ఆర్డీవో ఎస్ హరీష్ ఉన్నారు.

బ్యాంకింగ్ సంస్కరణలను నిలిపేయాలి

అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం డిమాండ్

బ్యాంకుల ప్రైవేటీకరణకే సంస్కరణల బిల్లు

కార్పొరేట్లకు దోచిపెట్టడానికే సంస్కరణలు

సంస్కరణలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

విజయవాడ సిటి, జనవరి 7, ప్రభాతవార్త: దేశంలో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న బ్యాంకుల ప్రైవేటీకరణ కోసమే ఎఫ్ఆర్‌డిఎ–2017 రూపంలో బ్యాంకింగ్ సంస్కరణలను చేపడుతోందని, కేంద్రం చేపడుతున్న ఈ సంస్కరణలకు స్వస్తి పలకాలని అఖిల భారత బ్యాంక్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం విజయవాడ కెడిసిసి బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటాచలం మాట్లాడుతూ 1960లో తాము తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన తరువాత బ్యాంకులను కేంద్ర ప్రభుత్వం జాతీయం చేసిందని అప్పటినుండి ప్రజాధనం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సురక్షితంగా వుందని, అటువంటి బ్యాంకులను ప్రైవేటీకరించి, కార్పొరేట్ శక్తులకు ఊతమివ్వడానికి నరేంద్రమోడి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని, లేకుంటే బ్యాంకుల బంద్ చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు బ్యాంకుల వద్ద రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన మొండి బకాయిదారుల పేర్లను కోర్టు అడిగితే చెప్పడం కుదరదని రిజర్వు బ్యాంకు తెగేసి చెప్పిందని, ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం అదే బ్యాంకు రుణాలు ఎగ్గొట్టిన కార్పొరేట్ దారులకు ప్రభుత్వ రంగ బ్యాంకులను అప్పగించేలా ఎఫ్ఆర్‌డిఎ అనే కొత్త బిల్లులో విధివిధానాలు రూపొందించిందని దీంతో సామాన్య ప్రజల సొమ్ముకు భద్రత వుండదని ఆరోపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటాచలం

సంస్కరణలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ: బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న నూతన సంస్కరణలకు వ్యతిరేకంగా కోటి సంతకాలను సేకరించి పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో లోక్‌సభ స్పీకర్‌కి సమర్పిస్తామన్నారు.

కార్పొరేట్ల వద్ద మొండి బకాయిలు రు.9లక్షల 50వేల కోట్లను వసూలు చేయండి: ప్రభుత్వ రంగ బ్యాంకుల వద్ద సామాన్య ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్న చిన్న మొత్తాలను రు.9లక్షల 50 వేల కోట్లను కార్పొరేట్లకు రుణాలుగా ఇచ్చి, వారు తిరిగి కట్టకపోతే వాటిని మొండి బకాయిల రూపంలో పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల నష్టాలుగా చూపుతోందని, ఆ నష్టాలను ప్రజలపై పన్నులుగా విధించి వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. ఈ కోవలో ఎస్‌బిఐ బ్యాంకు కనీస బ్యాంకు నిల్వను రు.5వేలకు పెంచి, ఆ మేర నిల్వలు వుంచలేని సామాన్య, మధ్య తరగతి ఖాతాదారుల ముక్కుపిండి రు.1771 కోట్లను అపరాధ రుసుము పేరిట వసూలూ చేసిందని దుయ్యబట్టారు. ఆ మొత్తాన్ని ఆయా ఖాతాదారులకు తిరిగిచ్చేంతవరకు తాము ఉద్యమిస్తామన్నారు.

ప్రజలను బ్యాంక్‌లకు దూరం చేయడానికే: దేశంలో ప్రజలను బ్యాంకులకు దూరం చేయడానికే ఈ సంస్కరణలు చేపట్టారని ఆరోపించారు. బ్యాంక్ ఎక్కౌంట్లు లేని ప్రజలు 30 కోట్ల మంది వుంటారని, వారందరికి బ్యాంకు ఎక్కౌంట్లు కల్పించాలంటే బ్యాంకుల సంఖ్యను పెంచాల్సి వుందని, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతమున్న బ్యాంకులను కుదిస్తోందని, మరి సామాన్యుడిని బ్యాంక్ ఎక్కౌంటుకు దూరం చేయడమేనని దుయ్యబట్టారు.

కోటి సంతకాల సేకరణ: ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రజల సొమ్ము భద్రంగా వుందని, ఆ బ్యాంకులను సంస్కరణల పేరుతో ప్రైవేటీకరించే ప్రయత్నాలు విరమించుకోవాలని, బ్యాంకింగ్ వ్యవస్థను నీరుకార్చవద్దని ఆయన డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ సంస్కరణలకు వ్యతిరేకంగా తాము ప్రజల వద్దకోటి సంతకాలు సేకరణ ఉద్యమాన్ని చేపట్టామని, వాటిని రాబోయే బడ్జెట్ సమావేశాల్లో స్పీకర్‌కు సమర్పిస్తామన్నారు.

నోట్ల రద్దుతో బ్యాంకింగ్‌పై అపనమ్మకం: ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన నోట్ల రద్దుతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు అష్టకష్టాలకు గురయ్యారని, నోట్ల రద్దు వ్యవహారం వారికి బ్యాంకులపై నమ్మకాన్ని కోల్పోయేలా చేసిందని ఆరోపించారు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును అందరూ వెనక్కి తీసేసుకున్నారని, ఇప్పుడు కనీసం బ్యాంకులో డబ్బు, డిపాజిట్ వేయాలంటే సంశయించే పరిస్థితి దాపురించిందని దుయ్యబట్టారు. నోట్ల రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఏం సాధించిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ సమావేశంలో కార్యదర్శి బిఎస్ రాంబాబు, మాధవరావు తదితర సంఘ కార్యవర్గం పాల్గొన్నారు.



ఆదివారం తిరుమలేషుని సందర్శించిన కేంద్ర మంత్రి అశోక్ గజపతి

ఆంధ్రప్రదేశ్‌లో విమానయానరంగం అభివృద్ధి

తిరుమలలో కేంద్రమంత్రి గజపతిరాజు

తిరుమల,జనవరి 7 ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం విమానయానరంగంలో అభివృద్ధిచెందుతోందని, ఆదాయంలోనూ ఆంధ్రప్రదేశ్ ముందుందని కేంద్రవిమానయానశాఖామంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు వెల్లడించారు. రాష్ట్రంలోని విమానాశ్రయాల్లో అన్నిమౌళిక వసతులు కల్పించేదిశగా కృషి జరుగుతుందని తెలిపారు. తిరుపతి రేణిగుంట విమానాశ్రయం ప్రాధాన్యత దృష్ట్యా అన్నివిధాలా మౌళిక వసతులు కల్పించామని పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా తిరుమల పుణ్యక్షేత్రం ప్రాధాన్యతదృష్ట్యా రేణిగుంట విమానాశ్రయాన్ని అన్నిరకాల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ విమానాల ల్యాండింగ్,టేకాఫ్‌కు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రేణిగుంట విమానాశ్రయంనుంచి ఇండిగో విమానం ప్రారంభసందర్భంగా అంతకుముందు ఆదివారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయంవద్దకు చేరుకున్న కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజుకు టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్,ఆలయ డిప్యూటీ ఇవో కోదండరామారావు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వేదపండితుల వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా స్వామివారి తీర్థప్రసాదాలను,శేషవస్త్రాన్ని టిటిడి ఇవో ఎకెసింఘాల్ అందజేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

భవిష్యత్తు తరాలకోసం సిఎం ప్రణాళికలు :మంత్రులు ప్రత్తిపాటిపుల్లారావు, శిద్దారాఘవరావు

చిలకలూరిపేట,జనవరి07,ప్రభాతవార్త: అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అదివారం ఉదయం పట్టణంలోని గడియారస్థంబం సెంటర్‌లో 21,22,23 వార్డుల జన్మభూమి సభలో అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావుతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్నామని ,పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్‌టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వం నిలిపివేసిన సబ్సిడిని భరించి ఈనెల నుంచి పంచదారను రేషన్‌దుకాణాల ద్వారా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తెల్లరేషన్‌కార్డు దారులకు ఒక్కొక్కరికి బియ్యాన్ని 4 కేజీల నుంచి 5 కేజీలకు పెంచుతున్నట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు చేపడుతున్న రాష్ట్రం అంధ్రప్రదేశే అని వివరించారు. రూ. 24వేల కోట్లతో రుణ ఉపసంహానం కలిగించామని తెలిపారు.కోట్లాది రూపాయల లోటులో కూడా రూ. 65వేల కోట్లు ఏటా ఖర్చుచేయటం సహోసపేత నిర్ణయమన్నారు. రూ. 10వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్‌ను ప్రవేశపట్టడం జరిగిందన్నారు. ఎస్సీలకు రూ. 50



సాముహిక సీమంతాలు చేస్తున్న మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, శిద్దారాఘవరావు

వేలు, బీసీలకు రూ. 35వేలు పెండ్లికానుక గా అందజేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం 149లకే ఇంటర్నేట్, కేబుల్ టీవీ కనెక్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా రేషన్‌కార్డులు, ఫించన్లు అందజేస్తున్నామని, ఇంకా రానివారు ఎవరైన ఉంటే దరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పించామని తెలిపారు.చంద్రన్న భీమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యాక్సిడెంట్‌లో మరణించిన వారికి రూ. 5లక్షలు భీమా సొమ్ము అందుతుందని వివరించారు. అందరికి అరోగ్యం అన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎన్‌టీఆర్ అరోగ్యభరోసా పథకం ద్వారా నిరుపేదలకు రూ. 2.5లక్షలవరకు కార్పోరేట్ వైద్యసేవలు అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు ప్రతి ఇంటికి రూ. 10వేలు లబ్ధిచేకూరుస్తున్నామని తెలిపారు. పేదరికంలేని సమాజమే టీడీపీ లక్ష్యమన్నారు.
అటవీశాఖ మంత్రి శిద్దారాఘవరావు మాట్లాడుతూ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేట నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధికోసం సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. సాగునీరు, తాగునీటి ప్రాధన్యత కల్పించబట్టే అనేక ప్రాంతాలలో ఇబ్బందులు తలెత్తలేదన్నారు. చంద్రబాబునాయుడు ముందుచూపుతో వ్యవహరించి పట్టిసీమ పూర్తి చేశారని, ఎన్ని అడ్డంకులు వచ్చినా పొలవరంను పూర్తి చేసి తీరుతామని తెలిపారు.
ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సందేశం వినిపించి , జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణీలకు సాముహిక సీమంతం కార్యక్రమం నిర్వహించగా వారిని అశ్వీరదించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ విడదల లక్ష్మీనారాయణ, తహశీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, మున్సిపల్ కమిషనర్ నామా కనకారవు, అయావార్డుల కౌన్సిలర్లు చెవిటిగంటి శివపార్వతి, నజిరున్నిసాబేగం, నల్లమోతు వెంకాయమ్మ పార్టీ నాయకులు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాల హాస్టల్లో కొట్లాట

విశాఖపట్నం జనవరి 7, ప్రభాతవార్త : తమ పిల్లలను ప్రయోజకులుగా మార్చాలన్న లక్ష్యంతో వందలాది కిలోమీటర్ల దూరం నుంచి పిల్లలను ఇతర రాష్ట్రాలకు చదువుల కోసం పంపిస్తున్నారు. అయితే పిల్లల్లో పెరిగిన చతలత్వం కారణంగా వివాదాలకు తెర తీయడం లేదా మానసిక వత్తిడిల కారనంగా ఆత్మహత్యలకు పాల్పడం జరుగుతోంది. ఈకారణంగా కుటుంబ సభ్యులకు తీరని వేదన మిగిలిస్తున్నారు. గతంలో కూడా హాస్టళ్లలో రాష్ట్రేతర విద్యార్థుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సందర్భాలున్నాయి. ఈనేపథ్యంలో కొందరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. ముఖ్యంగా కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాయి తప్ప అసలు హాస్టళ్ళ విద్యార్థులు ఏ మేరకు సఖ్యతగా ఉంటున్నారన్నది పర్యవేక్షణ చేయడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులోభాగంగానే మారిక వలసలోని ఓ కార్పొరేట్ విద్యాసంస్థకు చెందిన హాస్టళ్ళో రాష్ట్రేతర విద్యార్థుల మధ్య వివాదం జరిగినట్టు తెలిసింది. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఓ యువకుడు ఇంటర్ చదువుతూ కళాశాల హాస్టల్లోనే ఉంటున్నాడు. గత నెల 26వ తేదీన హాస్టల్లో విద్యార్థుల మధ్య తలెత్తిన ఘర్షణ కారణంగా ఆ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

తీవ్రంగా గాయపడిన విద్యార్థి

ఈవిషయాన్ని యువకుడు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్ళాడు. అయితే ఆ యువకుడు ఘర్షణ గురించి ప్రస్తావించకుండా ఒంట్లో బాగోలేదు ఇంటికి వెల్తానని చెప్పడంతో ప్రాథమిక చికిత్స నిమిత్తం స్థానిక హాస్పల్లో చికిత్స చేయించి ఒడిస్సా రాష్ట్రంలోని చంబల్‌పూర్ జిల్లా గార్భా గ్రామానికి పంపించారు. అయితే యువకుల కొట్లాటలో కౌకు దెబ్బలు తిన్న ఆ యువకుడుకు శరీరంలో కొన్ని భాగాలు ఇన్‌ఫెక్షన్‌కు గురి కావడంతో శనివారం మృతి చెందినట్టు తెలుస్తోంది. అయితే ఆ యువకుడు అక్కడి చికిత్స ముందు తనపై దాడి చేసిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్తూ ఎవెరెవరు దాడికి పాల్పడ్డారో కూడా వివరించారు. ఈ విషయాన్ని తండ్రి వీడియో రూపంలో చిత్రీకరించి అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఒడిస్సా పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై పిఎంపాలెం సీఐని వివరణ కోరగా తమ ప్రాథమిక దర్యాప్తులో భాగంగా గత నెల 26న హాస్టల్లో ఎటువంటి గొడవ జరగ లేదని తెలిసిందని అయితే అక్కడి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీని ఇక్కడికి బదలాయిస్తే దానిపై దర్యాప్తు ప్రారంభిస్తామని తెలిపారు.

అధిక వడ్డీ పేరుతో వసూళ్లు

పైడిభీమవరంలో బయటపడిన ఆర్థికమోసం

రణస్తలం -జనవరి 7, ప్రభాతవార్త: అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూసి సుమారు రూ.20కోట్లు వరకు వసూళ్లు చేసి పరారైన సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని పారిశ్రామికవాడ పైడిభీమవరంలో గత ఏడేళ్లుగా వెంకటరామ జ్యూయలర్స్ పేరుతో లావేరు మండలం బెజ్జిపురం గ్రామానికి చెందిన దన్నాన రామినాయుడు, దన్నాన లక్ష్మణరావు బంగారు నగల వ్యాపారం చేస్తుండేవారు. అన్నదమ్ములైన వీరిద్దరు నమ్మకంగా వ్యవహరించి ఖాతాదారులను, చుట్టు పక్క గ్రామాలైన పైడిభీమవరం, అక్కయ్యపాలేం గ్రామస్తుల వద్ద నుంచి నూటికి రూ.10లు చొప్పున వడ్డీ ఇస్తామని నమ్మబలికించి ఒక్కొక్కరి వద్ద నుంచి సుమారు రూ.3నుంచి రూ.4లక్షలు వరకు అప్పులు తీసుకున్నారు. అంతేకాకుండా వారికీ పరిచయం ఉన్న విశాఖపట్నం, శ్రీకాకుళం పట్టణాల్లో కొంతమంది వ్యక్తుల వద్ద నుంచి కూడా భారీగానే అప్పులు తీసుకున్నట్లు తెలుస్తోంది. పైడిభీమవరంలో గల వ్యాపారుల కొంతమంది నుంచి ఒక్కొక్కరి వద్ద సుమారుగా రూ.15లక్షల నుంచి రూ.20లక్షలు వరకు అప్పుల తీసుకున్నారని, అప్పులు ఇచ్చినవారికి కొంతకాలం పాటు ఇండ్లకే వెళ్లి వడ్డీని చెల్లించేవారు. ఇలా నమ్మకంగా వ్యహరించి సుమారు 100మంది నుంచి రూ.20కోట్లు వరకు అప్పులు రూపంలో వసూళ్లు చేసి ఉడాయించిన ఈ సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరి స్వగృహాంలో కూడా భారీగానే అప్పులు చేశారని, వీరు చేసిన అప్పులతో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. అధిక వడ్డీ ఆశతో మోసపోయిన భాదితులు పిర్యాదు చేసేందుకు సతమాయిస్తున్నారు. ఒకవైపు పిర్యాదు చేస్తు ప్రభుత్వ పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉంటాయోనని అందోళన చెందుతున్న మరోవైపు కష్ట పడి కూడబెట్టిందంతా ఇలా అధిక వడ్డీకి ఆశ పడి పొగొట్టుకున్నామని కుమిలిపోతున్నారు. అంతే కాకండా సుమారు 100తులాల బంగార అభరణాల తయారు చేస్తామని చెప్పి లక్షలు రూపాయలు ఖాతాదారులు నుంచి వసూళ్లు చేసినట్లు పలువురు భాధితులు తెలిపారు.

పెట్టుబడులకోసం పాలకులు విదేశాల్లో విహరిస్తున్నారు

మాజీ ఎంపి శరద్ యాదవ్

మద్దిలపాలెం (విశాఖపట్నం), జనవరి 7 ప్రభాతవార్త: పెట్టుబడుల కోసం పాలకులు ఇరతదేశాలు తిరుగుతున్నారు గాని ఇక్కడపాలన అస్థవ్యస్థంగా చేస్తున్నారని మాజీ ఎంపి శరద్ యాదవ్ అన్నారు. ఆదివారం సిరిపురం వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో దివంగత కేంద్ర న్యాయశాఖమంత్రి పి.శివశంకర్ స్మారకోపన్యాస కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలతో వ్యాపారం చేస్తున్నారన్నాయని విమర్శించారు. పెట్టుబడుల కోసం వివిధ రాష్ట్రాలకు తిరుగుతున్నారన్నాని ఆరోపించారు. రాజ్యాంగంలో కల్పించిన మౌళిక సూచనలు, సలహాలు అమలుచేయడం లేదన్నారు. డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ రాజ్యాంగలో పొందుపరిచిన వాటిని పాలకులు విస్మరిస్తున్నారన్నారని ఆరోపించారు. కేంద్ర పాలన దుర్భరంగా తయారైందన్నారు. ఇటువంటి వాటిని అధికార పార్టీనాయకులు పరిశీలించాలని సూచించారు. పాలకుల తీరువల్ల రైతులు దిక్కుతోచని పరిస్థితిలో వున్నారన్నారు. ప్రభుత్వాలు స్లోగన్లకు ఇచ్చిన ప్రాధాన్యత పరిపాలకు లేదన్నారు. కోట్లరూపాయలు విదేశాల్లో వున్నాయని నల్లదనం తెచ్చి పంచుతామని ప్రజలను మభ్యపెట్టి ఒక్కరూపాయి కూడా తీసుకురాలేకపోయారని ఆరోపించారు. రైతాంగం సమస్యలతో సతమతమౌతున్నావాటిని పక్కన పెట్టి పరిశ్రమలు, ఐటి అంటూ విదేశాల చుట్టూ చెక్కర్లుకొడుతున్నారన్నారు. పెట్టుబడుల కోసం రాష్ట్రంలో అనేక సదస్సులు నిర్వహించి డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు తప్ప పాలన ఎక్కడా బాగులేదని,పరిపాలనను భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. దేశం అత్యంత కిష్టపరిస్థిత్లో వుందన్నారు. ఓట్లు కోసం ప్రజలను మభ్యపెట్టేవిధంగా అమలుకు నోచుకోని ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించి పాలకులు మోసం చేస్తున్నారన్నారు ప్రజలు నిజాయితీగా ఓట్లువేసి పార్టీలను గెలిపిస్తున్నారని, అయితే గెలిచిన వెంటనే ఓటర్లు పక్కనపెట్టి స్వలాభాలకోసం పరిపాలన చేస్తున్నారన్నారు. గెలిచిన పార్టీలు ప్రజలను తీవ్రంగా మోసం చేస్తున్నాయన్నారు. యువతీ యువకులు నిరుద్యోగ సమస్యతో సతమతమౌతున్నారన్నారు పాలకులు ప్రజలను మోసంచేస్తున్నారన్నారు, రైతాంగాన్ని పట్టించుకోకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రైతులు మరణమే శరణమంటూ ఆత్మహత్యకు పాల్పడుతు న్నారన్నారు. పాలకులకు సుప్రీంకోర్టు అనేక విధాలుగా మొట్టికాయలు వేసిన వాటిని పక్కన పెట్టి వారికి ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తున్నా రన్నారు. ఎన్‌ఎండిఎ పూర్వ వైస్‌చైర్మన్‌మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణా తెలుగు రాష్ట్రాలగవర్నర్ అనుసరిస్తున్న తీరును ఖండించారు. రాజ్యాంగం ఉల్లంఘన చేస్తున్నా రన్నారు. రాష్ట్రప్రజలను పరిరక్షించవల్సిన గవర్నర్ ఇష్టం వచ్చినట్టు పార్టీ పిరాయించేవారికి మంత్రి పదవులువస్తే ప్రమాణ స్వీకరంగా చేయించడం దురదృష్టకరమన్నారు, పార్టీ పిరాయింపు చట్టం అమల్లో వున్నప్పటికీ వాటిని పాలకులు పక్కన పెట్టి వారి పెద్దపీట వేస్తున్నారన్నారు. పాలకులు కులమతాలను ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాజ్యాంగంలో పొందు పరిచినవాటిని పక్కన పెట్టి పరిపాలన చేస్తున్నారని దుయ్యపడ్డారు.

24గంటల విద్యుత్‌పై దేశవ్యాప్తంగా చర్చ

తెలంగాణ విద్యుత్‌పురోగతిపై పలు రాష్ట్రాలు ఆరా, పారిశ్రామిక వర్గాల్లో ఆసక్తి

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రంలో అమలు చేస్తున్న వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్‌పై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 7గంటలు, 9గంటలు అమలు చేస్తున్నా 24గంటలు ఉచితంగా అమలు చేసిన సందర్భాలు దాదాపు లేవనే చెప్పాలి. 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం అనతి కాలంలోనే విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతిని తెలుసుకోవడానికి వివిధ రాష్ట్రాలు ఆరా తీస్తున్నాయి. రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యుత్ విధానంపై చర్చించి వివరాలు తెలుసుకునేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నాయి. రాష్ట్రం ఆవిర్భవించిన ఇంత తక్కువ సమయంలో విద్యుత్ పురోగాభివృద్ధి ఎలా సాధ్యమైందని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ నిపుణులు తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావును అడిగి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రతినిధి వర్మ లాంటి వారు సైతం వాకబు చేసి మరీ తెలుసుకుంటున్నారు. సిబిఐపి సభ్యుడు వాహి ఇలా పలువురు విద్యుత్ రంగ నిపుణులు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి నిరంత విద్యుత్‌ను అందించడానికి అనుసరిస్తున్న చర్యలు ఏంటీ ఇది ఎలా సాధ్యమైందంటూ తెలంగాణ విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయ శాస్త్ర ఎంఎస్ స్వామినాథన్ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ అందించడంపై స్పందించి ప్రశంసలు కురిపిస్తూ ఏకంగా ముఖ్యమంత్రికి లేఖ రాసారు. తెలంగాణలో అమలు చేస్తున్న విధానంపై గుజరాత్ ప్రభుత్వం అధ్యయనం చేయడానికి ఏకంగా ప్రతినిధి బృంధాన్ని పంపించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. విద్యుత్ యంత్రాంగం తీసుకున్న చర్యలతో తెలంగాణలోని మారు మూల ప్రాంతాల్లోనూ త్రిఫేజ్ విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. 12వేల 136కోట్ల రూపాయలతో విద్యుత్ లైన్లను ఆధునీకరించడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్‌ల సామర్థ్యాన్ని పెంచింది. ఎంత ఓల్టేజీ సామర్థ్యం విద్యుత్ సరఫరా చేసినా తట్టుకునే విధంగా విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు కావడంతో ఇది మరింత సులువైంది. దీంతో మారుమూల గ్రామాలకు పరిశ్రమలు తరలివచ్చే పరిస్థితి కనిపిస్తోంది. హైదరాబాద్, నగర పరిసర ప్రాంతాలు పాత రంగారెడ్డి జిల్లా వరకే పరిమితమైన పరిశ్రమలు నేడు రాష్ట్రంలో ఏ చిన్న ప్రాంతానికైనా ఏర్పాటు చేసుకునే అవకాశం లభించిందని వ్యాపారా వాణిజ్య వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో పరిశ్రమలకు వారానికి మూడు రోజుల పాటు పవర్ హాలిడే ఉండే పరిస్థితి నుంచి నేడు 24గంటలు విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో సమస్యను పూర్తి స్థాయిలో అదిగమించినట్లు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. గతంలో అధికంగా డబ్బులు పెట్టి విద్యుత్ కొనుగోలు చేద్దామన్నా విద్యుత్ లభించే పరిస్థితి ఉండేది కాదని పేర్కొంటున్నారు. దీంతో దేశవ్యాప్తంగా పారిశ్రామిక వర్గాలు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తెలుసుకోవడానికి వ్యాపార వాణిజ్య వర్గాలు అమిత ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సరైన రాష్ట్రంగా గుర్తిస్తూ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఆయా వర్గాలు పేర్కొంటున్నాయి. ఏదేమైనా 24గంటల విద్యుత్ వ్యవసాయ, పారి శ్రామిక, గృహ వినియోగదారుల ప్రశంసలతో పాటు రాష్ట్ర పురోగాభివృద్ధికి బాటలు వేస్తుందనేది నిర్వివాదాంశం.



ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ నరసింహన్

బేగంపేట విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యకు ఘన స్వాగతం

హైదరాబాద్ (బేగంపేట), జనవరి 7, ప్రభాతవార్త: హైదరాబాద్ నగరానికిచేరుకున్న ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ఆదివారం బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహాన్, శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, ఉప ముఖ్యమంత్రి మహామూద్ ఆలీ, అడిషినల్ డీజీపీ అంజనీకుమార్, అడిషినల్ సీపీ మురళీకృష్ణ, ఐజీ నవీన్ చంద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. బేగంపేట విమానా శ్రయం నుంచి వెంకయ్యనాయుడు బంజారాహిల్స్‌లోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌కు వెళ్లనున్నారు. రాత్రికి బంజారాహిల్స్‌లో బసచేసి సోమవారం ఉదయం గం 10లకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలు దేరి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో నార్త్‌జోన్ డీసీపీ బి.సుమతి నేతృ త్వంలో బేగంపేట ఏసీపీ రంగారావు పర్యవేక్షణలో ఇన్స్ పెక్టర్ జి.జగన్ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసారు.

22 నుంచి దేశవ్యాప్తంగా పులుల గణన

పూర్తి స్థాయి ఏర్పాట్లలో అటవీ అధికారులు

హైదరాబాద్ జనవరి 7, ప్రభాతవార్త: ప్రతి నాలుగేళ్ళకోసారి జరిగే పులుల గణన జనవరి 22 నుంచి 29 వరకు జరుగనుంది. ఇందుకు అటవీశాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రాల వారిగా పులులు, వన్యప్రాణులను లెక్కించనున్న అటవీశాఖ అధికారులు గణనకు నిర్వహించే సర్వేలో వన్యప్రాణులను భాగస్వామ్యం చేయనున్నారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ లోని అరణ్యభవన్‌లో ప్రత్యేకంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పులుల గణనకు కార్యాచరణను సిద్ధం చేశారు. దేశావ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అటవీ ప్రాంతాల్లో వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ గణన చేపట్టనున్నారు. దీనికోసం ప్రత్యేకంగా వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నారు. జంతుజాలం లెక్కింపులో పాటించాల్సిన నియమాలు, అడవుల్లో చూయ కూడని పనులు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పులుల గణన మొదటి సారిగా జరుగ ుతోంది. అందువల్ల అధికారులు ప్రత్యేకంగా శ్రద్ధ కనబరుస్తున్నారు. పిసిసిఎఫ్ (వైల్డ్‌లైఫ్) డాక్టర్ మనోరంజన్ బంజా, పిసిసిఎఫ్ (ఐటి పబ్లిసిటి) పి.రఘువీర్, వైల్డ్ లైఫ్ ఓఎస్‌డి ఏ శంకరన్ అటవీశాఖ తరఫున హాజరై వాలంటీర్లకు వివరాలు అందించారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ సర్వే దేశ వ్యాప్తంగా ఒకే సారి జరుగుతోందని వెల్లడించారు. మొత్తం మూడువేలకు పైగా ఉన్న అటవీ బీట్‌లలో స్థానిక అదికారులు, సిబ్బందికి తోడుగా వాలంటీర్లను నియమించనున్నట్లు జంతువుల గణనలో పాల్గొనే వాలంటీర్లు వాతావరణ సమసతుల్యత, అడవుల భద్రతపై తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి రఘువీర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం ఆరు నుంచి అడవుల పరిశీలన ప్రారంభమవుతుందని, మొదటి మూడు రోజులు మాంసాహార జంతువులు, ఆ తర్వాత మూడు రోజులు శాఖాహార జంతువులు, వృక్ష జాతుల గుర్తింపు, నమోదు ప్రక్రియ ఉంటుందని అధికారులు వెల్లడించారు. అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కేంద్రం తదుపరి దశలో దేశం మొత్తం మీద జంతువులు, అడవుల్లో వృక్ష జాతుల గణాంకాలను వెల్లడించ టంతో పాటు కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి కవిత

సమ్మక్క-సారలమ్మ దివ్యచరిత్ర సిడీలను ఆవిష్కరించిన ఎంపి కవిత

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: మహత్తరమైన మేడారం సమ్మక్క-సారలమ్మ దివ్యచరిత్రను పాటల రూపంలో తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం రూపొందించిన సిడిలను నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో సిడిలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తెలంగాణ మట్టిపొరల్లోంచి మొలకెత్తిన వీర గాథ మేడారం సమ్మక్క-సారలమ్మ దివ్యచరిత్ర అన్నారు. కోట్లాది భక్తులు కొంగు బంగారమై వెలసిన సమ్మక్క-సారలమ్మ ఆత్మగౌరవానికి పౌరుషానికి ప్రతీక అన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ పోరట పటిమ నేటి తరానికి స్ఫూర్తినిసుతందన్నారు. కరువులో అల్లాడుతున్న ఆడవి బిడ్డలను శిస్తు కట్టమని పీడించడమే కాకుండా చిన్న రాజ్యమైన మేడారంపై చతరంగా దళాలతో దాడి చేసిన కాకతీయ సేనను సాంప్రదాయ ఆయుధాలతో నిలువరించే ప్రయత్నం చేసిన మేడారం సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, నాగులమ్మ త్యాగాలను కలల్లకు అద్దుకుందామన్నారు. వారి పోరాట పటిమ అనన్య సామాన్యమన్నారు. పిలిస్తే పలికే దైవంగా భావించే సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి గిరిజన సాంప్రదాయం ప్రకారం జరుగుతుందన్నారు. సమ్మక్కసారలయ్మ దివ్య చరిత్రను సమాజానికి తెలియజేసేందుకు కష్టపడిన జాగృతి సాంస్కృతిక విభాగం కన్వీనర్ కోదారి శ్రీనును ఎంపి కవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు మేడే రాజీవ్‌సాగర్, యూత్ వింగ్, స్టూడెంట్ విభాగాల కన్వీనర్లు కోరబోయిన విజయ్‌కుమార్, పసుల చరణ్‌తో పాటు సౌజన్, బబి ్బ, రజీ, ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

తప్ప తాగి కారుతో స్కూటీని ఢీకొట్టిన యువకుడు

మహిళ మృతి, మరో ఇద్దరికి గాయాలు, ఒకరికి బ్రెయిన్ డెడ్



మృతి చెందిన మస్తాని



బ్రెయిన్‌డెడ్‌కు గురైన అనూష



గాయపడ్డిన ప్రియ



తప్పతాగి కారు నడిపిన విష్ణువర్ధన్

హైదరాబాద్ (పంజాగుట్ట), జనవరి 7 ప్రభాతవార్త: తప్పతాగిన ఓ యువకుడు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్నాడు. తాగిన మైకంలో వేగంగా కారు నడిపి ఓ యువతి ప్రాణాలు తీయడమే కాకుండా మరో ఇద్దరిని తీవ్రంగా గాయాల పాలు చేసిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ విషాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పంజాగుట్ట ప్రాంతానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి అనే యువకుడు శనివారం అర్థరాత్రి తప్పతాగి తన కారు (టీఎస్ 09 ఈ 7707)లో జూబ్లీహిల్స్ నుంచి శ్రీనగర్‌కాలనీకి వస్తున్నాడు. తాగిన మైకంలో ఎదురుగా వెళు_న్న స్కూటీని వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో స్కూటీపై వెళ్తున్న మస్తానీ అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆమెతో పాటు ప్రయాణిస్తున్న అనూష, ప్రియలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించి వారిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మస్తాని మృతిచెందగా అనూషకు బ్రెయిన్ డెడ్ అయిందని వైద్యులు తేల్చారు. అమె పరిస్థితి విషమంగా ఉండగా ప్రియకు అపోలో ఆసు పత్రిలో వైద్య చికిత్సలు అందిస్తు న్నారు. సంఘటన స్థలాన్ని బట్టి తప్పతాగిన విష్ణువర్ధన్ స్కూటిని ఢీకొట్టిన తరువాత భయంతో తప్పించుకు పారిపోవడానికి మరికొంత వేగంగా వెళ్ళి ఒక డివైడర్‌కు ఢీకొట్టినట్లు తెలుస్తుంది. కారు ఢీకొట్టాకా స్థానికుల సమా చారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు విష్ణువర్ధన్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతురాలి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. కాగా ఇటీవల తప్పతాగి ఓ కుటుంబాన్ని బలితీసుకున్న సంఘటన మరువకముందే రోడ్డుపై ఐస్‌క్రీం తినేందుకు వెళ్తున్న యువతుల ప్రాణాలను బలిగొన్న ఈ సంఘటన నగరవ్యాప్తంగా చర్చాంశనీయం అయింది.

జైలు నుంచి విడుదలైన జనశక్తి నేత శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి7 ప్రభాతవార్త: చర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి సిపిఐ(ఎంఎల్) జనశక్తి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మూర్తి శ్రీనివాస్ రెడ్డి అలియాస్ యాదన్న బెయిల్‌పై విడుదలయ్యారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడని రాజ్యద్రోహం కేసులో ఆరు నెలలుగా చర్లపల్లి జైలులో ఉన్న మూర్తి శ్రీనివాస్ రెడ్డికి సిద్ధిపేట జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో చర్లపల్లి జైలు నుంచి విడుదలయ్యారు. రిపబ్లిక్ డే 26న క్షమాభిక్ష ద్వారా 5 సంవత్సరాల శిక్షాకాలం పూర్తి చేసిన జీవిత ఖైదీలందరినీ విడుదల చేయాలని యాదన్న ఈ సంద ర్భంగా డిమాండ్ చేశారు. క్షమాభిక్ష రాక వందలాది మంది జీవిత ఖైదీలు జైలు నాలుగు గోడల మధ్య నలిగి పోతూ గుండెపోట్లు, బిపి, షుగర్ వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎలాంటి సెక్షన్లు అడ్డుపెట్టకుండా కొర్రీలు లేకుండా జీవిత ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయాలని తెలిపారు. ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను ఎన్‌కౌంటర్ హత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజా సంఘాల నేతలపై ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జైలు నుంచి విడుదలైన యాదన్నకు పార్టీ అభిమానులు ప్రజాసంఘాల నేతలు పూలమాలలు వేసి స్వాగతించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై గందరగోళం

మైనారిటీలకు పూర్తి ఫీజు చెల్లింపులు ఓ మాయ

ఐదోవంతు కూడా మంజూరు కాని ఫీజులు

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: విద్యా సంవత్సరం చివరి అంకంలోకి వచ్చినా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీ యింబర్స్‌మెంట్ జాడలేదు. మరో మూడు నెలల్లో వార్షిక పరీక్షలు రానున్నాయి. అయినా గత సంవత్సరానికి సంబంధించిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రి యింబర్స్‌మెంట్ ఇప్పటికీ విడుదల చేయక పోవడంపై విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌లతో పాటు ఫీజు రి యింబర్స్‌మెంట్ కూడా చెల్లిస్తోంది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వీటి చెల్లింపుల్లో కాలయాపన జరుగుతోంది. దీని వల్ల చాలా మంది విద్యార్థులు చదువులకు దూరం కావాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. పోస్ట్‌మెట్రిక్ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఎస్సి, ఎస్టీలకు పూర్తి ఫీజు మంజూరు చేస్తుండగా బీసీలకు పదివేల ర్యాంకు లోపు విద్యార్థులు పూర్తి ఫీజు ఆ తర్వాత ర్యాంకుల విద్యార్థులకు 35 వేలు, వాస్తవ ఫీజు ఏది తక్కువైతే అది చెల్లిస్తోంది. ఎస్సి, ఎస్టీలతో సమానంగా మైనారిటీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు చెల్లిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వుల ఇచ్చినా అది పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని తెలుస్తోంది. గతంలో చెల్లించిన ఫీజుల కంటే తక్కువ ఫీజులలను ఈ ఏడు మైనారిటీ సంక్షేమ శాఖ మంజూరు చేయడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించి ఫీజు రి యింబర్స్‌మెంట్ విషయంలో అధికారులు తీరుపై విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ డిగ్రీలలో ప్రైవేటు కాలేజీల్లో రూ.15 వేలకు తక్కువ ఫీజు లేదు. అయితే మైనారిటీ విద్యార్థులకు గతంలో ఏడు వేల నుండి 9 వేల వరకు ప్రభుత్వం మంజూరు చేసేది. ఎప్పుడైతే ఎస్సి, ఎస్టీలతో సమానంగా పూర్తి ఫీజు చెల్లిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత గత సంవత్సరానికి సంబంధించిన ఫీజు మంజూరు ఆశ్చర్యానికి గురి చేసింది. కాలేజీ ట్యూషన్ ఫీజు ఎంత ఉన్నా ఫీజు రియింబర్స్‌మెంట్ మాత్రం రెండు వేల లోపు మంజూరు చేయడం జరిగింది. ఫీజు, మంజూరైన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ విడుదలకు నోచుకోలేదు. కాగా ఈ ఏడాది దరఖాస్తులు ఇంకా పరిశీలన దశలోనే ఉన్నాయి. ఒకవైపు ఫీజుల కోసం కాలేజీ యాజమాన్యాల వత్తిడి, మరోవైపు స్కాలర్‌షిప్స్, ఫీజు రి యింబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వ ఆలసత్వం కారణంగా విద్యార్థులు ఆవేదనకు గురవుతున్నారు.. ఇంటర్, డిగ్రీ, పిజి, వృత్తివిద్యా కోర్సుల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని యాజమాన్యాలు వత్తిడి తెస్తునా న్నయి. గత ఏడాదికి సంబంధించిన ఫీజులు మంజూరు అయినా విడుదల కాకపోవడం, ప్రస్తుత సంవత్సరం దరఖాస్తులు పరిశీలన దశలోనే ఉండడంతో ఏమి చేయాలో దిక్కుతోచన పరిస్థితుల్లో విద్యార్థులున్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్న ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులు అధికారుల తీరు వల్ల ఇబ్బంది పడుతున్నారు. ఫీజులు చెల్లించని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వమని ఫీజు రీ-యింబర్స్‌మెంట్ పథకం ఆగదని, యధావిధిగా కొనసాగిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభలో ప్రకటన చేసినా ఆచరణలో మాత్రం కానరావడం లేదు. వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

'గీత కార్మికుల అభివృద్ధికి బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయించాలి'

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: రాష్ట్రంలోని గీత కార్మికుల అభివృద్ధి, వారి సంక్షేమానికి వెయ్యి కోట్ల రూపాయలను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని గీత పనివారాల సంఘం డిమాండ్ చేశారు. అంతేకాకుండా గీత కార్మికులకు రెండువేల రూపాయలను పె న్షన్‌ను కింద ఇవ్వాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. కల్లుగీత వృత్తిలో నిమగ్నమై కుటుంబాలను పోషించుకుంటు న్న గీత వృత్తిదారుల పెన్షన్‌దారులైతే చెట్టు నుంచి కింద పడి మృతి చెందడంతో పాటు గాయపడిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లింపును రద్దు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమా ండ్ చేశారు. ప్రభుత్వం ఈ విధానాన్ని తీసుకువస్తే గీత కార్మికులు తీవ్రమైన ఆందోళనలు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. వెయ్యి రూపాయల పెన్షన్ పేరుతో కార్మికులను వృత్తికి దూరం చేయాలని చూస్తే గీత కార్మికులు పో రుబాట పట్టాల్సి వస్తుందన్నారు. హారితహారంలో నాటిన తాటి, ఈత వనాల రక్షణకు నీటి సరఫరాతో పాటు నిధులను విడుదల చేయాలన్నారు. లేకుంటే నాటిన చెట్లు వందకు ఐదు కూడా బతకవన్నారు. రాష్ట్రంలోని అన్ని సొసైటీలకు వన పెంపకం 560 జీవోను అమలు చేస్తూ 10 ఎకరాల భూమి కేటాయించాలన్నారు. గీత వృత్తిదారుల ప్రభుత్వం వేసిన శీతకన్ను వేసిందన్నారు. ఈ వైఖరిని తక్షణమే విడనాడాలని కోరారు.

రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి చీడపురుగు

ఉనికి కోసం కెసిఆర్, కెటిఆర్ మంత్రులపై నిందలు

ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డిపై గ్యాదరి బాలమల్లు ధ్వజం

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్రానికి ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి చీడపురుగులా దాపురించాడని టిఎస్ఐఐసి ఛైర్మన్ గ్యాదరి బాలమల్లు ధ్వజమెత్తారు. ఓటుకు నోటు కేసులో జైల్లో చిప్పకూడు తిన్న ఇంకా ఆయన తీరు మారకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రి కెటిఆర్ పద్దతి మార్చుకోకపోతే తన అభిమానులతో ప్రతి చర్యలు తప్పవన్ని రేవంత్‌రెడ్డి పిల్లికూతలు కూస్తున్నారన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో పబ్బం గడుపుతున్న రాజకీయ ఖల్‌నాయక్ రేవంత్‌రెడ్డికి ప్రజలు రాజకీయ సమాధి కట్టేరోజులు దగ్గరపడ్డాయని బాలమల్లు హెచ్చరించారు. తనను దూషించే పద్ధతిని మార్చుకోకపోతే నా అభిమానులు చేతలకు దిగుతారని మంత్రులు కెటిఆర్, లక్ష్మారెడ్డికి రేవంత్‌రెడ్డి చేసిన హెచ్చరికలపై గ్యాదరి బాలమల్లు ఘాటుగా స్పందించారు. ఈమేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. రాజకీయ ఉనికి, సంచనాల కోసం సిఎం కెసిఆర్, కెటిఆర్, ఇతర మంత్రులపై నిందారోపణలు చేయడం రేవంత్‌కు దినచర్యగా మారిందని ఎద్దేవా చేశారు. సమైక్య వాదుల తరుపున తుపాకి రాముడి అవతారం ఎత్తిన ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డికి తెలంగాణ ఉద్యమంలో ముందుడి పోరాడిన మంత్రి కెటిఆర్ పేరెత్తే అర్హత లేదన్నారు. క్లీన్ ఇమేజ్‌తో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కెటిఆర్‌ను పద్దతి మార్చుకోవాలని పేర్కొనడం దుర్మార్గమన్నారు. ఇందుకు తన సామాజిక వర్గం మద్దతు కూడా ఉందని రేవంత్‌రెడ్డి కులాలు, వర్గాల మధ్య చిచ్చురేపి రాజకీయ వైశమ్యాలను రెచ్చగొడుతున్నారన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి చిల్లర నాయకుల హెచ్చరికలు ఎవరూ పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మంత్రి కెటిఆర్ జోలికి రేవంత్‌రెడ్డి, ఆయన అనుచరులు వస్తే ఎలా బుద్ది చెప్పాలో టిఆర్ఎస్ శ్రేణులకు తెలుసునన్నారు. కాంగ్రెస్‌లో చేరినా రాజకీయ భవిష్యతు_ ప్రశ్నార్థకం కావడంతో టిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలపై పూటకో ఆరోపణలు చేస్తూ రాజకీయ ఖల్‌నాయక్‌గా రేవంత్‌రెడ్డి మారారన్నారు. ఎన్నికల వ్యవస్తను అవమానించిన కేసులో మొదటి ముద్దాయిగా ఉన్న రేవంత్‌రెడ్డి మంత్రి లక్ష్మారెడ్డి వ్యవహారంలో నైతిక విలువలు, చట్టాల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించడమేనని ఎద్దేవా చేశారు. తెలంగాణాకు శనిలా ఉన్న రేవంత్‌రెడ్డికి రాజకీయంగానే బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఆయనకు ఓటమి తప్పదన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన రెడ్డిలకు ప్రభుత్వం చేయూత: హోంమంత్రి నాయిని



ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రెడ్డి సంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న హోంశాఖ మంత్రి నాయిని చిత్రంలో ఎంపి.మల్లారెడ్డి, ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి తదితరులు

హైదరాబాద్ (ఉప్పల్), జనవరి 7, ప్రభాతవార్త: అర్థికంగా వెనుకబడిన నిరుపేద రెడ్డి కులస్థులకు ప్రభుత్వం తమ వంతు సహాయం అందజేస్తుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీలో తెలంగాణ రెడ్డి సామాజిక సార్వజనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంసాని సత్తిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి యువత రాష్ట్ర అధ్యక్షుడు వేముల సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రెడ్డి సంఘం నేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య్ర కమానికి హోంశాఖ మంత్రి నాయిని నరసింహా రెడ్డితోపాటు, మల్కాజిగిరి ఎంపి చామకూర మల్లారెడ్డి, ఎమె ్మల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ ఇంచార్జీ బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల అనలారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపలి మోహన్‌రెడ్డి, రెడ్డి హాస్టల్స్ అధ్యక్షుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు గోనె అర్జున్‌రెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి, వేముల సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హోంశాఖ మంత్రి నాయిని నరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్డిలంతా ఐక్యంగా ఉండి జిల్లా, మండల కమిటిలు ఏర్పాటు చేసు కోవాలని, ప్రభుత్వం నుంచి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెడ్డి సంఘాలు పేరు పెట్టుకుని కొందరు రాజకీయాలు చేస్తున్నారని, ఇటువంటి ప్రయత్నాలు విరమించుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద రెడ్డిలకు తగు సహాయ సహకారం అందిస్తుందని, రెడ్డి కమిటిలు ఎక్కడ పడితే అక్కడ ఏర్పాటు చేసి రెడ్డిలను అవమాన పరుస్తున్నారని అన్నారు. మల్కాజిగిరి ఎంపి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో ఉన్న రెడ్డిలంతా ఒక సంఘంగా ఏర్పడి హెచ్ఎండిఏ లేఅవుట్‌లో కొంత స్థలం ఇవ్వాలని, తన ఎంపి నిధుల నుంచి రూ.20లక్షలు కేటాయిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రెడ్డి సంఘం నేతలు రెడ్డిల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సార్వజనిక సంక్షేమ సంఘం నాయకులు పలువురు రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆదివారం సూర్యాపేటలో జరిగి దళిత సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే కెసిఆర్ లక్ష్యం

- కార్పొరేట్ విద్యకు దీటుగా ఎస్సీ గురుకులాలు

- రూ.5లక్షల సబ్సిడీతో ఎస్సీ యువతకు రుణాలు

- దళితుల సదస్సులో వెల్లడించిన మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, జనవరి 7, ప్రభాతవార్త: దళితుల జీవితాల్లో వెలుగులు నింపడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేటలో జరిగిన దళితుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దళిత జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించిన దళిత పక్షపాతి కెసిఆర్‌రేనని ఆయన కొనియాడారు. భారతదేశంలో ఎన్నడు లేని విధంగా దళితుల అభివృద్ధికి బడ్జెట్‌కు పెద్దపీట వేశారని ఆయన పేర్కొన్నారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన తెలంగాణ గిరిజన బిడ్డ మాలావత్ పూర్ణను ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. నూతనంగా ఏర్పడిన 31జిల్లాల్లో మొట్టమొదటి మెడికల్ కళాశాలను ముఖ్యమంత్రి కెసిఆర్ సూర్యాపేట జిల్లాకి మంజూరు చేశారన్నారు. అనంతరం మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాతృమూర్తి గుంటగండ్ల సావిత్రమ్మ పేరుతో ఏర్పాటు చేసిన ఎస్-ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని 73గ్రామాలకు చెందిన దళిత యువతి, యువకులకు 162క్రికెట్ కిట్లతో పాటు క్రీడా సామాగ్రి కిట్‌ని కూడా అందజేశారు. క్రీడలు అనగానే క్రికెట్ అనే భ్రమలో ఉండటం వలన పేదోళ్ళ ఆటగా పరిగణించబడే కబడ్డీ జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన విషయాన్ని ఈ తరం యువత గుర్తుంచుకోవాలని మంత్రి సూచించారు. గిరిజనులకు, బలహీన వర్గాలకు కూడా క్రీడా సమాగ్రి అందిచే విధంగా ప్రణాలిలను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడలతోపాటు, చదువుల్లో కూడా ప్రతిభవంతులు కావాలని ఆకాంక్షించారు.

పెళ్లిమర్యాదల్లో పంతాలు, పట్టింపులా?

ఇది పెళ్లిళ్ల మాసం. ఏ నోట విన్నా పెళ్లి ముచ్చట్లే. మార్కెట్లన్నీ పెళ్లి షాపింగ్‌లతో కళకళలాడుతున్నాయి. పెళ్లి జరిగే సందర్భం నిజంగా ఒక గొప్ప వాతావరణమే. మనుషుల మధ్య సంభాషణలు, అతిథుల పలకరింపులు, అన్యోన్య దంపతులు హడావిడి, శుభం కావాలనే కాంక్ష ప్రతి ఒక్కరి కళ్ళల్లోనూ కనిపించడం, పదిమంది మంచిగా చెప్పు కోవాలనే కోరికతో కుటుంబసభ్యులు ఇష్టంగా పడే శ్రమ ఇవన్నీ కూడా ఆ మండపంలో ఒక్కటయ్యేవారి మనసులను ప్రభావితం చేస్తాయి. వారు ఒక్కటయ్యే సందర్భానికి ఇవన్నీ సాక్ష్యాలుగానే కనిపిస్తాయి. ఎక్క డెక్కడో ఉన్న బంధుమిత్రులు హాజరవటం కూడా ఆ సందర్భానికి ఉన్న ప్రాధాన్యతకు, గొప్పతనానికి ప్రతీకగా మారిపోతుంది. ఇలాంటి వాతావరణంలో జరిగే చిన్న చిన్న పొరపాట్లు, సంబంధంలేని వ్యక్తులు సృష్టించిన హడావిడికి వంతపాడే ప్రయ త్నంలో రెండు వర్గాలుగా విడిపోయే బంధువులు, ఇద్దరు వ్యక్తుల కుటుంబ జీవితం మొదలుకాకుండానే వినిపించే శాపనార్థాల పరంపర ఇవన్నీ కూడా ఆ నవదంపతుల మనసులపై చెరగని ముద్రనే వేస్తాయనేది ఆ క్షణికావేశంలో చాలామంది గుర్తించరు. అలా ఆవేశాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

ఏది ముఖ్యమో?

ఎవరో ఏదో చిన్నమాట అన్నారనో, నోరు జారారనో దాన్ని ఆసరాగా చేసుకుని పెళ్లి మండపమంతా రభస రభస చేసేవాళ్లు ఇలాంటి శుభకార్యాల్లో తరచూ దర్శనమిస్తూనే ఉంటారు. అలాంటి వ్యక్తుల గురించి, వారి ప్రవర్తన, మాటతీరు గురించి తెలిసి కూడా దాన్ని నివారించడానికి, ఎలాగో నచ్చజెప్పడానికి ప్రయ త్నించకపోవడం అసలు సమస్యకు కారణం. దీనికి తోడు వియ్యమందుకుని ఒకటయ్యే రెండు కుటుంబాలు రెండు వర్గాలుగా విడిపోయి దాన్ని పెద్ద అవమానంగా భావించడం ఒకరి వంశాన్ని ఒకరు నిందించుకుంటూ అసలు పెళ్లి చేసుకునే జంటను పట్టించుకోకుండా అదొక ప్రత్యేకమైన తంతులాగా భావించడం చాలా విచిత్రంగానే తోస్తుంది. ఇంత జరిగిన తరువాత ఇదంతా మామూలేలే అనే పెద్దల మంత్రంతో పెళ్లి మాత్రం మామూలుగా జరిగిపోతుంది, బాజాల మధ్య. కానీ దీని ప్రభావం ఆ జంటపై కచ్చితంగా ఉంటుంది. వారి వారి మనస్తత్వాలను బట్టి కొంతమందినైతే జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది.

రెండు కుటుంబాల్లోనూ కొంతమంది వ్యక్తుల మధ్య అభిప్రాయభేదాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే ఇలాంటి శుభకార్యాల్లో చిన్న మాటపట్టింపులు ముఖ్యమా?... కలవబోతున్న రెండు జీవితాలకు ప్రశాంతమైన వాతావరణంలో సంతోషాన్ని పంచడం ముఖ్యమా? అనే ప్రశ్న అందరూ వేసుకోవాల్సిందే. అది వియ్యం అందుకునే కుటుంబాలు కావచ్చు, పెళ్లికి వచ్చిన అతిథులు, బంధువులు, మిత్రులు ఎవరైనా కావచ్చు.

మాటలు పొదుపు

ఏదో చిన్న గొడవ జరిగిందే అనుకోండి...దాన్ని ఎలా సద్దుమణిగించాలా అని ఆలోచించాల్సిన పెద్ద వాళ్లు, కాస్త కాలం గడిపిన వాళ్లు దానికి విరుద్దంగా ప్రవర్తిస్తూ ఉంటారు. ఇది చాలా పెద్ద సమస్యనే తెచ్చిపెడుతుంది. 'అమ్మాయిని బుగ్గిలో పడేశాం' అని ఆడపెళ్లివారు అంటే 'ఇలాంటి సంబంధం తెచ్చుకున్నామేంటి భగవంతుడా' అంటూ మగపెళ్ళివారు ఏడుపులు, పెడబొబ్బలతో వాతా వరణాన్ని మరింత దారుణంగా మార్చేస్తూ ఉంటారు. ఈ మాటలు అన్నవాళ్లు ఆనక ఇంటికి వెళ్లి హాయిగా ఉండచ్చుగాక. కానీ ఏడడుగులు వేయకముందే ఇలాంటి నిందలు, నిష్ఠూరాలు విన్న ఆ కాబోయే దంపతులు ఎంత మనోవేదనకు గురవుతారు? పైగా పెళ్లికి ముందే ఒకరి కుటుంబంపై ఒకరికి, లేదా గొడవలో ఎక్కువగా మాట్లాడిన వ్యక్తులపైన ఒక వ్యతిరేకభావం ఏర్పడిపోతుంది. అది వచ్చినంత సులువుగా మదినుంచి పోదు.

అలా నోరుజారిన కొందరి అనుభవజ్ఞుల మాటలు ఈ దంపతుల్లో కూడా ఒకరిపై ఒకరికి వ్యతిరేక అభిప్రాయం కలగడానికి ప్రేరేపిస్తాయి. చివరికి కుటుంబాలు చిన్నాభిన్నం అయినా ఆశ్చర్య పోనక్కర్లేదు. దీనంతటికీ కారణం ఆవేశంలో నోరు జారటమే...జరుగుతున్న తంతు ప్రాధాన్యతను మరచిపోవడమే.

వ్యక్తిగత ఆవేశకావేశాలకు ప్రాధాన్యతనివ్వడమే. అందుకే ఇలాంటి సమయాల్లో మాట్లాడే మాటల్లో కాస్త పొదుపు తప్పని సరి. జరుగుతున్నది పెళ్లి, అది నూరేళ్ల పంట అనే విషయం కాస్త గుర్తు పెట్టుకుంటే చాలు. ఆ ఇద్దరూ, వారి సంతోషం ముఖ్యం అనే కనీస ఆలోచన బుర్రకు తడుతుంది. వాతావరణాన్ని సంతోషకరంగా మార్చడానికి దోహదపడుతుంది.

వ్యతిరేకతను చొప్పించవద్దు

అత్తవారింట్లో అడుగుపెట్టక ముందే అమ్మాయికి అక్కడివాళ్ల గురించి భయపడేలా జాగ్రత్తలు చెప్పేవాళ్లు, వాళ్ల గురించి పూర్తిగా తెలుసు కోకుండానే అబ్బాయికి అత్తమామల గురించి సూత్రీ కరించేవాళ్లూ ఉంటారు. దీనిని ముందు జాగ్రత్తగా పిలుచుకోవడానికి బాగానే ఉంటుంది కాని దీనివల్ల వ్యతిరేకఫలితాలు కూడా వస్తాయనేది గమ నించాలి.

ఒక వ్యక్తిని ఒక సంఘటనలో చూసి అంచనా వేసేయటం కష్టం, అలాంటిది ఎవరో చెప్పింది విని ఆ వ్యక్తిపై ఒక ముద్ర వేసి ఆదిలోనే ఒక వ్యతిరేక భావం ఏర్పడేలా చెప్పడం సరైన ఫలితాలను ఇవ్వదనే చెప్పాలి. అందుకే వారిని సానుకూల దృక్పథంతోనే కొత్త వాతావరణంలో అడుగుపెట్టేలా ప్రోత్స హించడం అవసరం.



అప్పుడే ఆయా కుటుంబాల్లో వ్యక్తులను వారు సరైనరీతిలో అంచనా వేయగలుగుతారు, అర్థం చేసుకోగలు గుతారు. నిజంగా వియ్యం అందుకున్న కుటుం బంలో కాస్త వ్యతిరేకత విషయాలు ఉన్న వ్యక్తులు ఉన్నా వాటిని గమనించుకునేలా చెప్పాలే కాని, వ్యతిరేకత, భయం కలిగేలా ఒకటే చెప్పడం సరికాదు.

ఎందుకంటే చాలామందికి చెడు అయినవాళ్లు కొంతమందికి మంచి అవుతారు, ప్రపంచాని కంత టికీ మంచి అయినవారు కూడా ఎక్కడో ఒకరిద్దరికి చెడుగా కనిపిస్తారు. ఇక్కడ కుటుంబాల్లో నిత్యం కలిసి బతికే వ్యక్తుల మధ్య సరైన అవగాహన, ప్రేమ, ఆప్యాయతతో కూడిన అనుబంధం ముఖ్యం. దానికి కర్త, కర్మ, క్రియ వాళ్లే కావాలి కానీ, బయటనుంచి సూక్తులు చెప్పేవాళ్లు, చాడీలు చెప్పేవాళ్లు కాదు. ఇది గ్రహిస్తే ఇద్దరు వ్యక్తుల జీవితాలను, మనసులను, రెండు కుటుంబాలనూ అనుబంధాలతో ముడి వేసే 'పెళ్లి' అనే శుభ సందర్భంలో ఎవరి గోల వారిది అన్నట్లుగా మాట(నోరు)జారే పరిస్థితి ఉండదు. ❐



చిన్నారుల చింతను దూరం చేయాలంటే?



ప్రపంచంలోకి కొత్తగా అడుగిడిన పసిప్రాణానికి అమ్మే ఓ పెద్ద ప్రపంచం. అమ్మఒడే వారికి సర్వస్వం. అమ్మ చేతి స్పర్శ ఓ గొప్ప ఔషధం. అలాంటి అమ్మకు ఆ పసికూనలు దూరంగా ఉండవలసి వస్తే... ఒకే గుండెచప్పుడు కలిగిన ఆ రెండు ప్రాణాల మధ్య చిన్న ఎడబాటు తప్పని సరైతే... అమ్మ మనసైతే అందరికీ తెలిసిందే కానీ ఆ పసి మనసు ఎంత బాధపడుతుందో, ఆప్రభావం వారిపై ఎంత తీవ్రంగా ఉంటుందో, దాన్ని ఎలా తగ్గించాలో...ప్రతి అమ్మ తప్పకుండా తెలుసుకోవాల్సిన విషయాలు-

పుట్టిన పిల్లలకు దాదాపు ఆరునెలల వరకూ అమ్మతోనే జీవితం. ఆ తరువాత నెమ్మదిగా తన పనులరీత్యా, ఉద్యోగ రీత్యా అమ్మ బయటకు వెళ్లడంతో కొంత సమయం విడిగా ఉండటం పసి వాళ్లకు కొత్త అనుభవంగా తోస్తుంది. ఉద్యోగాలు చేసే తల్లులకు తమ నెలల పాపలను వదిలి బయటకు వెళ్లటం ఒక తప్పనిసరి పరిస్థితి.

ఇలాంటి సమయంలోనే పిల్లల ప్రవర్తన ఒక్కో సారి చాలా ఇబ్బందులకు భయానికి గురిచేస్తుంది. గుక్కపెట్టి గంటల తరబడి ఏడవటం, డాక్టరు దగ్గరకు తీసుకువెళితే అంతా బాగానే ఉంది అనటం, తీరా అమ్మ దగ్గరకు చేరిన తరువాత చక్కగా నిద్రలోకి జారుకోవటం అంతా విచిత్రంగా అనిపిస్తుంటుంది.

అవగాహన ఏర్పరచుకోవాలి

రోజులో ఎంతో కొంత సమయం పసిపిల్లల్ని విడిచి గడపాల్సి రావటం ఈరోజుల్లో చాలామంది తల్లులకు తప్పని సరి అయిపోయింది. అయితే ఇలాంటపుడు, వాళ్లకు దూరంగా గడపడానికి ముందే తమ పాపాయి గురించిన కొన్ని అంశాలు తల్లి బాగా గమనించాలి. బాగా ఏడుస్తుందా, ఎప్పుడూ డల్‌గా కనబడుతుందా, ఎక్కువ సమయం ఆపకుండా ఏడుస్తుందా, ఆడిస్తే త్వరగా ఆటల్లో పడి కేరింతలు కొడుతుందా- ఇవన్నీ తల్లికి అవగాహన ఉండాల్సిన విషయాలు.

ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని, ఒకటి రెండు రోజులు నెమ్మదిగా వారికి కనిపించకుండా కొంత సమయం ఉండటం లాంటివి చేసి చూడాలి. ఆ సమయంలో పసివాళ్ల ప్రవర్తన ఏవిధంగా ఉంటుందో అర్థమైపోతుంది. దాన్ని బట్టి వారిని ఎవరికి దగ్గరగా ఉంచాలి, ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది, ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, వారి ఏడుపును ఆపడానికి ఏ ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇస్తుంది అనే విషయాలపై ఒక చక్కని ప్రణాళిక రూపొందించుకోవాలి.

రోజూ అచ్చి బుచ్చి అంటూ ఎక్కడికీ కదలకుండా కబుర్లాడి ఒక్కసారిగా కనిపించకుండా మీ పనిమీద మీరు వెళ్ళిపోతే అక్కడ ఎంతమందిని కాపలా పెట్టినా మీరు దూరమైన లోటు పసివాళ్లకు పెద్ద బాధనే మిగుల్చుతుంది.

పైగా అకస్మాత్తుగా వచ్చిన మార్పు వారి మానసిక స్థాయిమీద కూడా ప్రభావం చూపుతుంది. బాగా అలవాటైన మనిషి ఒక్కసారిగా ఏదైనా ప్రయాణంపై వెళితే ఇంత లోకం తెలిసిన మనకే ఏదో వెలితిగా ఉంటుంది. ఒక్కోసారి ఆ లోటును భరించలేము కూడా.

మరి అమ్మ తప్ప వేరేలోకమే అప్పటివరకు ఎరుగని, అప్పు డప్పుడే కాస్త మనుషుల్ని గుర్తుపట్టే దిశగా బుడిబుడి అడుగులు వేస్తున్న ఆ చిన్ని మన సులకు ఒక్కసారిగా అమ్మే కనిపించ కుంటే ఎంత వెలితి అనిపిస్తుంది. ఆ... పసివాడికేం తెలు స్తుందిలే! అంటారు చాలామంది. ఏం తెలియదు కాబట్టే చిక్కంతా.

అందుకే మరికొన్ని రోజుల్లో మీరు పాపాయిని ఇంటిదగ్గర వదలి వెళుతున్నారనగా, లేదా ఎవరి దగ్గరైనా ఉంచాలను కుంటున్నా

పండ్లతో ఫేస్‌ప్యాక్‌లు

చాలా రకాల పళ్లు, కూరగాయలు చర్మ సౌందర్యానికి గొప్ప వైద్యాన్ని అందిస్తున్నాయనే విషయం చాలామందికి తెలియదు. కొంతమంది తెలిసినా వాటిని అంతగా పట్టించుకోరు. ఆపిల్, దోసకాయ, బొప్పాయి, స్ట్రాబెరీ, పైనాపిల్ ఇవన్నీ చర్మ సౌందర్యానికి ఎంతో గొప్పగా మెరుగులు దిద్దుతాయి. అదెలాగో తెలుసుకుందాం!

వీటి గుజ్జును ఆయిల్స్ తో కలిపి, వాటిలో డ్రై ఫ్రూట్స్ కూడా చేర్చి ముఖానికి మాస్క్ వేసుకుంటే మెరుపుతో పాటు చర్మానికి మంచి సువాసన కూడా చేరుతుంది.

ఇందులోనే కొన్ని కాంబినేషన్లను బాడీమసాజ్‌కు కూడా ఉపయోగించుకోవచ్చు. సహజసిద్ధమైన మెరుపుతో పాటు శరీరం నుంచి ఒక ప్రత్యేకమైన తాజా సువాసనలు రోజంతా వెలువడుతూనే ఉంటాయి.

ఇలా మాస్క్ కోసం ఎంచుకున్న పండ్లైనా కూరగాయలైనా తాజావి అయి ఉండాలి. అప్పుడే అనుకున్న ఫలితాలు అందుకునే వీలుంటుంది. అందుబాటులో ఉండే ఈ సాధనాలను ఉపయో గించి చూడండి. అందంతో పాటు అందమైన గుబాళింపును మీ సొంతం చేసుకోండి. ❐

దహీబన్ వడ



కావలసినవి

బ్రెడ్ ప్యాకెట్-ఒకటి
పెరుగు-ఐదు వందల మిల్లీమీటర్లు
పచ్చిమిరపకాయలు-ఆరు (ముక్కలుగా తరగాలి)
కొత్తిమీర కట్ట-సన్నగా తరగాలి
జీలకర్ర-ఒక టీ స్పూను
కారం-ఒక టీ స్పూను
నూనె, ఉప్పు-తగినంత

తయారుచేసే విధానం :

ఈ ముద్దలను కట్‌లెట్ లేదా వడలా చేయాలి. బాణలిలో నూనెపోసి మరుగుతుండగా బ్రెడ్ ముద్దలను ఎర్రగా వేయించాలి. తరువాత వీటిని ఉప్పు వేసిన నీళ్లలో కొంచెంసేపు నానబెట్టి తీసి పిండి ఒక గిన్నెలో పెట్టాలి.

పెరుగును చిలికి దానిలో కొత్తిమీర పచ్చిమిరపకాయ ముక్కలు ఉప్పు కలపాలి. దీన్ని వడల మీద వేసి తరువాత జీలకర్ర చల్లి ఫ్రిజ్‌లో పెట్టాలి. తినాలనుకున్నప్పుడు బయటకి తీసి చల్లచల్లగా తినండి. **- ఎఫ్. దేవకి, కారంచేడు.**

ముత్యాల ముగ్గు





ఎస్. పార్వతీదేవి,
అవుకు,
కర్నూలు జిల్లా

19 చుక్కలు
10 వరకు
మధ్యచుక్క



కాసర సింధూరెడ్డి,
జంగారెడ్డిగూడెం
ప.గో.జిల్లా

17 చుక్కలు
9 వచ్చేవరకు
సరిచుక్క



ఆరోగ్యానికి ఆవిరి స్నానం

ఒక గంట వ్యాయామం అరగంట ఆవిరి స్నానం తో సమానమని బ్యూటీషియన్ నిపుణులు అంటున్నారు. బ్యూటీ క్లినిక్కుల్లో మొటిమల ట్రీట్‌మెంట్, ఫేషియల్స్‌కు స్టీమ్ చేస్తుంటారు. ముఖంమీది రంధ్రాలు తెరుచు కుని ఫాట్, మలినాలు బయటికి వచ్చేసి ముఖం మృదువుగా, ఫ్రెష్‌గా తయారవుతుంది. స్టీమ్‌బాత్ కూడా అలాంటిదే.

స్టీమ్‌బాత్‌కు ఎన్నో ఆరోగ్య సమస్యలను తొలగించే శక్తి ఉంది. హిప్పోక్రేట్స్ కాలం నుండే వైద్య విధా నంలో స్టీమ్‌బాత్ చేయడం జరిగిందనే ఆధారాలు న్నాయి. చెమట అనేది వంటికి పట్టకుండా ఎ.సి గదుల్లో ఉండేవారు కనీసం చెమట పట్టే స్థాయిలో వ్యాయామం చేయని వారు స్టీమ్‌బాత్ వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందుతారు.

ఎగ్జిమా, బ్లాక్‌హెడ్స్, ఎథలెట్స్ ఫుట్, అస్తమా, బ్రాంకిటైటిస్, ఎలర్జీలతో బాధపడేవారికి ఎంతో ఉపకారం చేస్తుంది స్టీమ్‌బాత్. క్రానిక్ కోల్డుతో బాధపడేవారికి లంగ్స్ ఎలర్జీలను, మ్యూకస్‌ను బైటికి పంపుతుంది స్టీమ్‌బాత్. కండరాల నొప్పుల్ని, బడలికను, దెబ్బ తగిలిన నొప్పులను తగ్గిస్తుంది. కారణం హీట్ రక్తనాళాలను వ్యాపించి రక్తప్రసరణ పెరుగుతుంది. ఆక్సిజన్ అధికమై కణాలకు అందు తుంది. దెబ్బలు కూడా త్వరగా మానిపోతాయి. శరీరంలో రోగనిరోధకశక్తిని గణనీయంగా పెంచు తుంది స్టీమ్‌బాత్.

మొటిమలు రాకుండా రక్షిస్తుంది. శరీరంలోని టాక్సిన్లను తొలగిస్తుంది. కణజాలంలో శక్తిని పెంచి నిస్సత్తువను దూరం చేస్తుంది. ఆర్థరైటిస్‌లో కీళ్లనొప్పులను మందులు లేకుండా నయం చేయ గలదు ఈ స్టీమ్‌బాత్.



మహిళల్లో మెనోపాజ్ దశలో కనిపించే అనేక రకాల ఇబ్బందుల్ని ఉపశమింపచేయడానికి స్టీమ్‌బాత్ ఉపయోగపడుతుంది. కొలెస్ట్రాల్‌ను అదుపుచేస్తుంది. డయాలసిస్ రోగులకు ప్రతిరోజూ స్టీమ్‌బాత్ చేయమని సూచిస్తారు డాక్టర్లు.

దీనివల్ల బరువు కూడా తగ్గే అవకాశాలున్నాయి. ఎక్సర్‌సైజ్ చేయ లేని వృద్ధులకు స్టీమ్‌బాత్ ఒక వరం వంటిది. ఒకగంట ఎక్సర్‌సైజు చేయడం వల్ల ఎన్ని కేల రీలు కోల్పోతారో అరగంట స్టీమ్‌బాత్ చేస్తే అంతే కేలరీలు నశిస్తాయి.

ప్రపంచంలోని అన్ని దేశాలు దీన్ని గుర్తించి ముసలివారికి, అంగవైకల్యం వారికి స్టీమ్‌బాత్ చేయమని సూచిస్తున్నారు. ❐

24వ పాశురం



అన్ట్రి ఇవ్వులకమళన్దాయ్! అడిల్‌పోత్తి,
చ్చెన్ట్రంగు తైన్ఱిలంగై శెత్తాయ్! తిఱల్ పోత్తి,
పొన్ఱ చ్చగడ ముత్తెతాయ్! పుకళ్‌పోత్తి
కన్ఱు కుణిలా వెఱిందాయ్! కళల్‌పోత్తి
కున్ఱు కుడైయా వెడుత్తాయ్! గుణమ్‌పోత్తి
వెన్ఱుపగై కెడుక్కుమ్ నిన్‌కైయిల్ వేల్‌పోత్తి.
ఎన్ఱెన్ఱున్ శేవగమే యేత్తిప్పఱై కొళ్వాన్,
ఇన్ఱు యామ్ వన్దోం ఇరంగేలో రెమ్బావాయ్!

ఇరవై నాల్గవ పాట

ఆనాడు ఈ భూమినంత కొల్చి
అద్భుతంబునముంచె, ఆ దివ్యపాదమున
శ్రీమంగళం

తిరుప్పావై

శౌర్య రూపము దాల్చి స్వర్ణలంకను చేరి,
రాక్షసాదులు తుంచె,
ఆ భుజ బలమునకు జయమంగళం
కపటి శకటాదుల కాలితో తన్ని
బంతులాడిన ఆ పైడి పాదములకు
శుభమంగళం
గోవర్ధనంబెత్తి గోటిపై నిలిపి
గొడుగుగా పట్టిన గొప్పగుణదామునకు
శ్రీమంగళం
నీ చేతిబల్లెమునకు శుభమంగళం
నీలిమేఘశ్యామ! నినుకోరి వచ్చితిమి
కరుణతో మము చూడు కమలనాభ
మేము నోచిన మా నోము పండునట్లు.

భావం: బలి చక్రవర్తి దగ్గర నుండి మూడడుగుల దానము స్వీకరించి కొలిచిన నీ పాదములకు మంగళం. రామావతారములో దక్షిణ దిశ యందు అందమైన లంకానగరమును ధ్వంసమొనర్చిన నీ బలమునకు మంగళము.

కృష్ణావతారములో శకటరూపములో నున్న రాక్షసుని కాలితో తన్ని వాని ప్రాణములు తీసిన కీర్తికి మంగళము.

అదే అవతారములో దూడరూపమున నున్న రాక్షసుణ్ణి కాళ్లతో పట్టుకుని వడిసెలలో రాయివలె విసిరి వెలగచెట్టు రూపమున నున్న మరొక రాక్షసుణ్ణి చంపిన నీ పాదములకు మంగళం.

గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము.

గోవర్ధన పర్వతమును ఎత్తి అందరిని రక్షించిన నీ గుణమునకు మంగళము.

శత్రువులనందరిని చంపిన నీచేతిలోని వేలాయుధమునకు మంగళము.

నీ వీరచరితమును స్తుతిస్తున్నాము. 'పర'యను సాధనమును పొందుటకు వచ్చినాము. అనుగ్రహింపుము.

ఫలం: శుభప్రదమైన జీవితం. ❐

న్యూ ఫొటో లుక్
-పవన్‌కళ్యాణ్







స్టార్ నైట్ షో
@ మలేసియా



ఒక్కక్షణం సక్సెస్ మీట్

అల్లు శిరీష్, సురభి, అవసరాల శ్రీనివాస్ , శీరత్‌కపూర్ ప్రధానతారాగణంగా నటించిన చిత్రం ఒక్క క్షణం.. విఐ ఆనంద్ దర్శకుడు.. చక్రి చిగురుపాటి నిర్మాత. సిఇనమా డిసెంబర 28న విడుదలైంది.. ఈసందర్భంగా యూనిట్ సభ్యులు సక్సెస్‌మీట్ నిర్వహించారు.. హీరో శిరీష్ మాట్లాడుతూ, సినిమాను ప్రేక్షకులు చాలా బాగా పెద్దహిట్ చేశారన్నారు. వారికి ధన్యవాదాలు అన్నారు.. ఈసినిమాను నమ్మకంతో చేశానని ఇవాళ నా నమ్మకం నిజమైందన్నారు.. 2017లో ఈసినిమా తనకు మెమొరబుల్‌గా నిలిచిందన్నారు. దర్శకుడు విఐ ఆనంద్, శీరత్‌కపూర్ తదితరులు ప్రసంగించారు..

షూటింగ్ లోకి



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ప్రస్తుతం భరత్ అనే నేను.. చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తిచేసిన ఆయన కొద్దిరోజుల క్రితం బ్రేక్ తీసుకుని వెకేషన్ కోసం కుటుంబంతో కలిసి హాలిడే ట్రిప్‌కు వెళ్లారు.. ఇపుడు ఆట్రిప్‌ను ముగించుకున్న ఆయన షూటింగ్‌ను మొదలు పెట్టనున్నారు.. సోమ వారం నుంచి హైదరాబాద్‌లో షూటింగ్ జరగనుంది.



హాలీవుడ్ మూవీలో...



ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తున్న మంచు లక్ష్మి ఏకంగా హాలీవుడ్ సినిమాలోఛాన్స్ కొట్టేసింది.. బాస్మతి బ్లూస్ అనే హాలీవుడ్ మూవీ షూటింగ్ పూర్తిచేసుకుని ఫిబ్రవరి 9న విడుదల కావటానికి సిద్ధమైంది.. ఇందులో తానొక కీలకపాత్ర పోషించినట్టు చెప్పిన లక్ష్మి ఆ మూవీ ట్రైలర్‌ను షేర్ చేసుకుని చూడండంటూ కోరింది. డాన్ బారన్ దర్శకత్వంలో వహించిన ఈ బాస్మతి బ్లూస్‌లో బ్రీ లార్సన్, ఉత్కర్ష్ అముబ్బద్కర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.. ఒక లేడీసైంటిస్టు జన్యు మార్పులతో చేసిన ప్రయోగాలతో కొత్తగా కనుకున్న ధాన్యాన్ని ఇక్కడి రైతులకు పరిచయం చేసి ఎక్కువ దిగుబడి వచ్చేలా వాళ్లను ప్రోత్సహించే దిశగా ఇండియాకు వస్తుంది.. ఆ క్రమంలో ఒక భారతీయుడితో ప్రేమలో పడుతుంది.. ఈ లోపు తనుకున్న ధాన్యం మార్కెటింగ్ చేయటంలో పలు సమస్యలు ఎదువరవుతాయి.. స్థానిక శక్తులు దాన్ని వ్యతిరేకిస్తూ తనకు ఇబ్బందులు సృష్టిస్తారు.. వీటిని దాటుకుని తన ధాన్యాన్ని అమ్మి తన ప్రేమను ఎలా గెలిపించుకుంటుంది అనేదే బాస్మతి బ్లూస్ కథ.. ఈసినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా మంచు లక్ష్మి అచ్చమైన భారతీయ మహిళగా నటిస్తోంది..

నిజంగా వన్‌మాన్ షో



పవన్‌కళ్యాణ్ 25వ చిత్రం అజ్ఞాతవాసి.. పై ప్రేక్షకుల్లో ఎంతటి అంచనాలున్నాయో తెలిసిందే.. అభిమానుల ంతా విడుదల తేదీ 10 కోసం ఎదురుచూ స్తున్నారు.. కేవలం అభిమానులే కాదు మెగా హీరోలది కూడ ఇదే పరిస్థితి.. ముఖ్యంగా పవన్‌ను ఎక్కువగా అభిమానించే సాయి ధరమ్‌తేజ్ అయితే ఒక అభిమానిగా సినిమా కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నానని తెలిపారు.. ఇక సినిమా గురించి ముందుగానే పలానా అంశం బాగుంటుందని, పలానా పాట బాగుంటుందని ఊహించుకోవటం లేదని, అభిమానులతో కలిసి విడుదల రోజు సినిమా చూడాలని ఒక్క ఆలోచన మాత్రమే తనలో ఉందని , అంతేకాక అందరిలాగే తాను కూడ పవన్ స్క్రీన్ మీద ఏం చేస్తారు.. ఎలా చేస్తారో చూడాలని ఎగ్జైటెడ్‌గా ఉన్నానని, అంతా వన్‌మాన్ షోలాగనే ఉండబోతోందని తన అభిప్రాయాన్ని వ్యక్త ంచేశారు.

మిల్కీ బ్యూటీ చాలా బిజీ

మిల్కీ బ్యూటీ అని తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న తమన్నా అతికొద్ది కాలంలోనే స్టార్ హీరోలతో అవకాశాలను అందుకుంది.. మొదట్లో కాస్త తడబడినా ఆ తర్వాత వరుస విజయాలతో అందుకుని స్టార్ హీరోలతో అవకాశాలను అందుకుంది.. కానీ గత కొంత కాలం నుంచి అమ్మడు అపజయాలతో చాలా సమతమైంది.. అందంలో మిల్కీ ఏ మాత్రం తేడా రాన్విలేదు.. దీంతో ఓ వర్గం ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తూ లేటెస్టు కుర్ర హీరోయిన్సుకు గట్టిపోటీనే ఇస్తోంది.. ఆక ఆఫర్స్ కూడ తన రేంజ్ వరకు బాగానే అందుకుంటోంది.. స్పెషల్ సాంగ్స్‌తో స్పెషల్ రెమ్యూనరేషన్స్ కూడ అందుతున్నాయి.. ప్రస్తుతం తెలుగులో తమన్నా మూడు సినిమాలతో బిజీగా ఉంది.. నందీప్ కిషన్, కొత్త సినిమాతో పాటు బాలీవుడ్ క్వీన రీమేక్‌లో కూడ నటిస్తోంది. ఇక కల్యాణ్‌రామ్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. కాగా ఆమె ఆ సినిమాలో రేడియో జాకీగా కన్పించనుందట.. కూల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఉండే ఆ కథలో అమ్మడి పాత్ర అందరికీ నచ్చుతుందని, చిత్రం యూనిట్ చెబుతోంది..

ఏ పాత్రకైనా రెడీ



రశికా దత్.. త్వరలో తెలుగులో నీవేనా నను పిలిచినది.. అనే సినిమా ద్వారా పరిచయం కాబోతోంది.. బెంగళూరుకు చెందిన ఈ బ్యూటీ రాజస్థాన్‌లో తన చదువును పూర్తిచేసకుని అక్కడే ఫ్యాషన్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది.. అంతేకాకుండా 2013లో మిస్‌రాజస్థాన్ అందాల పోటీల్లో రన్నరప్‌గా నిలిచింది. ఈ తర్వాత ట్విస్ట్ లవ్ వాలా అనే హిందీ సీరియల్‌లో చాన్సు దక్కించుకుని ఒక్కసారిగా అందరినీ ఆకట్టుకుంది.. కొన్ని సినిమాల్లో ఆఫర్లు వచ్చినా కూడ రశికా ఒకే చేయలేదు. ఎందుకంటే ఆమె చదువువల్ల అపుడు సినిమాలను దూరంగా ఉంచిదట. ఇక ఇపుడు ఎలాంటి పాత్రలను అయినా చేయటానికి రెడీ అంటోంది.. ముఖ్య అందానికి తగ్గట్టు గ్లామర్ పాత్రలను కూడ టచ్ చేస్తానంటోంది.. రీసెంట్‌గా వివేనా నను పిలిచినది.. అనే హారర్ కథను ఓకే చేసిన రశికా మరికొన్న కథలన కూడ వెయిటింగ్ లిస్టులో పెట్టినట్టు తెలుస్తోంది..

తమిళ్‌స్టార్ హీరో సూర్య నటించిన చిత్రం తానా సెరంద కూట్టం తెలుగులో గ్యాంగ్ పేరుతో ఈనెల 12న రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా సూర్య మీడియాతో మాట్లాడారు.. ఆ విశేషాలు..

తెలుగు అందమైన భాష



మీ గ్యాంగ్ గురించి చెప్పండి?

నాకు ఇదొక స్పెషల్ సినిమా.. నా యంగర్ డేస్‌ను నాకు గుర్తుచేసింది.. చాలా రోజుల తర్వాత కొత్త తరహా సినిమా చేశాననే ఫీలింగ్‌కలిగింది..

అసలు ఈసినిమా దేవి గురించి?

1980లో జరిగిన పెద్ద రాబరీకి సంబంధించిన నిజమైన ఇన్సిడెంట్స్‌ను ఆధారంగా చేసుకుని ఈసినిమా చేయటం జరిగింది. అంతేకాక ఇండియాలోనే పెద్ద సమస్యగా మారింది.. ఇందులో దాన్ని కూడ టచ్ చేశారు.

మరి స్పెషల్ 26కి ఇది పూర్తిస్థాయి రీమేక్ అంటున్నారు?

అంటే సబ్జెక్టు ఒకేట.. కానీ డైరెక్టర్ విగ్నేష్ శివన్ సినిమాను ట్రీట్ చేసిన విధానం మాత్రం డిఫరెంట్‌గా ఉంటుంది.

ఈసినిమాను చేసేలా మిమ్మల్ని ప్రేరేపించిన అంశాలు?

డైరెక్టర్ కథనుచెప్పిన విధానం , సన్నివేశాలు, పాత్రల్ని, మాటల్ని రాసిన తీరు నన్నుబాగా ఆకట్టుకు న్నాయి.. ఆయన చేసే ప్రతిపనిలోనూ కొత్తదనం ఉంటుంది.. అదే నన్ను ఈసినిమాకు ఒప్పుకునేలా చేసింది.

రమ్యకృష్ణ, కార్తీక్ లాంటి పెద్ద నటులతో నటించటం ఎలా ఉంది?

అదొక గొప్ప అనుభవం.. రమ్యకృష్ణ, కార్తీక్ గార్ల నుంచి చాలా నేర్చుకున్నాను.. కార్తీక్ సార్ అయితే నాలుగు నిముషాల సన్నివేశాన్ని సింగిల్ టేక్‌లో చేసేశారు..అలాగే లెజెండ్ కమెడియన సింథిల్‌గారితో వర్క్ చేయటం కూడ గొప్పగా ఉంది.

సొంత డబ్బింగ్ చెప్పటం ఎలా ఉంది?

దేశంలోని అందమైన భాషల్లో తెలుగు మొదటిది.. అలాంటి భాషలో నాకు నేను డబ్బింగ్ చెప్పటం చాలా బాగుంది.. తమిల్ డబ్ చెప్పటానికి 8 రోజులు పడితే తెలుగు 4-6రోజుల్లో చెప్పేశాను.. రాబోయే రోజుల్లో కూడ తెలుగు బాగానేర్చుకుంటాను..

సినిమా ఏ బ్యాక్‌డ్రాప్‌లో నడుస్తుంది?

అంటే పర్టిక్యూలర్‌గా ఒక చోటని కాదు. వైజాగ్, హైదరాబాద్, చెన్నైవంటి చోట్ల జరుగుతుంది.

మీ తర్వాతి సినిమాలంటి?

సెల్వరాఘవన్‌తో ఒకసినిమా చేస్తున్నాను.. అందులో సాయిపల్లవి , రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్లు. ఆ తర్వాత కెవి ఆనంద్‌తో ఒక సినిమా చేస్తాను.

తమిళ రాజకీయాల గురించి?

ప్రస్తుతం రజనీగారు, కమల్‌గారు ఎంటరయ్యారు. పరిస్థితులన్నీ మారుతున్నాయి.. మరి ఏం జరుగుతుందో వేచి చూడాలి.. ఏమైనా తమిళనాడు మళ్లీ గొప్పనాయకులను చూడబోతోంది.



రూ.500కోట్లకు హెచ్‌ఆర్‌ఎక్స్ బ్రాండ్ విస్తరణ

న్యూఢిల్లీ, జనవరి 7: బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్‌ప్రారంభించిన హెచ్‌ఆర్‌ఎక్స్ బ్రాండ్ 2020 నాటికి రూ.500 కోట్లకు టర్నోవర్ సాధించగలమని కంపెనీ అధిపతి వెల్లడించారు. దుస్తులతోపాటు, పాదరక్షల సెక్షన్‌లో కూడా మంచి డిమాండ్‌వస్తోందని, ఈఏడాది రిటైల్ స్టోర్ల ద్వారానే విక్రయిస్తున్నట్లు వెల్లడించింది. కంపెనీ సహ యజమానిగా హృతిక్‌రోషన్ వ్యవహరిస్తున్నారు. ఎక్సీడ్ ఎంటర్‌టైన్‌మెంట్, హృతిక్‌రోషన్‌లు జాయింట్‌వెంచర్‌గాప్రారంభించిన ఈ సంస్థలో ఇకపై సన్‌గ్లాస్‌లు, బ్యాక్‌ప్యాక్ కేటగిరీల ఉత్పత్తులు, వ్యక్తిగత సౌందర్య ఉత్పత్తులను కూడా ప్రవేశపెడుతున్నది. హెచ్‌ఆర్‌ఎక్స్ ఇప్పటికే ఆన్‌లైన్ షాపింగ్‌మింత్రాతో టైఅప్‌తో నడుస్తోంది. గత ఏడాది రూ.100 కోట్ల రాబడులు సాధించామని వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్లటర్నోవర్ సాధిస్తామని కేవలం పాదరక్షలు, దుస్తుల సెక్షన్‌లోనే ఈ రాబడులు వస్తాయని ఎక్సీడ్ ఎండి ఆస్ఫార్‌జైదీ వెల్లడించారు. ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న కంపెనీ ఆఫ్‌లైన్ అంటే రిటైల్ స్టోర్ల ద్వారా కూడా విక్రయిస్తోంది. మల్టీబ్రాండ్ ఔట్‌లెట్లు(ఎంబిఒ)లద్వారా హెచ్‌ఆర్‌ఎక్స్ బ్రాండ్స్ లభిస్తున్నాయి. అలాగే బ్రాండ్ సొంత ఔట్‌లెట్లుకూడా కొన్ని నగరాల్లోప్రారంభించింది. ఇందుకోసం వచ్చేమూడేళ్ల విస్తరణ కోసంరిటైల్ భాగస్వాములను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. ఎంబిఒలు, ఎక్స్‌క్లూజివ్ స్టోర్ల ఏర్పాటుకోసం ఈఅన్వేషణ సాగించి 2018 పండగ సీజన్‌నాటికే మంచి రాబడులు సాధించగలమని జైదీ వెల్లడించారు. కంపెనీ ఇటీవలే హెచ్‌ఆర్‌ఎక్స్, మిహెచ్‌ఆర్‌ఎక్స్ బ్రాండ్లు ఫిజికల్ ఫిట్‌నెస్ స్పేస్‌లో ఎక్కువచెలామణీ అవుతున్నాయి. వివిధ కొత్త కేటగిరీల్లో కూడా బ్రాండ్‌ను విస్తరిస్తున్నారు. సన్‌గ్లాస్, హెచ్ ఆర్‌ఎక్స్ బ్యాక్‌పాక్స్ వంటి కేటగిరీల్లోమంచి రాబడులు వస్తున్నట్లుజైదీ వివరించారు. కంపెనీ గత ఏడాది రూ.100 కోట్ల డీల్‌పై సంతకం చేసిందని, హెల్త్, వెల్‌నెస్ స్టార్టప్‌క్యూర్ డాట్‌ఫిట్‌తో ఒప్పందంచేసుకుందని అన్నారు. మొత్తం 15 కీలకమార్కెట్లలో రాబడులుసాధించేందుకు కంపెనీ 500కిపైగా కల్ట్‌ప్రోగ్రామ్స్ నిర్వహిస్తుందని వెల్లడించారు. ఈ ఏడాది చివరినాటికే ఏడు కేంద్రాలుప్రారంభిస్తామని జైదీవెల్లడించారు.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	86
డ్రెస్స్‌డ్	(Dressed)	108
విత్ స్కిన్	(with skin)	157
స్కిన్‌లెస్	(Skinless)	178

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (8 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	395	Hyderabad
(రిటైల్ ధర రూ.4.55		(Retail Price Rs.4.55)
విజయవాడ	393	Vijayawada
గోదావరి	393	Godavari
విశాఖపట్నం	400	Visakha
వరంగల్	397	Warangal
చిత్తూరు	398	Chittoor
చెన్నై	405	Chennai
ముంబయి	437	Mumbai
న్యూఢిల్లీ	443	New Delhi
కోల్‌కతా	427	Kolkata
బెంగళూరు	395	Bangalore
నమక్కల్	395	Namakkal

బులియన్ ధరలు

	7 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29960	30080
22 క్యారెట్లు (10గ్రా)99.5	28080	28200
వెండి .999 (కేజీ)	41915	41928
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29950	30050
22 క్యారెట్లు (10గ్రా)99.5	28070	28170
వెండి .999 (కేజీ)	41924	41915
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజీ)	41912	41944
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29990	30100
22 క్యారెట్లు (10గ్రా)	28110	28220
వెండి (కేజీ)	41927	41956
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29940	30070
22 క్యారెట్లు (10గ్రా)99.5	28060	28190
వెండి .999 (కేజీ)	41915	41928
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29940	30070
22 క్యారెట్లు	28060	28190
వెండి బార్ (కేజీ)	41915	41928

ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణకు ఇది సమయం కాదు!

పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసు



న్యూఢిల్లీ, జనవరి 7: ప్రభుత్వరంగంలోని ఎయిర్ ఇండియాను ప్రైవటీకరించేందుకు ఇది అనువైన సమయం కాదని, ఐదేళ్లవ్యవధిలో మొత్తం రుణభారాన్ని రద్దుచేసే అవకాశం ఉందని పార్లమెంటరీ కమిటీ అభిప్రాయపడింది. ఎయిర్ ఇండియాలో పెట్టుబడుల ఉపసంహారణకు ఇది అనువైన తరుణం కాదని కమిటీ సూచించింది. ఎయిర్‌ఇండియాలోప్రభుత్వం ఈక్విటీ నిధుల కూర్పుఅనేది సంస్థ కోలుకునేందుకేనని, అయితే ఈ నిధులచేకూర్పు అంచలంచెలుగా జరిగిందని, దీనివల్ల నిర్వహణ, ఆర్థిక రంగాల్లో కంపెనీ పనితీరు దెబ్బతిన్నదని పార్లమెంటరీ కమిటీ అభిప్రాయపడింది. దీనివల్లనే ఎయిర్‌ఇండియా రుణాలవపు దృష్టిసారించిందని, చివరకు అధిక వడ్డీలకు సైతం తెచ్చి తన ఆర్థికభారం అధిగమించే ప్రయత్నాలుచేసిందన్నారు. రవాణాపర్యాటక రంగం, సాంస్కృతికరంగాలపై నియమించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఎయిర్‌ఇండియాను ప్రైవేటీకరించే అంశాన్ని పునరాలోచించాలని కోరింది. పెట్టుబడుల ఉపసంహారణకు బదులుగా ప్రత్యామ్నాయాలనుఅన్వేషించాలని దేశానికి గర్వకారణంగా నిలిచిన ఎయిర్‌ఇండియానుప్రైవేటీకరించాల్సినంత అవసరమేమీ లేదని అభిప్రాయపడింది. ప్రకృతి వైపరీత్యాల్లో కానీ, సామాజిక, రాజకీయ అశాంతి నెలకొన్న తరుణంలో కానీ భారత్ విదేశాల్లో కూడా ఎయిర్ ఇండియా తక్షణమే స్పందించిందనికమిటీ వెల్లడించింది. కేవలం బిజినెస్ దృక్కోణంనుంచే కాకుండా నీతిఆయోగ్ వెల్లడించినట్లు పెట్టుబడుల ఉపసంహారణవైపు కాకుండా ప్రత్యామ్నాయప్రణాళికలు అన్వేషించాలని కోరారు. ఎయిర్‌ఇండియాను బతికించుకునేందుకు 2012నుంచి 2022 వరకూ రికవరీకింద ఆర్థిక పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళిక పదేళ్లపాటుకొనసాగించాల్సి ఉందని, ఎయిర్ ఇండియా ఇప్పటివరకూ కొన్ని పారామీటర్లలో చూస్తే కొంత మెరుగుదల సాధించిందని దీన్నిబట్టి మరికొంతవ్యవధిలోనే ఎయిర్‌ఇండియామొత్తం నష్టాలనుంచి బైటపడుతుందని అవగతం అవుతున్నదన్నారు. టర్న్‌అరౌండ్ ప్లాన్(టిఎపి) కాలంలో ప్రభుత్వం ఆర్థికంగాను, కంపెనీ పనితీరును మదింపుచేయాలని తద్వారా ఎయిర్ ఇండియాపై నిర్ణయం తీసుకోవాలని సూచించింది. అన్నిసంబంధిత విభాగాల అభిప్రాయాలను సేకరించిన పార్లమెంటరీ కమిటీ ఈసమయంలో ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరించడం మంచిదికాదని వెల్లడించింది. ఇపుడిపుడే లాభాలు ఆర్జిస్తుండగా పెట్టుబడుల ఉపసంహారణ అనవసరమని వెల్లడించింది. ఎయిర్ ఇండియానుబంధ సంస్థలు ఎయిర్‌ట్రాన్స్‌పోర్టు సర్వీసెస్, ఎయిర్‌ఇండియా శాట్స్ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, అలయన్స్‌ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వంటివి లాభాల్లో ఉన్నాయని ఈ యూనిట్లను ఎట్టిపరిస్థితుల్లోను ప్రైవటీకరించకూడదని కమిటీ సూచించింది. ప్రభుత్వమే ఎయిర్‌లైన్స్ రుణభారాన్ని రద్దుచేయాలని, సవరించినము సాయిదా నివేదికలో వెల్లడించింది. కనీసం ఐదేళ్లపాటు వ్యవధినిచ్చి సంస్థపరంగా పునరుద్ధరణకు అవకాశం ఇవ్వాలని, ఈ ఐదేళ్లకాలంలోను కంపెనీ టర్న్ అరౌండ్‌ప్రణాళిక, ఆర్థికపునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికలు 2022తో ముగుస్తున్నందున ఆకాలంలో ఎయిర్‌ఇండియా కోలుకుంటుందన్నారు. పౌరవిమానయానశాఖ విధివిధానాలవల్ల కొంత ఎయిర్ ఇండియాకు రుణభారం పెరిగిందని అంచనా. పెట్టుబడుల ఉపసంహారణ వల్ల అనేకమందికి ఉపాధి నష్టం జరుగుతుందని, ప్రభుత్వం కూడా అమ్మకానికి ముందు ఈ ఉపాధినష్టంపై మదింపుచేయాలని పార్లమెంటరీ కమిటీసూచించింది. ఎయిర్‌ఇండియా, అనుబంధ సంస్థలనుప్రైవేటీకరణ తప్పనిసరి అనిభావిస్తే ముందు ఉద్యోగుల శ్రేయస్సును పరిరక్షించాలని ముసాయిదా నివేదికలో వెల్లడించింది. ఆర్థికశాఖ, పౌరవిమానయానశాఖ ఇందుకోసం వ్యూహాత్మక ప్యాకేజిని రూపొందించి సంస్థ అధికారులు, సిబ్బంది, అనుబంధ సంస్థలను పరిరక్షించాలని సూచించింది. పెన్షన్, గ్రాట్యుయిటీ, విఆర్‌ఎస్ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు వంటివాటిని కూడా పరిశీలించాలని సూచించింది.

ఎయిర్ ఇండియాకు మొత్తం రుణభారం రూ.488.77 బిలియన్ రూపాయలుగా ఉంది. వీటిలో రూ.173.6 బిలియన్‌లు ఎయిర్‌క్రాఫ్ట్ రుణాలే ఉన్నాయి. మరో 315.17 బిలియన్ల రూపాయలు మూలధన సమీకరణ రుణాలున్నాయి. ఎయిర్‌లైన్స్ తననిర్వహణ లాభాన్ని రూ.5.31 బిలియన్‌రూపాయలుగా అంచనావేస్తోంది. గత ఏడాది 2.15 బిలియన్ రూపాయల నిర్వహణలాభాన్ని ఆర్జించిన సంస్థ గణాంకాలను పార్లమెంటుకు సైతం నివేదించారు.

ఒక్క ఏడాదిలో రూ.1.5 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు

'డెట్' రంగంపైనే విదేశీ ఫండ్‌సంస్థలు ఎక్కువ ఆసక్తి



ముంబయి, జనవరి 7: విదేశీ ఇన్వెస్టర్లు గతకేలండర్ సంవత్సరంలో రూ.1.5 లక్షలకోట్ల నిధులను డెట్ మార్కెట్లలో కుమ్మరించారు. స్థిరమైన కరెన్సీ రేట్లు, ఎక్కువ బాండ్లరాబడులను అంచనావేసిన ఇన్వెస్టర్లు ఎక్కువగా డెట్‌రంగంలోపెట్టుబడులు కుమ్మరించారు. అంతకుముందు ఏడాది ఈ రంగం నుంచి భారీ ఎత్తున పెట్టుబడులను వెనక్కుతీసుకున్న విదేశీ ఇన్వెస్టర్లుఈఏడాది భారీగా కుమ్మరించారు. మొత్తం నికరంగా 2017లో డెట్‌మార్కెట్లకు విదేశీ ఇన్వెస్టర్ల పరంగా మంచి మార్కెట్‌గా పరిణమించింది. 2014 తర్వాత 2017లోనే ఎక్కువ పెట్టుబడులు అందాయి. ఇక విదేశీ పోర్టుఫోలియో పెట్టుబడులు ఈ ఏడాది అంతగా రాకపోవచ్చని, వడ్డీరేట్ల కారణంగా నగదు లభ్యత కూడా తగ్గుతుందని అంచనాలున్నాయి. వీటికితోడుద్రవ్యోల్బణ హెచ్చుతగ్గులు కూడా వివిధ ఉత్పత్తుల ధరల్లో పెరుగుదల కనిపిస్తుందని, దీనివల్ల వినియోగరం గడిమాండ్‌లో కొంత రికవరీ ఉంటుందని అంచనావేస్తున్నారు. డిపాజిటరీస్ తాజా గణాంకాలప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు రూ.1.49 లక్షలకోట్లు డెట్ మార్కెట్లలో కుమ్మరించారు. 2016లో కేవలం రూ.43,645 కోట్లుమాత్రమే వచ్చాయి. ఈ డెట్‌రంగ ఉత్పత్తుల పెట్టుబడులు నికరంగా 2015లో 458.56 బిలియన్ రూపాయలుకాగా 2016లో 1.6 లక్షలకోట్లుగా ఉన్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లలో రూ.510 బిలియన్ల విలువైన కొనుగోళ్లు జరిపారు. గడచినరెండేళ్లలో రియల్ వడ్డీరేట్లు భారత్‌లో ఎక్కువ ఉన్నాయి. స్థిరమైన కరెన్సీ రేట్లు విదేశీ ఇన్వెస్టర్లను డెట్‌రంగంలోనికి ఆకర్షింపచేసాయని క్వాంటమ్ ఎంఎఫ్‌ఫండ్‌మేనేజర్ పంకజ్‌పాఠక్ వెల్లడించారు. ఇదే అభిన్రపాయాన్ని మార్నింగ్‌స్టార్ అడ్వయిజర్స్ సీనియర్‌ఆర్థికవేత్త హిమాంశు శ్రీవాస్తవ వెల్లడించారు. పదేళ్ల ప్రభుత్వబాండ్లు ఇతర దేశాలు అమెరికా, బ్రిటన్, జపాన్, ఫ్రాన్స్ దేశాల బాండ్లజారీ కంటే ఎక్కువరాబడులు ఇస్తున్నాయి. దీనివల్లనే పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు డెట్‌రంగంపై ఎక్కువదృష్టి పెట్టారు. గడచిన రెండు దశాబ్దాలుగా 1992నుంచి ఇప్పటివరకూ రూ.2.64 లక్షలకోట్లు పెట్టుబడులు పెట్టారు. ఈ ఏడాది ముందుప్రతికూలంగానే ప్రారంభం అయింది. రానురాను నిధులరాకపెరిగింది. అయితే ఈ నిధులరాక 2018లో అదేతీరులో కొనసాగుతుందని చెప్పలేమని ఎఫ్‌పిఐలు వడ్డీరేట్ల పెంపుతో కొంతమేరఉపసంహారించుకునే అవకావంలేకపోలేదని నిపుణులు అంచనాలు వేస్తున్నారు.

నాలుగో వారంలోనూ పసిడికి భలే గిరాకీ!

ముంబయి, జనవరి 7: బులియన్‌మార్కెట్‌లో బంగారం వరుసగా నాలుగోవారం కూడా ముందుకు సాగింది. ఈ వారంలోనే రూ.185వరకూ లాభపడింది. వారం చివరిలో పదిగ్రాములు రూ.29,425లుగా బులియన్‌మార్కెట్లలో ధరలు పలికాయి. స్టాకిస్టులు, రిటైలర్లునుంచి మంచి కొనుగోళ్లు రావడమే ఇందుకుకారణమని అంచనా. అలాగే వెండిధరలు కూడా వరుసగా నాలుగోవారం ర్యాలీతీసాయి. 300 రూపాయలుకిలో ఒక్కింటికి పెరిగాయి. కిలో వెండి 38,725 రూపాయలుగా కొనసాగింది. పారిశ్రామిక సంస్థలు, నాణేల తయారీదారులు కొనుగోళ్లు పెంచడమే ఇందుకు కీలకం. విదేశీ మార్కెట్లలో ఈ ధోరణులు కూడా సానుకూలంగా నిలిచాయి. జ్యూయెలర్లు, రిటైలర్లు ప్రస్తుత పెళ్ళిళ్ల శుభకార్యాలసీజన్ డిమాండ్ దృష్ట్యాకొనుగోళ్లు పెంచారు. విదేశీ మార్కెట్లలో పసిడిఫ్యూచర్లు 11వరోజు కూడా లాభాల్లోనేముగిసాయి. ఫిబ్రవరిలో గోల్డ్ 70 సెంట్లు పెరిగి ఔన్స్ ఒక్కింటికి 1322.30 డాలర్లుగా నడిచింది. ఫ్యూచర్ మార్కెట్‌ధరలు ఎక్కువ గరిష్టంగా ఉన్నాయి. సెప్టెంబరు 15తర్వాత ఇవే ఎక్కువధరలుగా కామెక్స్ నిపుణులు చెపుతున్నారు. ఉపాధి కల్పన నివేదికల కారణంగా డాలర్ నీరసించడంతో పసిడి మార్కెట్‌లో పది ట్రేడింగ్‌లు లాభాల్లోనేముగిసాయి. ఆరేళ్ల తర్వాత భారీ లాభాల్లో నడవడం ఇదేమొదటిసారి అని అంచనా. వెండిధరలు కూడా ఔన్స్ ఒక్కింటికి 17.285డాలర్లుగా నడిచింది. 0.8శాతం పెరిగినట్లు తేలింది. న్యూయార్క్ కామెక్స్ ట్రేడింగ్‌లో పసిడి ఫిబ్రవరిడెలివరీకిసిద్ధం చేసింది ఔన్స్ ఒక్కంటికి 1322.20 డాలర్లుగా నడిచింది. గడచిన శుక్రవారం 1309.30 డాలర్లతోపోల్చినా ఎక్కువే. మార్చినెల కాంట్రాక్టులపరంగాచూస్తే ఔన్స్ ఒక్కంటికి 16.925నుంచి 17.285డాలర్లకు వెండి మార్కెట్‌చేరింది. దేశీయంగా చూస్తే ప్రామాణిక బంగారం 99.5 కేరట్లు రూ.29,375లుగా నడిచింది. శుక్రవారం నాటి ముగింపు మార్కెట్‌రూ.29,240గా నిలిచింది. తదనంతరం 29,475 రూపాయలకు పెరిగి చివరకు 29,425 వద్ద స్థిరపడింది. వారం మొత్తంమీద రూ.185 పెరిగినట్లునిపుణుల అంచనా. ఇక స్వచ్ఛమైన 99.9 కేరట్ల బంగారం 29,520రూపాయల ధర వద్ద ప్రారంభం అయింది. అంతకుముందు వారంలో రూ.29,390లుగా నిలిచింది తదనంతరం 29,625వరకూ పెరిగి చివరకు రూ.29,575 వద్దనిలిచింది. వారం మొత్తం మీదరూ.185వరకూ లాభపడింది. ఇక వెండిధరలు కూడా స్వచ్ఛమైన వెండి సానుకూలంగానే పెరిగింది. గత శుక్రవారం ముగింపు రూ.38,725లుగా ఉండగా ట్రేడింగ్ ముగిసేనాటికి రూ.38,245గామారింది. తదనంతరం రూ.38,760లవద్ద నిలిచింది. ఇవరకు రూ.38,725వద్ద స్థిరపడింది. కిలో ఒక్కింటికి వారం మొత్తం మీద రూ.300వరకూ లాభపడిందని బులియన్ రంగ నిపుణులు, కామెక్స్ నిపుణులు చెపుతున్నారు.



ఎస్ఎంఇ ప్లాట్‌ఫారంలో మరిన్ని కంపెనీలు!

కోల్‌కత్తా, జనవరి 7: బాంబేస్టాక్‌ఎక్ఛేంజిలో ఏర్పాటు చేసిన చిన్నమధ్యతరహా సంస్థల ఐపిఒలకోసం ఏర్పాటుచేసిన ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్‌లో 2018 సంవత్సరంలో కొంతమేర జాబితా పెరుగుతుందని నిపుణులు అంచనావేస్తున్నారు. 2017వ కలందర్ సంవత్సరంలో54 సంస్థలు కొత్తగా జాబితా అయ్యాయని, 2018లోకూడా సుమారు 100 సంస్థలకుపైగా ఎక్ఛేంజి ఎస్ఎంఇలో జాబితా అవుతుందని బిఎస్ఇ ఎస్ఎంఇ హెడ్ అజయ్ ఠాకూర్ వెల్లడించారు. ఎక్కువసంఖ్యలోకంపెనీలు ఎక్ఛేంజిలోజాబితాచేసుకోవడం ద్వారా ఐపిఒ సూచీలో ఎస్ఎంఇ కేటగిరీ మరింతగాపెరుగుతుందని అంచనావేస్తున్నారు. ఇప్పటికే 35 కంపెనీలు ఐపిఒకోసం తమ దరఖాస్తులను దాఖలుచేసాయని ఠాకూర్ వెల్లడించారు. భావితరం ఎస్ఎంఇ ప్రమోటర్లకు బిఎస్ఇలో ఏర్పాటుచేసిన ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్ ఎంతో ఉపకరిస్తుందని ఠాకూర్ వెల్లడించారు.

7 చైనా ఫార్మాసంస్థలకు షోకాజ్ నోటీస్‌లు!

నాసిరకం, నాణ్యతలేని ముడిసరకు సరఫరా

న్యూఢిల్లీ, జనవరి 7: చైనాకు చెందిన ఎనిమిది చైనా ఫార్మాకంపెనీలపై భారతప్రభుత్వం సస్పెన్షన్‌కు నోటీసులు జారీచేసింది. వాటిని బ్లాక్‌లిస్టులో ఎందుకు ఉంచరాదో వివరణ ఇవ్వాలని సంజాయిషీ కోరింది. భారత్‌కు నాసిరకం ముడివనరులను ఉత్పత్తిదారులకు పంపిస్తోందని డ్రగ్ కంట్రోలర్ జనరల్‌ఆఫ్ ఇండియా అభిప్రాయపడింది. సంస్థ ఇటీవలే ఎనిమిది చైనా కంపెనీల ముడిసురుకులను తనిఖీలుచేసి నోటీసులు జారీచేసింది. ఎనిమిది కంపెనీలపరంగా మెస్సర్స్ క్విలూ తియాన్‌హే ఫార్మా, మెస్సర్స్ హినన్ గ్జిగ్జియాంగ్ ఫార్మా, మెస్సర్స్ జుహూఐ యునైటెడ్ లేబొరేటరీస్, మెస్సర్స్ గువాగ్‌ఝావో బైయూన్స్ హన్ ఫార్మా, షాగ్వాంగ్ ఫ్యూకాంగ్‌ఫార్మా, క్విలూ యాంటిబయాటిక్స్, ఫార్మాక్యూటికల్స్, క్విడాంవో బ్రైట్‌మూన్ సీవుడ్స్, షాంఘై గ్జియాండియా హాసెన్ ఫార్మా కంపెనీలకు ఈ సంజాయిషీ నోటీసులు జారీ అయ్యాయి. ఈ ఎనిమిది కంపెనీలు భారత్‌లోరని డ్రగ్స్ తయారీ కంపెనీలకు ముడిసరుకులను సరఫరాచేస్తున్నాయి. ఈ ఎనిమిది కంపెనీలపై నాసిరకం నాణ్యతలేని ఉత్పత్తులను సరఫరాచేస్తున్నాయని వాటిపై కార్యాచరణను ప్రభుత్వస్థాయిలో నిర్ణయం జరుగుతుందని డిసిజిఐ అధికారి ఒకరువెల్లడించారు. ప్రభుత్వ కార్యాచరణ జరిగితే భారత్‌లో మందుల కొరత ఉంటుందని, కేన్సర్ వంటిప్రనాణాంతక వ్యాధులకు మందులకొరతతీవ్రతరం అవుతుందని అన్నారు.



సంస్థాగత సమీకరణలో జిందాల్‌స్టీల్

1000 కోట్ల సమీకరణ



ఒడిశా, జనవరి 7: జిందాల్‌స్టీల్‌అండ్ పవర్ లిమిటెడ్ తాజాగా క్యూఐపి విధానంలోరూ.1000 కోట్లు సమీకరించాలని నిర్ణయించింది. అర్హతకలిగిన సంస్థాగత ఇన్వెస్టర్లనుంచి ఈ మొత్తం సేకరిస్తామని కంపెనీ ఛైర్మన్‌నవీన్ జిందాల్ వెల్లడించారు. కంపెనీ రూ.2 వేల కోట్లు వరకూ అదనంగా సమీకరిస్తుందని, తన ఒమన్ బిజినెస్‌ను విదేశీ ఎక్ఛేంజిలో జాబితా చేయడంద్వారా వచ్చేనెలలో రూ.1000 కోట్లు ఈక్విటీ వాటాజారీద్వారా సమీకరిస్తామని జిందాల్ వెల్లడించారు. అంతేకాకుండా రానున్నమరో నాలుగునెలల్లో రూ.1500 నుంచి రూ.2000 కోట్లు నాలుగునెలల్లోనే సమీకరిస్తామని, ఒమన్ బిజినెస్ కార్యకలాపాలు విదేశీ ఎక్ఛేంజిల్లో స్థిరపడగానేనిధులుసమీకరిస్తామని వెల్లడించారు. వచ్చే నాలుగునుంచి ఆరునెలల్లోపు నికరంగా జెఎస్‌పిఎల్ రూ.3వేల కోట్లు సమీకరిస్తుందని జిందాల్‌వెల్లడించారు. ఒమన్‌లోని జిందాల్ షదీద్ ఒమన్ బిజినెస్‌ను ఏ ఎక్ఛేంజిలోజాబితాచేస్తారన్నది నిర్దిష్టంగాచెప్పలేదు. కంపెనీ లండన్ ఎక్ఛేంజికానీ, దుబాయిలేదామస్కట్ ఎక్ఛేంజిల్లో జాబితాచేసేయోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీతనరుణాలనుతీర్చివేసేక్రమంలో ముందుందని కంపెనీ కిచెందిన అన్ని ప్లాంట్లు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని కంపెనీ అధికారులుచెపుతున్నారు. మేనెల నాటికి మొత్తం కెపాసిటీ సాలీనా 11మిలియన్‌టన్నులకు పెరుగుతుందని జిందాల్ వెల్లడించారు. దేశీయ సామర్థ్యం ప్రకారంచూస్తే మార్చిచివరినాటికి తొమ్మిదిమిలియన్‌టన్నులకుచేరుకుంటామని, అఈంగూల్‌ప్లాంట్ మేనాటికిపూర్తిసామర్థ్యానికి చేరుతుందని అన్నారు. ఉక్కు తయారీలో భారత్‌రెండోస్థానంలో ఉంటుందని, ఇతర కంపెనీలు కూడాతమ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోగలవని వెల్లడించారు. మేచివరినాటికి భారత్ ఖచ్చితంగా నెంబర్2 స్థానంలో ఉంటుందని అంచనావేసారు. కంపెనీకి రెండుమిలియన్‌టన్నులసామర్థ్యం ఉన్న ఇంటిగ్రేటెడ్‌ప్లాంట్ సోహార్‌లో ఉందని, ఒమన్‌లోఈప్లాంట్ ఇటీవలే ప్రారంబించామనిఅన్నారు.

ఎంసిఎక్స్‌పై తాత్కాలిక ఉత్తర్వులు రద్దు



న్యూఢిల్లీ, జనవరి 7: మల్టీకమోడిటీ ఎక్ఛేంజిపరిధి (ఎంసిఎక్స్)లో ఇన్‌సైడర్‌ట్రేడింగ్ జరుగుతుందన్న అభియోగాలపై కంపెనీ డైరెక్టర్లపై నిషేధం విధించిన సెబీ తన ఉత్తర్వులను రద్దుచేసింది. కంపెనీ డైరెక్టర్లు, ఏడుగురుమాజీ సిబ్బందిపై సెబీ గతంలోనే ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందన్న అభియోగాలపై వారిట్రేడింగ్‌ను రద్దుచేసింది. ఆగస్టులో గత ఏడాది సెబీ ఈ తాత్కాలిక ఉత్తర్వులు జా రీచేసింది. ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌ద్వారా రూ.125 కోట్ల నష్టానికి కారణం అయ్యారని ఎఫ్‌టిఐఎల్‌కు ఎంసిఎక్స్‌కు ఈ 13 మంది సిబ్బందివల్లనే నష్టం వాటిల్లిందని సెబీకి ఫిర్యాదులందాయి. జిగ్నేష్ షా మరికొందరు టాప్ ఎగ్జిక్యూటివ్స్ ఇందుకుకారణం అయ్యారని అభియోగాలు మోపింది. వీటితోపాటు ఎనిమిది మంది వ్యక్తులు ఇన్‌సైడర్‌ట్రేడింగ్‌కు కారణం అయ్యారని అభిప్రాయపడింది. నేషనల్ స్పాట్ ఎక్ఛేంజి లిమిటెడ్‌ను ఫైనాన్షియల్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్ సంస్థ స్పాన్సర్‌చేసింది. చెల్లింపుల సంక్షోభం వెలుగులోనికి రాగానే 2013 జులై 31వ తేదీన ఫార్వార్డ్ మార్కెట్ కమిషన్ కంపెనీ ట్రేడింగ్‌ను సస్పెండ్‌చేసింది. దీనితో వెనువెంటనే కొన్ని ప్రభుత్వ సంస్థలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు ఎన్ఎస్ఇఎల్ కేసులో దర్యాప్తులుప్రారంభించాయి. తన తుది ఉత్తర్వుల్లో సెబీ గతంలోజారీచేసిన ఉత్తర్వులను రద్దుచేస్తున్నట్లు వెల్లడించింది. ఏడుగుదురు వ్యక్తుల్లో ఇద్దరు సిఇఒలు శ్రీకాంత్ జవల్గేకర్, జోసెఫ్ మాస్సేలపై కూడా ఉత్తర్వులు రద్దుచేసింది. శ్రీకాంత్ జవల్గేకర్ భార్య ఆశా జవల్గేకర్, మాజీ సిఇఒ అంజని సిన్హా, మాజీ డైరెక్టర్‌పారస్ అజ్మేరా, తేజాల్‌షా, మెహమూద్ వైద్‌లపై కూడా నిషేధం ఉత్తర్వులు రద్దుచేసింది. మాజీ డైరెక్టర్ హరిహరన్ వైద్యలింగం కేసులోప్రత్యేక ఉత్తర్వులు జారీచేస్తాని సెబీ వెల్లడించింది. తన 58 పేజీల తుది ఉత్తర్వుల్లో సెబీగతంలో సస్పెండ్‌చేసిన వ్యక్తులకు మరొక అవకాశం ఇస్తున్నట్లు వెల్లడించింది. అందరు వ్యక్తులు సమగ్ర వివరణలు ఇచ్చినతర్వాత సెబీ ట్రేడింగ్‌లో ఎలాంటి ఇన్‌సైడర్ ట్రేడింగ్ విధానం ఉన్నదనే ఆధారాలు లభించలేదని అభిప్రాయపడింది. మాసే స్, వైద్ వంటి వారిపై కూడా ఆరోపణలు రుజువుకాలేదు. అలాగే ఆశా జవల్గేకర్‌పై వచ్చిన అభియోగాల్లో కూడా ఆధారాలు లేవని సెబీ కొట్టివేసింది.

ఒక్కో ఖాతాలో 100 కోట్లకుపైగా బకాయిలు

బ్యాంకుల్లో భారీగా పెరుగుతున్న నిరర్థక ఆస్తులు



న్యూఢిల్లీ, జనవరి 7: ప్రభుత్వరంగ బ్యాంకుల్లో మొత్తం రూ.100 కోట్లకుపైబడిన మొండిబకాయిల ఖాతాలు 1463 వరకూ ఉన్నట్లు అంచనా. వీటన్నింటిలోనూ రానిబాకీలు లేదా నిరర్థక ఆస్తులుగా మారినఖాతాలు ఒక్కొక్కటి రూ.100 కోట్లకుపైబడే ఉన్నాయి. భారతీయ స్టేట్‌బ్యాంకు ఒక్క బ్యాంకులోనే ఇటువంటివి 265 ఖాతా లున్నాయి. మొత్తం 77,538 కోట్లు ఉన్నట్లు తేలింది. సెప్టెంబరు చివరినాటికి వివిధ బ్యాంకుల్లో ఉన్న నిరర్థక ఆస్తుల లెక్కలను రిజర్వుబ్యాంకు బైటికి తీసింది. మొత్తం 21 ప్రభుత్వరంగబ్యాంకుల్లో కూడా చిన్నపెద్ద తేడాలేకుండా వందకోట్లరూపాయలకుపైబడిన మొండిబకాయిల ఖాతాలున్నాయి. ఇకప్రభుత్వరంగబ్యాంకుల్లోపంజాబ్‌నేషనల్ బ్యాంకు అగ్రస్థానంలో ఉంది. 100 కోట్లకుపైబడిన ఖాతాలు ఒక్కొక్కఖాతాచొప్పున అంచనావేస్తే 143 ఖాతాలున్నాయి. ఇవన్నీ కూడా ఒక్కొక్కటి రూ.100 కోట్లకుపైబడి ఉన్నాయన్నమాట. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ బ్యాంకు మొత్తంనిరర్థక ఆస్తులు 45,973 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. పంజాబ్‌నేషనల్ బ్యాంకు తర్వాత కెనరాబ్యాంకులో ఎక్కువ మొండిబాకీలున్నాయి. ఒక్కొక్కటి రూ.100 కోట్లకుపైబడినవి ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఇకచిన్నబ్యాంకులపరంగాయూనియన్‌బ్యాంకు 79 ఖాతాలున్నాయి. ఓరియంటల్ బ్యాంకు 68ఖాతాలు, యూకో బ్యాంకు 62ఖాతాలు ఉన్నట్లుఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ప్రభుత్వరంగంలోని మొత్తం బ్యాంకుల మొండిబాకీలు రూ.7.34 లక్షలకోట్లుగా ఉన్నాయి. రెండోత్రైమాసికంచివరినాటికి భారీగాపెరిగాయి. ఇలాంటి బ్యాంకుల్లో ఉన్న 12 ఖాతాలను ఇప్పటికే ఆర్‌బిఐ ఎన్‌పిఎలుగా తేల్చాలని ఆదేశించింది. 2016 మార్చి 31 నాటికి 60శాతం ఖాతాలుమరింతగా రూ.5వేల కోట్లకుపైబడి ఉన్నాయి. దివాలా విధానంలో వీటినిపరిష్కరించేందుకు ఎన్‌పిఎలను కట్టడిచేసేందుకు బ్యాంకులను ఎన్‌సిఎల్‌టికి దాఖలుచేయాని ఆర్‌బిఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా బ్యాంకులు తమ ఆస్తి అప్పుల పట్టీలనుసమన్వయం చేసుకునేందుకు కేటాయింపులు ఎక్కువ చేసుకున్నాయి. వీటినిమరింతగా పటిష్టంచేయాలంటే ప్రభుత్వపరంగా రూ.2.12లక్షల కోట్ల మూలధన వనరులు అందించాల్సి వస్తోంది. వీటిలో కొన్ని షేర్ల విక్రయం ద్వారాను, మరికొంత బాండ్ల జారీద్వారాబ్యాంకులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఇటీవలే కేంద్రం రూ.80 వేల కోట్లు మూలధనీకరణకోసం అనుమతికోరుతూప్రతిపాదనలు పంపించింది. ఈ మొత్తం బాండ్లద్వారా సమీకరించేందుకు నిర్ణయించింది. మార్చితోముగిసే ఆర్థిక సంవత్సరంలోనే ఈబాండ్లజారీ ప్రక్రియను ప్రవేశపెడితే బ్యాంకులకు పరిపుష్టి కలుగుతుందని ఆర్థిక శాఖ అభిప్రాయపడుతోంది.

గాల్లో దీపంగా మారిన రైల్వే ప్రయాణికుల భద్రత

అక్కరకు రాని టోల్‌ఫ్రీ నంబర్, మొబైల్ యాప్‌లు అవగాహన లోపమే ఇందుకు అసలు కారణాలు



హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: రైళ్లల్లో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంగా మారింది. రైళ్లు, రైల్వే స్టేషన్లు పోకిరీలకు అడ్డాగా మారడంతో ఈ పరిస్థితి నెలకొంది. పోకిరీల ఆటకట్టించి ప్రయాణికుల భద్రతకు భరోసా కల్పించాల్సిన రైల్వే పోలీసులు ప్రయత్నా లు ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. దీంతో రైళ్లో ప్రయాణాలంటేనే భయాందోళనలు గురయ్యే పరిస్థితి నెలకొంది. ప్రధానంగా మహిళలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది. రైల్వే అధికారులు ప్రవేశపెట్టిన టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొబైల్ అప్లికేషన్లపై ప్రయాణికులకు అవగాహన లేకపోవడం ఈ పరిస్థితులు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. రైళ్లల్లో ప్రయాణాల సందర్భంగా ప్రయాణి కులకు ఎలాంటి అత్యవసర పరిస్థితులెదురైనా సేవలం దించేందుకు రైల్వేశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌తో పాటు మొబైల్ అప్లికేషన్లను ప్రవేశపెట్టింది. అయితే ప్రయాణికుల వీటిపై పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎలాంటి ప్రయోజనం లే కుండా పోతున్నాయి. ఇటీవల మిలినియం, చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న స ఘటనలు మహిళా ప్రయాణికుల భద్రతను మరింత ప్రశ్నార్థకంగా మార్చాయి. చెన్నై నుంచి విజయవాడ వెళ్తున్న మిలిని యం ఎక్స్‌ప్రెస్‌లో ముగ్గురు మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను పోకిరీలు వేధించిన సంఘటన ఇటీవల సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.. పోకిరీల వేధింపులు భరించలేక అందులో ఒక మహిళ సిగరాయకొండ స్టేషన్ వద్ద రైల్లో నుంచి కిందకు దూకడంతో తీవ్ర గాయాలపాలైంది. పోకిరీల భారి నుంచి రక్షణ కోసం ఆ మహిళలు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో రక్షణ కోసం రైల్వేలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్‌తో పాటు మొబైల్ యాప్‌లపై అవగాహన లేకపోవడంతో వారు పోకిరీల చేతిలో తీరని అవస్థలకు గురయ్యారు. అవగాహ న లేని ఈ యాప్, టోల్‌ఫ్రీ ఏ మాత్రం అక్కరకు రాలేదు. మరో ఘటనలో చెన్నై నుంచి కాచిగూడ కు వచ్చిన ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్‌లో కొందరు మహిళల మంగళసూత్రాలను ఆగంతకులు అపహరించారు. పట్టపగలే ఇలాంటి అకృత్యాలు జరగడం మహిళా ప్రయాణికుల రైల్లో ఎంత భద్రత ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఈ రెండు ఘటనలపైనా ఆర్పీఎఫ్ సిబ్బంది నేరస్తులను పట్టుకున్నప్పటికీ ముందస్తు భద్రత లేకుండా పోయింది.

ఇబ్బందులను ఎదుర్కొనే సదుపాయాలున్నా....

రైలు ప్రయాణాల సందర్భంగా ప్రయాణికులు తమకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే సత్తాతో పాటు అవసరమయ్యే సదుపాయాలున్నా ఫలితాలు దక్కడం లేదు. ప్రధానంగా అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొబైల్ యాప్‌లపై ప్రయాణి కులకు ఏ మాత్రం అవగాహన లేకపోవడంతో ఈ పరిస్థితులు ఎదురవుతున్నాయి. సాధారణంగా ప్రయాణ సమయంలో ఎదురయ్యే సమస్యలు, భద్రతా పరమైన అంశాలపై ఫిర్యాదు కోసం రైల్వేశాఖ మరో టోల్‌ఫ్రీ నెంబర్ కూడా తీసుకొచ్చింది. దక్షిణ మధ్య రైల్వే నిర్వహిస్తున్న ఈ టోల్‌ఫ్రీ నెంబర్ 8121281212కు ప్రయాణికులు ఎస్ఎంఎస్ రూపంలో ఫిర్యాదు చేయవచ్చు. వీటితో పాటు వైద్యం, ఆహారం, బోగీ పరిశుభ్రతకు సంబంధించి 138 నెంబర్ అందుబాటులో ఉంది. వీటి గురించి అతి కొద్ది మందికే అవగాహన ఉంది. సింగరాయకొండ వద్ద మిలినియం ఎక్స్‌ప్రెస్‌ నుంచి దూకిన యువతి ఉదంతంలోనూ ఈ నెంబర్లపై అవగాహన లేకపోవడం కూడా ఒక కారణమని ఆర్పీఎఫ్ అధికారులు అభిప్రాయ పడుతున్నారు. రైల్లో వారు 182 కాకుండా 100 డయల్ చేశారు. దీంతో సరైన స్పందన లభించలేదని అధికారులు చెప్తున్నారు.

రైల్వే ఇంటరాక్టివ్ సెక్యూరిటీ సొల్యూషన్ ఫర్ ట్రావెలర్స్ అసిస్టెన్స్ (రిస్టా) యాప్‌ను ఎంఎంటీఎస్ రైళ్లల్లో మహిళా ప్రయాణికుల భద్రత కోసం ప్రవేశపెట్టారు. ఈ యాప్‌లో హెల్ప్ బటన్ నొక్కి తమ ఫిర్యాదు వివరాలు ఎస్ఎంఎస్ చేస్తే సికింద్రాబాద్‌లోని ఆర్పీఎఫ్ కంట్రోలింగ్ కేంద్రం తగిన భద్రతా చర్యలను చేపడుతుంది. నిర్భయ ఉదంతం నేపథ్యంలో ప్రవేశపెట్టిన ఈ యాప్‌ను రైల్వే అధికారులు నిలిపివేశారు. దీంతో ఎంఎంటీఎస్ రైళ్లల్లో పోకిరీ ల బెడద మరింత తీవ్రంగా మారుతోంది. ఎంఎంటీఎస్ రైళ్లల్లో మహిళలు ప్రయాణించలేని దుస్థితి నెలకొంది.

అవసరాలు పగలు.... గస్తీ రాత్రిళ్లు

హైదరాబాద్, సికిం ద్రాబాద్, కాచిగూడ స్టేషన్ల నుంచి రోజు సుమారు 150 ఎక్స్‌ప్రెస్ రైళ్లు, మరో 100కు పైగా ప్యాసింజర్ రైళ్లు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తాయి. ఇవి కాకుండా 121 ఎంఎంటీఎస్ సర్వీసులు సిటీలో అందుబాటులో ఉన్నాయి. రోజుకు 3.5లక్షల మంది రైళ్లల్లో ప్రయాణిస్తున్నారు. ఈ రైళ్లల్లో సగానికి పైగా పగటిపూట బయలుదేరేవే. కానీ రైల్వే భద్రతా వ్యవస్థ మాత్రం ఎక్కువ శాతం రాత్రి వేళలకే పరిమితమవుతుంది. పగటి పూట రైల్వే స్టేషన్లకే పరిమితమవుతుంది.

దీంతో పోకిరీలు, దొంగలు, అసాంఘిక శక్తులు పగటిపూట రైళ్లల్లో తమ ప్రతా పాన్ని చూపుతున్నారు. ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీ సులు మచ్చుకైనా కనిపించడం లేదు. 2015లో మహిళా ప్రయాణికుల భద్రత కోసం రైల్వేశాఖ 182 టోల్‌ఫ్రీ నెంబరును ప్రవేశపెట్టింది. ఈ నెంబర్‌కు ఫిర్యాదు చేస్తే సమీపంలోని డివిజనల్ కార్యాలయం వెంటనే ఆర్పీఎఫ్‌ను అప్రమత్తం చేస్తుంది. అయితే దీనిపై సరైన ప్రచారం లేకపో వడంతో ఈ సేవలు అధిక శాతం మంది ప్రయాణికులు ఉపయోగించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా రైల్వే శాఖ ప్రయాణికుల అవసరాలను గుర్తించి అవస రమైన గస్తీని ఏర్పాటు చేయడంతో పాటు టోల్‌ఫ్రీ నెంబర్లతో పాటు మొబైల్‌యాప్‌లపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు రైల్వే రంగ నిపుణులు కోరుతున్నారు.

'స్పై' కెమెరాల 'వలయం'లో మహిళలు

బట్టల దుకాణాలు, కార్యాలయాలు సహా అనేక ప్రాంతాలలో విచ్చలవిడిగా కెమెరాల వాడకం

వీలుచిక్కిన ప్రతీచోట రహస్యంగా వీడియో చిత్రాల సేకరణ

ఏటా దేశ వ్యాప్తంగా 20 లక్షల మహిళలకు సంబంధించిన ఫుటేజీలను అమ్ముకుంటున్న పలు కంపెనీలు

ఈ దృశ్యాలతో కొందరు అమ్మాయిలను, మహిళలను బ్లాక్ మెయిల్ చేస్తున్న దుండగులు

డి.మురళీధర్ అమర్‌నాథ్,హైదరాబాద్

స్పై కెమెరాలు. ఇటీవల కాలంలో ఎక్కడపడితే అక్కడ రహస్యంగా అమర్చుతూ ఇతరులకు సంబంధించిన రహస్య సన్నివేశాలను, దృశ్యాలను చిత్రీకరించేందుకు అనేక కంపెనీలు, సంస్థలు వాడుతున్న చిన్నపాటి కెమెరాలు ఇవి. బట్టల దుకాణాలు, కంపెనీలతో పాటు చాలాచోట్ల అనేక సంస్థలు వీటిని వాడుతూ ఇతరుల ప్రైవసీని దెబ్బతీస్తుండడం ఇటీవల కాలంలో బాగా పెరిగి పోయింది. ఈ స్పై కెమెరాల కారణంగా ఎందరో యువతులు, టీనేజి అమ్మాయిల జీవితాలను కొందరు ఆకతాయి లు, ఇంకొందరు ఛీటర్లు నాశనం చేస్తుండగా, చాలా మంది వివాహితులు సైతం ఇబ్బందులు పడ్డ ఉదంతాలున్నాయి. ఈ తరహా కేసులపై ఇటీవల కాలంలో పోలీసులకు ఫిర్యాదులు ఎక్కువగా వస్తుండడం, వీటిపై పోలీసుల విచారణ రహస్యంగా సాగుతూ, నేరగాళ్ల అరెస్టు కూడా జరుగుతున్నా వాటిని బయటకు వెల్లడించడం లేదు. ఆఖరుకు కేంద్ర మంత్రి స్మృతి ఇరానికి కూడా స్పై కెమెరా ఇబ్బంది తప్పలేదంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఈ కెమెరాలను ఉపయోగిస్తూ కొన్ని సంస్థలు మహిళలకు సంబంధించిన కొన్ని రహస్య దృశ్యాలు ఏటా 20 లక్షల ఫుటేజీల వరకు విదేశీ కంపెనీలకు అమ్ముకుంటున్నట్లు ఓ సర్వేలో తేలింది. మరోవైపు స్పై కెమెరాలను విచ్చలవిడిగా వాడుతున్న సంస్థలపై చర్యలు తీసుకోవడం తమ వల్ల కాదని పోలీసులు చేతులెత్తేస్తుండడంతో వీటి వాడకం మరింత పెరిగింది. స్పై కెమెరాల వాడకం విపరీతంగా పెరగడంతో మహిళలు తాము పనిచేసే చోట, షాపింగ్‌కు వెళుతున్న చోట మరింత జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

బంజారాహిల్స్‌కు చెందిన ఓ శాడిస్టు భర్త తన భార్యతో తాను ఏకంతంగా వున్న సన్నివేశాలను ఆమెకు తెలియకుండానే ఇంట్లో అమర్చిన స్పై కెమెరాలతో చిత్రీకరిం చాడు. అనంతరం భార్యతో గొడవలు వచ్చి వేరుపడినపుడు, మరింత కట్నం కావాలని డిమాండ్ చేశాడు. ఇందుకు ఆమె నిరాకరించడంతో సదరు దుర్మార్గుడు ఈ సన్నివేశాలను మొదట తన భార్య కుటుంబీకులకు, ఆ తరువాత ఇతరులకు సోషల్ మీడియా ద్వారా పంపాడు. ఈ ఘటనతో షాక్‌కు గురైన అతడి భార్య ధైర్యం చేసి తన భర్త దాష్టికంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కూడా వెంటనే స్పందించి సదరు కిరాతకుడిని కటకటాల్లో నెట్టారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జ రిగిపోయింది. మలక్‌పేట్‌కు చెందిన ఓ యువకుడు తనతో పాటు చదివిన యువతితో సన్నిహితంగా మెలిగిన దృశ్యాలను తన పెన్‌లో అమర్చిన స్పై కెమెరా ద్వారా చిత్రీకరించాడు. అనంతరం ఆ యువతిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజాడు. చివరకు దీనిపై సమాచారం అందుకున్న యువతి కుటుంబీకులు పోలీసులను ఆశ్రయిం చడంతో సదరు శాడిస్టు ఆటకట్టింది. మరో ఘటనలో నల్లగొండకు చెందిన ఓ యువతి, నెల్లూరుకు చెందిన యువకుడితో కాలేజీ చదువుల సమయంలో కొంత సన్నిహితంగా మెలిగింది. అయితే ఆ యువకుడు ఆమెకు కూల్ డ్రింక్‌లో మత్తుమందు కలిపి ఇచ్చి ఆమె స్పృహ కోల్పోగానే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ సన్నివేశాలను తన గదిలో అమర్చిన స్పై కెమెరాల ద్వారా చిత్రీకరించాడు. అనంతరం ఆ యువతిని ఏడాదిపాటు బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. చివరకు ఈ విషయం ఆ యువతి తల్లిదండ్రులకు తెలియడంతో వారు పోలీసులను ఆశ్రయించి సదరు యువకుడిని జైలుకు పంపగలిగారు. ఈ తరహా ఘటనలపై హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ పోలీసులకు నిత్యం పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఫిర్యాదుల్లో నిందితులకు ఉపయోగపడుతున్న అంశాలు స్పై కెమెరా లు కావడం విశేషం. ఈ స్పై కెమెరాల వల్లే చాలా మంది యువకులు, ఆకతాయిలు టీనేజీ అమ్మాయిలు, యువతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. స్పై కెమెరాల కారణంగా చాలా మంది యువతులు, మహిళలు కొందరు కిరాతకుల చేతిలో ఏళ్ల తరబడి బ్లాక్ మెయిల్‌కు గురవుతున్నారు. ఇందులో కొందరు ఆత్మహత్యలకు పాల్ప డుతుండగా ఇంకొందరు ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ ఘటనలు ఇలావుంటే బట్టల దుకాణాలు, వ్యాపార సంస్థలు, కార్యాలయాలు, పాఠశాలలు, క ళాశాలలు ఇలా ఒకటేమిటీ చాలాచోట్ల స్పై కెమెరాల రాజ్యం కొనసాగుతోంది. నిబంధనల ప్రకారం వీటి వాడకం చట్టబద్ధం ఎంతమాత్రం కాదు. అయితే వీటి వాడకంపై పూర్తిగా నిషేధం కూడా లేదు. వ్యాపార సంస్థలు తమ సంస్థల్లో జరిగే కార్యకలాపాలను నిరంతరం గమనించేందుకు సిసి కెమెరాలను వాడడంలో ఎవరికి ఎలాం టి అభ్యంతరం లేకున్నా మహిళలు, యువతులు, టీనేజి అమ్మాయిలపై నిరంతరం ఓ కన్నేసి వుంచేందుకు కొన్ని సంస్థలు స్పై కెమెరాలను వాడుతుండడంపై విమర్శ లు వస్తున్నా దీనిపై పోలీసులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఏడాదిన్నర క్రితం కేంద్ర మంత్రి స్మృతి ఇరాని గోవాలో ఓ బట్టల దుకాణంలో దుస్తులు కొని వాటి ని పరిశీలించేందుకు ఒక చిన్నపాటి గదిలో వెళ్లగా అక్కడ స్పై కెమెరా వున్న విషయాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడం పెద్ద సంచలనం రేపింది. దీని త రువాత ఆ దుకాణంపై విచారణ సాగడం, కేసులు నమోదు చేయడం జరిగినా ఆ తరువాత ఏం జరిగిందనేది ఎవరికీ తెలియదు. ఒక్క గోవానే కాదు దేశ వ్యాప్తంగా అ నేక చోట్ల బట్టల దుకాణాలు, ఇతర సంస్థల్లో మహిళలపై నిరంతరం రహస్యంగా పరిశీలన జరిపేందుకు కొందరు స్పై కెమెరాలు ఏర్పాటు చేయడం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. మహిళలు బట్టలు మార్చుకునే సమయంలో, తమ సన్నిహితులతో కొంత ఏకాంతంగా వున్న వేళలో ఈ కెమెరాలు సేకరిస్తున్న దృశ్యాలను ఆయా క ంపెనీలు విదేశీ సంస్థలకు అమ్ముకుంటున్నాయి. ఇంకొన్ని సంస్థలయితే మహిళలు బాత్ రూంలకు వెళుతున్న సమయంలో కూడా వద లడం లేదు. మొత్తం మీద దేశ వ్యాప్తంగా అనేక సంస్థలు, కంపెనీలు మహిళలకు సంబంధించిన రహస్య సన్నివేశాలను స్పై కెమెరాలతో చిత్రీకరిస్తూ వాటిని విదేశీ కంపెనీలకు అమ్ముకుంటున్నాయి. ఏటా ఈ తరహా దృశ్యాలు 20 లక్షల వరకు విక్రయాలు జరుగుతున్నట్లు ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది.

సిసి కెమెరాల పేరిట స్పై కెమెరాలను వాడుతున్న అనేక సంస్థలు

ఇదిలావుండగా ఇటీవల కాలంలో స్పై కెమెరాల వాడకం దేశ వ్యాప్తంగా బాగా పెరిగి పోయింది.



షాపులో ఏర్పాటు చేసిన స్పై కెమెరాలు

ఐదు వందల రూపాయల నుంచి మూడు వేల రూపాయల వరకు లభిస్తున్న ఈ కెమెరాలను ఖరీదు చేసేందుకు చాలా మంది ఇష్టపడుతుండడంతో వీటి విక్రయాలు జోరుగా వున్నాయి. విదేశీ కంపెనీలు వీటిని మార్కెట్లో కుమ్మరిస్తున్న తీరు అందరిని ఆశ్చర్య పరుస్తున్నాయి. ఈ కెమెరాలే ఇప్పుడు మహిళలు, యువతుల పాలిట శాపంగా మారుతున్నాయి. వారికి తెలి యకుండానే వారి జీవితాలను నా శనం చేస్తున్నాయి. సిసి కెమెరాలను వాడాలని పోలీసులు చెబుతున్నా ఇదే సమయంలో చాలా సంస్థలు స్పై కెమెరాలను వాడుతూ ఇతరుల రహస్య సన్నివేశాలనుచి త్రీకరిస్తూ వాటిని ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నా పోలీ సులు ఏమీ చేయలేక పోతుండడంపై విమ ర్శలు వస్తున్నాయి. సిసి కెమెరాల వాడకం వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకున్నా దుస్తులు మార్చుకునే గదిలో, బాత్ రూంల్లో, ఏకంతంగా వుండే ప్రాంతంలో ఎవరికి తెలియకుండా స్పై కెమెరాలు అమర్చుతున్న కొన్ని సంస్థలు అక్కడ జరిగే సన్నివేశాలను చిత్రీకరిస్తుండడం అన్ని వర్గాలను ఆందోళనకు గురిచేయసాగింది. ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని, వీటిని వాడుతున్న కంపెనీలు, సంస్థలే స్వీయ నియంత్రణ పాటించాలని పోలీసులు చెబుతుండడంపై అన్ని వర్గాలు మండి పడుతున్నాయి. స్పై కెమెరాలు వాడుతూ ఇతరులను ఇబ్బందుల కు గురిచేస్తున్న సంస్థలు, కంపెనీలపై పోలీసులు కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు. స్పై కెమెరాల ద్వారా చిత్రీకరిస్తున్న కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్య మాల్లో రావడం వల్ల అనేక కుటుంబాలకు తీరని వేధన మిగిలిన నేపథ్యంలో వీటిపై నియంత్రణకు పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



సంగీత విభావరికి ఎంపికైన గాయకులతో ఎ.ఆర్ రహ్మాన్

12న రెహ్మాన్ రజతోత్సతవ సంగీత విభాగం

చెన్నై, జనవరి 7, ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంగీత దర్శకులు ఏఆర్ రెహ్మాన్ మ్యూజికల్ నైట్ ఈ నెల 12న చెన్నైలో జరుగనుంది. రెహ్మాన్ సంగీత ప్రపంచంలోకి వచ్చి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చెన్నై వైఎంసీఏ మైదానంలో సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో రెహ్మాన్‌తో పాటు పెప్సికో సంస్థ ప్రతినిధి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. 'సెవన్ అప్ తమిళ్‌నాట్టిన్ కురల్-నేట్రు ఇంద్రు నాళై' పేరుతో నిర్వహించే ఈ మ్యూజికల్ నైట్ కోసం దేశంలోని 15 నగరాల్లో 200 పైగా ప్రాంతాల్లో నూతన గాయనీ గాయకుల మధ్య పోటీ నిర్వహించారు. మొత్తం 35,500 మంది గాయనీ గాయకుల నుంచి 200 మందిని, ఆ తరువాత తుదిగా ఏడుగురిని రెహ్మాన్ ఎంపిక చేశారు. ఈ ఏడుగురిని ఆయన పరిచయం చేశారు. అభిమాన ప్రేక్షకులకు అందరికీ అందుబాటులో ఉండేవిధంగా రూ.999 ఆరంభ ధరతో పలు కేటగిరిల్లో టిక్కెట్లను విక్రయిస్తున్నట్లు పెప్సికో ప్రతినిధి తెలిపారు.

పిహెచ్‌సి వైద్యులకు అల్ట్రాసౌండ్ శిక్షణ

క్షేత్ర స్థాయిలో అందుబాటులోకి రానున్న లింగనిర్ధారణ పరీక్షలు

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ఇకపై అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం అందుబాటులోకి రానున్నాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ (పీహెచ్‌సీ) అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచనుంది. ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాలలోని ప్రైవేటు డయాగ్నస్టిక్ కేంద్రాలలో లింగనిర్ధారణ పరీక్షల నిర్వహణకు అడ్డుకట్ట పడుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా తాండాలలో గర్భిణులు ప్రైవేటు డయాగ్నస్టిక్ కేంద్రాలలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకుంటున్నారు. ఒకవేళ గర్భంలో ఉన్నది ఆడశిశువని తెలిస్తే అబార్షన్లు చేయించుకుంటున్నారు. లింగనిర్ధారణ పరీక్షలపై ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ డయాగ్నస్టిక్ కేంద్రాల నిర్వాహకులను ఏదో రూపంలో ఒప్పించి కడుపులో ఉన్నది మగబిడ్డో లేక ఆడబిడ్డో తెలుసుకుంటున్నారు. లేదా కాన్పు తరువాత ఆడశిశువు జన్మించినా బహిరంగ మార్కెట్‌లో విక్రయించడమో లేక మరే ఇతర మార్గాల ద్వారా వదిలించుకోవడమో జరుగుతోంది. ఈ నేపథ్యంలో గర్భస్థ శిశువుల ఆరోగ్య పరిరక్షణలో అనుసరించే విధివిధానాలను సైతం ప్రభుత్వం ఖరారు చేసింది. ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రాథమిక ఆరోగ కేంద్రాలలో పనిచేసే వైద్యులకు (మెడికల్ ఆఫీసర్లు) సైతం అల్ట్రాసౌండ స్కానింగ్ పరీక్షలు నిర్వహించవచ్చని పేర్కొంది. దీనికోసం ఎంబీబీఎస్ వైద్యులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ శిక్షణ పూర్తయిన వైద్యులు ప్రభుత్వ పరిధిలోని ఆరోగ్య కేంద్రాలలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు చేయవచ్చని పేర్కొన్నారు. కాగా, తెలంగాణలో గత ఏడాది మాతా,శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఆడ శిశువు జన్మిస్తే రూ. 13 వేలు, మగ శిశువు జన్మిస్తే రూ. 12 వేలు నేరుగా తల్లి బా ్యంకు ఖాతాలోనే ప్రభుత్వం జమ చేస్తున్నది. అలాగే, కాన్పు అనంతరం మాతా, శిశువులకు అవసరమైన వస్తువులను సైతం కిట్ రూపంలో ప్రభుత్వం తల్లికి ఉచితంగా అందజేస్తున్నది. ఈ పథకం అమలు చేస్తున్నప్పటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పుల సంఖ్య భారీగా పెరిగింది. రాష్ట్రంలో ప్రతీ ఏటా దాదాపు 6.50 లక్షల కాన్పులు జరుగుతుండగా, వాటిలో 4.50 లక్షల కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రులలో నమోదవుతున్నాయి. ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకంను అమలు చేస్తున్న దృష్ట్యా గర్భిణులు, గర్భస్థ శిశువు ఆరోగ్య పరిస్థితిని కచ్చితంగా తెలుసుకోవడంలో అల్ట్రాసౌండ్ పరీక్షలు బాగా ఉపకరిస్తాయి. ప్రాథమిక ఆసుపత్రులలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారే వైద్యులుగా కొనసాగుతున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాథమిక ఆరోగ కేంద్రాలలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరాలు ఉన్నప్పటికీ వాటికి సంబంధిత పరీక్షలు చేయడంలో అనుభవం లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారిపోతున్నాయి. దీంతో పీహెచ్‌సీలలో పనిచేసే మెడికల్ ఆఫీసర్లకు అల్ట్రాసౌండ్ స్కానింగ్‌లో ఆరు నెలల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు, గర్భిణులకు అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించే విషయంలో నిత్య పర్యవేక్షణకు వైద్యఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి నేతృత్వంలో పది మందితో ఉన్నతస్థాయి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ గరిష్టంగా మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుంది. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తగిన నిర్ణయాలు తీసుకుంటుంది. అలాగే, అవసరమైన సందర్భాల్లోనూ కమిటీ భేటీ కావాలని సూచించారు.


ఆస్తమా, దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులకు ఐసీటీతో సరైన చికిత్స

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త : సరైన చికిత్సా విధానం, సక్రమమైన నిర్వహణతో ఆస్థమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజెస్(సీవోపీడీ), సిగరెట్ తాగడం, అలెర్జిక్ రైనిటిస్ వంటి శ్వాసకోశ పరిస్థితులపై నియంత్రణ సంపాదించడం సులభమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్‌హేల్ట్ కార్టికోస్టిరాయిడ్ థెరపీ (ఐసీటీ) అనేది అస్థమాని నిర్వహించడానికి కీలకమైనదనీ, ఏదైనా చికిత్సా విధానం ప్రభావం, భద్రతల కోసం, ఉత్తమంగా మందులు అందజేయడం ప్రధానమని చెబుతున్నారు.

ఈ విధానం ద్వారా మందు వాపుకి గురైన ఊపిరితిత్తుల్లోకి చిన్న మోతాదుల్లోకి నేరుగా వెళుతుందనీ, రావడానికి అవకాశమున్న దుష్ప్రభావాలను పరిమితం చేస్తుందని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా ఈ అత్యధిక మోతాదు శరీరంలో అవసరం లేని ఇతర భాగాలకు కూడా చేరుతుందనీ, దైహిక దుష్ప్రభావాల్ని పెంచుతుందని పేర్కొంటు న్నారు. దీనిపై లోటస్ చిల్డ్రన్ ఆసుపత్రి ఇన్‌హాలేషన్ థెరపీ స్పెషలిస్ట్ డా.వంశీధర్ ఖేదార్ మాట్లాడుతూ స్వల్పంగా నుంచి స్థిరంగా ఉండే ఆస్థమా వ్యాధితో బాధపడే పిల్లలతో సహా అన్ని వయసుల వారికి ఇన్‌హేల్డ్ కార్టికోస్టిరాయిడ్ థెరపీ (ఐసీటీ) ఉపయోగించవచ్చని చెప్పారు. 2007లో నవీకరించిన మార్గదర్శకాలలో దనేషనల్ ఆస్తమా ఎడ్యుకేషన్ అండ్ ప్రివెన్షన్ ప్రోగ్రాం (ఎన్ఏఈపీపీ) సిఫారసు చేసిందని పేర్కొన్నారు. అస్థమా అనేది ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున జనాభాపై ప్రభావం చూపిస్తున్న వ్యాధి అనీ, దీంతో బాధపడే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. డబ్ల్యుహెచ్‌వో ఫ్యాక్టషీట్ ఎన్ 206 ప్రకారం అంతర్జాతీయంగా సుమారు 100, 150 మిలియన్ ప్రజలు దాదాపు రష్యా సమాఖ్య జనాభాతో సమానమనీ, ఆస్థమాతో బాధపడుతున్నారని చెప్పారు. భారతదేశంలో ఈ సంఖ్య 15-20 మిలియన్లకు చేరుకుందనీ, ఆస్తమాని ప్రభావవంతంగా నిర్వహించడంలో సహాయపడే సరైన మందుని గుర్తించడంపై కావాల్సినంత ప్రాధాన్యత ఇచ్చేంత వరకు ఈ సంఖ్య పెరుగుతుందని చెప్పారు. అబ్ స్ట్రక్టివ్ ఎయిర్ వే డిసీజ్ (ఓఏడి)తో బాధపడే రోగులకు ప్రోత్సహించడానికి, వారికి అవగాహన కలిగించడానికి సిప్లా ఇటీవల ప్రజల కోసం బెరోక్ జిందగీ ప్రచారాన్ని ప్రారంభించిందనీ, ఇన్‌హేలర్స్ గురించి ఉన్న అపోహను తొలగించడానికి కూడా దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఆస్థమాను నివారించడంలో ఇన్‌హేల్డ్ కార్టికోస్టిరాయిడ్స్ ప్రధానమైనవిగా గుర్తించబడ్డాయనీ, దురదృష్టవశాత్తు చైతన్యం లేకపోవడం వల్ల చాలామంది ప్రజలు థెరపీ తీసుకోవడానికి ఇష్టపడటం లేదన్నారు. కార్టికోస్టిరాయిడ్స్ అదబోలిక్ స్టిరాయిడ్స్ ఒకటి కాదని అర్థం చేసుకోవడం ప్రధానమనీ,కండరాల మాంసాన్ని పెంచుకోవడానికి కొంతమంది అథ్లెట్స్ అనధికారికంగా అదబోలిక్ స్టిరాయిడ్స్ ఉపయోగిస్తారని చెప్పారు. మారుతున్న కాలంతో వ్యాధుల భారం పెరిగినందున చికిత్స ద్వారా ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం ప్రధానమనీ, సక్రమైన నిర్వహణ ద్వారా మీరు ఆస్థమాపై నియంత్రణను పొందవచ్చని డా.వంశీధర్ చెప్పారు.

సామాన్యుల ఆహారానికి భద్రత కరవు

నీరుగారుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థ బియ్యం షాపులుగా మారిన రేషన్ షాపులు



హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త : ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మారు ్పలు తెస్తున్న తెలుగు రాష్ట్రాలు సామాన్యులకు ఆహార భద్రత కల్పించడంలో మాత్రం చేతులెత్తేస్తున్నాయి. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రెండు రా ష్ట్రాల్లోనూ సామాన్యులు ఆహార భద్రత లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత చట్టాన్ని తెచ్చినా పేదలకు నిత్యావసర సరుకులు అందుబాటులో లేకుండా పోయాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ నానాటికి దిగజారుతూ వస్తోంది. రేషన్ షాపులు బియ్యం షాపులుగా మారాయి. పేదలకు కడుపునిండ అన్నం లభించేలా సబ్సిడీ ధరలపై నిత్యావసర వస్తువులను అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం అవుతూ వస్తోంది. ప్రభుత్వం తెస్తున్న విప్లవాత్మక మార్పులు ప్రజా ధనం దురి ్వనియోగం గాకుండా ఆపగలుగుతున్నాయి కాని సామాన్య ప్రజలకు తిండి పెట్టలేక పోతున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డులపై అందించే నిత్యావసర సరుకులను తగ్గిస్తూ వస్తున్నాయి. దీని ఫలితంగా బియ్యం మినహా ఇతర వస్తువులేవి పేదలకు అందకుండా పోయాయి. ప్రస్తుతం రూపాయి కిలో బియ్యం పథకం మాత్రమే సక్రమంగా అమలు జరుగుతోంది.

చక్కెరను కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసింది. దీంతో తెలంగాణ రా ష్ట్రంలో పేద కుంటుంబాలు చక్కెరను బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం ధర పెంచి జనవరి నెల నుంచి అర కిలో చక్కెరను అందిస్తోంది. అయితే ఇందుకు అయ్యే వ్యయాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది. ఇక కిరోసిన్ నామమాత్రంగా కుటుంబానికి ఒక లీటర్ మాత్రమే ఇస్తున్నారు. వంటనూనె, కందిపప్పు లాంటి సరుకులు పూర్తిగా నిలిపివేశారు. బహిరంగ మార్కెట్లో అందుబాటులో లేని నిత్యావసర సరుకుల కారణంగా పేదలు వస్తువులుండాల్సిన పరిస్థితులు తెలుగు రాష్ట్రాల్లో నెలకొంది. గోధుమల కోటా కూడా కేంద్రం నామమాత్ర స్థాయికి తగ్గించింది. దీంతో కొద్ది మందికి మినహా గోధుమలు అందరికీ లభించడం లేదు. గతంలో లాగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే సరుకుల సంఖ్యను పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా బియ్యం, గోధుమలు, చక్కెర, పప్పులు, మంచినూనె, టీపొడి, చింతపండు, ఉల్లిగడ్డలు, పసుపు, కారం పొడి, కిరోసిన్ లాంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలనే డిమాండ్ ప్రజల నుండి వినవస్తోంది. కొన్ని రా ష్ట్రాల్లో పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరలకు అందిస్తున్నారని పేర్కొంటున్నారు. కేరళ ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకంలో 26 రకాల వస్తువులు సబ్సిడీ ధరకు అందజేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల్లో 14 రకాల వస్తువులను సరఫరా చేస్తున్నట్లు చెబుతున్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే సబ్సిడీ సరుకుల సంఖ్యను తగ్గించి ప్రజా పంపిణీ వ్యవస్థను నీరుగారుస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కేంద్ర దశలవారిగా సబ్సిడీలను ఎత్తివేస్తోందనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే దారిలో నడుస్తున్నాయని సామాజిక వేత్తలు విమర్శి స్తున్నారు. సబ్సిడీలను ఎత్తివేసే క్రమంలోనే తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నగదు బదిలీ వ్యవ హారాన్ని తెరపైకి తెచ్చారని అంటున్నారు. ఒకవేళ నగదు బదిలీ పథకాన్ని అమలు చేస్తే ప్రజాపంపిణీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని పేదలకు ఆహార భద్రత లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా రేషన్ షాపులను విలేజ్ మాల్స్‌గా మార్చుతున్నట్లు ప్రకటించడం కూడా ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడమే నని సామాజిక వేత్తలు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 86 లక్షల పేద కుటుంబాలు ఆహార భద్రత కార్డులు కలిగి ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 34 లక్షల కుటుంబాలు తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నాయి. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలనుకుంటే నిత్యావసర వస్తువులన్నింటిని సబ్సిడీ ధరలకు అందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడం ద్వారా సబ్సిడీల భారాన్ని తగ్గించుకునే దిశలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అడుగు వేస్తున్నాయని అంటున్నారు. కాగా 15 శాతం కుటుంబాలు బియ్యం తీసుకోవడం లేదని వారి కార్డులను తొలగించేందుకు చర్యలు తీసుకోడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

సామాజిక అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకం

పంజాగుట్ట, జనవరి 07 ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా చెప్పబడే మీడియా ప్రజాస్వామ్యయుతంగా పనిచేసినప్పుడే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని పలు వురు వక్తలు అభి ప్రాయపడ్డారు. తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా స్వామ్యం-ప్రసారసాధనాల పాత్ర అనే అంశంపై ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వ హించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వరరావు, ముత్యాల రాములు, వివిధ సంఘాల నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నిజాం పాలన, బ్రిటీష్ పాలన అంతమొందించిన అనంతరం ఏర్పడ్డ ప్రజా స్వామ్యంలో మీడియా స్వే చ్ఛగా పనిచేయలేని పరిస్థితి విచారకరమన్నారు. ప్రజల గొంతుక విని పించాల్సిన మీడియా ఒక వర్గానికో, ఒక కులానికో, ఒక మతానికో పరిమితం కావడం వల్ల ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మీ డియా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలను పరిష్క రించాల్సి ఉండగా మీడియా అటువైపు చూడ కపోవడంతో సమస్యలు పరిష్కారం కాక ఎంతో మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం మీడియా ప్రాధాన్యత కలిగిన విషయాలను పట్టించుకో కుండా అప్రధాన్యత కలిగిన విషయాలను వెలు గులోకి తీసుకవస్తుందన్నారు. కనీసం సామాజిక మాధ్యమాలలో ప్రచారం అవుతున్న సంఘట నలను సైతం ప్రచారం చేయకుండా ఉండటంవల్ల నిజాలు వెలుగులోకి రాకుండా పోతున్నాయన్నారు. మీడియా ఆర్థిక సమస్యలను ఆసరాగా తీసు కొని అధికారంలో ఉన్నవారు ప్రచార మా ధ్యమాలను తమకు అనుకూలంగా మార్చు కుంటున్నారని పే ర్కొన్నారు. ఇటువంటి పద్ధతి పోయినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు.

మంద కృష్ణమాదిగను విడుదల చేయాలి

పౌరహక్కుల సంఘం

సైఫాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలపేరుతో ప్రజల ప్రాథమిక హక్కులను హరించి వేస్తున్నదని పౌర హక్కుల సంఘం తీవ్రంగా ఖండించింది. అరెస్టులు, నిర్భందాలతో ప్రభుత్వం ఉద్యమాలను అపలేదని, ప్రబుత్వం అప్రజాస్వామిక చర్యలను విడనాడి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగను తక్షణమే విడుదల చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్‌వీకేలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం, ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, ఉపాధ్యక్షుడు వి.రఘునాద్, నగర అధ్యక్షుడు పి.ఎం.రాజు తదితరులు మాట్లాడుతూ ప్రజలను ప్రభుత్వాలు ఎటించుకోకపోవడం వల్లనే తమ సమస్యలు పరిష్కారం కోసం న్యాయమైన ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం ఉద్యమించినప్పుడల్లా ప్రభుత్వం శాంతి భద్రతల పేరిట ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్నదని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమానికి తానే సారధ్యం వహించానని, బుకా యిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజ లకు కనీసం స్వేచ్ఛా లేకుండా చేశారని, సే ్వచ్ఛ అనేది ఒక్క కెసిఆర్ కుటుంబానికే పరిమితం అయ్యిందని వారు ధ్వజమెత్తారు. గత 23 పంవత్సరాలుగు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్న మందక ృష్ణమాదిగ ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును పెట్టించాలని డిమాండ్ చేస్తూ ఇటీవల తన కార్యాలయంలో 48 గంటల ఉపవాస దీక్షకు పూనుకుంటే, దీక్ష చేయడానికి వీలు లేదని పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి ఆనేక కేసులు పెట్టారని ఆరోపించారు. తక్షణమే కృష్ణమాదిగను విడుదల చేయాలని, వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టించి అమోదింప జేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కోటి విలువైన విదేశీ మద్యం స్వాధీనం

8 మంది అరెస్టు,ఓ బస్సు,3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం




పట్టుబడిన స్వదేశీ మద్యం బాటిళ్ల, ముఠా సభ్యుల వివరాలు అందిస్తున్న అధికారులు

హైదరాబాద్,జనవరి 7, ప్రభాతవార్త: నగరంలో గత నాలుగు సంవత్సరాలుగా నకిలీ విదేశి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నా ఎనిమిది మంది సభ్యులు గల ముఠాను స్టేట్‌టాస్క్‌ఫోర్స్, మలక్‌పేట్ పోలీసుల ఉమ్మడిబాగస్వామ్యంలో నిందితులను అరెస్టు చేశారు. ఆబ్కారీ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ తెలిపిన వివరాల ప్రకారం దూల్‌పేటకు చెందిన హారీష్‌సింగ్ అతని ముఠా సభ్యులు చెన్నై సముద్ర మార్గంనుండి అక్రమంగా వివిద మార్గాల ద్వారా బస్సుల్లో విదేశి మద్యం బాటిళ్లను జంటనగరాలకు సరఫరా చేస్తున్నారు. ఈ విదేశి మద్యంలో నకిలీ మద్యం పోసి వాటిని నగరంలో విదేశి మద్యం అనిచెప్పి అమ్ముతున్నారు. అంతె కాకుండా వీటిని ట్యాక్స్ చెల్లించకుండా నగరంలో విక్రయిస్తున్నారు. కాగా హారీష్ సింగ్ నెలకు 600 నుండి 800వరకు నకిలీ విదేశి మద్యం సీసాలను జంటనగరాల్లో సరఫరా చేస్తున్నాడు. ఇట్టి మద్యం విలువ 50లక్షల వరకు ఉంటుంది. చాల మంది ప్రముఖులు మద్యతరగతి ప్రజలు విదేశి మద్యం చౌకగా లిబిస్తుందని కొనుగోలు చేస్తున్నారు. సంవత్సరానికి 6కోట్ల వ్యపారం జరగుతుంది. ఈ విదేశి మద్యంను ట్రావెలింగ్‌బస్సుల ద్వారా నగ రానికి సరఫరా చేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారి వివరాలు.హారీష్‌సింగ్, రాజేష్, కాకాని బాస్కర్, గోపిక్రిష్ణ, అనిల్‌కుమార్, నిరంజన్‌రెడ్డి, దాసరి మహేష్‌లను అదు పులోకి తీసుకున్నారు.

విదేశి మద్యం కొన్నవారికి 3పేండి పదేళ్ల వరుకు జైలు శిక్ష పడుతుందని వెల్లడించారు. విదేశి మద్యాన్ని ఎవరూ కొనొద్దని సూచించారు.

మేఘాలయకు పర్యాటక ప్యాకేజీలు

రూ.70కోట్లతో ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధి



షిల్లాంగ్, జనవరి 7: ఎన్నికలు జరగనున్న ఈశాన్య రాష్టం మేఘాలయకు కేంద్రం పర్యాటకరంగ ప్యాకేజిలనుప్రకటించింది. కేంద్ర పర్యాటక మంత్రి కెజె అల్ఫాన్స్ ఆదివారం రూ.70 కోట్ల ప్యాకేజిని ప్రకటించారు. ఈ నిధులతో ఆధ్యా త్మిక, మత పంమైన పర్యాటక సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఓటర్లను ఆకర్షించేందుకే ఈ పథకాలన్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేసారు. క్రిస్టియన్‌మతస్తులనుంచి ఈ ఆరోపణలురాలేదని, కాంగ్రెస్ పార్టీ కావాలనే పర్యాటక రంగపరంగా రాష్ట్రాన్ని అభి వృద్ధిచేయ డాన్ని అడుకుంటున్నదని అల్ఫాన్స్ వెల్లడించారు. రాష్ట్రంలోమతసామరస్యం పెంపొందించడం ఆ పార్టీకి ఇష్టంలేదన్నారు. కేంద్ర పర్యాటకశాఖ అందించే నిధులతోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా అదనంగా కొన్ని ప్రాజె క్టులు ప్రారంభిస్తోందన్నారు. మంత్రిత్వ శాఖపరంగా రూ.61.38 కోట్లు రూపా యలు లైటింగ్, భూమి అభివృద్ధి, పార్కింగ్ లాట్ల నిర్మాణం,మరుగుదొడ్లనిర్మాణం వంటివి ఉం టాయి. మొత్తం 37 చర్చిలకు మౌలిక వన రులను అభివృద్ధి చేస్తుంది. మరోరూ. 8.61కోట్ల రూపాయలు అదేత రహా ప్రాజెక్టులకు 11 ఇతర మతపరమైన ప్రార్ధనా మందిరాలకు అందిస్తుంది. వీటిలో దేవాలయాలు,మసీదులు కూడా ఉన్నాయి. కాథలిక్ కేథడ్రల్‌చర్చి లైతుమ్‌ఖర్, జైవా ప్రైబెటిరియన్ చర్చి, బాలుపాదా బాప్టిస్ట్ కన్వెన్షన్ సెంటర్, లాబాన్ గ్లాస్ మసీదు,గురుద్వారా సాపిాబ్, నారితియాంగ్‌దుర్గా మాత దేవాలయం, నారితియాంగ్ మోనోలిత్స్ వంటి ప్రార్ధనా ప్రాంతాల్లో పర్యాటకరంగ ప్యాకేజిలు అమలు చేస్తామన్నారు. ఆద్యాత్మిక పర్యాటకరంగంపై కొత ఢిల్లీలో శుక్రవారం జరిగిన సమావేశానికి రాష్ట్ర ప్రభు త్వం ప్రతినిధిని పంపించకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తంచేసారు. బహుశాముఖ్యమంత్రే వద్దని అధికారులను నిలిపివేసి ఉంటారన్నారు. కేంద్ర ప్రాజెక్టు కావడంతో తమకు పేరురాదన్న కు ట్రలు జరుగు తున్నాయన్నారు. మేఘాలయలో కాం గ్రెస్ ప్రభుత్వ ధోరణి ఈ విధంగా ఉందని తెలు సుకోవాలన్నారు. ఇప్పటికేమంజూరు చేసిన ప్రాజెక్టుతో తాము ముందుకువెళతామన్నారు. ముఖ్య మంత్రి ముకుల్‌సంగ్మాకోసం తాము వేచి ఉండలేమన్నారు. 2014కు ముందు చర్చిలను బిజెపి అధికారంలోనికి వచ్చినవెంటనే తగులబెట్టిన సంఘటనలున్నాయి. అయితే గడచిన మూడేళ్లలో ఒక్కసంఘటనకూడా జరగలేదని బిజెపి వెల్లడించింది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పనితీరుకు ఇదొక నిదర్శనమనిఅన్నారు.

టిక్కెట్లు అయిపోయాయి...రోజూవారీగా నడిచే బస్సుల్లో టికెట్లు క్లోజ్

జోరుగా సాగుతున్న ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల టికెట్ దందా


హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్తతెలుగు రాష్ట్రాలకు సం క్రాంతి పెద్ద పండగ. దీనిని ఆంధ్రలో ఘనంగా జరుపుకుంటారు. నగరం నుంచి గ్రామాలకు పోయే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఇంకా సంక్రాంతి పండగ వారం రోజులున్నా అప్పుడే బస్సు టికెట్ల రిజర్వేషన్లు పూర్తయ్యాయి. 11, 12 తేదీల్లో రోజువారీగా నడిచే బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు అయిపోయాయి. ఈ ఏడాది టిఎస్ఆర్టీసీ సంక్రాంతి సందర్భంగా నగరం నుంచి వివిధ ప్రాంతాలకు 3,262 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ నెల 10 నుంచి 13వ తేదీల్లో ఆంధ్రాకు 1,352, తెలంగాణలోని పలు ప్రాంతాలకు 1,910 బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. అయితే 11, 12 తేదీల్లో నడిచే బస్సులు మాత్రం అప్పుడే ఫుల్ అయ్యినట్లు సమాచారం. దూరప్రయాణం ప్రాంతాల బస్సుల్లో 50 శాతం చార్జీలు ఆర్టీసీ వసూలు చేయనుంది. జనరల్ బస్సుల్లో రిజర్వేషన్లను ప్రయాణికులు నెల రోజులు ముందుగా బుకింగ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే జనరల్ బస్సుల్లో టిక్కెట్లు అన్ని రిజర్వేషన్ అయిపోవడంతో ప్రత్యేక బస్సుల్లో ఆన్‌లైన్ రిజర్వేషన్లను కల్పించినట్లు అధికారులు తెలుపుతున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని శివారు ప్రాంతాల నుంచి బస్సులు నడపను న్నారు. విజయవాడ, ఖమ్మం వైపు వెళ్లే బస్సులు ఎంజీబిఎస్ నుంచి నడుస్తాయి. ఎం జీబీ ఎస్, జూబ్లీ బస్ స్టేషన్, ఎల్బీనగర్, ఉప్పల్ బస్‌స్టాప్‌లలో సంక్రాంతి సందర్భంగా నాలుగు రోజులు సీనియర్ అధికారులు ప్రయాణికులకు అందు బాటులో ఉంటారు. పండగ వచ్చిందంటే ప్రైవేట్ ట్రావెల్స్ వాళ్లకి యమ గిరాకీ...ఎందుకంటే సాధారణ రోజుల్లో ఉండే బస్సు టికెట్ రేట్లకు అధనంగా పండగ సీజన్‌లలో 30 నుంచి 50 శాతం వరకు ఛార్జీలు వసూలు చేస్తారు. దసరా, సం క్రాంతికు అయితే ప్రైవేట్ బస్సు ఆపరేటర్‌లు ప్ర యాణ టికెట్ ధరను భారీగా వసూలు చేస్తారు. సంక్రాంతి పండుగ మరో వారం రోజులున్నా ఇప్ప టి నుంచే ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు నయా దందాకు తెర లేపారు. ప్రతి ఏటా సంక్రాంతి పండగకు నగరం నుంచి దాదాపుగా 5 నుంచి 10 లక్షల మంది వారి వారి స్వగ్రామాలకు వెళ్తుంటారని సమాచా రం. ఇలా వెళ్లే వారిలో ఎక్కువగా విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, గుంటూరు ఇతర ప్రాంతాలకు చెందిన వారే అధికంగా ఉంటారు. ఆర్టీసీ, ఆర్టీఏ వైఫల్యాలు, అల సత్వం కారణంగా ప్రైవేట్ బస్సు ఆపరేటర్లు విచ్చలవిడిగా చెలరేగిపోతున్నారనే విషయం అందరికీ తెలిసిందే. ప్రతి ఏటా పండుగ సీజన్‌లలో ప్రైవేట్ ట్రావెల్స్ వారు తమ ఇష్టారాజ్యంగా ప్రయాణ ఛార్జీలను భారీగా పెంచేస్తుంటారు. ఈ పెంపు పండుగ ఇంకా రెండు మూడు రోజులుందనగా ఉంటుంది. ప్రైవేట్ ట్రావెల్స్ ఆగడాలపై ఆర్టీఏ అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్నప్పటికీ ఇది ఏమాత్రము ఫలితాలను ఇవ్వట్లేదు. పండగ రెండు వారాలు, పదిరోజులుందనగా ఆర్టీఏ అధికారులు నామమాత్రపు దాడులను చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు ప్రయాణికుల నుంచి వస్తున్నాయి. పండుగకు రెండు రోజులు ముందు తనిఖీలు చేస్తే బాగుంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. మామూలు రోజుల్లో హైదరాబాదు నుంచి విశాఖపట్నానికి సాధారణ బస్సు టిక్కెట్ ధర రూ.790 ఉంటే దీనిపై 30 నుంచి 50 శాతం వరకు పెంచి జనంపై రుద్దుతున్నారు. ప్రతి ఏటా పండుగ సీజన్‌లలో ప్రయాణికులు అరకొర వస తులతో ఇబ్బంది పడవల్సి ఉంటోంది. ఆలైన్‌లో సాధారణ రేట్లు ఉన్నప్పటికీ, బుకింగ్ కాకున్నా ముఖ్యమైన రూట్లలో అడ్వాన్స్ బుకింగ్ అయి పోయాయని ప్రైవేట్ ట్రావెల్స్ యాజ మాన్యాలు చెప్తున్నారు. టిక్కెట్లను ప్రయాణికుల అవసరాన్ని బట్టి రెండు రోజుల ముందు భారీ రేట్లను అమ్మ డానికి ఆపరేటర్లు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి. కాంట్రాక్టు క్యారేజీ(ఆలిండియా పర్మిట్) కింద సుమారు 806 బస్సులు ఉన్నవి. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రిజిష్టర్ అయినవి 123 బస్సులుంటే మిగతావి ఇతర రాష్ట్రాలవే ఉన్నాయి. పండుగకు రెండు రోజుల ముందు తరువాత ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉండటంతో టిక్కెట్ ధరలకు కృత్రిమంగా రెక్కలొస్తుంటాయి. హైదరాబాద్ నుంచి విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, గుంటూరు, కాకినాడ, శ్రీకాకుళం ఎక్కవగా ప్రయాణికులు సంక్రాంతి సీజన్‌లలో వెళుతుంటారు. ఆర్టీసీ బస్సులు వేస్తున్నప్పటికీ అవి సరిపోకపోవడంతో ప్రైవేట్ ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ కారణంగా ఆర్టీసీకి భారీగానే నష్టం జరుగుతోంది. ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల ఆగడాల నుండి ప్రయాణికులను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

పథకానికి ప్రామాణికం ఆధార్, రేషన్‌కార్డే

ఈఏడాది ఆహారభద్రతకార్డులు లేనట్టేనా?

కొత్త కార్డులివ్వని ప్రభుత్వం

కార్డుల కోసం ఎదురు-చూస్తున్న ప్రజలు



హైదరాబాద్,జనవరి 7 ప్రభాతవార్త : టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్ట నాలుగేళ్లు కావస్తున్న ఆహారభద్రతల కార్డుల అడ్రస్ లేకుండాపోయింది. వచ్చేనెలలో ఇస్తామంటూ ఊరించిన సర్కార్ ఆదిశగా దృష్టి సారించడంలేదు. జిల్లా పునర్విభజనకు ముందు ఆహారభద్రత కార్డుల స్లిప్‌లను పంపిణీ చేసింది. విభజన తరువాత జిల్లాల కోడ్ మారడంతో కార్డులను పంపిణీ చేయకుండాఈ నిలిపివేశారు.ప్రతి సంక్షేమ పథకంలో లబ్దిదారులకు ఎంపికకు ఆధార్‌కార్డుతో పాటు ఆహార భద్రతకార్డు కార్డులను ప్రామాణికంగా తీసుకుంటుండంతో కొత కార్డు రాక,అటు పాత కార్డులు లేక విని యోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఎంతో మంది నిరుపేదలకు ఇప్పటికే ఆహార భద్రతకార్డులు లేవు. ఇటీవల రేషన్ బియ్యానికి నగదు బదిలీ అంశాన్ని ప్రభుత్వం తెరపైకి తేవడంతో ఆహారభద్రత కార్డులు ఇస్తారా,లేదానే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ప్రభుత్వం హాయాంలో 14లక్షల కార్డులు ఉండేవి,టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటిలో చాలావరకు దుర్వినియోగం అవుతాయని,రేషన్ సరుకుల పక్కదారి పడుతాయని, ఇంటింటి సర్వే చేపట్టి జనాభా లెక్కలు తీసింది. దీంతో సర్వే ఆధారంగా లబ్దిదారులను ఎంపిక చేశారు. మహానగరంలో ఆహార భద్రత కార్డుల 8,50,650మంది ఉన్నారు. వీరందరికి పౌరసరఫరాల శాఖ నుంచి కార్డుల అందాలి.కానీ నేటి వరకు రాకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు...ప్రభుత వ్వం పెద్దలు కేవలం హామీలకే పరిమితమయ్యారే తప్ప వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. కానీ కార్డుల వ్యవహారం వాయిదాలకే పరిమితం తప్ప ముందుకు కదలడంలేదని ప్రచారం ప్రజల్లో వినిపిస్తుంది. దీంతో ఫుడ్ సెక్యూరిటీ కార్డు రెఫరెన్స్ కాగితాల ఆధారంగానే లబ్దిదారులు సరుకులు పొందుతున్నారు. ఈకాగితాలు చిరిగిపోవడం, మళ్లీ వీటికి ఈసేవల వద్దకు వెళ్లి తెచ్చుకోవడం సమస్యగా మారింది. అలాగే కాగితాల్లో ఒక్కోసారి కుటుంబంలోని సభ్యుల పేర్లు గల్లంతవుతుండటంతో రేషన్ డీలర్లకు,లబ్దిదారులకు మధ్య గొడవలు చోటు చేసుకుంటాయి. గత ఆరునెలల నుంచి స్దానిక ప్రజలు రేషన్‌సరుకులు తీసుకుటప్పుడు ఇబ్బందులు చవిచూడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఆహారభద్రత కార్డుల జారీ అయే ్యంత వరకు రేషన్ సరుకులు పొందేందుకు ప్రభుత్వం పుడ్‌సెక్యూరిటీ కార్డుల రెఫరెన్స్‌లను ప్రవేశపెట్టింది. తెల్ల రేషన కార్డు గతంలో ఉన్నవారు నెట్‌సెంటర్ల నుంచి ఎఫ్‌ఎస్‌సీ ఆర్ స్లిప్‌ను తీసుకోవాలి. అందులో కుటుంబ సభ్యుల పేరిట ఆరు కిలోల బియ్యాన్ని పంపిణీ చేస్తారు. రేషన్ షాపుల నుంచి ప్రజల సరుకులు పొందేందుకు ఎఫ్ఎస్‌సీఆర్‌లనే మూడున్నర ఏళ్లుగా స్దానిక రేషన్ డీలర్లకు చూపించాల్సి వస్తుంది. ఈక్రమంలో ప్రజలు అనేక ఇబ్బందులు గురువుతున్నారు. ఎఫ్ఎస్‌సీఆర్ చినిగిపోవడం, ప్రతినెల నెట్ సెంటర్లకు వెళ్లి తెచ్చుకోవడం ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. కార్డు జారీ ఈతిప్పలు ఉండవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రెఫరెన్స్ స్లిప్స్‌లో ఒక్కొసారి కుటుంబంలోని సభ్యుల పేర్లు గల్లంతువుతున్నాయి. స్లిప్స్‌లో ఉన్న పేర్ల మేరకే కోటా ఇస్తామని డీలర్లు చెప్పడం, గతంలో ఉన్న పేర్లు ఎలా తొలుగుతాయంటూ ప్రజలను డీలర్లతో నిలదీస్తున్నారు. ఈక్రమంలో ఇరు వర్గాల మధ్య గొడవలు చోటుచేసుకుంటునా న్నయి. ప్రజలు, డీలర్లు సమస్యలకు గురవుతున్నారు.పేర్లు గల్లంతవ్వడం వల్ల సరుకుల పంపిణీ కూడా ఈమేరకు జరుగుతుందని ప్రజలేమో తమను తప్పుగా భావిస్తున్నారని డీలర్లు వాపోతున్నారు. మరోవైపు జనం కూడా కుటుంబ సభ్యుల ప్రకారం పూర్తి కోట దక్కక ఇక్కట్ల పాలవుతునా న్రు.కానీ అధికారులు మాత్రం కార్డుల జారీలో ప్రభుత్వం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త ఏడాదిలో తగిన బడ్జెటు రాగానే ముద్రణకు ఇచ్చే అవకాశం ఉందని మరి కొందరు అధికారులు అంటున్నారు. ఆహారభద్రత కార్డులకు సంబంధించిన వివరాలు తమ వద్ద పూరిగా ఉన్నాయని , ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వారంరోజుల్లోనే కార్డుల ప్రజలకు అందే అవకాశం ఉందంటున్నారు.ప్రజలు మాత్రం ఈకార్డులతో తమ పిల్లలకు కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు పొందాలంటే స్దానిక రెవెన్యూ అధికారులు ఖచ్చితంగా రేషన్,ఆధార్ కార్డులు ఉండాలని అంటున్నారని,వీటి ఆధారంగా ఇస్తామని వెల్లడిస్తున్నట్లు చెబుతున్నారు.నగర ప్రజా ప్రతినిధులు,పౌరసరఫరాల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చొరవ తీసుకుని త్వరగా డిజిటల్ కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇంటికొక ఉద్యోగం ఎప్పుడిస్తారు?

ఖాళీలపైన స్పష్టత కావాలన్న ఆర్.కృష్ణయ్య

23న నల్లగొండలో నిరుద్యోగుల మహాసభ



నిరుద్యోగ గర్జన వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశా ఆర్.కృష్ణయ్య

విద్యానగర్, జనవరి 7,ప్రభాతవార్తఇంటికొక ఉద్యోగం వచ్చేంత వరకు పోరాటం కొనసాగించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య యువతకు పిలుపునిచ్చారు. తెలం గాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఖాళీలు, ప్రభుత్వ శాఖ ల్లో ఇప్పటి వరకు చేసిన భర్తీలపై వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలనే డిమాండ్‌తో జనవరి 23న నల్గొండలో నిరుద్యోగుల మహాసభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో నిరుద్యోగ జెఎసి కార్యవర్గ సమావేశం జరిగింది. నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భాగంగా 23వ తేదీన జరుపతలపెట్టిన నల్గొండ నిరుద్యోగ గర్జన వాల్ పోస్టర్లు, కరపత్రాలను కృష్ణయ్య విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన ఆర్.కృష్ణయ్య రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా తెలంగాణలోని 14 లక్షల మంది జీవితాలతో పాలకపక్షం చెల గాట మాడుతుందన్నారు. అధికారంలోకి వచ్చి మూ దున్నర ఏళ్లు దాటినా ఎన్నికలలో ఇచ్చిన ఇంటికొక ఉద్యోగం హామీని సిఎం కెసిఆర్ నిల బెట్టుకోలేదన్నారు. పైగా రకరకాల కారణాలతో నోటి ఫికేషన్లు వేసిన ఉద్యోగాలను సైతం భర్తీ చేయడం లేదని ఆరోపించారు. గడచిన పదేళ్లలో వేలాది మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారని, కొత్త జిల్లాల ఏర్పాటుతోమరిన్నిపోస్టులు ఏర్పడినా ఉ ద్యోగాల భర్తీలో తీవ్రజాప్యం జరుగుతుందన్నారు. అనేక ప్రభుత్వ శాఖల్లో రెండువేల మంది మాజీ ఉద్యోగులనే విధుల్లో కొనసాగిస్తుంటే కొత్తగా ఏర్పడిన కలెక్టరేట్లు, ఆర్డీఓకార్యాలయాలతోపాటు అన్ని ఆఫీసులు ఉద్యోగులు లేక ఖాళీ కుర్చీలతో వెలవెల బో తున్నాయని చెప్పారు. సిఎం కెసిఆర్ ఇప్ప టికైనా స్పందించి రెండులక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. 45 ప్రభుత్వ శాఖలతోపాటు ప్రభుత్వరంగ సంస్థల్లో ఉ ద్యోగ ఖాళీలపై స్పష్టత ఇస్తు శ్వేతపరతం ఇవ్వాలని, 40 వేల అధ్యాపక పోస్టుల భర్తీకి కార్యాచరణను మొదలుపెట్టాలని డిమాండ్‌చేశారు. నోటిఫికేషన్లు వెలువడి ఇంటికో ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగులు అలుపెరుగని పోరాటం చేయాలన్న ఆయన నల్గొండ నిరుద్యోగ మహాసభకు పదివేల మందికిపైగా యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. గుజ్జ కృష్ణ, ర్యాగ అరుణ్, వేముల రామకృష్ణ, లక్ష్మినారాయణ, భూపేష్‌సాగర్, ప్రవీణ్, అశోక్, విజయ్, జి.కృష్ణ, మహేందర్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆప్ ఎన్‌డిగుప్తా అభ్యర్థిత్వంపై ఎన్నికల సంఘం నోటీస్!

న్యూఢిల్లీ, జనవరి 7: ఆమ్ ఆద్మీపార్టీనుంచి రాజ్యసభకు ఎంపికచేసిననారాయణ్‌దాస్ గుప్తా నామినేషన్‌ను ఎన్నికల సంఘం నిలిపివేసింది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే లాభదాయక సంస్థల ట్రస్టీగా గుప్తా కొనసాగుతున్నారని ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం ఈ చర్యలు తీసుకుంది. ఆప్ మాత్రం కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తూ చౌకబారు రాజకీయాలతో ప్రచారం పొందాలని చూస్తోందని విమర్శించింది. ఎన్నికల్లో పోటీనుంచి ఎక్కడా ఏ చట్టం కూడా ట్రస్టీలపై నిషేధం విధించలేదని విశ్లేషించింది. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ ఛీఫ్ అజ య్‌మాకన్‌జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యా దులుచేస్తూ గుప్తా రాజ్యసభ అభ్యర్ధిత్వానికి అనర్హులని ఆయన లాభదాయకసంస్థల్లోట్రస్టీగా ఉన్నారని, ప్రభుత్వ పరిధిలోనినేషనల్ పెన్షన్ సిస్టమ్ ట్రస్ట్‌లో కొనసాగుతున్నట్లు ఆరోపించారు. గుప్తా నామినేషన్‌కు ముందే తన పదవికి రాజీనామా చేశారని ఆప్ స్పష్టంచేసింది. ఎన్‌పిఎస్‌ట్రస్టుకు సంబంధించి 1.75 లక్షలకోట్ల విలువైన ట్రస్టులో సభ్యులుగా ఉన్నారని లాభదాయక సంస్థల్లో ఇప్ప టికీ ఆయన కొనసాగుతున్నందున ఆయనకు పోటీ చేసే అర్హతలేదని మాకెన్‌వివరించారు. నామినేషన్ల పరిశీలనతేదీన మాకెన్ తన ఫిర్యాదును ఎన్నికల అధికారులకు అందచేసారు. గుప్తాతోపాటు ఆప్ అభ్యర్ధులుగాసంజయ్‌సింగ్, సుశీల్‌గుప్తాలను రాజ్యసభకు పంపిస్తోంది. వారు జనవరి నాల్గవ తేదీనే నామినేషన్లు దాఖలుచేసారు. గుప్తా నామినేషన్ మాత్రం ప్రజా ప్రాతినిధ్యచట్టంపరిధిలో చెల్లనేరదని మాకెన్ బలంగా వాదించారు. ఈనెల 16వ తేదీ ఈమూడుస్ధానాలకు ఎన్నికలు జరుగుతాయి. కాంగ్రెస్‌కు చెందిన డా.కరణ్‌సింగ్, జనార్ధన్ ద్వివేది, పర్వేజ్ హాష్మిలు పదవీకాలం పూర్తికావడంతో ఈ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.కాంగ్రెస్ సభ్యుల పదవీకాలం ఈనెల 27వ తేదీతో ముగుస్తుంది. గుప్తాతన అభ్యర్థిత్వం సహే తుకమేననిట్రస్ట్ సభ్యత్వానికి గత ఏడాదే రాజీనామా చేశాననిచెప్పారు. వెనువెంటనే కాంగ్రెస్ పార్టీ మరొక ఫిర్యాదును దాఖలుచేసింది. గుప్తా ఎన్‌పిఎస్ ట్రస్ట్‌లో ఆడిట్‌కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారని స్పష్టంచేసింది. ఢిల్లీ కాంగ్రెస్ లీగల్‌సెల్ నాయకుడు అమన్‌పన్వార్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారి గుప్తాకు సంజాయిషీకోరుతూ నోటీసులు జారీ చేసారన్నారు. ఇదే విషయమై రాజ్యాంగ నిపుణులు సుభాష్ సి కశ్యప్‌మాట్లాడుతూ ఇపుడు ఆప్ నిర్ణయమే కీలకమని అన్నారు. లాభదాయక సంస్థల్లో పనిచేసినప్రముఖులు ఎన్నికల్లో పోటీకి మినహాయింపుల ఇచ్చినట్లు పార్లమెంటు ఫిరాయిందపుల నిరోధకం, అనర్హత చట్టంలో ఉందని అన్నారు.ఆప్ ట్రస్టీకిమినహాయింపులున్నట్లు రుజువు చేసినపక్షంలో గుప్తాపై వచ్చిన అభ్యంత రాలు తిరస్కరించబడతాయని లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ కూడా అయిన కశ్యప్ వెల్లడించారు.

కళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న గొప్ప వేదిక త్యాగరాయ గానసభ



ఎయిర్ కండిషన్‌ను ప్రారంభిస్తున్న తమిళనాడు పూర్వ గవర్నర్ డాక్టర్ కె.రోశయ్య

చిక్కడపల్లి, జనవరి 7 ప్రభాతవార్త: కళలను ప్రోత్సహించడంతో పాటు తగిన వేదికను కల్పిస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్న త్యాగరాయ గానసభ గొప్ప వేదికగా నిలుస్తోందని తమిళనాడు పూర్వ గవర్నర్ డాక్టర్ రోశయ్య అన్నారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో భగవాన్ శ్రీ బాల సాయిబాబా ఆశీస్సులతో నూతనంగా ఏర్పాటు చేసిన 'సెంట్రల్ ఏయిర్ కండీషనర్'ను ప్రారంభించే కార్యక్రమం గానసభ అధ్యక్షులు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్య క్షతన జరిగింది.ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ అరిగపూడి విజయ్ కుమార్, హాస్యా వధాని డాక్టర్ శంకర్ నారా యణ, వంశీ సంస్థల అధినేత, కళా బ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, సాహి త్యసవ్యసాచి డాక్టర్ ద్వా.నా.శాస్త్రి, ఎస్వీఎలి వేటర్స్ అధినేత గోమాత నవీన్, గానసభ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు ప్రసాద రావు, గానసభ సంయు క్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి, కార్య వర్గ స భ్యులు బండి శ్రీనివాస్, శంకరం వేదిక అధినేత యల వర్తి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నంది అవార్డుగ్రహీత, ప్రముఖ గాయనీ సురేఖామూర్తి, కె.రామాచారి బృందం ఆధ్వర్యంలో అలనాటి సినీ, లలిత గీతాలాపన కార్యక్రమం వీనుల విందు గా సాగింది. అంతకుముందు వేదపఠనంతో కార్య క్రమం ప్రారంభమైంది. డాక్టర్ రోశయ్య మాట్లాడుతూ గానసభలో ప్రస్తుతం నాలుగు హాళ్లను ఉచితంగా ఇవ్వడం ఎంతో విశేషమన్నారు. కళాకారులకు ఇది గొప్ప వేదికగా గానసభ నిలుస్తుందన్నారు.

147మంది భారత జాలర్లను విడుదల చేసిన పాక్

-స్నేహబంధానికి గుర్తుగా పేర్కొన్న పాక్

-వాఘాసరిహద్దునుండి భారత్‌లోకి రానున్న జాలర్లు



ఇస్లామాబాద్,జనవరి7,ప్రభాతవార్త 147మంది భారత జాలర్లను పాకిస్తాన్ కరాచీ జైలు నుండి ఆదివారం విడుదల చేసింది.ఇరుదేశాల స్నేహ బంధానికి లోబడి జాలర్లను విడుదల చేస్తున్నట్లు పాక్ అధికారులు తెలిపినట్లు పాకిస్థాన్ మీడియా తెలిపింది. అక్రమంగా పాక్ సముద్ర జలాలలోకి ప్రవేశించారన్న నెపంతో గత ఏడాది ఆగస్టులో జాలర్లను నిర్బంధించి కరాచీలోని మలిర్‌జైలులో ఉంచింది. గత ఏడాది డిసెంబరు28న 145మంది భారత జాలర్లను విడుదల చేసింది. ఇప్పటి వరకూ 300 మంది జాలర్లను విడుదల చేసింది. ఆదివారం విడుదల చేసిన 147మంది జాలర్లు లాహోర్‌కు పయనమైనట్లు పాక్ అధికారులు తెలిపారు. అక్కడ నుండి వారు సరిహద్దులలోని వాఘా ప్రాంతం నుండి భారత్‌లోకి రానున్నట్లు పాక్ అధికారులు తెలిపారు. ప్రయాణం ఖర్చులను ఎథీఫౌండేయన్ అనే స్వచ్ఛంద సంస్థ భరిస్తోంది.

త్రిపురలో అవినీతి నాయకులకు జైలే గతి:అమిత్‌షా

-రాబోయే ఎన్నికలలో బిజెపిదే అధికారం

-రాష్ట్రంలో నిరుద్యోగం పెరుగుతోంది

-శాంతి భద్రతల స్థితి చాలా అధ్వాన్నం

-అవినీతి సొమ్ముతో సిపియం(ఐ) నాయకులు జల్సా



త్రిపురలోని ఉదయ్‌పూర్‌లో పరివర్తన ర్యాలీలో ప్రసంగిస్తున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా

అగర్తల(త్రిపుర),జనవరి7,ప్రభాతవార్త అవినీతి రాజకీయ నాయకులను బిజెపి త్రిపుర సెంట్రల్ జైలుకు పంపుతుందని, రాబోయే రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావటం ఖాయమని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా అన్నారు. ఆదివారం త్రిపురలో పర్యటించిన అమిత్‌షా రాబోయే ఎన్నికల కోసం చేపట్టిన ప్రచార ర్యాలీలలో ప్రసంగించారు. ఉదయ్‌పూర్ ర్యాలీలో ప్రసంగిస్తూ....సిపియం(ఐ) అధికారం నెరపుతున్న త్రిపురలో ఎక్కడ చూసినా అవినీతేనని, యువకులకు ఉద్యోగాలు లేవని, శాంతి భద్రతలు అధ్వాన్నంగా ఉందని, ప్రజలు అసంతృప్తితోనూ ఆశాంతితోనూ ఉన్నారని అన్నారు. బిజెపి చేపట్టిన పరివర్తన ర్యాలీ అంటే అధికారాన్ని చేపట్టటమే కాదని త్రిపుర ప్రజలకు అభివృద్ధిని ఇవ్వటం అని అన్నారు. మొత్తం రాష్ట్రంలో 37లక్షలమంది నిరుద్యోగులుంటే ఉన్నారని అందులో 8లక్షల మంది యవకులు ఉన్నారన్నారు. త్రిపుర అభివృద్ధిలేక అల్లాడుతుంటే సిపియం(ఐ)కి అర్థం కావటంలేదని నాయకులందరూ అవినీతి సొమ్ముతో బిజీగా ఉన్నారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినతర్వాత వారందరూ జైలుకు వెళతారని ఘాటుగా అధికార పక్షంపై దాడిచేసారు.భారీగా జనం ర్యాలీలో పాల్గొనటంతో బిజెపి శ్రేణులు ఉత్సాహంతో ఉన్నాయి. అమిత్‌షా కూడా భారీ జన సమీకరణ పట్ల సంతృప్తిని తెలిపారు. ఇంతమంది భారీ సంఖ్యలో సభలకు రావటం చూస్తే.. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టటం ఖాయ మన్న శుభ సూచనలు పరిలక్షిస్తున్నాయని సభలో అన్నారు. గ్రామ గ్రామాన బిజెపి క్యాడర్‌ను మరింత పటిష్ఠ పరచి ప్రజలతో ఎప్పటికప్పుడు సన్నిహితంగా అందుబాటులో ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఐపిఎఫ్‌టి తో పొత్తు విషయాన్ని దాటవేసారు. త్రిపురలో ప్రాంతీయ పార్టీ అయిన ఐపిఎఫ్‌టి ప్రతినిధులు ఇటీవల ప్రధాని మోదీని కలసి తిప్రాలాండ్‌పై చర్చలు జరిపారు. కొండజాతి ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లాను కలిపి ప్రత్యేక రాష్ట్రంగా తిప్రాలాండ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అయితే రాబోయే ఎన్నికలు, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకున్న మోడీ, త్వరలో జరగనున్న క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారికి తెలిపారు. అయితే అమిత్‌షా ఈ విషయంపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. దీంతో ఇరుపార్టీల స్నేహబంధంపై సందిగ్ధత నెలకొంది.

నగర మహిళలకు జిహెచ్‌ఎంసి స్వచ్ఛముగ్గుల పోటీలు

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త స్వచ్ఛ్ సర్వేక్షణ్-2018పై మహిళలను భాగ స్వా మ్యం చేసేలా నగ రంలోని మహిళలకు స్వచ్ఛ ముగ్గుల పోటీలను నిర్వహించాలని డిప్యూటీ కమిషనర్లకు జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి ఆదేశించారు. స్వచ్ఛ్ స్ఫూర్తిని కలిగించేలా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసి స్థానికంగా ఉన్న స్పాన్సర్ల ద్వారా బహుమతులు ప్రధానం చేయించాలని స్పష్టం చేశారు. గార్బేజ్ వర్నలబుల్ పాయింట్లలో తిరిగి చెత్త వేయకుండా ముగ్గులను వేయించాలని సూచించారు. వివిధ అంశా లపై డిప్యూటీ కమిషనర్లతో ఫోన్ కాన్ఫరెన్సు ఆదివారం నిర్వహించారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌పై స్వచ్ఛ్ భారత్ మిషన్ అడిగే ఆరు ప్రశ్నలపై నగర వాసులకు అవగాహన కల్పించాలన్నారు. తమ పరిధిలోని ఫంక్షన్ హాళ్లు, మార్కెట్‌లలో తప్పని సరిగా కంపోస్టు యూనిట్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌లో ప్లాస్టిక్ కవర్ల స్థానంలో జౌలిబ్యాగులు, క్లాత్ బ్యాగులను ఉపయోగించేలా చర్యలు తీసు కోవాలన్నారు. అదేవిధంగా తడిపొడి చెత్తను వేరు చేయాలని కోరుతూ రెసిడెన్షియల్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు ఎస్‌ఎంఎస్‌లను పంపించాలని సూచించారు. బహి రంగ మూత్ర విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించినందున ఈ విషయంలో తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అధికార దాహంతోనే ఆర్మూర్ డిక్లరేషన్

కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కదు

రైతుల గురించి ఉత్తమ్ మాట్లాడటం హాస్యాస్పదం

టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ ధ్వజం

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త రైతులపై మొసలి కన్నీరు కారుస్తూ ఆర్మూర్ డిక్లరేషన్ పేరిట ప్రజలను మభ్యపట్టే ప్రయత్నం చేయడం ద్వారా కాంగ్రెస్ నాయకులతో వారితో రగులుతున్న అధికార దాహాన్ని ప్రదర్శించుకున్నారని టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ మండిపడ్డారు. ఆదివారం టిఆర్‌ఎస్‌ఎల్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎడారిలో తప్పిపోయిన బాటసారులగా మారరన్నారు. వారికి అధికారం పగటి కలేలనన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులకు రైతుల బాధలు పట్టవని, అధికారం పోగానే అన్నదాతలపై ఎక్కడ లేని ప్రేమ పొంగివస్తుందని ఎద్దేవా చేశారు. పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పందగా ఉందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు రైతుల సమస్యలు కనిపించడం లేదా అంటూ నిలదీశారు. స్వామినాథన్ కమిషనర్ సిఫారసులను అమలు చేయాలని దేశంలోని అన్ని పార్టీలు డిమాండ్ చేసిన పదేండ్ల కాంగ్రెస్ పాలకులు పెడచెవిన పెట్టారన్నారు. 2004 మేనిఫెస్టోలో రైతులకేదో ఒరగబెడతామని హామీలిచ్చి తరువాత విస్మరించారు. తమకు ఓట్లు వేస్తే జలయజ్ఞం ప్రాజెక్టులన్ని పూర్తిచేస్తామని 2009 మేనిఫెస్టోలో చెప్పి మాటతప్పారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎప్పుడైనా విత్తనాలు, ఎరువులు, కరెంటు, నీళ్ల ఇచ్చిన చరిత్ర ఉందా అంటూ ప్రశ్నించారు. పసుపు బోర్డు కోసం నిజామాబాద్ ఎంపి కవిత చేస్తున్న కృషి ప్రజలందరికి తెలుసునన్నారు. బకాయిలను చెల్లించాలని కోరిన పాపానికి లాఠీలతో కొట్టించి, తూటాలు పేల్చిన ఎర్రజొన్న రైతుల నెత్తురు కండ్ల జూపిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు వారి గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న తెలంగాణ ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రెండు సీజన్‌లకు కలిపి ఎకరాకు రూ.8వేల చొప్పున పెట్టుబడి ఈ యేడాది నుంచి రైతులను పంపిణీ చేయడానికి రూ.5700 కోట్లతో ప్రణాళికలు సిద్ధ మయిందన్నారు. తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల్లో పంజాబ్, హ ర్యాణా రాష్ట్రాలను మించి పోయే కార్యాక్రమాలు జరుగుతున్నాయన్నారు. రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న తెలంగాణ ప్రభుత్వానికి సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కూడా అభినందించారన్నారు. రైతులకు అది చేస్తాం, ఇది చేస్తామని అని గుజరాత్ ఎన్నికల్లో ఉదరగొట్టినా అక్కడి ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదన్నారు. రుణ మాఫీ పూర్తయినట్లు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సిఎం కెసిఆర్ ఏ రైతుపై వడ్డీభారం పడిందో ఆధారాలు తేవాలని కోరినా ఇప్పటి వరకు ఒక్క ఆధారాలు చూపలేకపోయారన్నారు. ఇసుక మాఫియా, అవినీతి అంటూ బట్టకాల్చి మీ దెయ్యడం తప్ప దేనికి ఎలాంటి ఆధారాలు చూపలేకపోతున్న కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలోనే ఇసుక యేడాది కేవలం రూ.50కోట్లు మాత్రమే ఆదాయం వస్తే ఒక్క తెలంగాణాలోనే యేడాదికి రూ.400కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఆయన పేఙర్కంటూ ఈ గణాంకాలను బట్టి ఎవరికి ఇసుక మాఫియో ప్రజలకు అర్థమైందన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు నీతి బాహ్యం రాజకీయాలకు స్వస్తి పలకాలని భానుప్రసాద్ హితవు పలికారు.

గామాల వారీగా నేరచరిత్ర వెలికితీత

నేరస్తులపై ప్రత్యేక నిఘా-ప్రమాదాల తగ్గింపుపై ప్రత్యేక చర్యలు

అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎస్పీ జీవీజీ. అశోక్‌కుమార్

అనంతపురం, జనవరి 07 ప్రభాతవార్త ప్రతినిధి జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు, ముఠా కక్ష్యలను అణిచివేసేందుకు పోలీసు యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతాలతోపాటు పాతనేరస్తుల చరిత్రను కూడా వెలికితీసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో సీఐ. ఎస్‌ఐ తదితర అధికారులకు పూర్తి స్వేచ్ఛ కల్పిస్తున్నాం. నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని.. రాజకీయ వత్తిళ్లకు ఏవరూ తలొగ్గాల్సిన పనిలేదని.. నేతల నుంచి ఏదైనా సమస్య, వత్తిళ్లు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ. జీవీజీ అశోక్‌కుమార్ వెల్లడించారు. ఆదివారం ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పలు విషయాలు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో కిందస్థాయి పోలీసు అధికారులపై రాజకీయ వత్తిళ్లు ఎక్కువగా ఉన్నాయని.. తద్వారా పనిచేయలేక ఇబ్బందులు పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ప్రశ్నించగా.. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి సమస్యలు ఎదురైతే డిఎస్పీల దృష్టికి తీసుకురావచ్చుననీ.. సమస్య పరిష్కారం కాకపోతే పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకురావలని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎక్కువ మంది డిఎస్పీలు ఉన్నారని.. అవసరమైన ప్రాంతానికి వారిని పంపి అదనపు బాధ్యతలు అప్పగిస్తామన్నారు. నూతనంగా ఓఎస్‌డి బాధ్యతలు స్వీకరించారు. ఆ అధికారి కూడా ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తాం. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ముఠాకక్ష్యలు, రౌడీయిజం అణివేత విషయంలో ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఎక్కడైనా రాజకీయ వత్తిళ్ల పని చేయలేమని పోలీసు అధికారులు, సిబ్బంది చెబితే ఆ ప్రాంతాల్లో ఏదోవిధంగా తప్పు చేస్తున్నారని అర్థం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏలాంటి సున్నితమైన సమస్య అయినా సీఐలు, ఎస్‌ఐలు పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకోచ్చి చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని ఎస్పీ అశోక్‌కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న నేపథ్యంలో ముఠా కక్ష్యలు అణిచివేసేందుకు ఏలాంటి చర్యలు చేపట్టబోడుతున్నారు? ప్రశ్నించగా జిల్లాలో చాలా వరకు ముఠా కక్ష్యం తగ్గుముఖం పట్టాయి. అయినప్పటికి ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై పూర్తిగా నిఘా వేశాం. గ్రామాల వారీగా నేరచరిత్ర కలిగిన నాయకుల గురించి వివరాలు సిద్ధం చేశాం. నేర చరిత్ర ఆధారంగా చర్యలు తీసుకుంటున్నాం. డీఎస్పీ స్థాయిలో ఫ్యాక్షన్ సెల్ ఏర్పాటు చేశాం. జిల్లా పోలీసు యంత్రాంగం నేతృత్వంలో స్పెషల్ బ్రాంచ్‌కు కూడా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాం. రౌడీయిజాన్ని అణిచివేసేందుకు ఏమైనా ప్రణాళిక ఉందా? విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ రౌడీయిజానికి పాల్పడే వారిని ఏ.బి.సి గ్రేడులుగా గుర్తించాం. స్టేషన్ల వారీగా నేర చరిత్ర గల వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇస్తున్నాం. ముఖ్యంగా ఏ- గ్రేడ్‌లోనున్న నేరస్తుల జాబితాపై గట్టి నిఘా ఉంచి వారి కదలికలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం.

తెలంగాణ కుంభమేళాకు సర్వం సిద్ధం

పోలీసుల నిఘా నీడ, 4వేల బస్సులు

తాజా సమాచారం కోసం ప్రత్యేక యాప్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,జనవరి7: తెలంగాణ కుంభమేళాకు అన్ని సిద్ధమవుతున్నాయి. మేడారంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు సమ్మక్క,సారలమ్మ మహాజాతర జరగనుంది. ఈ జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే జాతర నిర్వహణకు రూ.90 కోట్ల వరకు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో రెండు,మూడు నెలలుగా 20 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పనులు సాగుతున్నాయి. వీటిని ఈనెల 15లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు గడువు విధించింది. మరోవైపు మేడారం సమ్మక్క,సారలమ్మ జాతరకు నాలుగు వేల బస్సులను నడపాలని ఆర్టీసి నిరయించింది. రాష్ట్రంలోని 50కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించారు. ఈసారి జాతర సమ యంలో 10లక్షల నుంచి 12 లక్షల మంది ఆర్టీసి సేవలు ఉపయోగించుకుంటారని అధికారుల అంచనా. వరంగల్, హన్మ కొండ, కాజీపేటతో పాటు కరీంనగర్,మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లి తదితర 50 కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. మహాజాతరలో ట్రాఫిక్ నియంత్రణ, తోపులాట, తొక్కిసలాట వంటివి చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం పోలీసుకు పెను సవాల్‌గా మారింది. ఆర్టీసి బస్సులు, ప్రైవేటు వాహాలన్నీ కూడా 163వ జాతీయ రహదారిలో పస్రా వరకు కలిసే రావాల్సి ఉనందున ఈ రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు విధులు నిర్వహిచాల్సి ఉంది, పస్రా నుంచి 25 కిలోమీటర్ల దూరంలో నార్లాపూర్ వరకు రహదారి పొడవునా ఇరువైపులా ప్రతి జాతర సమయంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తారు. ఈ పార్కింగ్ స్థలాలు వాహనాలతో నిండిన సమయంలో భక్తులు ఇబ్బందులు పడుతుండటమే కాకుండా వాహనాల రాకపోకలకూ అంతరాయం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో పోలీసులు, ఈసారి పస్రా- నార్లాపూర్ రూట్‌లో ఉన్న ప్రతీ పార్కింగ్ వద్ద వాహనాలు లోపలికి బయటకు వెళ్లే ద్వారాల వద్ద పార్కింగ్ కెమరాలు ఏర్పాటు చేస్తున్నారు.ఈ కెమెరాల ఏర్పాటుతో ఆయా పార్కింగ్ స్థలాల్లో ప్రవేశించిన వాహనాలు ఎన్ని, వీటిలో బయటకు వెళ్లినవి ఎన్ని అనేది తెలుసుకోవచ్చని అధికారులు భావిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రైవేటు వాహానాలు నడిచే రూట్‌లో భక్తులకు సూచనలు చేయడానికి బోర్డులు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. అలాగే ఈసారి వన్‌వే పద్ధతిని అమలు చేయనున్నారు. అలాగే మేడారం జాతరకు సంబంధించిన ఏర్పాట్లు సౌకర్యాలు ఇతర సమాచారాన్ని తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ను తయారు చేస్తున్నారు. మేడారంలో అమ్మవార్లను దర్శించుకునే సమయంలో గద్దెల దగ్గర,క్యూలైన్ల దగ్గర తోపులాట, తొక్కిసలాట చోటు చేసుకుంటున్నాయి.వీటి నివారణకు మొదటిసారి పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది.

ఈ మేరకు మహా జాతర జరిగే మేడారం పరిసరాల్లో అందు బాటులో ఉన్న క్రౌడ్ డిటెక్షన్, కౌంటింగ్, పార్కింగ్ కెమెరాలు, సీసీ కెమెరాలను అమర్చనుంది. క్యూలైన్లలో అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలోకి ప్రవేశించే, బయటకు వెళ్లే భక్తులను లెక్కించి, రద్దీని గుర్తించే క్రౌడ్ డిటెక్షన్ కెమరాలను ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణం, దర్శనం కోసం రెండు వైపులా ఉన్న క్యూలైన్లు, ఆర్టీసి కాంప్లెక్స్‌తో పాటు మేడారంలోని వై. జంక్షన్, జంపన్న వాగు దగ్గర ఉన్న స్నానపు గట్టాల దగ్గర 10 డిటెక్షన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. మహా జాతర జరిగే పరిసరాల్లో 150 సీసీ కెమెరాలను అమర్చుతున్నారు.ఈ కెమెరాలను అనుసంధానం చేసేందుకు మేడారంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తోంది. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తారు. భద్రత కోసం మేడారం పరిసరాల్లో ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నారు.

నకిలీపత్రాలతో అన్నోజీగూడ భూవిక్రయం..ముగ్గురు ఉప్పల్ టీఆర్‌ఎస్ నేతల అరెస్ట్

ఘట్‌కేసర్, జనవరి 7, ప్రభాతవార్త: నకిలీ పత్రాలతో భూమి విక్రయించిన ముగ్గురు ఉప్పల్ టీఆర్‌ఎస్ నాయకులను అరెస్ట్ చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ అనిల్ తెలిపారు. చనిపోయిన వ్యక్తి స్థానంలో మరో వ్యక్తిని చూపి అక్రమంగా భూవిని 32 లక్షల రుపాయలకు అమ్మడంతో బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఈకేసులో ముగ్గురు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్ రాఘవేంద్రనగర్‌కు చెందిన అడప నాగిరెడ్డికి ఘట్‌కేసర్ మండలం అన్నోజీగూడ గ్రామ సర్వేనంబరు 54లో 970 గజాల స్థలం ఉంది. 2014 సంవత్సరంలో ఆయన అనారోగ్యంతో చనిపోవడంతో ఆస్థలం ఆయన పేరు మీదనే ఉండిపోయింది. స్థలం దస్తావేజులు తన ఇంట్లోనే ఉన్నాయి. కాగా ఉప్పల్‌కు చెందిన టీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్ కుమార్ అన్నోజీగూడ స్థలంపై కన్నేశాడు. నాగిరెడ్డి మనవడుగోపినందన్‌రెడ్డి వద్ద నుంచి స్థలంకు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను చూస్తానని తీసుకున్నాడు. కాగా పత్రాలను తిరిగి ఇవ్వకుండా ప్రవీణ్‌కుమార్ తన ఇంట్లో తప్పిపోయినవి చెప్పి దాటవేస్తూ వచ్చాడు. కాగా ఒరిజినల్ పత్రాలతో నకిలీ పత్రాలు సృష్టించి స్థలాన్ని రూ.32 లక్షలకు అక్రమంగా విక్రయించారు. ఉప్పల్ టీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్‌కుమార్ ముదిరాజ్‌తో పాటు దయానంద్‌రెడ్డి, పి.సంపత్‌రావులు అక్రమంగా చని పోయిన స్థల యాజమాని నాగిరెడ్డి స్థానంలో మరో వ్యక్తిని చూపించి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. విషయం తెలుసుక్ను నాగిరెడ్డి మనువడు గోపి నందన్‌రెడ్డి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈకేసులో నిందితులుగా నిర్ధారించిన ముగ్గురు టీఆర్‌ఎస్ నేతలను సోమవారం కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు ఎస్ఐ అనిల్ పేర్కొన్నారు.

ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం స్వస్తి? నివేదిక అందినా... స్పష్టతకు రాని సర్కార్!

ప్రైవేటు స్కూళ్లపై పట్టు కోల్పోతున్న ప్రభుత్వం...

యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గుతున్న సర్కార్

వచ్చే ఏడాది కూడా ఇదే పరిస్థితి ఎదురయ్యే ఛాన్స్





హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్న ఫీజులను నియంత్రించే అంశాన్ని విస్మరిస్తోంది. వచ్చే ఏడాది కూడా ఫీజుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకునే పరిస్థితి లేదు. యధావిధిగానే పాఠశాలల యాజమాన్యాలు ఫీజులను పెంచుకునేందుకు అవసరమైన చర్యలకు శ్రీకారం చుట్టాయి. ఇందుకు ప్రభుత్వం కూడా పెద్దగా అభ్యంతరం చేప్పే పరిస్థితి లేదు. పైగా ఫఫీజుల నియంత్రణకు సంబంధించి శాస్రీయ పద్దతిలో ఒక విధానాన్ని తీసు కునే ఆలోచన ప్రభుత్వానికి లేదు. కానీ తల్లిదద్రుల నుంచి పెరుగుతున్న ఆందోళనలను రీత్యా ప్రకటనలు, కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందే తప్ప ఎలాంటి చర్యలకు ఉపక్రమించ డం లేదు. ఫీజుల నియంత్రించేందుకు ప్రభుత్వం విధానపరంగా ఒక నిర్ణయాన్ని తీసుకునేందుకు వెనుకాడుతోంది. ప్రైవేటు యాజమాన్యాల ఒత్తిడితో ప్రభుత్వం ఫీజుల విషయంలో కాలయాపన చేయడం మినహా అంతకుమించి మరో ప్రయత్నమేమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలోనే 2018-19 విద్యా సంవత్సరంలో కూడా ఫీజుల తగ్గే అవకాశముందనే ఆశాభావం ప్రజల నుంచి వ్యక్తం కావడం లేదు. ప్రభుత్వం కూడా ఆ దిశగానే చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.నేపథ్యమిది:రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బడిముబ్బడిగా ఫీజులను పెంచి వసూళ్ళు చేస్తున్నాయి. దీంతో సామాన్య, మధ్య తరగతి వారు పిల్లల ఫీజుల భారాన్ని భరించలేక నానా అవస్థలకు గురవుతున్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలనే కోరిక తల్లిదండ్రుల పెచ్చుమీరుతోంది. తమలా తమ పిల్లలు కాకూడదనే ఉద్దేశ్యంతో ఎంత కష్టమైనా ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు చక్కగా లేకపోవడంతో పాటు ఇంగ్లీష్ మీడియంపై మక్కువతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి వసూలు చేస్తున్నాయి. ఫీజుల భా రాన్ని తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని భావించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలకు శ్రీకారం చుట్టింది, కానీ ఫీజుల నియంత్రణకు సంబంధించి ప్రభుత్వం వేసిన తొలి అడుగే చివరి అడుగుగా మారనుంది. ఫీజుల అంశంపై అధ్యయనం జరిపి నియంత్రణకు కోసం తీసుకోవాల్సిన చర్యలపై ఒక నివేదికను అందజేసేందుకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఆచార్య తిరుమలరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ పలు పాఠశాలలు, ప్రైవేటు యాజమాన్యాలు, ఉపాధ్యాయ సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో వివిధ అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపింది. ఇందులో ప్రధానంగా ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 2015 -16 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆదాయ, ఖర్చుల వివరాలతో పాటు 2017లో నిర్ణయించిన ఫీజులను పరిశీలించింది. అంతే కాకుండా కేవలం 15 శాతం మాత్రమే లాభాలను సేకరించి మిగతాది పూర్తిగా జీత భత్యాలు, వసతుల కల్పన, సౌకర్యా ల మెరుగుకు చర్యలు తీసుకునేలా నివేదిక ఉండాలని విద్యావేత్తలు సూచించారు. కానీ వీటినే మాత్రం పరిగణలోకి తీసుకోని సర్కార్ ప్రైవేటు యాజమాన్యాలకు మరింత లాభం చేకూర్చేలా కమిటీ నివేదికను అందించింది. ఈ క మిటీ చేసిన ప్రతిపాదనల పట్ల తల్లిదండ్రులతో పాటు వివిధ సంఘాలు, విద్యావేత్తలు తీవ్రస్థాయిలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశలకు నీళోదిలేలా కమిటీ తన నివేదికను రూపొందింది. దీంతో ఈ ప్రతిపాదనల అమలు తీరు మరో కొత్త సమస్యగా వేదికగా మారుతోంది. దీనిపై ఆందోళనలు కూడా సాగాయి. దీంతో ప్రభుత్వం ఇప్పటికిప్పుడు ఈ ప్రతిపాదనల పట్ల ఎలాంటి చర్యలు తీసుకునే సాహసాన్ని చేయడం లేదు. పైగా ఫీజుల ని యంత్రణ అంశం మరింత కాలం కొనసాగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతోంది.

మరోమారు భారీగా పెరగనున్న ఫీజులు: తెలంగాణ విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మరో నాలుగు నెలల్లో 2017-18 విద్యా సంవత్సరం పూర్తి కావచ్చింది. ఆ తర్వాత నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. దీంతో 2018-19 విద్యా సంవ త్సరంలోనూ ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టతకు వచ్చే అవకాశం లేదు. దీంతో వచ్చే ఏడాది కూడా ఫీజులు తగ్గే అవకాశం లేకపోగా మరింత పెగరనున్నాయి. ఇందుకు సంబంధించి ప్రైవేటు యాజమాన్యాలు అవసరమైన చర్యలకు శ్రీకారం చడుతున్నాయి. ఫీజుల విషయంలో ప్రభుత్వ తీవ్రస్థాయిలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం వల్ల ఈ పరిస్థితి దాపురిస్తుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల యాజమాన్యాల ఒత్తిడికి తలొగ్గుతు న్న ప్రభుత్వ పెద్దలు ఫీజుల నియంత్రణ విషయంలో నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రైవేటు యాజమాన్యాలు ఏడాదికేడాది పెంచుతున్న ఫీజులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. దీంతో పిల్లలను ప్రైవేటు స్కూ ళ్లో వేయాలంటేనే జంకే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే స్కూళ్ళల్లో అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాలని సర్కార్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఫీజుల పెంపునకు ప్రైవేటు యాజమాన్యాలు చర్యలు చేపడుతున్నాయి. 2016-17 విద్యా సంవత్సరంతో పోల్చితే 2017-18లో ఫీజులను భారీగా పెంచారు. సుమారు 25 నుంచి 35 శాతం వరకు పెంచేశారు. వచ్చే ఏడాది ఈ పరిస్థితి మరింత శృతి మించే అవకాశముంటుందనే అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రైవేటు చదువు సామాన్యులకు తీవ్రంగా భారంగా మారుతోంది. ఫీజులే కాదు పుస్తకాలు, బట్టలను ధరలను గత ఏడాదిలానే ఈ ఏడాది కూడా భారీగానే పెంచనున్నారు. సామాన్య ప్రజలు సాదారణ స్థాయిలోనే పాఠశాలల్లో అడ్మిషన్లను తీసుకోవాలంటేనే తడిసి మోపెడవుతుంది. ఇక కార్పొరేట్ పాఠశాలల దరిదాపుల్లోకి వెళ్లే పరిస్థితి ఏ మాత్రం లేకుండా పోతుంది. మధ్య తరగతితో పాటు ఆ పైస్థాయి వర్గాలదీ ఇదే పరిస్థితి.

ప్రజల సంతృప్తే ప్రభుత్వ ధ్యేయం



ఆదివారం విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూన్న పరకాల ప్రభాకర్

ఐదురోజుల జన్మభూమిలో 6లక్షల 14వేల 829 వినతులు: పరకాల ప్రభాకర్

విజయవాడ, జనవరి7 ప్రభాతవార్త: ప్రజల సంతృప్తే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. ఆదివారం విజవాడలోని సీఎం క్యాంపు కార్యాలయంలోని మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు విధానాల ద్వారా జిల్లాల పనితీరుకు గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అర్జీలు, వినతలు, ప్రజల హారు వంటి అంశాలను ఆన్‌లైన్‌లో నమోదుకు 40శాతం మార్కులు, ప్రజల అభిప్రాయాలకు 40శాతం, పత్రికలు, స్థానికంగా వచ్చే వార్తలు, సామాజిక మాద్యమం, ఎలక్ట్రానిక్ మీడియాలోని వార్తలు అంశాలకు 20శాతం మార్కులను కేటాయించడం ద్వారా జిల్లాలకు గ్రేడింగ్ ఇవ్వడం జరుగుతోందన్నారు. 2వ, 3వ జన్మభూమి కార్యక్రమాల్లో కృష్ణాజిల్లా మాత్రమే బి గ్రేడింగ్‌లో నిలవడం జరిగిందన్నారు. మిగిలిన అన్ని జిల్లాలు సి గ్రేడింగ్ సాధించాయన్నారు. 1,4,5రోజులకు గాను రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సీ గ్రేడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

5రోజుల జన్మభూమిలో

6లక్షల 4వేల 829వినతులు...

ఆరు రోజుల జన్మభూమి కార్యక్రమంలో లక్ష మందికిపైగా రేషన్‌కార్డులను అందించిన సంఘటన చోటు చేసుకుందన్నారు. ఇప్పటి వరకు 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో 43వేల 055గ్రామ సభలు నిర్వహించామన్నారు. తొలి 5రోజులలో 6లక్షల 14వేల 829మంది నుంచి వినతలు వచ్చాయన్నారు. 5రోజుల్లో 31లక్షల 96వేల మంది ప్రజలు భాగస్వామ్యం అయ్యారన్నారు. కొత్తగా అర్హులైన వారికి 58,288మందికి ఫించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కంటి సమస్యలపై పరీక్షించి 25వేల మందికి కళ్లజోళ్ల పంపిణీ చేశామన్నారు. 5లక్షల 93వేల మంది ప్రజలకు వైద్య శిబిరాల ద్వారా వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకోసం 9వేల 677హెల్త్‌క్యాంపులు నిర్వహించామన్నారు. వినతులు మొదటి రోజు కన్నా రెండవ రోజు 158శాతం అధికంగా వచ్చాయని, మూడవ రోజు 3శాతం తగ్గుదల రాగా, 4వ రోజు 6శాతం పెరిగాయని, 5వ రోజు మరో 4శాతం పెరిగాయనాన్రు. ప్రజల హాజరు తొలి రోజు కన్నా రెండవరోజు 138శాతం పెరగగా, మూడవ రోజు 6శాతం తగ్గగా, 4వ రోజు 26శాతం పెరిగి, 5వ రోజు 12శాతం తగ్గిందన్నారు.

6వ రోజు జన్మభూమిలో 1,47,068వినతులు..

6వ రోజు శనివారం జన్మభూమిలో 1,47,068 వినతలు రాగా 7,29,327మంది ప్రజలు పాల్గొన్నారన్నారు. రెషన్ కార్డులు 21,810మందికి పంపిణీ చేశామని, పెన్షన్లు 12,139మందికి కొత్తగా మంజూరు చేశామన్నారు. కృష్ణాజిల్లాలో అత్యధికంగా 27,173వినతులు రాగా, అత్యల్పంగా శ్రీకాకుళంలో 3,303 వినతులు వచ్చాయి. తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికంగా 1,44,728మంది పాల్గొనగా, అత్యల్పంగా నెల్లూరు 16,807మంది పాల్గొన్నారు. ప్రజల సంతృప్తే ప్రధాన ధ్యేయంగా జన్మభూమి కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని పరకాల ప్రభాకర్ తెలిపారు.



ఆదివారం నక్కపల్లిలో వెంకన్న ఆలయం వద్ద మానవహారం నిర్వహించిన విద్యార్థులు

విశాఖ జిల్లాలో 5కె రన్‌కు విశేష స్పందన

నక్కపల్లి (విశాఖపట్నం), జనవరి 7, ప్రభాతవార్త: 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మండలం కేంద్రంలో ఆదివారం ఒక పండగ వాతావరణాన్ని మండలస్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రత్యేక జన్మభూమి టీషర్ట్‌లను దరించి ప్లేకార్డులను పట్టుకొని నక్కపల్లినుంచి ఉపమాకవరకూ ఎండివో పిడుగు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారి పుష్పమణి పర్యవేక్షణలో ప్రారంభమైన 5కే రన్ కార్యక్రమానికి విశేష స్పంధన లభించింది. ఈ కార్యక్రమాన్ని ఎంపిపి లావణ్య, జెడ్‌పికోఆప్సన్ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు, మండల జన్మభూమి కన్వినర్ కురందాసు నూకరాజు, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ మండలపార్టీ అధ్యక్షులు దేవవరపు శివలతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఉపమాకకు చేరుకొని శ్రీ ఉపమాకవేంకటేవ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో జన్మభూమి లోగోరూపంలో మానవహారం నిర్వహించారు. పిడి కుందూరు రాజు నేతృత్వంలో మండలంలోని అన్ని ప్రాంతాలనుంచి విద్యార్థులు 5కే రన్ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో డివిడి ప్రసాద్, హెచ్‌ఎంలు వేమగిరి నూకరాజు, రాచకొండ శ్రీనివాసరావు, కోడి శ్రీనివాసరావు, యన్‌వియస్ ఆచార్యులు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజి, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు గొనగాల చిన్నారావు, యలమంచిలి బుజ్జి, పాము నాగేశ్వరరావు, తోలేటి శ్రీను, దొరబాబు, మనబాల కొండబాబు, మనబాల తాతారావు, తదితరులు ఉన్నారు.

మానవత్వానికి మించిన మతం లేదు

అన్నదానంతో అన్నపూర్ణేశ్వరుణి సేవ: స్వరూపా నందేంద్రస్వామి వెల్లడి

అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి: ఏ మతమైనా.. ఏ ధర్మమైనా తోటివారిని ఆదుకుని మానవత్వం చాటాలి. మానవత్వానికి మించిన మతం మరేదిలేదని విశాఖపట్నం శారదాపీఠం ఫీఠాధిపతి స్వరూపా నరేంద్రస్వామి వ్యక్తం చేశారు. అనంతపురంనగరంలో ఆదివారం స్వరూపా నరేంద్రస్వామి పలు కార్య క్రమాల్లో పాల్గొన్నారు. బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేత శ్రీకాంత్ స్వగృహంలో చంద్రమళ్వేశ్ వ్వర స్వామి పూజ, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి నిత్యనారాయణ సేవ కార్యక్రమంలో కృష్ణకళామందిరంలో హిందూ ధర్మసమ్మేళనం తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి సంస్థ అధ్యక్షులు విజయసాయికుమార్ నేతృత్వంలో ప్రతి రోజు ఉదయం పూట రోగులకు అల్పాహారం పంపిణీ చేసే విధంగా సాయినిత్య నారాయణసేవా కార్యక్రమాన్ని స్వరూప నరేంద్రస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో స్వరూప నరేంద్రస్వామి మాట్లాడుతూ అన్నదానం చేయడం వల్ల అన్నపూర్ణేశ్వరునికి సేవ చేసినట్లు అని, సృష్టిలో సకలజీవరాసుల్లో మానవజన్మ ఎంతో ఉత్తమమైనదన్నారు. అటువంటి మానవజన్మకు సేవ ద్వారానే సార్థకత ఏర్పడుతుందన్నారు. సమాజంలో ఆధ్యాత్మికతను అడ్డుపెట్టుకుని కొన్ని దుష్టశక్తులు ఆరాచకాలు సృష్టిస్తున్నాయని.. వీటిపై స్పందించాల్సిన బాధ్యత ప్రతి ధార్మిక సంస్థలపై ఉందన్నారు. అనంతపురంలో సాయిసేవకుడు విజయ్‌కుమార్ ఎన్నో ఏళ్లుగా తనకు పరిచయమని ఆయన సేవా కార్య క్రమాలు నేటి యువతరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణసంఘం అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్, సాయిసంస్థ సభ్యులు కిరణ్‌కుమార్, రాఘవేంద్ర, దర్శన్, తదితరులు పాల్గొన్నారు. కృష్ణకళామందిరంలో జరిగిన హిందూ ధర్మసమ్మేళనంలో ప్రజలను ఉద్దేశించి స్వరూపా నరేంద్రస్వామి మాట్లాడుతూ ప్రతి మానవుడు మోక్షం పొందాలంటే గురువును ఆశ్రయించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. మానవ సేవ ఎంతో ఉత్తమమైనదని.. ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఇంద్రకీలాద్రిలో వైభవంగా కళ్యాణోత్సవం



ఆదివారం విజయవాడలో వేంకటేశ్వర స్వామివారిని దర్శనమిస్తున్న భక్తులు

ఇంద్రకీలాద్రి, జనవరి 6, ప్రభాతవార్త: ఏడుకొండల్లో వెలిసిన కోనేటి రాయుడికి నిర్వహించిన కళ్యాణోత్సవంలో విజయవాడ భక్తజనం తరించారు. ఆదివారం స్వామివారికి సుప్రభాత సేవను నిర్వహించిన అనంతరం అభిషేకం, కళ్యాణం, వసంతోత్సవం, సహస్రదీపాలంకారం, నగరోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, పవళింపుసేవ నిర్వహించారు. వాసవి సేవా సమితి అధ్యక్షులు లక్ష్మీశ్రీనివాసరావు, సహాయకులు గరిమెళ్ళనాని ఆధ్వర్యంలో పటమట ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న శ్రీనివాస నిత్యోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ సేవల్లో విశేష సంఖ్యలో భక్తులు ఉభయ దాతలుగా పాల్గొన్నారు. స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గొల్ల శ్రీధర్, ఉదయగిరి, మామిడి కృష్ణ, రెడ్డి, గుప్తా అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన అసైన్డ్‌భూములపై

చర్యలు తీసుకుంటాం: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ డా. కారెం శివాజీ



ఆదివారం జంగారెడ్డిగూడెంలో వినతిపత్రాలు స్వీకరిస్తున్న శివాజీ

జంగారెడ్డిగూడెం, జనవరి 7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూములు చాలా అన్యాక్రాంతమైనాయని, త్వరలోనే జిల్లాల వారీగా సమీక్షించి రెవెన్యూ శాఖాధికారుల ద్వారా జాబితాను సేకరించి అన్యాక్రాంతమైన అసైన్డ్‌భూములను తిరిగి వార్కి అప్పగించడానికి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చర్యలు చేపడుతుందని రాష్ట్ర ఎసీ ్స, ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర కారెం శివాజీ తెలిపారు. జంగారెడ్డిగూడెంలో ఆదివారం సాయంత్రం ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన విలేఖరలు సమావేశంలో డాక్టర్ కారెం శివాజీ మాట్లాడారు. శివాజీ మాట్లాడుతూ ఆదే విధంగా ఎస్సీ, ఎస్టీలు మీద జరుగుతున్న ఎసీ ్స, ఎస్టీ కేసుల విషయంలో ఉదాసీనంగా వ్యవహారిస్తున్న పోలీసు, రెవెన్యూ అదికారులను గాడీలో పెట్టడానికి కమీషన్ తగు చర్యలు చేపడుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో దళిత, గిరిజన బాదితులకు పరిహారం మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేసిన విశాఖ కోర్టు తీర్పును కమీషన్ స్వాగతిస్తుందని తెలిపారు. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన అదికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భవిష్యత్‌లో ఇటువంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని శివాజీ తెలిపారు. ఆలాగే బాదితులు ఇచ్చిన ఆర్జీల విషయంలో ఇప్పటివరకు రాష్ట్ర కమీషన్ 75 శాతం పరిష్కారం చేసిందని కొన్ని లిటికేషన్స్ వలన కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన మిగిలిన అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన తెలిపారు. దళిత గిరిజనుల్లోని నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో ప్రత్యేక జాబ్‌మేళాను నిర్వహించి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల రాజమహేంద్రవరంలో వికాస సంస్థ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వారి సహకారంతో నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 36 కారో ్పరేట్ సంస్థలు పాల్గొని మెగా మేళా జాబ్ మేళా నిర్వహించారని, 1150 మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రాగా, వారిలో 590 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి అక్కడికక్కడే వారికి ఉదో ్యగ నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలపారు. రాబోయే కాలంలో ప్రతి జిల్లాలో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించి ఎస్సీ, ఎస్టీల నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎస్సీ, ఎస్టీ కమీషన్ కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వంతో కమీషన్ చర్చించి కృసి చేస్తుందని తెలిపారు. విలేఖరలు సమావేశంలో విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్, ఆర్డీవో కె. మోహన్‌కుమార్, తహశీల్దార్ జివివి. సత్యనారాయణ, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి టి.సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుకునూరు, వేలేరుపాడుకు చెందిన సుమారు 50 మంది దళిత రైతులు చైర్మన్ శివాజీకి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. పలువురు వినతిపత్రాలను శివాజీ సమర్పించారు. జంగారెడ్డిగూడెంలోని ప్రముఖ సంఘ సేవకులు జ్యోతిరావుపూలే ఆవార్డు గ్రహీత డికేడి. సత్యనారాయణ, రా ష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శివాజీకి అతిద్యం ఇచ్చి సత్కరించారు.

కొండపై మోస్తరుగా భక్తుల రద్దీ, శ్రీవారి దర్శనానికి 8గంటలు

తిరుమల,జనవరి 7 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం కొండపై భక్తుల రద్దీ ఓ మోస్తరుగా వుంది. ఆదివారం ఉదయంవరకు 12కంపార్టుమెంట్లలో భక్తులు వుండగా సాయంత్రానికి 20 కంపార్టుమెంట్లలో భక్తులు స్వామివారిదర్శనానికి వేచివున్నారు. సాయంత్రానికి కొంతవరకు భక్తులు పెరిగారు. మోస్తరుగా రద్దీవుండటంతో ఆదివారం సాయంత్రం 6గంటలకు వైకుంఠం-2లోని 20కంపార్టుమెంట్లునిండి 8గంటలు సర్వదర శ్వనానికి కేటాయిస్తున్నారు. కంపార్టుమెంట్లలో సర్వదర్శనం భక్తులు ఇబ్బంది పడకుండా వీలైనంతవరకు త్వరగా దర్శనం చేయించేందుకు టిటిడి ఇవో ఎకెసింఘాల్ తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం 6గంటలవరకు సుమారు 50వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

హిందు ముస్లింల మధ్య విభేదాలకే తీన్ తలక్ బిల్లు

బిల్లుకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు సరికాదు: సిఎల్పీ ఉపనేత జీవన్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి / జగిత్యాల

దేశంలో హిందు ముస్లింల మధ్య విబేదాలు పెట్టడానికే తీన్ తలక్ బిల్ బిల్లు అంశం కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకు వచ్చిందని సిఎల్పి ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డాడు. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సుర్ నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వం ముస్లింల మనోబవాలను కించ పరిచే విదంగా తీన్ తలక్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిందని, సుప్రిం కోర్టు తీన్ తలక్ చెల్లుబాటు లేదని దీనిపై ప్రభుత్వం చట్టం అమలు చేయాలని మాత్రమే కోరిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కామన్ సివిల్ కోడ్‌ను క్రిమినల్ కోడ్‌గా మార్చడానికి ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. తీన్ తలక్ చెల్లుబాటు లెనపుడు 3 సంవత్సరాలు జైలు శిక్ష ఎల వేస్తారు అని ప్రశ్నించాడు. ఎ ప్రభుత్వానికి కూడ ఏ మతానికి చెందిన పర్సనల లా లో జోక్యం చేసుకోవడం సరికాదన్నారు. ఈబిల్లును రాజ్యసభలో అడ్డుకున్నాం, ఎట్టి పరిస్థితిలో రాజ్యసబలో తలక్ బిల్లు పాస్ కాదన్నారు. 498, 498/ఎ డొమెస్టిక్ వైలన్స్ దేశ:లో అన్ని మతాల వారికి వర్థిస్తుంది. కేవలం ముస్లింల కొరకు పత్యేక చట్టం ఎందుకు అన్నారు. తీన్ తలక్ బిల్లుకు తెలంగాణ ప్రభుత్వం పార్ల మెంట్‌లో మద్దతు తెలుపడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టిలపై కపట ప్రేమ ప్రదర్శించడం సరికాదన్నారు. వెంటనే తీన్ తలక్ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వ్యతి రెకించాలని డిమాండ చేశాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చర్మన్ మన్సుర్, కౌన్సిలర్ గాజుల రాజేందర్, కాంగ్రెస్ నాయకులు కమల్, ముజీబ్, నెహల్ తదితరులు పాల్గొన్నారు.

పోలవరంకోసం కెవిపి దంపతులు పాదయాత్ర



ఆదివారం విజయవాడలో పోలవరం పాదయాత్రలో పాల్గొన్న కెవిపి దంపతులు

విజయవాడ, జనవరి7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోలవరం పాదయాత్రలో కెవిపి రామచంద్రరావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెవిపి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుపై లబ్ది పొందాలని తెలుగుదేశం, బీజేపీలు పోటీ పడడంతో ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందన్నారు. ప్రాజెక్టు నిరా ్మణంలో ఈ జాప్యాన్ని నిరసిస్తూ, పోలవరం త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిందన్నారు. పోలవరాన్ని పూర్తి చేస్తే రాష్ట్రం సత్వర అభివృద్ధి చెంతుందన్నారు.

తిరుపతి అలిపిరిలో సైకో వీరంగం, ఒకడికి తీవ్రగాయాలు

తిరుపతి,జనవరి 7 ప్రభాతవార్త: శ్రీవారి పాదాలచెంత తిరుపతి అలిపిరి గరుడసర్కిల్ ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం రోడ్డుపై వస్తున్న టూరిజం కాంట్రాక్టు ఉద్యోగి ప్రభాకర్‌పై సైకో ఉన్నఫళంగా దాడిచేశాడు. కర్రతీసుకుని అతనిపై కొట్టాడు. దీంతో అతను తలపై బలమైనగాయాలయ్యాయి. అంతేగాక అక్కడ వున్న మరోనలుగురు భక్తులపై, స్థానికులపై సైకో వీరంగంచేసి దాడిచేయడంతో భయంతో పరుగులుతీశారు. చివరకు గాయపడిన ప్రభాకర్‌ను స్థానికులు రుయాకు తరలించారు. సైకోను టిటిడి సెక్యూరిటీసిబ్బంది అలిపిరి పోలీసులకు అప్పగించారు.

18న శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మెన్ ఎన్నిక



ప్రత్యేకాధికారి నియామకానికి నివేదిక

శ్రీకాళహస్తి,జనవరి 7 ప్రభాతవార్త: చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక, పుత్తూరుమున్సిపాలిటి వైస్ చైర్మెన్ ఎన్నికకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నెల 18న చైర్మెన్ ఎన్నికలు జరపాలని ఎన్నికల కమిషన్ నుంచి మున్సి పాలిటికి ఆదేశాలందాయి. దాంతో స్థానిక మున్సిపల్ కమిషనర్ స్పెషల్ ఆఫీసర్‌ను నియమిం చాలంటూ జిల్లా అధికారికి నివేదికలు పంపారు. శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మెన్ పేట రాధారెడ్డి సెప్టెంబర్ 27 రాత్రి మృతి చెందారు. ఆయన అనారోగ్యంతో ఉండగానే చైర్మెన్ బాధ్యతల్ని వైస్ చైర్మెన్‌కు అప్పగించారు. మూడు నెలలుగా వైస్ చైర్మెన్‌యే ఇన్‌చార్జి చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. పార్టీ అధ్యక్షుడుగా ఇన్‌చార్జి చైర్మెన్‌గా పరిపాలనలో ఒడుదుడుకులు లేకుండా సాగిస్తున్నారు. అయితే చైర్మెన్ ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషనర్ జనవరి 18,2018న జరుపుకోవాలని అనుమతిస్తూ మున్సిపల్‌శాఖ డైరెక్టర్‌కు సూచించారు. అక్కడ నుంచి మున్సిపాలిటికి సూచించింది. ఈ ఉత్తర్వులు ఆదివారం చేరాయి.

చైర్మెన్ ఎవరన్నది ఉత్కంఠత: శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా శాసనసభ్యుని దయ ఎవరి మీద ఉంటే వారే ఉంటారు. అయితే ఇప్పటికే సుమారు నాలుగేళ్ళు పూర్తి కావస్తున్న తరుణంలో ఎవరూ అంతగా చొరవ చూపటం లేదు. అయితే ఈ చైర్మెన్ ఎన్నిక శాసనసభ్యునికి కూడా సంకటమే. మరో ఏడాదిలో ఎన్నికల వాతావరణం రానుంది. ఇప్పటికే పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నియోజక వర్గంలో శాసనసభ్యునికి అనారోగ్యంతో చొరవ చూపటం లేదనే అభిప్రాయం పార్టీ వర్గాలో ఉంది. కానీ చైర్మెన్ ఎవరన్న అంశంపై ఏకాభిప్రాయం కుదరక పోవచ్చునని భావిస్తున్నారు. ప్రత్యేకాధికారి నియామకం తరువాత ఈ నెల 12న నోటిఫికేషన్ జారి చేయవచ్చునని భావిస్తున్నారు. ఎన్నిక ఈ నెల 18న ఉంటుందని ప్రకటించనున్నారు. ఈ మేరకు కౌన్సిల్ తీర్మానం చేయాల్సి ఉంటుంది.

పోటీ తప్పదా?: అధికార తెలుగుదేశం పార్టీలో అయితే ఏకాభిప్రాయానికి వస్తారని భావిస్తున్నారు. కానీ అది సాధ్యం కాకపోవచ్చుననే అభిప్రాయం కూడా బలంగా ఉంది. చైర్మెన్‌ఎన్నిక, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి నియామకానికి సంబంధించి సామాజిక వర్గాల సమీకరణలు సాగుతాయి. ఇక పట్టుమని ఉంటే పది నెలల పాటే చైర్మెన్‌గిరికి విలువ ఉంటుంది. చైర్మెన్‌ఎవరైనా కావాలనుకుంటే సామాజిక వర్గాల సమీకరణలతో పాటు ఖర్చుతో కూడుకున్నది. కాబట్టి పదవి కావాలని ఆశ పడే వారు సుముఖత చూపటం లేదు. మొదట చైర్మెన్ పదవిని శాసనసభ్యుడు కమ్మకుల సామాజిక వర్గానికి ఇవ్వాలని తాజా మాజీ చైర్మెన్ పోతుగుంట గురవయ్యనాయుడును వాకబు చేశారు.కానీ ఆయన రాధారెడ్డి పేరును ప్రతిపాదిం చారు. దాంతో ఓసి సీటులో బిసిలకు అవకాశం కల్పిస్తున్నట్లు శాసనసభ్యుడు కూడా సమర్థిం చుకున్నారు. రెండవ ఆప్షన్ మరో బలమైన సామాజిక వర్గమైన కాపుల(స్థానికంగా బలిజలకు) కల్పించారు. కానీ ఆ సామాజిక వర్గానికి చెందనే వైస్ చైర్మెన్ అయిన నాయకుడు తనకు ఆర్థిక స్థోమత లేదంటూ దాటవేయటంతో రాధారెడ్డికి అవకాశం కల్పించారు. ఆయన మృతి తరువాత ప్రస్తుతం మళ్ళీ చైర్మెన్ పదవి తెరమీదకు వచ్చింది. మరి ప్రస్తుతం శాసనసభ్యుడు ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. చైర్మెన్ బతికుండగా తనకంటూ ఓ వర్గం ఏర్పాటు చేసుకున్నారు. ఆయన మృతితో ఆయన వారసుడు ఆయన సొదరుని కుమారుడని పార్టీ ప్రకటించింది. అయితే ఆయన గెలిచిన 5 వార్డు నుంచి ఆయన సొదరుని కుమారుని ఏకగ్రీవంగా గెలిపిస్తామంటూ పార్టీ ప్రకటించింది. కానీ ఆయన ఎన్నికకు ముందే చైర్మెన్ ఎన్నిక వచ్చింది కాబట్టి ఇక ఆయనకు అవకాశం లేనట్టే.

రాధారెడ్డి వర్గీయులు కోరే అవకాశం: శ్రీకాళహస్తి మున్సిపల్ చైర్మెన్‌గా పదవిలో ఉండి మృతి చెందిన రాధారెడ్డి తనకంటూ ఓ వర్గాన్ని కొనసాగించారు. ఆ వర్గం నుంచి ప్రస్తుతం మిన్నల రవి పేరును ప్రతిపాదించుటకు పావులు కదుపు తున్నారు. ఆతను సుముఖంగానే ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. అయితే వారు ఐదారుగురు ఉన్నారు.కానీ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వారు నడుచుకుంటారా? అనేది ప్రశ్న. కానీ రాధారెడ్డి వర్గంలో ఒకరికి అవకాశం కల్పించమని కోరనున్నట్లు చర్చ జరుగుతుంది. మరి శాసనసభ్యులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. నూతన సంవత్సరం రాజకీయ సందడి చోటు చేసుకుంది.

9న విజయవాడలో క్రైస్తవ మహా సమ్మేళనం



ఆదివారం విజయవాడలో మహా సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్రైస్తవ ప్రతినిధులు

విజయవాడ, జనవరి7 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ లీడర్స్ ఫోరం ఆధ్వర్యంలో విజయవాడలోని బసవపున్నయ్య స్టేడియంలో ఈ నెల 9వ తేదీన క్రైస్తవ మహా సమ్మేళనం కనివిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నట్లు ఫోరం రాష్ట్ర కన్వీనర్ ఆలీవర్ రాయ్ తెలియజేశారు. విజయవాడలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా క్రైస్తవులు అనుభవించాల్సిన హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని, తమ హక్కులను కాపాడుకోటానికి ఈ సమ్మేళనంలో అన్ని సంఘాలు, సంస్థలు కలిసి ఐక్యతతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో క్రైస్తవులు అన్ని రంగాల్లో వెనుకబడిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుందని, రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికోసమే క్రైస్తవులను వాడుకోకుంటున్నాయని పేర్కొన్నారు. కేవలం 20వేలమంది ఉన్న ఆంగ్లోఇండియన్స్‌కు ఎమ్మెల్యే పదవిని కట్టపెట్టారని, దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 5లక్షలు ఉన్న క్రైస్తవులకు ఎటువంటి హోదా, కల్పించడంలేదని క్రైస్తవుల అణిచివేతకు ఇదోక నిదర్శనం అన్నారు. గత దశాబద్ధాలుగా ప్రభుత్వాలు క్రైస్తవులకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నేరవేర్చబడలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రైస్తవ స్మశానాలకు స్థలాలకు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ నేరవేర్చిన దాఖలాలు లేవన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు ఎక్కువయ్యాయని, వీటిని నిర్మూలించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. కొన్ని విచ్ఛిన్న శక్తులు ఒ పథకం ప్రకారం క్రైస్తవ్యంపై విషం కక్కుతున్నాయని, వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా తమకు రావాల్సిన హక్కుల కొరకు ప్రత్యేక ప్రార్ధన చేస్తూ, శాంతియువతమైన వాతావరణంలో ఈ మహాసమ్మేళాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఫోరం కో కన్వీనర్ జోసఫ్ మోజెస్, రెవ. దండల దేవాసహాయం, రెవ. డేవిడ్ బ్రెన్‌హామ్, రెవ. పరిశుద్ధరాజు, రెవ. సామ్యేల్ డేవిడ్ తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనలో చతికిల బడుతున్న పథకాలు

దశాబ్ధాలుగా జనాభాలో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి గణాంకాలను నిర్దిష్టంగా చెప్పలేని దుస్థితి. అవసరానికి అధికారులు కాకిలెక్కల్ని వేసి చూప డమే కానీ శాస్త్రీయ ప్రమాణాలతో రుజువు పరిచే వీలులేని స్థితిలో ఎంత మంచి పథకాలైనా చతికిలపడుతున్నాయని పాలకశ్రేణులకు ఇప్పుడిప్పుడే గుర్తుకురావడంతో పేదరిక నిర్మూలన గురించి ఇప్పుడు కొత్త కోణంలో ఆలోచనలు మొదలయ్యాయి. అందులో నీతి అయోగ్ పథకం పై కేంద్రం రాష్ట్రాలతో పదే పదే సంప్రదించి పథకం పకడ్బం దీగా అమలు చేయడానికి రాష్ట్రాలు కృతనిశ్చయం తో ముందుకు రావాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. ఉపాధీ హామీ పథకం నిధులు ఎందుకూ కొరగాకుండా పోతున్నాయనే విమర్శలు ఎక్కుగా ఉన్నాయి. ఈ మేరకు నిపుణుల ఆలోచనల్ని పరిగణలోకి తీసుకొని ఉపాదిహామీ పథకాన్ని రైతుల కమతానికి కూడా విస్తరింపచే యాలన్న అభిప్రాయం ఏర్పడింది. దీనివల్ల అటు వ్యవసాయానికి ఇటు ఉపాధి పథకానికి కొంతవ రకైనా సాఫల్యత సిద్ధిస్తుందన్న ఆలోచన రావడంతో కేంద్ర ప్రభుత్వం నీతిఅయోగ్‌పై దృష్టిసారించింది. వివిధ రాష్ట్రాలు ప్రాంతాల్లోని సృజనాత్మక శక్తి సామర్థ్యాలనుంచి గరిష్ట స్థాయిలో ప్రయో జనాలు పొందాలంటే మరింత ఏకీభావం సహకార సమన్వయంతో కూడుకున్న అభివృద్ధి నమూనాను అనుసరించడమే సరైన మార్గమన్న సంకల్పంతో నీతిఅయోగ్ ఏర్పాటైంది. పొలంలో పనిచేసే కూలీకి 75శాతం సొమ్మురైతు చెల్లిస్తే మిగతా 25శాతం మొత్తం ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వమే చెల్లించడం కొత్తప్రతిపాదనలోని ప్రధాన అం శం. దీనివల్ల కార్మికుడికి చేతినిండా పని దొరుకు తుంది. నిర్భాగ్యుల పేరుతో కొన్ని కార్య క్రమాలను అమలు చేసి చేతులు దులిపే సుకొంటే పేదరిక నిర్మూలన జరగదు. లబ్ధిదారులకు ఉపాధి అవకా శాలు అందుబాటులో ఉండాలి వాటి ద్వారా సముచిత వేతనాలు లభించాలి. ఉపాధి అవకా శంతో చేతికి డబ్బులు అందితే సామాన్యులు కూడా పౌష్టి కాహారం తినగలిగే స్థితిలో ఉండి పేదలు కూడా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే వీలుం టుంది. అంతేకాకుండా ఉపాధి లబ్ధిదారులు నైపుణ్యాలను అందిపుచ్చుకోగలిగితే మరింత ఆదా యం సమకూరుతుంది. జాతీయ ఉపాధిహామీ పథకం కింద కేంద్రం ఏటా భారీగా నిధులు విడు దల చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమపద్ధతిలో వాటిని విని యోగించడం లేదు. దీనికితోడు ఉపాధి పనులలో అవకతవకలు భారీగా సాగుతున్నాయి. ఫలితంగా నిధులకు గండికొడుతున్నాయి. ఉపాధి హామీ పథకం వల్లపంట సాగు చేసే రైతులకు కూలీల సమస్య తీవ్రంగా ఉంటోంది. రైతు పంట సాగుకు వ్యవసాయ కూలీలకు అవినాభావ సంబంధం ఉంది. ఉపాధి హామీ పథకం తో ఆ సంబంధాలు తెగిపోయాయి. వ్యవసాయ పనులవంక ఎవరూ మొగ్గ చూపడం లేదు. ఉపాధి హామీ పై వ్యవసాయ కార్మికులు మొగ్గ చూపడం, దీనికి తోడు కూలీ రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి, ఈ కారణంగా రైతాంగం సాగు సేద్యానికి స్వస్తిపలికి పంట విరామానికి పాల్పబుతున్నారు. అసలే పంట సాగు ఉత్పత్తిలో లాభాల మాట ఆటుంచి రెక్కలు ముక్కలు చేసి ఎంత శ్రమించినా శ్రమకు తగినఫలితం దక్కకపోవడంతో పంట సాగు కంటే పటణాల వైపు బాట పట్టడం అక్కడ ఇళ్ల పిర్మాణపనుల్లో కానీ వే రే వ ను ల్లో కా య క ష్టం చే సు కోడా నికి చిన్న సన్నకారు, మధ్య తరగతి రైతులు పట్టణా లవైపు వలసబాట పడు తునారు. ఇలాంటి అస్తవ్యస్థ పరిస్థితుల్లో పంట సాగు ఏటేటా లాభదాయకం కావడం లేదు. ప్రైవెటు వడ్డీ వ్యాపారుల వద్ద సాగు వ్యయంకోసం చేసిన అప్పులు వడ్డీలకు వడ్డీలు పెరిగి తడిసి మోపెడువు తున్నాయి. ఈ విధంగాసిన రుణాలుచెల్లించ లేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం నిత్యం ఎక్కడో దగ్గర ఇలాంటి దుర్ఘటనలే జరుగుతున్నాయి. ఈ పరిస్థి తుల్లో ఉపాధి పథకం లక్ష్యాలను వ్యవసాయ పనులతో సమ్మిళితం చేస్తే వ్యవసాయాని కి కొంతవ రకైనా మేలు జరుగుతుం దన్న అబి ప్రాయం తెర పైకి వచ్చింది. సామాజిక రంగాలపై ప్రభుత్వాలు నిధులు భారీగా కేటాయించి వాటిని లక్షిత వర్గాలకు సత్వరం అందేలా అనువైన క్రమ బద్ధమైన పద్ధతుల్ని అనుస రించాలి. ఈ విధానం చక్కగా అమలుపరిస్తే ఆస్పత్రులు పాఠశా లల వంటివి పేద ప్రజానీకానికి అందుబాటులోకి వస్తాయి. పేద ల్లో ఎక్కువ మంది గ్రామా ల్లోనే ఉన్నా రు. వ్యవసాయం సజావుగా సాగితే రైతుల బతు కులు పచ్చగా ఉం టాయి. రైతులు కూడా పరిమిత నీటి వనరులతో పంట సాగు చేసే మెళుకువలను తెలుసుకొని ఆ మేరకు సేద్యరంగాన్ని కొనసా గించాలి. సాగునీటి వనరు లను సమీకరించే ప్రాజెక్టుల నిర్మాణాలలో వీలైనంతగా అవినీతి తగ్గించేందుకు నిఘా రంగాన్ని అప్రమత్తంచేసి నైపుణ్యంతో కూడిన ఇంజినీర్ంగ్ అధికారుల నిరంతర పర్యవేక్షణ తో నాణ్యత గల ప్రాజెక్టుల నిర్మాణం జరగాలి. భారత దేశంలో జనాబా దాదాపు 124కోట్లకు చేరుకుంది. ధనవంతులు మరింత ధనవంతులు కావడం తప్ప దశాబ్ధాలుగా పేదలు మరింత నిరు పేదలుగా మారుతున్నారు. వారు అభివృద్ధి దిశగా ఎదిగేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు వారికి ఏ మాత్రం చేయూత అందించ లేక పోతున్నాయి. ఉపాధి అవకాశాలు కుంటు పడడం సామాజిక రంగాలపై ప్రభుత్వ వ్యయం పెరగడం, పథకాలు లక్షిత లబ్ధిదారులకు అందక పోవడం, పథకాల అమలుపై సక్రమమైన అజమాయిషీ లేకపోవడంతో పథకాలు నీరు గారిపోతున్నాయి. ఉపాధి పథకంలో కూడా చాలా అవకతవకలు జరుగుతున్నాయి. వీటిని నిర్వహించే సూపర్‌వైజరులు కూలీలకు డబ్బులు బట్వాడా సరిగ్గా చేయడం లేదు. కొన్ని నెలల పాటు బకాయి పెడుతున్నారు.

–వార్త రీసెర్చ్ డెస్క్



పొలంలో పనిచేసే కూలీకి 75శాతం సొమ్మురైతు చెల్లిస్తే మిగతా 25శాతం మొత్తం ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వమే చెల్లించడం కొత్తప్రతిపాదనలోని ప్రధాన అంశం. దీనివల్ల కార్మికుడికి చేతినిండా పని దొరుకుతుంది. నిర్భాగ్యుల పేరుతో కొన్ని కార్యక్రమాలను అమలు చేసి చేతులు దులిపేసుకొంటే పేదరిక నిర్మూలన జరగదు. లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండాలి వాటి ద్వారా సముచిత వేతనాలు లభించాలి. ఉపాధి అవకాశంతో చేతికి డబ్బులు అందితే సామాన్యులు కూడా పౌష్టి కాహారం తినగలిగే స్థితిలో ఉండి పేదలు కూడా ఆరోగ్యవంతమైన జీవనం గడిపే వీలుంటుంది.

ఎస్‌ఆర్‌నగర్‌లో పిపిపి విధానంలో శ్మశాన వాటిక

9వ తేదిన ప్రారంభించనున్న మేయర్

హైదరాబాద్, జనవరి 7 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో శ్మశానవాటికలను అభివృద్ధి చేయ డానికి జిహెచ్‌ఎంసి ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటికలను ఆహ్లాదకరంఆ మార్చడం, సదుపాయాలను మరింతగా మెరుగుపర చడం, ఆధునిక వసతులు కల్పించడం తదితర చర్యలను చేపట్టింది. ప్రధానంగా వీటి అభివృద్ధి పై మేయర్ దృష్టిసారించారు. పలు శ్మశానవాటికలలో జరుగుతున్న కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. అందులో భాగంగానే నగరంలో ఆధునిక పద్దతిలో దహనవాటికలను ప్రస్తుతం పనిచేయకుండా ఉన్న ఎలక్ట్రికల్ దహనవాటికలను పునరుద్ధరించడానికి దృష్టిసారించారు. రెండు సంవత్సరాల కాలంలో దాదాపు ఆరు ఎలక్ట్రికల్ దహనవాటికలను పునరుద్ధరించారు. తాజాగా ఎస్‌ఆర్‌నగర్ శ్మశాన వాటికలో గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న విద్యుత్ దహనవాటికలను పునరుద్ధరించడం చేశారు. లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ దహన వాటికలను పునరుద్ధరించడంలో మేయర్ ప్రత్యేక శ్రద్ధ చూపించారు. దీనిని పునరుద్ధరించడంతో పాటు సక్రమంగా నిర్వహణకు పిపిపి విధానంలో చేపట్టాలని నిర్ణయించారు.

తాజాగా ఎస్‌ఆర్‌నగర్, అంబర్‌పేటలలో ఒక్కొక్క ఎలక్ట్రికల్ క్రిమిటోరియాలను పిపిపి విధానంలో టెండర్లను ఆహ్వానించారు. దీనిని మూడు సంవత్సరాలు పాటు నిర్వహణ పూర్తిచేయడానికి మేసర్స్ ఎస్కో ప్రైవేటు లిమిటెడ్ టెండర్లు దక్కించుకుంది. ఒక్కొక్క దేహం దహనానికి రూ.నాలుగు వేల చార్జీ చేయడానికి ఎస్కోకు అనుమతించారు. ఆధునిక దహన సదుపాయాల యంత్రాలను ఈ ఏజెన్సీ ఏర్పాటు చేసింది. దహనం అనంతరం ఏవిధమైన బూడిదను బయటకు రాకుండా ప్రత్యేక ఏర్పాటు చేసింది. దీంతో పాటు ఈ దహన వాటికకు అయ్యే విద్యుత్ చార్జీలను జిహెచ్‌ఎంసి భరించనుంది. కాగా ఎస్‌ఆర్‌నగర్ శ్మశానవాటికలో నగర మేయర్ బొంతు రాంమోహన్ ఉదయం 10గంటలకు ప్రారంభించారు. డిప్యూటీ మేయర్, కమిషనర్‌లు హాజరుకానున్నారు.

తెలంగాణ ప్రభుత్వం

కళాకారులను ఆదరిస్తోంది

మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి

చిక్కడపల్లి, జనవరి 7ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ప్రోత్స హించడంతో పాటు వారిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మాజీ కేంద్ర మంత్రి, ఢిల్లీల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచార్య అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విశ్వజన కళామండలి, భీమ బౌద పీఠం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 'ట్రూ ఇండియన్ అవార్డు'ఆ ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సముద్రాల వేణుగోపాలాచార్య హాజరై అవార్డులనుప్రదానం చేసి ప్రసంగించారు. సభకు నిర్వాహక సంస్థ అధినేత మాష్టార్జి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో జె.బి.రాజు, డి.సుదర్శన్‌బాబు, రాగాల నాగేశ్వరరావు, డాక్టర్ గంగాధరి నాగేశ్వరరావు, కోలపురం నర్సింగరావు, వడ్డీ నాగేశ్వరరావు, విజికెఎం ప్రధాన కార్యదర్శి జి.సలంద్ర, నిర్వాహక సభ్యురాలు పూర్ణిమ బోధినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వరంగల్ జిల్లా మహిళలచే 'కోలాటం', తోటకిషన్ ఆధ్వర్యంలో కడవ డప్పుడ డ్యాన్స్, ధాత్రి కళాంజలి బృందం ఆద్వర్యంలో బహుజన గీతాలాపన కార్యక్రమం జరిగింది.

హెచ్‌సిఎపై ఆరోపణలు అవాస్తవం

అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపి వివేక్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌సీఏ అధ్యక్షులు, మాజీ ఎంపీ వివేక్, తదితరులు

పంజాగుట్ట, జనవరి 07 ప్రభాతవార్త: హైదారబాద్ క్రికెట్ అసోసియేషన్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎంపీ వివేక్ అన్నారు. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌సీఏకు సంబందిచిందిన ప్రతి అంశం ప్రణాళీకబద్ధంగా, సాంకేతిక అంశాలతో రూపొందించబడిందని, ఏవైన సమస్యలు ఉంటే అధికారులకు ఫిర్యాదుచేసి, సమస్యలను పరిష్కరించుకుం టామన్నారు. గతంలో లోదా కమిటి చేసిన సిఫార్సులను ఇప్పటికే అమలు చేశామని, మిగిలిన మరికొన్ని సిఫార్సులను నేడు జరిగిన సర్వసభ్య సమావేశంలో అమలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో వీహెచ్‌తో పాటు పలువురు అసోసియేషన్ ప్రతినిధుల తీరు ఆవేదన కలిగించిందన్నారు. వీహెచ్ చేసిన అభ్యంతకర వ్యాఖ్యలను ఖ ండిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా కొందరు సభ్యులు సమావేశంలో అజహారుద్దిన్‌ని అహ్వానించే అంశంపై చర్చ జరపాలని కోరగా, ఇప్పటికే అజహారుద్దిన్ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్‌లో బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్న నేపథ్యంలో హెచ్‌సీఏ కార్యకలాపాల్లో పాలుపంచుకోవడం సమంజసం కాదని వివరించానని పేర్కొన్నారు. జిల్లా అసోసియేషన్‌కు నిధులు లేకున్నప్పటికీ టోర్నమెంట్‌లు నిర్వహించామన్నారు. రాష్ట్రంలో క్రికెటర్‌లను ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, శివాజీ యాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

'కల్తీల'నిరోధానికి ఏవీ చర్యలు!

హైదరాబాద్ జనవరి 7, ప్రభాతవార్త : వస్తువుల్లో.. సరుకుల్లో... సేవల్లో ఎందులో చేసినా కల్తీలు, మోసాలు.. వినియోగదారుడు మోసపోని చోటంటూ లేకుండా పోయింది. కల్తీలు, మోసాల పట్ల ప్రజలను జాగృతం చేయాల్సి న అధికార యంత్రాంగం దీనిపై దృష్టిసారించడం లేదు. ఫలితంగా ఇటీవల కల్తీలు, మోసాలు ఆందోళన కర రీతిలో పెరిగిపోతున్నాయి. వీటి నివారణకు అధికార యంత్రాంగం నడుంకట్టలని వినియోగదారులంటున్నారు. సమాజంలో కొనుగోలు చేసే ప్రతి ఒక్కరూ, సేవలు పొందే ప్రతి వారు వినియోగదారులే. కొనుగోలు చేసే వస్తువులపై వినియోగదారులకు సరైన అవగాహన లేకపోవడంతో మోసపోవడం పరిపాటిగా మారింది. మోసపోతున్నామని తెలిసినా మిన్నకుండి పోవడం తప్ప ప్రశ్నించే తత్వం వినియోగదారుల్లో లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో వాటి బారిన పడి మోసపోకుండా ఉండాలంటే వినియోగదారుల్లో అవగాహన ఎంతో అవసరం. కల్తీ. నకిలీలను గుర్తించడం అంత సులభం కాదు. కొనుగోలు చేసే వస్తువుల్లో నాణ్యతపై అవగాహన అవసరం. వినియోగదారుల రక్షణ చట్టంతో న్యాయం పొందే అవకాశం ప్రతి ఒక్కరికి ఉంది. వినియోగదారులను జాగృతం చేసేందుకు వినియోగదారుల పోరంలు జిల్లా స్థాయిల్లో పనిచేస్తున్నాయి. ఇవి అనేక అవగాహనా కార్యక్రమకాలు నిర్వహిస్తున్నాయి. వినియోగదారుడి హక్కులను తెలియజేసేందుకు ప్రత్యేకంగా జాతీయ స్థాయిలో ప్రతి సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. వినియోగదారులకు చట్టం పలు హక్కులను కల్పించింది. ఆహార భద్రత హక్కు, సమాచార హక్కు, మార్కెట్‌లో వస్తువులను ఎంపిక చేసుకునే హక్కు, నష్టపరిహారం పొందే హక్కు, ప్రాథమిక అవసరాలు పొందే హక్కు, జీవించడానికి అనువైన పర్యావరణం పొందే హక్కులు కల్పించబడ్డాయి. ప్రతి వినియోగదారుడు కొనుగోలు చేసిన వస్తువుల విషయంలో మోసపోతే అందుకు సంబంధించి వినియోగదారుల రక్షణ చట్టంతో న్యాయం పొందవచ్చు. మన దేశంలో వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లో అమలులోకి వచ్చింది. ఈ చట్టం కేంద్ర ప్రభుత్వం మినహాయిస్తే తప్ప అన్ని వస్తువులకు, సేవలకు వర్తిస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు, సహకార రంగ సంస్థలకు వర్తిస్తుకంది. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో వినియోగదారుల కౌన్సిల్, వినియోగదారుల వివాదాల పరిష్కార కేంద్రాలు ఈ చట్టం ద్వారా ఏర్పడ్డాయి. ఈ చట్టాన్ని 1991, 1993, 2002లో సవరించారు. జిల్లా ఫోరం ద్వారా రూ.20 లక్షల వరకు విలువ గల కేసులను విచారించే అధికారం ఉంది. అయితే వీటిపై వినియోగదారులకు సరైన అవగాహన లేదు. వారికి అవగాహన కల్పించడంలో అధికార యంత్రాంగం తన విధిని నిర్వర్తించడంలేదు.

జాగృత చర్యలకు ఉపక్రమించని యంత్రాంగం



కల్తీతో కూడిన వంట చెరుకు

ప్రతి వినియోగదారుడు నాణ్యమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేసేలా ఎంచుకోవాలి. ముందస్తు ఆలోచనతో అవసరమైన వస్తువులనే కొనుగోలు చేయాలి. వస్తువులు, సేవల పూర్తి సమాచారాన్ని తెలు సుకోవాలి. వస్తువుల వాడకంలో వచ్చే ఇబ్బందులు, రిపేర్లను తెలుసుకోవాలి. ప్రాణానికి హాని కల్గించే వస్తువులను కొనుగోలు చేయవద్దు. నమ్మకమైన వస్తువుల కోసం సర్టిఫికేషన్ వస్తువులను చూసి కొనాలి. అధీకృత డీలర్ల నుంచి మాత్రమే వస్తువులను కొనుగోలు చేయాలి. వస్తువులను కొనుగోలు చేసే క్రమంలో తయారీ తేదీలను తప్పనిసరిగా గమనించాలి. వ్యాపార ప్రకటనల్లోని దురుద్దేశాలను కనిపెట్టాలి. ఉచిత వస్తువులు, డిస్కౌంట్, హోల్‌సేల్ ధరలకే రిటైల్ అమ్మకాలు, తక్కువ ధర వస్తువుల కొనుగోలుపై ఖరీదైన, ఆకర్శణీయమైన బహుమతులు వంటి వ్యాపార ప్రకటనల వెనుక ఉన్న మోసాన్ని గుర్తించాలి. ప్లాట్ల కొనుగోలు విషయంలో ఆ భూమి అమ్మే వ్యక్తులకు ఉన్న హక్కులను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను తెలుసుకోవాలి. వస్తువులను కొనుగోలు చేసే సమయాల్లో ఒరిజినల్ బిల్లు ఇవ్వడానికి షాపు యజమాని నిరాకరిస్తే అలాంటి వస్తువులను కొనుగోలు చేయవద్దు. తూనికలు, కొలతలు సరిగ్గా ఉన్నాయో లేదో గమనించి వస్తువులను కొనుగోలు చేయాలి.

నిత్యావసర వస్తువుల్లో గుర్తించలేని కల్తీ పదార్థాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ము ఖ్యంగా వినియోగదారుల ఫోరం కల్తీకి ఆస్కారమ య్యే వస్తువులను గుర్తించారు. వాటిలో టీ, కాఫీ, తేయాకు, మిర్చి పొడి, ధాన్యాలు, చక్కెర, పప్పులు, పెద్ద యాలకులు, కందిపప్పు, మిరియాలు, పాలు, కొబ్బరినూనె, వంటనూనె, నెయ్యి, వెన్న, తేనె, ఇంగువ, సగ్గుబియ్యం, పసుపు, రవ్వ, గోధుమ పిండి, ఆవాలు, జీలకర్ర తదితర వస్తువులు కల్తీమయంగా మారాయి. ఇందులో అసలు ఏవో, కల్తీ పదార్థాలేవో గుర్తించడమే కష్టంగా మారింది. వీటితో పాటు మందుల కొనుగోలులోనూ జాగ్రత్తగా ఉండాలి. సొంతంగా మందులు కొనుగోలు చేయకూడదు. వైద్యుడు సూచించిన మేరకు చీటిపైనే రాసిన మందులను మాత్రమే కొనుగోలు చేయాలి. వీటిని కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి. వినియోగదారుడు కొనుగోలు చేసిన వస్తువుల వల్ల నష్ట జిరిగితె ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఎలా చేయాలి అనే అనుమానం ప్రతి ఒక్కరికి వస్తుంది. కొనుగోలు చేసే వస్తువుల వల్ల సుమారు రూ.20 లక్షల లోపు నష్టం జరిగితే జిల్లా వినియోగదారుల ఫోరంలో కేసు నమోదు చేసి పరిహారం పొందవచ్చు. కోటి రూపాయల వరకు నష్టం జరిగితే రాష్ట్ర ఫోరంను ఆశ్రయించాలి. నష్టం జరిగిన రెండేళ్ళలోపు వినియోగదారుడు కేసు దాఖలు చేయవచ్చు. కేసు నమోదు చేయాలంటే కచ్చితంగా వినియోగదారుడు కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించిన రశీదు పొంది ఉండాలి. దరఖాస్తు ఫారంలోని నిర్ణీత నమూనాల్లో సమాచారాన్ని పొందుపరిచి సంబంధిత వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చు. ఫిర్యాదు చేసిన మూడు నెలల్లో ఫోరం దానిని పరిశీలించి న్యాయం చేయని పక్షంలో తిరిగి ఫిర్యాదు చేయవచ్చు.

వినియోగదారుల రక్షణకు చట్టాలు ఉన్నాయి. నష్టం జరిగితే, మోసపోతే పరిహారం పొందే అవకాశాలు ఉన్నాయి. ఇందుకు చట్టపరంగాయంత్రాంగం ఉంది. లేనిదల్లా వినియోగదారుల్లో అవగాహన మాత్రమే. ప్రభుత్వ స్థాయిలో వినియోగదారుల వ్యవహారాల అధికార యంత్రాంగం ఉన్నా, న్యాయం చేయడానికి ఫోరంలు ఉన్నా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల మెజారిటీ వినయోగదారులు మోసపోతున్నా, నష్ట పోతున్నా సహిస్తూ, భరిస్తూనే ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వినియోగదారుల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టాల్సి న స్థాయిలో కార్యక్రమాలు తీసుకోక పోవడం ఇందుకు ఒక కారణంగా చెప్పవచ్చు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వినియోగదారుల క్లబ్బులను ఏర్పాటు చేసినా అవి పనిచేయడం లేదు. నిధుల సమస్య కారణంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు.

స్వామి వివేకానందను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

మహారాష్ట్ర అడినషల్ డిజిపి వి.వి.లక్ష్మీనారాయణ

హైదరాబాద్,జనవరి 7 ప్రభాతవార్త : విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలని, ఆయన చూపిన మార్గంలో అనేకమంది ప్రయానించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని మహారాష్ట్ర అదనపు డిజిపి వి.వి. లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.

ఆదివారం కాచిగూడ బద్రుకా కళాశాల్లో జరిగిన స్వామి వివేకనందా జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనకు స్వామి వివేకా నంద మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం ఎంతో స్ఫూర్తిని ఇచ్చిన వ్యక్తులని, 19వ శతాబ్దం బ్రిటిష్ వారిది 20శతాబ్దం అమెరికా వారదని, 21వ శతా బ్దం భారతీయులదని, అందులో యువ భారతావనిదేనిన్నారు. యువత, నిరాశ, నిస్పృహల నుండి బయటకు రావడానికి వ్యక్తి ఆరాధనే కంటే వ్యక్తిత్వ ఆచరణకు ప్రాదాన్యం ఇవ్వాలని, మానసిక పరాధీనత నుండి బయటపడి స్వంత వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని, చుట్టూ ఉన్న అనవసర విషయా లను వదిలించుకొని మంచి అలవాట్లు ,మంచి స్నేహితులను పెంచుకోవాలని సూచించారు. అనంతరం వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతకు బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్య క్రమానికి రేచమాఫార్మా వ్యవస్థాపకులు శీరీష్‌కుమార్, సురేష్‌బాబు, వందేమాతరం ఫ్రంట్ సభ్యులు వంశీ, కిరణ్, ప్రభాకర్, తిరుపతి, ఆనంద్, రాజశేఖర్, మారుతి, సమన్విత, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక కాంగ్రెస్ విభజన రాజకీయాలు

యుపి సిఎం ఆదిత్యనాథ్ ధ్వజం

బెంగళూరు,జనవరి 7: కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం విభజించు పాలించు సిద్ధాంతాలను అవలంభిస్తోందని ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌వెల్లడించారు. ఆదివారంబెంగళూరులో జరిగిన బిజెపి మొట్టమొదటి ఎన్నికలర్యాలీని ఆయనప్రారంభించారు. కర్నాటక కాంగ్రెస్ రాజకీయాలు మరింతపెచ్చుమీరాయని, మతరాజకీయాలను ఆపాదిస్తూ తాను కూడా ఒక హిందువు నేనని కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పుకుంటున్నారనియోగి విమర్శించారు. కర్నాటకలో గొడ్డుమాంసం విక్రయాన్నిప్రోత్స హిస్తున్న కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హిందువు అని చెప్పుకునే అర్హతలేదని అన్నారు. బిజెపి అధికారంలోఉన్న సమయంలో గోవధను నిషేధిస్తూ ప్రత్యేకచట్టాన్నే అమలుచేసిందని నిషేధంప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఆచట్టాన్ని తుంగలోనికి తొక్కేసిందన్నారు. ఇపుడు ఎన్నికలు ముందుకు రావడంతో సిద్ధరామయ్యకు తాను హిందువునని గుర్తుకు



వచ్చిందని యుపిముఖ్యమంత్రి ఎద్దేవాచే సారు. హిందూత్వ వాదంపై ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించిపోయా యని, కనీసం 20మందికిపైగా హిందూ కార్య కర్తలు హత్యకు గురయ్యారని అన్నారు. రాష్ట్రప్ర భుత్వం ట్రిపుల్‌తలాక్‌బిల్లును వ్యతిరేకించినా కాం గ్రెస్ పార్టీమాత్రం మహిళా సాధికారతకు సంబం ధించిన కీలక బిల్లుపై తన వైఖరిని చెప్పలేకపో యిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మతం, కులం పేరిట విభజన రాజకీయాలుచేస్తోందనియోగి ఆదిత్య నాథ్‌విమర్శించారు.

ఇరుదేశాల ప్రధానులు చర్చలతోనే కాశ్మీర్‌కు పరిష్కారం

-జమ్ముకాశ్మీర్ సిఎం వ్యాఖ్యలు

-భారత్ పాక్ చర్చలు జరిపితేనే నరమేధం ఆగేది

శ్రీనగర్,జనవరి7,ప్రభాతవార్త:కాశ్మీర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించు కునేందుకు భారత్ –పాకిస్థాన్ ఇరుదేశాలు తిరిగి చర్చలు ప్రారంభించాలని అప్పుడే సరిహద్దులలో నవమేధం ఆగుతుందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఆదివారం ఇరుదేశాలకు విజ్ఞప్తిచేసారు. కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు, భద్రతను దృష్టిలో ఉంచు కొని ఇరుదేశాల ప్రధానులు చర్చలకు ముందకు రావాలని అన్నారు. ఆందోళనలకు స్వస్తి పలికి స్నేహపూరిత సుహృద్భావ వాతావారణంలో ఇరు దేశ ప్రధాలు చర్చలు జరిపితేనే సమస్య శాశ్వతంగా పరిషా ్కవమవుతుందని అన్నారు. ఇరుదేశాల ప్రజల భాషా సాంస ్కృతిక సంబధాలు కొనసాగాలన్నారు.

పిహెచ్‌డి విద్యార్థులకు వర్సిటీ టీచింగ్ పోస్టులు

-పార్లమెంటుకు స్టాండింగ్ కమిటీ నివేదిక

-రీసెర్చి స్కాలర్లను టీచింగ్‌కు వినియోగిస్తే మేలు

-ఖాళీ పోస్టులు భర్తీచేసేలోపు స్కాలర్లకు అవకాశం

న్యూఢిల్లీ,జనవరి7,ప్రభాతవార్త:దేశంలోని విశ్వవిద్యాలయాలలో పరిశోధనా (పిహెచ్‌డి)విద్యార్థులను డిగ్రీ కోర్సులలో విద్యా బోధనను ఉపయోగిస్తే ఉపాధ్యాయుల కొరతను కొంత తీర్చినటవుతుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తన రిపోర్టులో పేర్కొంది. ఇటీలవల ముగిసిని పార్లమెంటు శీతాకాలం సమావేశాలలో చివరిరోజున కమిటీ రిపోర్టును పార్లమెంటుకు సమర్పించింది. దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఆ ప్రక్రియ ముగిసే లోపు ఆదే వర్సిటీలో పిహెచ్‌డి చేసు న్న పరిశోధనా విద్యార్థులను టీచింగ్‌కు వినియోగించుకుంటే వారికీ ఆర్థికంగా వెసులుబాటుగా ఉంటుందని కమిటీ రిపోర్టులో పేర్కొంది. కేంద్ర మానవ వనరుల శాఖ పరిధిలో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్లు,టీచర్ల పోస్టులను భర్తీ ప్రక్రియ జరపనపుడు పరిశోధనా విద్యార్థులకు అవకాశం ఇస్తే ఉపాధ్యాయుల కొరత వెంటనే తీరుతుందని కమిటీ రెపోర్టులో సూచించింది. దేశవ్యాప్తంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో 5,928టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.



ఎపిలో సమగ్ర నీటి విధానం



ఆదివారం సిద్ధాపురం బహిరంగసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పోలవరం జీవనాడి - ముచ్చుమర్రి సీమకు ప్రాణనాడి

ప్రజాసమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి

నంద్యాలను సీడ్‌హబ్‌గా తీర్చిదిద్దుతా

ఆత్మకూరు ప్రాంతంలోని చెంచుల గృహ నిర్మాణాలకు రూ.50వేలు పెంపు

ప్రొటెక్షన్ వాచర్లకు నూతనసంవత్సర కానుకగా రూ.12వేల వేతనం

కర్నూలు జిల్లాలో రూ.70కోట్లతో నిర్మించిన సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవంలో ఎపి సిఎం చంద్రబాబు

కర్నూలు, జనవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికే ఐదవ విడత జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టినట్లు సిఎం చంద్రబాబు అన్నారు. ఇప్పటికే నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన అనేక సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజైన ఆదివారం కర్నూలు జిల్లా శ్రీశైలం నియోజక వర్గం ఆత్మకూరు మండలం సిద్ధాపురం ఎత్తి పోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1922లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన సిద్ధాపురం చెరువును ఎత్తిపోతల పథకంగా మార్చి రైతులకు సిఎం అంకితం చేశారు. సుమారు రూ.70కోట్లతో చేపట్టిన ఈ ఎత్తిపోతల పథకం వల్ల 12గ్రామాలకు చెందిన రైతులకు మంచి నీరు, 23వేల ఎకరాలకు సాగునీరు అందు తుంది. ఈకార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ ఎన్ఎండి ఫరూక్, ఉప ముఖ్యమంత్రి కెఇ క్రిష్ణ మూర్తి, జిల్లా ఇంచార్జి మంత్రి కాల్వ శ్రీనివా సులు, నీటిపారుదల శాఖమంత్రి దేవినేని, పర్యాటక మంత్రి భూమా అఖిలప్రియ, ఎంపిలు ఎస్‌పివై రెడ్డి, బుట్టా రేణుక, రాజ్యసభసభ్యుడు టిజి వెంకటేష్, మాజీ ఎంపి గంగుల ప్రతాప రెడ్డి, ఎంఎల్‌సి కెఇ ప్రభాకర్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఎంఎల్ఏలు శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఎంఎల్ఏలు డా జయనాగేశ్వరరెడ్డి, మణిగాంధీ, భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ప్రదాన కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, జెడ్‌పి చైర్మన్ మల్లెల రాజశేఖర్, కెడిసిసి బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, పార్టీ నియోజకవర్గాల ఇంచార్జిలు మీనాక్షినాయుడు, వీరభ ద్రగౌడ్, తిక్కారెడ్డి, మాండ్ర శివానంద రెడ్డి, కెఇ ప్రతాప్, కెఇ శ్యాంబాబు, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బిటి నాయుడు, శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ ఏపిఐఆర్‌సి చైర్మన్ నీటిపారుదల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇఎన్‌సి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టరు సత్యనారాయణ, జాయింటు కలెక్టరు ప్రసన్న వెంకటేష్, జెడ్‌పి సిఇఒ బిఆర్ ఈశ్వర్, కర్నూలు ఆర్‌డిఓ హుసేన్‌సాహెబ్, రాయలసీమ పోలీసు ఐజి ఇక్బాల్, డిఐజి శ్రీనివాస్, ఎస్‌పి గోపినాథ్‌జెట్టి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సిద్ధాపురం గ్రామ చెరువుకట్ట వద్ద ఏర్పాటు చేసిన జన్మభూమి బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తన ప్రభుత్వం జన్మభూమిలో అత్యంత ప్రాధాన్యత కలిగిన నీరు-మీరు, జలసిరి, వనం-మనం, ఇంకుడు గుంతలు, సూర్య ఆరాధన, తదితర పథకాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఐదవ విడత జన్మభూమి కింద రా ష్ట్ర వ్యాప్తంగా 16 గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రం నీటిపారుదల రంగంతో పాటు ఇతరత్రా రంగాల్లో పూర్తిగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో గోదావరి, కృష్ణాపుష్కరాలను నిర్వహించిన సమయంలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయి రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాన్ని కరువురహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారన్నారు. అందుకు అనుగుణంగానే పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి, కృష్ణానదులను అనుసందానం చేసి శ్రీశైలం నీటి నుంచి రాయలసీమ ప్రాంతానికి సాగునీటిని అందించానని చెప్పారు. రాష్ట్రంలో 27 నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. 2014 రాష్ట్ర విభజనతో లోటు బడ్జెట్ ఏర్పడిందన్నారు. అయినా రైతుల కష్టాలు చూసి రూ.24వేలకోట్ల రుణమాఫీ చేశామని, ఇది దేశంలో, ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్టు ఒక వరమని, ఆ ప్రాజెక్టు జీవనాడి అంటూ ప్రజల జీవితాల్లో వెలుగు చూపిందన్నారు. తాను అప్పట్లో ప్రధాని మోడీకి పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకారం అందించకపోతే తాను సిఎంగా ప్రమాణస్వీకారం చేయనని చెప్పానన్నారు. ప్రధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తున్నారన్నారు. ప్రతి సోమవారం పోలవరం రోజుగా పాటిస్తూ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతానికి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ప్రాణనాడి అని ఈ పథకం ద్వారా కెసికెనాల్, తెలుగుగంగ, హంద్రి-నీవాలకు సాగునీరు ఇవ్వవచ్చునన్నారు. రాష్ట్రంలో ఇప్పటికి ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూ.50వేల కోట్లు వ్యయం చేశామని, ఇంత మొత్తాన్ని దేశంలో ఏ ప్రభుత్వం కూడ ఖర్చు చేయలేదన్నారు. రాష్ట్రంలో సమగ్ర నీటి విధానాన్ని తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చెట్లు పెంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం సహజ వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టి కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. నంద్యాల ప్రాంతాన్ని సీడ్‌హబ్‌గా మారుస్తు న్నట్లు చెప్పారు. గుజరాత్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు 1000 కిలోమీటర్ల తీరప్రాంతం ఉండటంతో జలరవాణాను అభిశృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వినియోగిం చుకుంటూ ప్రభుత్వానికి అండగా నిలువాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఆత్మకూరు ప్రాంతంలో నివసిస్తున్న చెంచుల గృహ నిర్మాణాలను రూ.50వేలు పెంచుతున్నట్లు వెల్లడించారు. అలాగే అటవీశాఖకు పనిచేసే ప్రొటెక్షన్ వాచర్లకు నూతనసంవత్సర కానుకగా రూ.12వేల వేతనాన్ని ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.



ఆదివారం విజయవాడలో ఎయిమ్స్ శంకుస్థాపన చేస్తున్న ఎపి స్పీకర్ కోడెల శివప్రసాద్, మంత్రి కామినేని

విజయవాడ ఎయిమ్స్‌కు రూ. 6 కోట్లు

ఎపి ప్రభుత్వ కృషి అభినందనీయం: స్పీకర్ కోడెల

విజయవాడ సిటి, జనవరి 7, ప్రభాతవార్త: ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ తాత్కాలిక పరిపాలనా భవనం, తరగతి గదు లను వైద్యవిద్యార్థులకు అందుబాటులోకి తేవడా నికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నానని శాసన సభాపతి కోడెల శివప్రసాద రావు అన్నారు. ఆదివారం స్థానిక సిద్దార్థ మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో రు.600లక్షలతో నిర్మించనున్న తాత్కాలిక పరిపాలనా భవనం, తరగతి గదుల శంకుస్థాపన, పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేసిన జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డా కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోడెల శివప్రసాద రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటివరకు రు.90 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేసిందన్నారు. త్వరలో ఎయింస్ చదివే 50 మంది వైద్య విద్యార్థులకు బోధించేందుకు తరగతి గదులు, పరిపాలనా వ్యవస్థను తాత్కాలికంగా సిద్దార్థ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేస్తున్న మంత్రి కామినేని శ్రీనివాస్‌ను అభినందిస్తున్నానన్నారు. మంత్రి కామినేని మాట్లాడుతూ వైద్య కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టల్ నుండి కళాశాలకు వెళ్లేందుకు ప్రత్యేక బస్సును అందుబాటులో వుంచుతామన్నారు. నిర్వహణా లేమితో కునారిల్లుతున్న ప్రభుత్వాసుపత్రిని మూడున్నరేళ్ల కిందట తమ ప్రభుత్వం రు.90కోట్లతో అభివృద్ధి చేసిందని, త్వరలో రు.150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిసేవలు అందించేలా చేస్తున్నామన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ఉద్యమాలు: అజీజ్‌పాషా

హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త: దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రమాదపు టంచుల్లో పడ్డాయని సీపీఐ జాతీయ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు, తన్‌జీమ్ ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అజీజ్‌పాషా ఆందోళన వ్యక్తం చేశారు. లౌకిక. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను కలుపుకొని ప్రజా ఉద్యమాలు కొనసాగించాలన్నారు. సీపీఐ ప్రధాన కార్యాలయం ముఖ్దూం భవన్‌లో ఆదివారం ఆలిండియా తన్‌జీమ్ ఇన్సాఫ్ రాష్ట్ర కౌ న్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇన్సాఫ్ అధ్యక్షుడు అజీజ్‌పాషా మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో మతతత్వశక్తులు, సంఘ్‌పరివార్ శక్తుల ఆగడాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ నేప థ్యంలోనే లౌకిక వ్యవస్థకు ప్రమాదం ఏర్పడి ందని ఆందోళన వెలిబుచ్చారు. బీజేపీ పాలనలో మైనార్టీలు, దళితులు, బడుగు, బలహీన వర్గాలు అభద్రతాభావంతో జీవనాన్ని సాగిస్తున్నాయని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాలు చేపడుతున్నామని గొప్పలు చెప్పకుంటున్నారే తప్ప ఆచరణలో ఆయా పథకాలు అర్హులైన వారికి అందడం లేదని విమర్శించారు. దేశంలో ముస్లిం మైనార్టీలు 14 శాతం ఉండగా బ్యాంకుల్లో వారికి 0.5 శాతం మాత్రమే రుణాలు అందుతున్నాయని తెలిపారు. మెజార్టీ ముస్లింలకు అందడం లేదని ధ్వజమెత్తారు. అదేవిధంగా దేశంలో ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేకపోవడం వల్ల 81 శాతం మంది ముస్లిం మైనార్టీల బాలికలు చదువులను మధ్యలోనే ఆపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ముస్లిం మైనార్టీల హక్కుల పరిరక్షణ కోసం తన్‌జీమ ఇన్సాఫ్‌ను దేశవ్యాప్తంగా బలోపేతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలో మైనార్టీల పరిస్థితి అధ్వాన ంగా ఉందన్నారు. వారి సంక్షేమం కోసం సుధీర్ కమిషన్ ప్రభుత్వానికి అనేక రికమె ండేషన్లను చేసిందన్నారు. వాటి ని ప్రభుత్వం పరిశీలించి తక్షణమే అమలు పరచాలని డిమాండ్ చేశారు. షాదీ ముబారక్ అర్హులైన వారికి అందడం లేదని,... మధ్య దళారులే వీటిన స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. వీటిపై విచారణ జరిపించి బాధ్యులపై కఠి న చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు మున్నీర్ పటేల్, రాష్ట్ర నాయకులు కరీంముల్లా, మహ్మద్ షఫీ అహ్మద్ పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ మాములు విషయం కాదు: ఎంపి కవిత

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి7: గుండెలపై గులాబీ జెండా కప్పుకున్మంటేనే ప్రజల కోసం. కార్మికుల కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసినట్లని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత పేరొ ్కన్నారు. తెలంగాన భవన్‌లో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో వివిధ విద్యుత్ సంఘాల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తెలంగాణ రా ష్ట్ర విద్యుత్ కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. టిఆర్‌వికెఎస్ అంటేనే ఒక బాధ్యత అన్నారు. విద్యుత్ ఉద్యోగులపై టిఆర్‌వికెఎస్,టిఆర్ఎస్ పార్ట ీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. ఉదో ్యగుల సమస్యలు పరిష్కారం కాకుండా అడ్డుపడు తున్నారని,ఈ విషయం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్లు కవిత చెప్పారు. ఉద్యమంలోనూ ముందున్న టిఆర్‌వికెఎస్ ఉద్యమం తర్వాత కూడా అదే స్ఫూర్తితో పనిచేస్తుండటం అభినందనీయమన్నారు. గులాబీ జెండా పేరుతో తెలంగాణ పేరును తనలో ఇముడ్చుకున్న టిఆర్ఎస్‌వికెఎస్‌లో చేరిన కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కెసిఆర్ చేసే పనులను బలపరచడం తెలంగాణ ప్రజలను బలపర్చడమేనన్నారు.నిరంతర కరెంట్ అందించడం వల్ల పారిశ్రామిక ప్రగతితో పాటు వ్యవసాయోత్పత్తుల పెంపునకు దోహదపడుతుందన్నారు. కార్మికులు ఐక్యంగా ఉంటేనే ఇది సాధ్యపడుతుందన్నారు. యూనియన్ మిత్రులు సాధించాల్సిన సమస్యలను తనకు చెపా ్రని, 2018 పిఆర్‌సిలో మెరుగైన వేతనాలు ఇప్పించాలని కోరారని తెలిపారు. పిఆర్‌సిని ఏర్పాటు చేశాక కృషి చేస్తామన్నారు. 650 ఎల్ఎంలను సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారని, సిఎండి,మంత్రితో మాట్లాడుతానన్నారు. అలాగే 1991లో నియామకమైన కార్మికులకు పే అనామలీస్‌ను ఎగ్జామిన్ చేస్తామన్నారు. జెన్‌కో కార్మికులకు మెడికల్ క్రెడిట్ కార్డ్ ఆన్‌లైన్ ఇప్పించాలని కోరారని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ ్య విషయంలో మన రాష్ట్రం ముందుందన్నారు. నిజామాబాద్‌లో వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించుకునా ్నమని చెప్పారు. ఉద్యోగులకు వర్తించే వైద్య సౌకర్యం విద్యుత్ కార్మికులకు వర్తిసా ్తయా లేదా అనే విషయంను అధికారులతో మాట్లాడి తెలుసుకుంటామన్నారు.

వాహనాలకు బంపర్లు బిగించడంపై కేంద్రం నిషేదం


అన్ని రాష్ట్రాల రవాణా ముఖ్య కార్యదర్శులకు కేంద్రం లేఖ

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి7: వాహనాదారులు,రోడ ్లపైన సంచరించే పాదాచారుల రక్షణను దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహనాలు, ఫోర్ వీలర్లకు బంపర్లను బిగించడంపై నిషేదం విధిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఫోర్ వీలర్లో ప్రయాణించేవాళ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎయిర్ బ్యాగ్స్ తెరుచుకోవటం లేదని అభిప్రాయాల నేపథ్యంలో కేంద్ర రవాణా,జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇనుప ఖనిజంతో తయారైన బంపర్ల వల్ల చాలా సందర్భాల్లో బలమైన గాయాలు తగిలి,రోడ్డు ప్రమాదాల టూ వీలర్ రైడర్లు,పాదచారులు మరణిస్తున్నారని కేంద్ర రవాణ శాఖ భావిస్తోంది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బంపర్లు అమర్చిన ఫోర్ వీలర్లపై ఎయిర్‌బ్యాగ్స్ తెరుచుకునే స్థాయిలో ఫోర్స్ పడటం లేదని తద్వారా వాటిల్లో ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుందని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి.ఈ మేరకు అన్ని రాష్ట్రా ్ల,కేంద్ర పాలిత ప్రాంతాల రవాణా శాఖల ముఖ ్యకార్యదర్శులకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ లేఖ రాసింది.

ప్రజా కార్యక్రమాలతో ముమ్ముందుకు

వి.ఎ.నారాయణ / అమరావతి ప్రధాన ప్రతినిధి





టిడిపి ప్రజాప్రతినిధులను పరుగులు తీయిస్తున్న తండ్రీ, కొడుకులు

సిఎం బాబు ప్రాజెక్టులపై దృష్టి,మంత్రి లోకేష్ గ్రామీణాభివృద్ధిపై చూపు

ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

ప్రతిపక్ష పార్టీకి చుక్కలు చూపిస్తున్న 'జన్మభూమి'

వైఎస్సార్సీ ఎం.పి.,ఎమ్మెల్యేల తిరుగుబాటుకు చెక్‌పెడుతున్న నేతలు

మరో ఏడాదిలో ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో రాష్ట్ర విభజనతో ఎదురైన కష్టాలు ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని ఆశించిన అభివృద్ధి దిశగా తీసుకెళుతూ వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ప్రజలతో అధికారులు, ప్రజా ప్రతినిధులు మమేకం అయ్యేందుకు ప్రవేశపెట్టిన జన్మభూమి-మావూరు కార్యక్రమం విజయవంతంచేయడానికి సిఎం చంద్రబాబు స్వయంగా నడుం బిగించారు.ఈనేపథ్యంలో బాబు తనయుడు నారా లోకేష్ జన్మభూమి-మావూరు బహిరంగ సభలకు,సమావేశాలకు,గ్రామసభల్లో ముఖాముఖి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి వారివురి పర్యటనలతో ప్రజాప్రతినిధులు,అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతం చేయడానికి,పూర్తయిన ప్రాజెక్టుల ప్రారంభోత్స వాలకు శ్రీకారం చుట్టి సమావేశాల్లో పాల్గొని తనదైన శైలీలో ప్రసంగాలు చేస్తూ వివిధ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా పంపిణీలు చేస్తూ,అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టి దీర్ఘకాల సమస్యలను పరిష్కరిస్తున్నారు. అలాగే రాష్ట్రమంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున శాఖలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు,తాగునీటి ఎద్దడి నివారణ, విద్యుద్దీకరణ సౌకర్యం,యువతకు ఐటీ ఉద్యోగాలు, ఉపాధిపైనే దృష్టిపెట్టి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలపైనే చూపుపెట్టారు. ముఖ్యంగా ప్రతిఇంటికి కుళాయిలు ఏర్పాటు, మరుగుదొడ్లలకు పెద్దపీఠవేస్తున్నారు.

తండ్రీ కొడుకులు గత మూడున్నరేళ్లలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై కళ్ళకుకట్టినట్లుగా ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం తరహాలో ప్రజలతో మమేకమైయ్యారు.ప్రతిపక్ష పార్టీనేత వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు జనాలు వస్తున్నారని,తమనేత ప్రసం గాలకు విశేషస్పందన ఉందని సంబరపడుతున్న తరుణంలో జన్మభూమి-మావూరు కార్యక్ర మంతో ప్రజలంతా ఈ కార్యక్రమంపై దృష్టి మళ్లించారు.దీంతో జగన్ పాదయాత్రకు జనాలు పల్చపడ్డారనే వాదన వినిపిస్తోంది.జన్మభూమితో ప్రతిపక్షపార్టీ నేతలకు,అధికారపార్టీ నేతలకు చుక్కలు చూపిస్తున్నారు.ప్రభుత్వం మారినప్పుడల్లా ప్రజలకు కొత్తసమస్యలు ఎదురుకావడం, జనాభా పెరుగుదలతో శాశ్వతగృహాలు, రేషన్ కార్డులు,ఫించన్లు,చౌకబియ్యం తదితర జనరంజకాలే ప్రభుత్వాలకు కీలకం కావడంతో ఈ జన్మభూమిలో అదే సమస్యలు ఎదురౌతు న్నాయి. వీటిని ఈ కార్యక్రమాల్లో అక్కడికక్కడే పరిష్కరించి ప్రజామన్ననలను పొందుతున్నారు. పలువురు ఎం.పీలు, ఎమ్మెల్యేలు ఐదేళ్ల కొకమారు ఎన్నికల సమయంలో ప్రజలు గుర్తుకొచ్చేవారు.ప్రస్తుత పరిస్థితుల్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేకించి ప్రారంభించిన జన్మ భూమితో అధికారపార్టీ నేతలంతా మారుమూల ప్రాంతాలకు సైతం పరుగులు తీస్తున్నారు.ఇక వైఎస్సా ర్సీ ఎంపిలు,ఎమ్మెల్యేలలో సగంమంది ఈ కార్యక్రమానికి డుమ్మాకొడుతుండగా మరి కొంతమంది మొక్కుబడిగా హాజరై ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగాపెట్టుకోగా అధికారపార్టీ నేతలు తిరగబడుతుండడంతో వైసీపీ నేతలు ముఖం చాటేసుకొని పరుగులు తీస్తున్నారు. అలాగే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి అధికా రులు మొక్కుబడిగా విధులను నిర్వహిస్తున్న కొంతమంది అధికారులు,మరికొంతమంది అక్ర మాలకు అలవాటుపడిన అధికారులు జన్మభూమి కార్యక్రమంతో సమయానికి హాజరుకావడానికి ఉరుకులు,పరుగులు తీస్తున్నారు.

తెలుగుదేశం మార్కు కల్గిన అధికారులే విధిగా హాజరుకావడం మిగిలిన అధికారులు మొక్కు బడిగా హాజరైతున్నట్లు ఆరోపణలున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు తమ సమస్యలపై ఆదివారం నాటి గ్రామసభలకు ఎనిమిది లక్షల ధరఖాస్తులు వచ్చాయి.ఆ సభలకు 35లక్షలమంది ప్రజలు హాజరయ్యారు.ఈ అర్జీలలో రేషన్‌కార్డులు, గృహానిర్మాణాలకు, ఫించన్ల నిమిత్తం దాదాపు మూడు లక్షల ధర ఖాస్తులు అందాయి.ఈ దరఖాస్తుల విషయం గ్రామసభలు పూర్తయిన వెంటనే సంబంధిత ప్రాంతాల నుంచి ఈనెల 2నుంచి 11వరకు వచ్చిన అర్జీలను 24గంటల్లో ఆన్‌లైన్‌లో నమోదుచేసి రాజధానిలోని ముఖ్యమంత్రి ఈ- గవర్నెన్స్ ఆన్‌లైన్‌కు అనుసంధానం చేయాల్సి ఉండడంతో ప్రతి దరఖాస్తు నమోదు చేయాలి. దీంతో క్రిందిస్థాయి సిబ్బందికి చేతినిండా పని లభించింది.అలాగే ఈ కార్యక్రమంలో జన్మభూమి నిర్వహణ,సమస్యల పరిష్కారం ప్రజాభిప్రాయాన్ని కూడా స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే అర్జీలన్నింటిని ఆర్థికేతర సమస్యలను జన్మభూమి కార్యక్రమం ముగిసేలోపు పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది.దీంతో అధికారులు ఉరుకులు, పరుగులు తీస్తూ దరఖాస్తుల పరిశీలనపై దృష్టి సారించారు.ఇక అధికారపార్టీ నేతలు ఇటీవల నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్ర మాల అర్జీల పరిష్కారానికి అధికార్లపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది.

ప్రాజెక్టులకే పెద్దపీఠ వేసిన సిఎం బాబు : రైతు సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొన్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టులకే పెద్దపీఠవేసి జాతీయ ప్రాజెక్టుగా ఏర్పాటైన పోల వరం ప్రాజెక్టు నిర్మాణమే ఆశయంగా పెట్టుకొని కేంద్రంతో ఎన్ని అవాంతరాలు ఎదురైన సహ నంతో మౌనం వహిస్తూ వస్తున్నారు. నెలరోజు లగా ఆ ప్రాజెక్టు నిర్మాణంలో అనుమతులు, నిధులపై కేంద్రం తర్జనభర్జనలు పడి రాజకీయ లబ్ధికోసం,కొంతమంది బాబుపై గిట్టనివారు ఫిర్యాదులు చేసిన ఆ ప్రాజెక్టు నిర్మాణంలో ఏర్పడిన సమస్యలన్నీ మరోరెండు వారాల్లో బాబు ఆలోచనతగ్గట్లే పరిష్కారం కానున్నాయి.ఇక ప్రతిపక్షనేత వైఎస్ జగన్ సొంతజిల్లాతో పాటు రాయలసీమ ప్రాజెక్టుపై దృష్టిసారించి గండికోట ప్రాజెక్టులో అంతర్భాగమైన చిత్రావతి బ్యాలె న్సింగ్ రిజర్వాయర్ ఎత్తిపోతల పథకాన్ని ఇటీవల ప్రారంభించగా గత ఏడాది జనవరి 11న పైడిపాళ్యం రిజర్వాయర్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.తాజాగా ఆదివారం కర్నూల్ జిల్లా ఆత్మకూరు సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు.ఈ ఏడాది చివరికల్లా వెలిగోడు ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, కడప, నెల్లూరు జిల్లాల్లో ప్రత్యక్షంగా 4.473 లక్షల ఎకరాలకు 15.25లక్షల జనభాకు త్రాగునీరు అందించే లక్ష్యంగా ఆప్రాజెక్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నారు. గోదావరి, కృష్ణానదులను ఇప్పటికే పట్టిసీమ ద్వారా అను సంధానం చేశారు. పురుషోత్తంపట్నం, సీలేరు, నాగావళి, వంశధార తదితరప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టారు.అలాగే నీరు-చెట్టు,జలసిరి హారతి పథకాలను కూడా వేగవంతం చేయించి రాష్ట్ర వ్యాప్తంగా 16.21కోట్లమొక్కల పెంపకం చేప ట్టారు. ఇక పారిశ్రామిక రంగంగా విదేశపెట్టు బడులతో దక్షిణా కొరియా దేశంతో అనంతపురం జిల్లాలో కియాకార్ల తయారీ కంపెనీకి శ్రీకారం చుట్టడం, సింగపూర్,కెనడా,అమెరికా తదితర దేశస్థుల ప్రభుత్వాలు,ప్రైవేటు సంస్థల దృష్టిని మళ్లించారు. చిత్తూరు జిల్లాలో పలు విదేశ,స్వదేశ పెట్టుబడులపై శ్రీకారం చుట్టడంతో విడిపోయిన రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమాలను చూసి కేంద్ర ప్రభుత్వమే ముక్కుమీద వేలువేసుకొంటున్న తరుణం బాబు శక్తిసామర్థ్యాలు కేంద్రంకు తెలిసి నందునే బాబుమైత్రిని బిజేపి వదులుకోడం లేదనేది జగమెరిగిన సత్యం. తండ్రి బాబు స్పీడ్,కృషి, పట్టుదలను ఆదర్శంగా తీసుకొన్న లోకేష్ తండ్రిస్పీడును ఇప్పుడిప్పుడే అధిగమించుతున్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలుచేసి నప్పుడే ఓట్లు అడుగుతామని జన్మభూమి గ్రామ సభల్లో కుండబద్దలు కొట్టినట్లుగా ప్రకటిస్తు న్నారు. 2018 చివరినాటికి ఇంటింటికి కుళాయి లను ఏర్పాటుచేసి,రాష్ట్రంలోని అవసర ప్రాంతా లతో పాటు 157గ్రామ పంచాయితీల్లో భూగర్భ డ్రైనేజీల నిర్మాణం చేపట్టి,14వేలకి.మీ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు నిర్మాణాలకు శ్రీకారంచుట్టారు. తాగునీటి సరఫరా నిమిత్తం రూ.22వేలకోట్లతో అమలుచేయనున్నారు. రాష్ట్రంలో 240భారీ తాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయనున్నారు. పల్లెసీమల అభివృద్ధిలో భాగంగా విద్యుత్, రోడ్లు పక్కాగృహాలు, విద్యుత్,పెన్షన్లు,రేషన్‌కార్డులు వినూత్న పథకాలపై శ్రద్ద పెట్టారు.ఇక నిరుద్యోగయువత, పారిశ్రామిక, ఐటి అభి వృద్ధి తదితరాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే నైపుణ్యాబివృద్ధిపై పట్టుసాధించి ఐటి,ప్రముఖ కంపెనీల్లో రెండు లక్షలమందికి ఉపాధి అవకా శాలు కల్పించారు. ప్రాంతాలవారీగా ఐటి కారి డార్లు ఏర్పాటుచేసి తద్వారా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టి పార్టీ శ్రేణుల సంక్షేమం కోసం పెద్దపీఠవేసి తండ్రికి తగ్గ తనయుడిగా స్పీడ్ పెంచుతూ ప్రజలను ఆకట్టుకునే విధంగా వ్యవహరిస్తున్నారు.మొత్తంమీద జన్మభూమి- మావూరు కార్యక్రమం వేదికలతో చిన్నబాబు ప్రజల్లో పట్టుసాధిస్తున్నారు.

హైకోర్టు విభజకు చర్యలు వేగవంతం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,జనవరి7: ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు విభజనకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి హైకోర్టు భవనం, ఉద్యోగుల విభజన,రికార్డుల డిజిటలైజేషన్ చేసేందుకు ఉమ్మడి హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్ రమేశ్ రంగనాధన్ మూడు కమిటీలను ఏర్పాటు చేశారు.ఏపి హైకోర్టు భవనాల పరిశీలనకు కమిటీలో జస్టిస్ వి. రామసు బ్రమ ణియన్,జస్టిస్ సిహెచ్ ప్రవీణ్‌కుమార్,జస్టిస్ ఏవి శేషసాయి,జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి,జస్టిస్ తాళ్లూరి సునీల్ చౌదరి ఉన్నారు. ఉద్యోగుల విభజన కమిటీలో తాత్కాలిక చీఫ్ జస్టిస్ రమేశ్ రంగనాధన్, జస్టిస్ సురేశ్ కుమార్ కెయిత్, జస్ట ిస్ ఎ.రాజశేఖర్‌రెడ్డి, జస్టిస్ షమీం అక్తర్, జస్టిస్ ఎ.శంకరనారాయణ ఉన్నారు. రికార్డుల డిజిటలైజేషన్ కమిటీలో జస్టిస్ సివి నాగార్జునరెడ్డి,చ జస్ట ిస్ పివి సంజయ్‌కుమార్,జస్ట ిస్ పొనుగోటి నవీన్‌రావు,జస్టిస్ ఎస్వీ భట్, జస్టిస్ యు.దుర్గాప్రసాద్ ఉన్నారు. ఈనెలలోనే ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు భవనాల ఎంపికకు కమిటీ అమరావతికి వెళ్లే అవకాశం ఉంది. కాగా, హైకోర్టు విభజన విషయంలో జరిగిన హైకోర్టు జడ్జీల మీటింగ్‌కు సెలవులో ఉన ్న న్యాయమూర్తులను కూడా ప్రధాన న్యాయమూర్తి చొరవ తీసుకుని పిలిపించడం హైకోర్టులో చరిత్రలో ఇదే మొదటిసారి. హైకోర్టు విభజన నేపథ్యంలో ఏపి ప్రభుత్వం అమరా వతి పరిసర ప్రాంతాల్లో భవనాల అన్వేషిస్తోంది. దీనిపై ఏపి సిఎం చంద్రబాబు ప్రభుత్వం ఉన్నతాధికారులతో విస్తృతంగా చర్చలు జరిపారు. గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ భవనాలు లేదా కృష్ణా జిల్లా గన్నవరం విమానాశ్రయ సమీపంలో భవనాలను,విజయవాడ సమీపంలోని కంచికచర ్లలోని భారీ భవనాన్ని గానీ తాత్కాలిక హైకోర్టు కోసం ఏపీ ప్రభుత్వం కమిటీకి ప్రతిపాదించనున్నట్లు తెలిసింది.ఆచార్య నాగార్జునవర్సిటీలోని భవనాల్లో హైకోర్టు ఏర్పాటుకు ఏపి సిఎం చంద్రబాబు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.గుంటూరు విజయవాడ ప్రధాన రహదారిపై వర్సిటీ, ఇతర భవనాలు కూడా ఉన్నాయి. దీంతో అక్కడ తాత్కాలిక న్యాయస్థానం ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. వర్సిటికీ ఎదురుగా ఉన్న లింగమనేని ఎస్టేట్స్‌లో సుమారు వంద ప్లా ్లట్స్ ఏపీ సర్కార్ ఆధీనంలో ఉన్నాయి. అందులో 50 వరకు డూప్లెక్ ్స భవనాలను గతంలో ఉన్నతాధికారుల కోసం ఏపి ప్రభుత్వం లీజ్‌కు తీసుకుంది. ప్రస్తుతం అందులో అధికా రులెవ్వరూ నివాసం ఉండకపోవడంతో వాటిని హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు, సిబ్బంది నివాసం కోసం వినియోగించుకునే అవకాశం ఉంది. ఏపి హైకోర్టు భవనాల పరిశీలన కమిటీ సూచనల మేరకు హైకోర్టు ఏర్పాటుకు ఉన్న భవనాల అవకాశాలను వివరిస్తూ ఏపి సరా ౕర్ ఉమ్మడి హైకోర్టుకు,కేంద్ర ప్రభుత్వానికి నివేదించనున్నది. ఈ సమాచారాన్ని ఉమ్మడి హైకోర్టు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లనున ్నది.కేంద్ర న్యాయ మ ంత్రిత ్వ శాఖ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచనలతో ఏపీ హైకోర్టు ఏర్పాటుకు రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. దీంతో ఏపిలో తాత్కాలిక హైకోర్టు ఏరా ్పటు ప్రకియ ముగిస్తుంది.

మూడో రోజు పూర్తిగా వర్షార్పణం



బంతి పడకుండానే ఆట రద్దు

కేప్‌టౌన్: భారత్, దక్షిణాఫ్రికా మధ్య కేప్‌టౌన్ వేదికగా రసవత్తరంగా, ఆసక్తికరంగా జరుగుతున్న తొలి టెస్టును వరుణ దేవుడు కీలక మలుపు తిప్పాడు. తొలి టెస్టులో మూడో రోజు ఆట వర్షం కారణంగా పూర్తిగా తుడిచిపెట్టుకపోయింది. మ్యాచ్‌లో అత్యంత ముఖ్యమైన మూడో రోజు ఒక్క బంతికూడా పడకుండానే ఆటను రద్దయ్యేలా చేశాడు. ఆదివారం న్యూలాండ్స్‌లో తెల్లవారు జామున 3గం.ల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో చివరికి చేసేదేమి లేక అంపైర్లు ఆటను రద్దు చేశారు. ఉదయం నుంచి స్టేడియం పరిసరాల్లో భారీగా వర్షం కురుస్తుండటంతో మైదానాన్ని కవర్లలో సిబ్బంది కప్పిఉంచారు. అయితే...మధ్యాహ్నం వేళ కాసేపు వర్షం తగ్గుముఖం పట్టినా...ఆటగాళ్లు మ్యాచ్‌కి సిద్ధమయ్యేలోపు మళ్లీ వర్షం మొదలవడంతో ఇక ఆట కొనసాగే అవకాశం లేనందున అంపైర్లు మూడో రోజు ఆటని ఒక బంతి కూడా పడకుండానే రద్దు చేశారు. శుక్రవారం ఆరంభమైన ఈ టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగలకి ఆలౌటవగా....భారత్ 209 పరుగులు చేయగలిగింది. పీకల్లోతు కష్టాల్లో పడ్డ టీమిండియా యువ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా 93 పరుగులు చేసి ఆదుకున్నాడు. భువి (25) అతడికి అండగా నిలిచాడు. రెండో రోజు చివర్లో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన సఫారీ జట్టును బౌలింగ్‌లో పాండ్యానే దెబ్బకొట్టాడు. ఓపెనర్లు మార్క్‌మ్ (34), డీన్ ఎల్గర్ (25)ను 7 పరుగుల తేడాతో పెవిలియన్‌కు పంపించాడు. వన్‌డౌన్‌లో ఆమ్లా (4 బ్యాటింగ్) క్రీజులోకిరాగా రబాడ (2 బ్యాటింగ్) నైట్ వాచ్‌మన్‌గా వచ్చాడు. దీంతో ఆ జట్టు 2 వికెట్ల నష్టానికి 65 పరుగులు చేసింది. దీంతో 77 పరుగుల తొలిఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకుని.... శనివారం ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 65 పరుగులు చేయ డంతో దక్షిణాఫ్రికా 142 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇక మూడో రోజు భారత బౌలింగ్, దక్షిణాఫ్రికా బ్యాటింగ్‌ను బటిష్ట మ్యాచ్ గమనం తెలిపోయేది. త్వరగా వికెట్లు తీసుంటే కోహ్లీసేన వైపు మలుపు తిరిగేది. లేదంటే ఆతిథ్య జట్టుకు అనుకూలంగా ఉండేది. ఐతే ఉదయం నుంచి ఆగుతూ... పడుతున్న వర్షంతో ఆట కుదరలేదు. ఆట ఇక రెండు రోజులు మాత్రమే మిగిలిఉన్న నేపథ్యంలో మ్యాచ్ ఫలితం తేలడం కష్టమనే చెప్పాలి. ఆ జట్టు కనీసం 300 పైచిలుకు లక్ష్యాన్ని భారత్‌కు నిర్ధేశించాలని యోచిస్తోంది. ఈ మ్యాచ్ పలితం తేలుతుందా...లేదా...అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

350 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఛేదించగలదు :పుజారా

దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ 350 పరుగుల లక్ష్యాన్నైనా ఛేదించగలదని మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా ధీమా వ్యక్తం చేశాడు. టీమిండియా టాపార్డర్ బ్యాట్స్‌మెన్ తొలి ఇన్నింగ్స్‌లో విఫలమైనా...పిచ్ క్రమంగా మారుతున్న నేపథ్యంలో రెండో ఇన్నింగ్స్‌లో రాణిస్తారని వివరించాడు. మ్యాచ్‌లో మూడో రోజు ఒక బంతి కూడా పడకుండానే వర్షం కారణంగా ఆట రద్ధయింది. దక్షిణాఫ్రికా 142



పుజారా

పరుగుల ఆధిక్యంలో ఉంది. సోమవారం ఆట జరిగితే 300 పైచిలుకు లక్ష్యాన్ని భారత్‌కు నిర్ధేశించాలని సఫారీలు భావిస్తున్నారు. నిజాయితీ చెప్పాలంటే భారీ లక్ష్యాన్ని భారత్ చేదించగలదు. కానీ...తొలి ఇన్నింగ్స్‌లో ఆశించిన మేర భారత బ్యాట్స్‌మెన్ ఆకట్టుకోలేకపోయారు. కానీ...రెండో ఇన్నింగ్స్‌లో తప్పకుండా రాణిస్తారు. మ్యాచ్ ఆరంభం నుంచి బౌలర్లు మెరుగైన ప్రదర్శన చేస్తునా ్న...బ్యాట్స్‌మెన్ విఫలమయ్యాడరు. టాప్ ఆర్డర్ గాడిన పడితే...కచ్చితంగా సఫారీలకు గట్టి పోటీనివ్వగమని పుజారా వివరించాడు.

యాషెస్ సిరీస్ చివరి టెస్టులో

విజయం దిశగా ఆసీస్



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌ని వైట్‌వాష్ చేసే దిశగా ఆస్ట్రేలియా దూసుకెళ్తోంది. సిడ్నీ వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న చివరి టెస్టులో ఆస్ట్రేలియా విజయం దిశగా దూసుకెళుతోంది. ఇప్పటికే ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో చేజిక్కించుకున్న సంగతి తెలిసిందే. తాజాగా చివరిదైన సిడ్నీ టెస్టులో కూడా ఆస్ట్రేలియన్లు తమ హవాను కొనసాగిస్తున్నారు. నాలుగో రోజైన ఆదివారం ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లు కోల్పోయి 93 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో బారిస్టో (17), జో రూట్ (42) పరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 649/7 వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్ నైట్ స్కోరు 479/4తో ఆదివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్‌కు షాన్ మార్ష్ (291 బంతుల్లో 18ఫోర్లతో 156 పరుగులు), మిచెల్ మార్ష్ (141 బంతుల్లో 15ఫోర్లు,న రెండు సిక్సలతో 101 పరుగులు)ల జోడి భారీ స్కోరు అందించారు. వరుసగా సెంచరీ సాధించిన ఈ అన్నదమ్ములు ఐదో వికెట్‌కి 169 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 346 పరుగులకు ఆలౌటైన సంగతి తెలిసిందే. దీంతో 303 పరుగుల వెనుకంజలో ఉన్న ఇంగ్లాండ్ ప్రస్తుతం రెండో ఇన్నింగ్స్ ఆడుతుంది. ఇంగ్లాండ్ జట్టు ఓటమిని తప్పించుకోవాలంటే ఇంకా 210 పరుగులు చేయాల్సి ఉంది.

జీవితంలో సవాళ్లంటే నాకెంతో ఇష్టం : పాండ్యా



హార్ధిక్ పాండ్యా

కేప్‌టౌన్: శ్రీలంకతో గతేడాది చివర్లో టెస్టు సిరీస్ ఆడకుండా విశ్రాంతి తీసుకోవడం తనకు మంచి చేసిందని యువ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా వెల్లడించారు. కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ విఫలమైన వేళ హార్ధిక్ పాండ్యా (93) కీలక ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. దీనిపై ఆదివారం పాండ్యా స్పందించారు. నేను అబద్ధం చెప్పడం లేదు. దక్షిణాఫ్రికాతో సిరీస్ కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూశాను. శ్రీలంకతో టెస్టు సిరీస్ విశ్రాంతి సమయంలో ఫిట్‌నెస్, బ్యాటింగ్ మెరుగు పరుచుకున్నాను. గత కొద్ది రోజులుగా ఈ దక్షిణాఫ్రికాతో సిరీస్ గురించి అంతా చర్చించారు. దీంతో సిరీస్‌పై అంచనాలు భారీగా పెరిగిపోయాయి. జీవితంలో సవాళ్లంటే నాకెంతో ఇష్టం అన్నాడు. ఎందుకంటే అవి మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయని నమ్ముతానని పాండ్యా అన్నాడు. గతేడాది న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20 మ్యాచ్‌లో క్యాచ్ అందుకునే ప్రయత్నంలో పాండ్యా చేతికి గాయమైంది. దీంతో ఆ తర్వాత శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్ నుంచి సెలెక్టర్లు పాండ్యాకు విశ్రాంతినిచ్చిన సంగతి తెలిసిందే. శనివారం 28/3 ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన టీమిండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. రహానె స్థానంలో జట్టులోకి వచ్చిన రోహిత్ (11) పరుగుల వద్ద రబాడ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అదే సమయంలో మరో ఎండ్‌లో పాతుకుపోయిన ఛతేశ్వర పుజారా (26) పరుగులు రాబట్టడంతో విఫలమయ్యాడు.

లంచ్ విరామం వరకు అశ్విన్ (12)తో కలిసి భారత ఇన్నింగ్స్‌ని నడిపించిన పుజారా... అనంతరం తొలి బంతికే ఔటయ్యాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే అశ్విన్ (12), సాహా (0) కూడా పెవిలియన్లకు చేరడంతో భారత్ 92/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈదశలో ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యా (93)తో పరుగుల వరద పారించాడు. ఖాతా తెరవడానికి 34 బంతులాడిన భువనేశ్వర్ కుమార్ (25) ఆతర్వాత చక్కటి ఢిఫెన్స్‌తో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ 8వ వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే.

రిషబ్ పంత్ ఢిల్లీ కెప్టెన్‌గా తొలగింపు

న్యూఢిల్లీ: డిడిసిఏలో నెలకొన్న అంతర్గత రాజకీయాల కారణంగా రిషబ్ పంత్‌ను ఢిల్లీ కెప్టెన్సీ పదవి నుంచి తొలగించారు. అదే సమయంలో చాలా కాలంగా ఢిల్లీ జట్టులో చోటు కోల్పోయిన లెఫ్టార్మ్ స్పిన్నర్ ప్రదీప్ సాంగ్వాన్...రిషబ్ పంత్ స్థానంలో సారథిగా ఎంపిక చేస్తూ డిడిసిఏ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది. 2016లో ఢిల్లీ తరుపున చివరిసారి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్ ఆడిన సాంగ్వాన్‌కు ఒక్కసారిగా కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పారు. ఓవరాల్‌గా చూస్తే 2017 ఐపిఎల్‌లో గుజరాత లయన్స్ తరుపున సాంగ్వాన్ చివరిసారి కనిపించాడు. నిషేదిత ఉత్ప్రేరకం వాడి పాజిటివ్‌గా తేలిన తొలి క్రికెటర్‌గా సాంగ్వాన్ నిలవడం గమనార్హం. అయితే రిషబ్ పంత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించడం, ఆపై సాంగ్వాన్‌కు ఆ బాధ్యతలు అప్పగించడాన్ని ఢిల్లీ సెలెక్టర్ల చైర్మన్ అతుల్ వాసన్ సమర్థించుకున్నాడు. రిషబ్ పంత్ బ్యాటింగ్‌లో ఇబ్బంది పడుతున్న కారణంగానే ఆ భారాన్ని తగ్గించేందుకు



రిషబ్ పంత్

అతని కెప్టెన్సీ ఉద్వాసన పలికాం. అదే సమయంలో సీనియర్ ఆటగాడైన సాంగ్వాన్‌ను సారథిగా ఎంపిక చేశాం. కెప్టెన్‌గా ఎంపిక చేయడానికి సాంగ్వాన్‌కు అన్ని అర్హతలున్నాయని అతుల్ హసన్ తెలిపారు. మరొకవైపు సీనియర్ ఆటగాడైన ఉన్ముక్త్ చంద్, మనన్ శర్మ, మిలింద్ కుమార్‌లు సైతం జట్టు నుంచి తప్పించారు.

సచిన్ కుమార్తెకు తప్పని వేధింపులు



ముంబయి: ప్రముఖుల కుమార్తెలకు కూడా ఆకతాయిల నుంచి వేధింపులు తప్పడం లేదు. తాజాగా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌ను వేధింపులకు గురిచేసిన ఓ వ్యక్తిని ముంబై పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. సచిన్ ఇంట్లోని ల్యాండ్ లైన్‌కి పలుమార్లు ఫోన్ చేసి సారాను వేధించడమే కాకుండా...కిడా ్నప్ కూడా చేస్తారని నిందితుడు బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. సారా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దేవ్ కుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇతడు పశ్చిమ బెంగాల్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. తనకు సారాతో పెళ్లి చేయకపోతే ఆమెను కిడ్నాప్ సచిన్ ఇంటికి ఫోన్ చేసి దేవ్ కుమార్ పలుమార్లు బెదిరించాడని పోలీసులు వెల్లడించారు. సచిన్ ల్యాండ్ నంబర్‌కు 20 సార్లు ఫోన్ చేసినట్లు చెప్పారు. సారా గురించి అతడు అసభ్యంగా మాట్లాడినట్లు తెలిపారు. ఈ వేధింపులకు సంబంధించి డిసెంబర్ 5న బాంద్రా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సెలఫోన్ టవర్ లొకేషన్ ఆధారంగా నిందితుడ్ని పట్టుకున్నారు. దేవ్ కుమార్ మానసిక స్థితి సరిగా లేదని, గత కొంతకాలంగా అతడు వింతగా ప్రవరిస్తున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు చెప్పారు. సోమవారం అతడ్ని ముంబై కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలుస్తోంది.

రోడ్డు ప్రమాదంలో నలుగురు అథ్లెట్ల మృతి

న్యూఢిల్లీ: ఢిల్లీని ఆవరించిన పొగమంచు నలుగురు అథ్లెట్ల ప్రాణాలను బలితీసుకుంది. ఆదివారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్నారు. ఆరుమంది అథ్లెట్లు...స్విఫ్ట్ డిజైర్ కారులో ఉదయం ఢిల్లీ నుంచి పానిపట్‌కు బయిల్దేరారు. రోడ్డు మీద పొగమంచు విపరీతంగా ఉండటంతో...ఎదురుగా ఉన్నవేవీ కనిపంచలేదు. వేగంతో వెళుతున్నకారు సింధు ప్రాంతంలో ప్రమాదనికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న పవర్ లిఫ్టర్లు తికమ్ చంద్, సౌరభ్, యోగేష్, హారీష్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రపంచ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ సాక్షం యాదవ్, మరో క్రీడాకారుడు బాలి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ప్రణవ్ మళ్లీ చెలరేగాడు



ప్రణవ్ ధన్వాడే

ముంబయి: రెండేళ్ల క్రితం జనవరి 5న ఒకే ఇన్నింగ్స్‌లో 1009 పరుగులు చేసి క్రికెట్ ప్రపంచాన్ని నివ్వెరపరిచిన ముంబయి యువ క్రికెటర్ ప్రణవ్ ధన్వాడే గుర్తున్నాడా...? అప్పట్లో ముంబయి క్రికెట్ అసోసియేషన్ అతని ప్రతిభకి మెచ్చి ప్రతినెలా రూ.10వేల ఉపకార వేతనం అందజేస్తామని ప్రకటించింది. అయితే...గత ఏడాది నవంబర్ నుంచి ఆ స్కాలర్‌షిప్ రావడం ఆడిపోయినా...ధన్వాడే మాత్రం బ్యాటింగ్ జోరుని కొనసాగిస్తున్నాడు. తాజాగా ముంబయిలోని ఇంటర్ కాలేజీల మధ్య జరిగిన టోర్నీలో ప్రణవ్ ధన్వాడే 236 పరుగులతో చెలరేగాడు. అతని ఇన్నింగ్స్‌లో 35 ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. బ్యాటింగ్‌కు వెళ్లే సమయంలో నాకు వాస్తవంగా 1009 పరుగులు చేసిన తేదీ గుర్తులేదు. రోజులానే...బ్యాటింగ్ చేశాను. అయితే...శతకం పూర్తయిన తర్వాత భారీ స్కోరు చేసేందుకు ఇదో మంచి అవకాశమని భావించా. డబుల్ సెంచరీ పూర్తయి...నేను ఔటైన తర్వాత...ఆ భారీ ఇన్నింగ్స్ చేసిన తేదీ గుర్తొచ్చింది. రోజు ఆ ఇన్నింగ్స్‌ని గుర్తు చేసుకోను కాబట్టే... మరిచిపోయా. ఒకవేళ ఆ భారీ స్కోరు గురించి ఆలోచిస్తే నాపై ఒత్తిడి పెరుగుతుందని తెలుసు. ఎందుకంటే...ప్రజలు నా నుంచి మళ్లీ అలాంటి ఇన్నింగ్స్‌ని ఆశిస్తున్నారని ప్రణవ్ ధన్వాడే వివరించాడు. ముంబయి అండర్ 19 జట్టుకి ప్రణవ్‌ని ఎంపిక చేయకుండా...సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్‌ని ఎంపిక చేయడంపై ఇటీవల విమర్శలు చెలరేగిన విషయం తెలిసిందే. ముంబయి క్రికెట్ అసోసియేషన్ ఉద్దేశ పూర్వకంగా ఈ యువ క్రికెటర్‌ని వెలుగులోకి రానివ్వకుండా చేస్తున్నారని చాలా మంది అప్పట్లో ఆరోపించారు.

చెన్నై సూపర్ కింగ్స్‌లోకి మళ్లీ హస్సీ



న్యూఢిల్లీ: రెండేళ్ల విరామం తర్వాత ఐపిఎల్‌లోకి పునరాగమనం చేస్తున్న చెన్నై సూపర్ కింగ్స్...టోర్నీలో తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ఆటగాళ్ల రిటెన్షన్ పద్ధతిలో మహేంద్రసింగ్ ధోని, సురేశ్ రైనా, రవీంద్ర జడేజాలని దక్కించుకున్న చెన్నై... తాజాగా ఓపెనర్ మైకేల్ హస్సీని కూడా జట్టులోకి తీసుకుంది. ఐపిఎల్ 2011, 2012, 2013 సీజన్లలో చెన్నై జట్టులో నమ్మదగిన ఓపెనర్‌గా హస్సీ గుర్పింపు పొందాడు. అయితే...తర్వాత ఏడాది అతను ముంబయి ఇండియన్స్‌కి వెళ్లినా....2015లో మళ్లీ చెన్నై దక్కించుకుంది. కానీ....నిషేధం కారణంగా 2016, 2017 సీజన్లకి రాజస్థాన్ రాయల్స్‌తో పాటు చెన్నై సూపర్ కింగ్స్ జట్లు టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. ఐపిఎల్ 2018 సీజన్‌కి చెన్నై సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్ కోచ్‌గా మైకేల్ హస్సీని నియమిస్తూ తాజాగా చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్‌లో రెండేళ్ల విరామం అంటే చాలా ఎక్కువ సమయమే. ఆటగాళ్లు చాలా మంది మారిపోయారు. కానీ... చెన్నై సూపర్ కింగ్స్ ఎప్పుడూ బాగా పరుగులు చేసే జట్టు. కోచింగ్ సిబ ందికి జట్టు యాజమాన్యం పూర్తి స్వేచ్ఛనిస్తుంది. ఫ్రాంచైజీ సరైన ఆటగాళ్లని ఎంచుకుంటే...కోచ్ పని మరింత సులువవుతుంది. కచ్చితంగా ఈ సీజన్‌లో టోర్నీలో సిఎస్‌కె ఆధిపత్యం చెలాయిస్తుందని హస్సీ ధీమా వ్యక్తం చేశారు.

'శాప్' కోచ్‌ల బదిలీ

'వార్త' క్రీడాప్రతినిధి,తిరుపతి: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్)లో కోచ్‌ల బదిలీకి రంగం సిద్ధమవుతోంది. ఈ మేరకు అధికారులు కోచ్‌ల బదిలీ జాబితాపై కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 మంది కోచ్‌లను మాత్రమే బదిలీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. శాప్ అధికార యంత్రాంగం జన్మభూమి కార్యక్రమంలో బిజీగా ఉన్నందున సంక్రాంతి తర్వాత బదిలీలు జరగనున్నట్టు చెబుతున్నారు.మరి కొంతమంది కోచ్‌లు వ్యక్తిగతంగా బదిలీ కోసం వినతులు సమర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2017 స్పోర్ట్స్ పాలసీ ప్రవేశపెట్టిన నేపథ్యంలో 175 నియోజక వర్గాల్లో మినీస్టేడియంలు రూపుదిద్దుకుంటున్నాయి. గత ఏడాది సామూహికంగా ఒకే సారి స్టేడియంల నిర్మాణానికి పునాది వేశారు. దాంతో మినీ స్టేడియంల నిర్వహణ బాధ్యతలను కోచ్‌లకు అప్పగించారు. ప్రస్తుతం 'శాప్'లో వివిధ కేటగిరీల్లో 177మంది కోచ్‌లు ఉన్నారు.వీరిలో గ్రేడ్ 1 కోచ్‌లు ఐదుగురు, గ్రేడ్ 2 కోచ్‌లు 12 మంది, గ్రేడ్ 3 కోచ్ ఒకరు ఉన్నారు. అయితే వీరందరు పదోన్నతిపై శాప్ కార్యాలయంలో వివిధ విభాగాధిపతులుగా కొనసాగుతున్నారు. మిగిలిన వారిలో 1993 బ్యాచ్‌కు చెందన 20 మంది కాంట్రాక్ట్ కోచ్‌లు, 1999 బ్యాచ్‌కు చెందిన 18 మంది కోచ్‌ల్లో చాలామంది డిఎస్‌డిఒలుగా పదోన్నతి పొందారు.ఇక 2009 బ్యాచ్‌లో 26 మంది కోచ్‌లు, గత ఏడాది పొరుగు సేవల కింద వంద మంది కోచ్‌లను (ఔట్ సోర్సింగ్) ద్వారా నియామకం చేపట్టారు. నియోజక వర్గానికి ఒక కోచ్ వంతున నియమించాలన్నా అందుకు తగినంత మంది కోచ్‌లు అందుబాటులో లేరు.సీనియర్ కోచ్‌లు డిఎస్‌డిఏ, డిడిలుగా పదోన్నతి పొదడంతో కోచ్‌ల కొరత ఏర్పడింది. శాప్‌లో ప్రాంతీయాధికారుల వ్యవస్థ(ఆర్డీడి) పదువులకు స్వస్తి చెప్పారు. ఆరు జిల్లాల్లో అకాడమీలను పున: వ్యవస్తీకరించడంతో ఆయా అంశాలకు చెందిన కోచ్‌లు అకాడమీలకు బదిలీ అయ్యారు.దీంతో డిఎస్‌ఎలు ఒకరిద్దరు కోచ్‌లతో కాలం వెల్లదీస్తున్నాయి. కడప స్పోర్ట్స్ స్కూల్లో కూడా సరిపడేంత మంది కోచ్‌లు లేరు. దీంతో ఉన్నవారిని సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడడంతో బదిలీలు అనివార్యమయ్యాయి. బదిలీల పర్వానికి శాప్ కసరత్తు ప్రారంభించడంతో కోచ్‌ల్లో ఆందోళన మొదలైంది. కాగా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్‌లను కేటాయించాలని శాప్ అధికారులు 'శాయ్' డైరెక్టర్ జనరల్‌కు అభ్యర్థించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గతంలో 59మంది 'శాయ్' కోచ్‌లు వివిధ జిల్లాల్లో సేవలందించే వారు. ఒక్కసారిగా వారిని విధుల నుంచి తప్పించి శాయ్ సబ్ సెంటర్లకు బదిలీ చేయడంతో కోచ్‌ల కొరత ఏర్పడింది. దశాబ్దిన్నర తర్వాత మళ్లీ 'శాయ్' కోచ్‌లను కేటాయించాలని శాప్ కోరింది. అయితే ఇంత వరకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని తెలుస్తోంది.

రెగులర్ కోచ్‌లకు స్వస్తి

రాష్ట్ర ప్రాధికార సంస్థ (శాప్) చివరి సారిగా 1989లో రెగులర్ కోచ్‌లను నియమించింది. ఆ తర్వాత రెగులర్ కోచ్‌ల నియామకానికి స్వస్తి చెప్పి 1993లో కన్సాలిడేటెడ్ కోచ్‌ల నియామకానికి శ్రీకారంచుట్టి 43మంది కోచ్‌లను ఎంపిక చేసింది.అనంతరం 1999లో 42మంది కాంట్రాక్ట్ కోచ్‌ల నియామకం చేసింది. ఆతర్వాత పే అండ్ ప్లే కింద కొంతమంది కోచ్‌లను తీసుకుంది. మళ్లీ 2009లో కాంట్రాక్ట్ కోచ్‌లను నియమించిన శాప్ తాజాగా పొరుగు సేవలకింద వందమంది కోచ్‌లను నియమించింది. రెగులర్ కోచ్‌ల నియామకానికి స్వస్తి చెప్పిన తర్వాత కోచ్‌ల నియామకం పలు విధాలుగా జరుగుతోంది.పొరుగు సేవల కింద కోచ్‌లను నియమంచడం పట్ల క్రీడా సంఘాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 5కె రన్

'వార్త' క్రీడాప్రతినిధి-తిరుపతి: ఐదో విడత జన్మభూమి మాఊరును పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం 5కె రన్ నిర్వహించారు. వేలాది మంది విద్యార్థులు, క్రీడాకారులు, అధికారులు స్వచ్ఛందంగా పరుగులో పాల్గొన్నారు. విజయవాడలో సిఎం చంద్రబాబు పరుగును లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో క్రీడలశాఖ మంత్రి కొల్లురవీంద్రతోపాటు శాప్ అధికారులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతితోపాటు పదమూడు జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ అధికారులు పరుగును నిర్వహించారు.

దిగ్గజాల సరసన అలెస్టర్ కుక్



అలెస్టర్ కుక్

సిడ్నీ: ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ అలెస్టర్ తన టెస్టు కెరీర్‌లో మరో మైలురాయిని చేరుకున్నాడు. 12వేల టెస్టు పరుగులు సాధించిన క్లబ్‌లో కుక్ తాజాగా చేరిపోయాడు. యాషెస్ సిరీస్‌లో భాగంగా ఆసీస్‌తో జరుగుతున్న చివరిదైన ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కుక్ 10 పరుగుల్ని చేయడంద్వారా 12వేలటెస్టు పరుగుల్ని సాధించాడు.

తద్వారా 12వేలు, అంతకుపైగా పరుగులు సాధించిన దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్ (15,921), రికీ పాంటింగ్ (13,378), జాక్వస్ కలిస్ (13,289), కుమార్ సంగక్కర (12, 400)ల సరసన కుక్ స్థానం సంపాదించాడు. యాషెస్ సిరీస్ నాలుగో టెస్టులో కుక్ అజేయంగా 244 పరుగులు సాధించాడు. దాంతో ఒక టెస్టు మ్యాచ్‌లో ఓపెనర్‌గా ఇన్నింగ్స్ ఆరంభించి కడవరకు అజేయంగా నిలవడమే కాకుండా అత్యధిక వ్యక్తిగత స్కోరును సాధించి రికార్డు పుస్తకాల్లోకి ఎక్కాడు. తద్వారా 45 ఏళ్ల రికార్డును కుక్ బ్రేక్ చేశాడు. అంతకుముందు 1972లో న్యూజిలాండ్ ఓపెనర్ గ్లెన్ టర్నర్ (223 నాటౌట్) ఓపెనర్‌గా అత్యధిక వ్యక్తిగత స్కోరు నమోదు చేయగా, ఆపై దాన్ని కుక్ సవరించాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.